# ఉపాధ్యాయుల కరదీపిక

## తెలుగు

## 4, 5 తరగతులు

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

## రూపొందించినవారు

**శ్రీ ఎస్.రఘురామ్,** ఉపాధ్యాయుడు, గ్రంధసిరి, గుంటూరుజిల్లా.

**శ్రీమతి వి.స్వర్ణలత,** ఉపాధ్యాయిని, పాతపట్టిసం, పశ్చిమ గోదావరిజిల్లా.

**శ్రీ పి. ప్రతాప్,** ఉపాధ్యాయుడు, ఆదిలాబాద్ జిల్లా.

**శ్రీ బి.రాంమ్మోహన్,** ఉపాధ్యాయుడు, ముదోల్, ఆదిలాబాద్ జిల్లా.

**శ్రీమతి సుకన్య,** ఉపాధ్యాయిని, హైదరాబాదు జిల్లా.

**శ్రీమతి పి.మాధవి,** తెలుగు పండిత్, భారతీయ విద్యాభవన్, హైదరాబాదు జిల్లా.

## విషయనిపుణులు, ఎడిటింగ్

**శ్రీ సువర్ణ వినాయక్,**
కోఆర్డినేటర్, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

**డా॥ డి.సాంబమూర్తి,**
విశ్రాంత ప్రధానాచార్యులు,
ఉపాధ్యాయ విద్యాకళాశాల,
వరంగల్.

## సలహాదారులు

**శ్రీ జి.గోపాల్‌రెడ్డి,**
సంచాలకులు,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

**డా॥ఎన్.ఉపేందర్‌రెడ్డి,**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

## ముఖ్య సలహాదారులు

**శ్రీమతి వి.ఉషారాణి, I.A.S.,**
రాష్ట్ర పథక సంచాలకులు, రాజీవ్ విద్యా మిషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# ముందుమాట

పిల్లలు ప్రాథమికస్థాయి పూర్తిచేసేసరికి చదవడం, అర్థంచేసుకోవడం, సొంతంగా రాయగల్గడం వంటి కనీససామర్థ్యాలతోబాటు వాళ్ళలోని స్వాభావిక సృజనాత్మకతను వికసింపజేయడం, భాషను వివిధ సందర్భాలలో సమర్థంగా వినియోగించగల నైపుణ్యాలను పెంపొందించడం భాషాపరంగా ఆశించే ప్రధానలక్ష్యం. ఈ భాషా సామర్థ్యాలను అందించడానికి అతి ముఖ్యమైన వనరు పాఠ్యపుస్తకం. రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2011ను అనుసరించి గతంలో 1,2,3 తరగతుల నూతన పాఠ్యపుస్తకాలను 2011-12, 2012-13 సం॥లలో రాష్ట్ర విద్య ,పరిశోధన, శిక్షణ సంస్థ అందించింది. అదే క్రమంలో 2013-14 విద్యాసంవత్సరానికి 4,5 తరగతుల నూతన పాఠ్యపుస్తకాలను అందిస్తోంది.

తరగతివారీగా భాషా విద్యా ప్రమాణాలను సాధించడానికి పాఠ్యపుస్తకం కేవలం ఒక సాధనం మాత్రమే. పాఠ్యపుస్తకం తాత్వికతను అర్థంచేసుకొని బోధనాభ్యసన ప్రక్రియలు చేపట్టినపుడే ఆశించిన సామర్థ్యాలను సాధించగల్గుతాం. 4,5 తరగతుల నూతన పాఠ్యపుస్తకాలలోని పాఠాలు వివిధ ప్రక్రియలలో ఉన్నాయి. భాషా సామర్థ్యాలను సాధించడానికి అనువుగా అభ్యాసాలను పొందుపరిచారు. బట్టీవిధానాలకు స్వస్తిపలికి పిల్లలు తమ అనుభవాల ఆధారంగా ప్రతిస్పందించేలా, సృజనాత్మకంగా ఆలోచించేలా, వివిధ కోణాల్లో సమస్యలను పరిష్కరించేలా జ్ఞానాన్ని, సామర్థ్యాలను, నైపుణ్యాలను అభివృద్ధిచేసేలా పాఠ్యపుస్తకాలను రూపొందించారు.

నూతన పాఠ్యపుస్తకాలను వినూత్నంగా రూపొందించినపుడు దాన్ని సమర్థంగా తరగతి గదిలో వినియోగించడానికి పాఠ్యపుస్తకంలోని పాఠాల ఇతివృత్తాల గురించి, పాఠం అమరిక గురించి, అభ్యాసాల స్వభావం, సాధించాల్సిన సామర్థ్యాలపై అవగాహనతోబాటు తరగతిగది వాతావరణంతోబాటు బోధనా వ్యూహాలపై సమగ్ర అవగాహన ఉపాధ్యాయులకు అవసరం. ఇందుకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేసినపుడే ఫలితాలను అందుకోగలం.

4,5 తరగతుల తెలుగు వాచకాలను తరగతిలో సమర్థంగా వినియోగించడానికి ఉపకరించేలా ఈ కరదీపికను రూపొందించారు. ఇందులో ముఖ్యంగా పాఠ్యపుస్తకాల తాత్వికతపై అవగాహన కలిగిస్తూ అభ్యాసాల స్వభావం, తరగతిలో నిర్వహణ విధానం, పాఠ్య బోధన సోపానాలు, మాదిరి పాఠాలు, పాఠ్యబోధనకు ఉపాధ్యాయుని తయారీపై అవగాహన, నిరంతర సమగ్ర మూల్యాంకనానికి నమూనాప్రశ్నలు, ప్రశ్నపత్రాల గురించి సమగ్ర అవగాహన కల్పించేలా కరదీపిక ఉంది. తరగతిగదిలో పిల్లల్ని భాగస్వాములను చేస్తూ పరస్పర ప్రతిచర్యల ద్వారా వాళ్ళ భాషా జ్ఞాననిర్మాణానికి తోడ్పడడానికి ఈ కరదీపిక ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తుందని భావిస్తున్నాం.

ఈ కరదీపిక ఉపాధ్యాయులకు నూతన పాఠ్యపుస్తకాల బోధనకు ఒక సహాయకారి మాత్రమే. బోధనలో వైవిధ్యం, వినూత్నం ఉపాధ్యాయులందరి సొత్తు. బోధనలో అనుభవాలు ఎంతో ప్రాధాన్యమైనవి. ఈ కరదీపికలోని సూచనలతో పాటు నూతన బోధనానుభవాలను జోడించుకుని పిల్లల భాషాసామర్థ్యాలను అభివృద్ధిచేసి వాళ్ళలో ఆత్మగౌరవం, నైతికత, సృజనాత్మకతను వికసింపజేస్తారని, తదనుగుణంగా అద్భుతఫలితాలను ఉపాధ్యాయలోకం అందుకొంటుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

తేది : 30-05-2013 రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,

స్థలం : హైదరాబాదు ఆంధ్రప్రదేశ్.

# విషయసూచిక


| వ.సం | అధ్యాయం పేరు | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | నూతన పాఠ్యపుస్తకాలు – తాత్త్విక అవగాహన | 5 |
| 2. | అభ్యాసాలు – స్వభావం – నిర్వహణ | 12 |
| 3. | పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు | 28 |
| 4. | పీరియళ్ళ విభజన – ప్రణాళిక | 40 |
| 5. | బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సోపానాలు – ప్రణాళికలు | 46 |
| | ♦ 5వ తరగతి పీరియడ్ ప్రణాళికలు | 50 |
| | ♦ 4వ తరగతి పీరియడ్ ప్రణాళికలు | 96 |
| | ♦ 3వ తరగతి పీరియడ్ ప్రణాళికలు | 136 |
| 6. | పాఠ్య బోధనకు ఉపాధ్యాయుల తయారీ, వనరులు | 178 |
| 7. | నిరంతర, సమగ్ర మూల్యాంకనం – నమూనా ప్రశ్నలు – ప్రశ్న పత్రాలు | 182 |
| | ♦ భావనల అవగాహన | |
| | ♦ ప్రశ్నపత్రం తయారీకి సూచనలు | |
| | ♦ సామర్థ్యాల వారీగా నమూనా ప్రశ్నలు | |
| | ♦ సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం – 5వ తరగతి | |

# 1 నూతన పాఠ్యపుస్తకాలు - తాత్విక అవగాహన

**ఉపోద్ఘాతం :**

రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం -2011 ప్రకారం పాఠ్యపుస్తకాలు పిల్లల్ని ఆలోచింపజేయటానికి, పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాలు వినియోగించుకొని నేర్చుకోడానికి దోహదపడాలని సూచించింది.

పిల్లలు పొందిన జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించుకోడానికి అవకాశం ఇవ్వడంతోపాటు, పాఠ్యపుస్తక పరిధినిదాటి అదనపు అంశాలు అభ్యసించడానికి అవకాశం కల్పించేలా ఉండాలని తెలియజేసింది. ఆలోచింపజేసే అభ్యాసాలద్వారా నిర్ధారిత భాషా సామర్థ్యాలను విద్యార్థులు పొందగలగాలని సూచించింది.

ఇలా APSCF పాఠ్యపుస్తకాల రూపకల్పనకు నిర్ధారించిన ప్రతిపాదనలను ఆధారంగా చేసుకొని నూతన పాఠ్యపుస్తకాలను రూపొందించారు.

అలాగే విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరూ బాధ్యతాయుతమైన హేతుబద్ధమైన పౌరులుగా తయారవడం. మన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రశంసిస్తూ సామాజిక మార్పుకు దోహదపడే వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దాలనేది మన రాష్ట్రదృక్పధం. ఈ దృక్పధాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవిద్య, పరిశోధన, శిక్షణసంస్థ నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పనను చేపట్టింది. 2013-14 విద్యాసంవత్సరానికి 4,5 తరగతుల పాఠ్యపుస్తకాలను రూపొందించింది.

ఈ నూతన పాఠ్యపుస్తకాల యొక్క తాత్విక అంశాలను అవగాహన చేసుకునే ముందు కింది ప్రశ్నలగురించి ఆలోచించండి.

1) *పాఠ్యపుస్తకాలు ఏఏ కీలక సూత్రాల ఆధారంగా తయారయ్యాయి?*
2) *నూతన పాఠ్యపుస్తకాలలోని ప్రత్యేకతలు ఏమిటి?*
3) *4,5 తరగతుల నూతన పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలను ఏ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేశారు?*
4) *పాఠ్యపుస్తకాలలో ఏఏ భాషాప్రక్రియలను పరిచయం చేశారు?*
5) *ముందుమాటలోని ప్రధానాంశాలు ఏమిటి?*
6) *ఉపాధ్యాయులకు సూచనలలో ప్రధానంగా ఏఏ అంశాలను చర్చించారు?*

## నూతన పాఠ్యపుస్తకాల తయారీకి ఆధారమైన కీలక సూత్రాలు

- భాషా విద్యాప్రమాణాల సాధనకు దోహదపడడం.
- ఆలోచనాత్మకమైనదిగా ఉండడం ( Thought Provoking)
- మానవతా విలువలు, నైతిక విలువలను పెంపొందిచడానికి ఉద్దేశించినవిగా ఉండడం.
- పరస్పర ప్రతిచర్యలకు కేంద్రంగా (Interactive centric) ఉండడం. అంటే ఉపాధ్యాయులు – పిల్లలమధ్య మరియు పిల్లలు – పిల్లల మధ్య సమాజ సభ్యులు – పిల్లల మధ్య, సామగ్రితో పిల్లలు పరస్పర ప్రతిచర్యలకు అవకాశం కల్పించేదిగా ఉండడం.
- తోటివారిద్వారా, అదనపు పఠన సామగ్రిద్వారా, సమాజసభ్యులద్వారా నేర్చుకోవడానికి దోహదపడడం.
- సోపాన క్రమంలో బోధించడానికి వీలుగా పాఠం అమరిక ఉండడం.
- ఆనందంగా, అర్థవంతంగా నేర్చుకోవడానికి ఉద్దేశించినదిగా ఉండడం.
- తెలుగు భాషా వినియోగం పెంచేదిగా ఉండడం.
- స్వేచ్ఛగా వ్యక్తీకరణకు, ప్రతిస్పందనలకు తావిచ్చేదిగా ఉండడం.
- విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించేదిగా ఉండడం.
- బహుళ స్థాయికి ఉద్దేశించిన రకరకాల సామర్థ్యాధారిత అభ్యాసాలు ఉండడం.
- రంగురంగుల వర్ణచిత్రాలతో ఆకర్షణీయంగా పిల్లలకు ఆసక్తినికల్గించేదిగా ఉండడం.
- స్వీయ అధ్యయనాన్ని ప్రోత్సహించడం.
- విభిన్న ప్రక్రియల సమాహారంగా ఉండడం. (కథ, గేయం, పాట, పద్యాలు, ఆత్మకథ, సంభాషణలు, వ్యాసం........మొదలగునవి)
- వివిధ ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలు ఉండడం.
- సృజనాత్మకతను, కల్పనాశక్తిని పెంపొందించేదిగా ఉండడం.
- స్వతంత్ర పాఠకులుగా ఎదగడానికి అవకాశం ఇవ్వడం.
- పాఠ్యపుస్తకమే ఉపాధ్యాయులకు ఒక కరదీపికలా ఉపయోగపడడం.
- విద్యార్థుల స్వీయమూల్యాంకనానికి తావివ్వడం
- సమకాలీన సామాజిక అంశాల (Social sensetive Text) పట్ల సున్నితత్వాన్ని పెంచడం మొదలగునవి.

పై కీలక సూత్రాల ఆధారంగా నూతన పాఠ్యపుస్తకాలు రూపొందాయి. ఈ నూతన పాఠ్యపుస్తకాలలోని ప్రత్యేకతలను తెలుసుకుందాం!

### నూతన పాఠ్యపుస్తకాల భౌతిక లక్షణాలు :-

**(అ) ముఖచిత్రం (కవర్‌పేజి):**

పాఠ్యపుస్తకం ముఖచిత్రం పుస్తకంలోని పాఠ్యాంశాలు, విషయ సన్నివేశాలకు చెందిన చిత్రాలతో ఆకర్షణీయంగా ఉంది.

- నాల్గవ తరగతి కవర్‌పేజి లోపల వైపు **"తెలుగుతల్లీ నీకు జోహారు"** అంటూ సముద్రపు శ్రీమహావిష్ణుగారు రాసిన గేయం ఉంది. వెనుక కవర్‌పేజీ అట్ట లోపలివైపు **"కిట్టు"** అనే కార్టూన్‌కథ పిల్లల ఆరోగ్యపు అలవాట్ల గురించి ఆలోచింపజేసేవిధంగా ఉంది.
- 5వ తరగతి కవర్ పేజీ లోపల వైపు తెలుగు వైభవాన్ని చాటిచెప్పే దాశరథి కృష్ణమాచార్యులుగారు రచించిన గీతం ఉంది. ఆలాగే వెనుక కవర్ పేజీలోపలివైపు **"తాను తీసిన గోతిలో"** అనే శీర్షికతో జంతువుల కార్టూన్‌కథ ఉంది.

*పాఠ్యపుస్తకం ముఖచిత్రం ఆధారంగా పిల్లలకు ఎలాంటి అభ్యాసం కల్పించవచ్చు?*

**(ఆ) చిత్రాలు**

**1) ఉన్ముఖీకరణచిత్రాలు**

- పిల్లలను ఆలోచింపజేసి పాఠంవైపుకు ప్రేరేపించేలా, ఆసక్తి కల్గించడంకోసం ప్రతిపాఠానికి ముందు సంసిద్ధతా చిత్రాలను చేర్చారు.
- చిత్రంలోని సన్నివేశాల గురించి పిల్లలందరితో తప్పనిసరిగా వివిధరకాలుగా మాట్లాడించడం మరియు ఆలోచింపజేయడం ఈ చిత్రం ముఖ్యోద్దేశం. సన్నివేశ చిత్రంగురించి మాట్లాడించడం కోసం మూడు ప్రశ్నలు కూడా ఉన్నాయి. అదనపు ప్రశ్నలుకూడా అడగవచ్చు.

**2) పాఠ్యాంశచిత్రాలు**

- ప్రతిపాఠంలో పాఠ్యవిషయానికి సంబంధించిన చిత్రం ఉంది. పాఠంగురించి ఊహించడానికి, అర్థంచేసుకోడానికి చిత్రం ఉపయోగపడుతుంది.

**3) అభ్యాసాధారిత చిత్రాలు**

- కొన్ని పాఠాలలో అభ్యాసాల వద్దకూడా చిత్రాలున్నాయి. ఇవి పిల్లలకు పాఠంలోని విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోడానికి ఉపకరిస్తాయి. అట్లే అభ్యాసాలను చేయడానికి ఆధారాలుగా ఉంటాయి.

*పాఠ్యపుస్తకాలలోని చిత్రాలతో పిల్లలకు కలిగేప్రయోజనాలు ఏమిటి? కొన్ని అభ్యాసాలను తెల్పండి.*

**(ఇ) లోగోలు**

- ప్రతిపాఠంలోనూ విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాల వివరాలను సూచించే చిత్రరూపమే **'లోగో'**
- లోగో చూడగానే విద్యార్థులకు తాము చేయవలసిన ప్రక్రియ వెంటనే గుర్తుకు వస్తుంది.

*లోగోలను ఉపయోగించడం ద్వారా పిల్లలకు కలిగే ప్రయోజనం ఏమిటి?*

**(ఈ) ముద్రణ**

- విద్యార్థులు చదవడానికి అనుకూలమైన పరిమాణంలో అక్షరాలు ఉన్నాయి.
- లావుపాటి అక్షరాలతో సూచనలు ఉన్నాయి.
- పెద్ద అక్షరాలతో పాఠాల పేర్లు, రంగుల పెద్ద అక్షరాలతో సామర్థ్యాల పేర్లు ఉన్నాయి.
- పాఠ్యపుస్తకాలను బహుళరంగుల్లో ముద్రించడంవల్ల వీటిపట్ల పిల్లలకు ఆకర్షణ పెరుగుతుంది.

## ప్రత్యేకలక్షణాలు

**(అ) భాష**

- ✦ పిల్లలకు సులభంగా అర్థమయ్యేవిధంగా సరళమైన భాషలో పాఠాలు, కృత్యాలు, సూచనలు ఉన్నాయి.
- ✦ ఆధునిక వ్యవహార భాషను ఎక్కువగా వినియోగించారు.
- ✦ పాఠాలలోని అభ్యాసాలలోని సూచనలు దాదాపు ఒకేలా ఉండేలా జాగ్రత్త వహించారు. దీనివల్ల సొంతంగా చేయడానికి అలవాటు పడతారు.

*ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలలో వినియోగించే భాష యొక్క ప్రాధాన్యత ఏమిటి? బహుభాషా పిల్లలున్న తరగతిలో ఉపాధ్యాయుడు ఈ పాఠ్యపుస్తకాలను ఎలా ఉపయోగించాలి?*

**(ఆ) ముందు మాట**

ముందుమాటలో పాఠ్యపుస్తకాల తాత్త్వికత, నేపథ్యం గురించి పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల గురించి, పాఠ్యపుస్తకం విశేషాలగురించి, ఉపాధ్యాయుల బాధ్యతల గురించి సంక్షిప్తంగా తెలియజేశారు. పుస్తకాలు వినియోగించుకునే విధానం గురించి కూడా తెలియజేశారు.

**(ఇ) ఉపాధ్యాయులకు సూచనలు :**

నూతన వాచకాన్ని ఉపాధ్యాయులందరూ ఆశించినరీతిలో వినియోగించడంకోసం స్పష్టంగా ఉపాధ్యాయులకు సూచనలు పుస్తకంలోనే చేర్చారు. ఉపాధ్యాయులు ఈ నూతన పాఠ్యపుస్తకాన్ని ఎలా బోధించాలో, అభ్యాసాలను ఎలా నిర్వహించాలో సవివరంగా తెలియజేశారు. ఉపాధ్యాయులకు సూచనలు ఒకరకంగా ఉపాధ్యాయకరదీపికలాగా ఉపయోగపడుతుంది. బోధనాప్రణాళికతోపాటు, మూల్యాంకనం గురించి, ఉపాధ్యాయుని బాధ్యతల గురించి కూడా వివరంగా సూచనలు ఉన్నాయి.

*ఉపాధ్యాయ సూచనలు బోధనకెలా తోడ్పడతాయి?*

**(ఈ) యూనిట్ల విభజన**

- ✦ పాఠ్యపుస్తకంలో 16 పాఠాలున్నాయి. వాటిని CCE కనుగుణంగా నాలుగు యూనిట్లుగా విభజించారు. ఏ మాసంలో ఏఏ పాఠాలు పూర్తిచేయాలో విషయసూచికలో సూచించారు.
- ✦ ప్రతి పాఠం శీర్షిక వద్ద ఆ పాఠంయొక్క యూనిట్ వివరాలు ఇచ్చారు.
- ✦ విషయసూచికలో పాఠంయొక్క ప్రక్రియారూపం, ఇతివృత్తం వివరాలు కూడా ఉన్నాయి.
- ✦ విషయసూచికలో పువ్వుగుర్తుతో ప్రత్యేకంగా అంశాలు ఉన్నాయి. ఇవి **"చదువు-ఆనందించు"** విభాగానికి ఉద్దేశించినవి. కథలు, గేయాలు, వ్యాసం రూపంలో ఉన్నాయి.
- ✦ అదనపు పఠనానికి, పఠనాభిలాషను పెంపొందించడానికి వీటిని ఉపయోగించాలి. వీటిని మూల్యాంకనమునకు వినియోగించకూడదు అని ప్రత్యేకంగా విషయసూచికలో కింద సూచన కూడా ఇచ్చారు.

**(ఉ) వివిధ ఇతివృత్తాలు - పాఠ్యాంశాలు**

నూతన పాఠ్యపుస్తకంలోని పాఠ్యాంశాల ఇతి వృత్తాలను కిందతెల్పిన కీలక అంశాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. అవి.

1. *దేశభక్తి విలువలు, మానవ సంబంధాలు*
2. *పిల్లల స్వభావం, శక్తి సామర్థ్యాలు, ఆసక్తులు*
3. *పర్యావరణం, ప్రకృతి, సమాజం*
4. *సంస్కృతి, సంప్రదాయాలు, భాషాభిరుచి*
5. *హాస్యం, కాల్పనికత, సృజనాత్మకత*

పై అంశాలను దృష్టిలో ఉంచుకొని 4,5 తరగతుల పిల్లల స్థాయికి అనుగుణంగా వివిధ ఇతి వృత్తాలను ఎంపిక చేశారు. వీటికనుగుణంగా పాఠ్యాంశాలను ఎంపిక చేశారు.

***4,5 తరగతుల పాఠాలను పరిశీలించండి - వాటి ఇతివృత్తాలను తెల్పండి.***

**(ఊ) పాఠ్యాంశాలు - వివిధ ప్రక్రియలు**

ఎంపిక చేసిన ఇతి వృత్తాలకు అనుగుణంగా వివిధ ప్రక్రియలను పరిచయం చేస్తూ పాఠాల ఎంపిక చేశారు. ఈ ప్రక్రియల్లో ముఖ్యంగా గేయం, కథ, వ్యాసం, కథనం, సంభాషణ, పద్యం, లేఖ, గేయకథ, ఆత్మకథల వంటివి ముఖ్యమైనవి. ఇవే కాకుండా పాఠాలలో అంతర్భాగంగా పోస్టరును కూడా పరిచయం చేశారు.

**(ఎ) పాఠం అమరిక**

- ప్రతి పాఠానికీ ముందు సూచనలతో గూడిన ఉన్ముఖీకరణ చిత్రం ఉంది. ఈ చిత్రం కింద ప్రశ్నలు ఉన్నాయి.
- ఈ చిత్రంకింద **"పిల్లలూ! ఇలా చేయండి"** అనే శీర్షికతో పిల్లలతో పాఠం చదివించడానికి వాళ్ళంతట వాళ్ళే అర్థాలను గ్రహించడానికి సూచనలు ఉన్నాయి.
- పిల్లలు నిఘంటువుద్వారా స్వీయ అధ్యయనం చేస్తూ తెలియని పదాల అర్థాలను తెలుసుకోవడానికి దీనిద్వారా అవకాశం కలిగింది.
- ప్రతిపాఠం సంబంధిత చిత్రంతో ఆసక్తిదాయకంగా, ఆకర్షణీయంగా ఉంది. పాఠం ప్రారంభించడానికి ముందు పాఠాన్ని ఆసక్తిగా చదివించడానికి ముందుగా కొన్ని ప్రేరణ వాక్యాలు కూడా ఉన్నాయి. తరవాత పాఠం ఉంటుంది.
- పాఠంపూర్తయ్యాక **"ఇవిచేయండి"** శీర్షికతో ఆ పాఠం ఆధారంగా సాధించాల్సిన భాషా సామర్థ్యాలు అభ్యాసాలరూపంలో ఉన్నాయి.
- ప్రతిపాఠంలో భాషాభిరుచి పెంపొందిచడానికి ప్రత్యేకంగా ప్రాజెక్టుపనులను ఇచ్చారు.

- పిల్లలే స్వయంగా తమ ప్రగతిని అంచనావేసుకోవడానికి **"నేనివి చేయగలనా?"** అనే శీర్షికతో స్వీయమూల్యాంకన కృత్యం ఇవ్వడమైంది.
- ప్రతి పాఠం చివర విలువను ప్రతిబింబించేలా ఒక మహనీయుని **'సూక్తి'** ఉంది.

**(ఏ) సామర్థ్యాధారిత అభ్యాసాలు**

భాషాలక్ష్యాలను సాధించే క్రమంలో ప్రతి పాఠం చివర 7 సామర్థ్యాలను నిర్దేశించి అభ్యాసాలను రూపొందించారు. వీటిని ప్రత్యేకమైన లోగోతో సూచించారు.

అవి :1) వినడం, ఆలోచించిచెప్పడం

2) చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం

3) ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన)

4) పదజాలం

5) సృజనాత్మకత

6) ప్రశంస

7) భాషను గురించి తెలుసుకుందాం.

ప్రతిపాఠంలోనూ పైవాటితోబాటు ప్రాజెక్టుపనులను కూడా చేర్చారు. ఇవి భిన్నసామర్థ్యాల సమాహారం.

**(ఐ) చదువు – ఆనందించు**

- పిల్లల్లో పఠనాశక్తిని పెంపొందించుటకు, స్వీయ అధ్యయనంపై విద్యార్థికి పట్టు పెంచుటకు కథలు / గేయాల రూపంలో **"చదువు–ఆనందించు"** అంశాలు ఉన్నాయి.
- ఇవి విద్యార్థి స్వయంగా చదివి, అవగాహన చేసుకుని ఆనందించుటకు ఉద్దేశించినవి మాత్రమే. (మూల్యాంకనం కోసం కాదు)

**(ఒ) పునశ్చరణ అభ్యాసాలు**

- ఇంతకు ముందు తరగతులలో నేర్చుకున్న అంశాలు పునశ్చరణ జరిగేలా ముందు పాఠాలలో పునశ్చరణ కోసం అభ్యాసాలున్నాయి. దీనివల్ల విద్యాసంవత్సరం ప్రారంభంలో పిల్లలకు కనీస సామర్థ్యాల సాధనకోసం అభ్యాసంకల్పించడానికి, పునశ్చరణకు అవకాశం లభిస్తుంది.

**(ఓ) "పదాలు – అర్థాలు" పట్టిక**

- విద్యార్థులు పాఠాలు చదువుతున్నపుడు కొత్త పదాలకు అర్థాలను తెలుసుకోవడానికి పాఠ్యపుస్తకాల చివర **"పదాలు – అర్థాలు"** పట్టిక ఇవ్వడం ద్వారా స్వీయ అధ్యయనానికి అవకాశం కల్పించారు.

**(ఔ) సాధించాల్సిన సామర్థ్యాలు**

- నూతన పాఠ్యపుస్తకాల ద్వారా సంవత్సరాంతానికి ఆయా తరగతుల పిల్లలు ఏఏ సామర్థ్యాలు సాధించాలో పాఠ్యపుస్తకంలో ఇచ్చారు. ఆ సామర్థ్యానికి సంబంధించి పిల్లలకు ఏమేమి రావాలో, పిల్లలు ఏమేమి చేయగలగాలో కూడా స్పష్టంగా తెలియజేసారు.

కావున ఉపాధ్యాయులుగా బోధనాభ్యాసన ప్రక్రియలు నిర్వహించే ముందు నూతన పాఠ్యపుస్తకాల తాత్వికతను అర్థం చేసుకొని ముందుమాట, ఉపాధ్యాయుల సూచనలలో ఇవ్వబడిన అంశాలకు తగిన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి.

*విద్యావ్యవస్థలో పిల్లలు, ఉపాధ్యాయులు కీలకమైనవారు, పిల్లలను జ్ఞాన నిర్మాతలుగా భావించినపుడు ఉపాధ్యాయులలో, పాఠ్యపుస్తకాలలో, బోధనాభ్యసన ప్రక్రియలలో బృహత్తరమైన మార్పులు చోటుచేసుకోవాలి. జ్ఞాన నిర్మాణానికి దోహదపడేలా బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలకు అనేకరకాలైన అనుభవాలను కల్గించాలి. దీంట్లో పిల్లల భాష కీలకమైనది. తరగతిగదిలో పిల్లలభాష, వారి జ్ఞాన నిర్మాణానికి తోడ్పడాలి. భాషా తరగతిగదిలో కథలు చెప్పడం, గేయాలు, లయబద్ధమైన పాటల వంటి వ్యవహార రూపాల్లో భాషా సముపార్జన ఉండాలి. ఈ రూపాలు భాషను నేర్చుకునేలా చేస్తాయి.*

*– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధిపత్రం 2011*

# 2 అభ్యాసాలు - స్వభావం - నిర్వహణ

భాషాపరంగా నిర్ధారించిన సామర్థ్యాలను పెంపొందించడమే బోధన యొక్క ప్రధాన లక్ష్యం. పిలలు అభ్యసన సన్నివేశాలలో పాల్గొనేలా తగు అభ్యసన అనుభవాలను, తగిన అవకాశాలను కల్పించాలి. ఇందుకోసం ఉపాధ్యాయుడు వివిధ సామర్థ్యాల సాధనకు విభిన్న వ్యూహాలను సిద్ధం చేసుకొని తరగతి బోధన జరపాలి. ప్రతి పాఠంలో **'ఇవి చేయండి'** శీర్షికతో సామర్థ్యాల ఆధారంగా అభ్యాసాలు, సూచనలు ఉన్నాయి. అభ్యాసాలు పిల్లలు సొంతంగా చేయడంవల్ల, ఏ మేరకు చేయగల్గుతున్నారో, ఎలా నేర్చుకుంటారో అంచనా వేయడానికి తోడ్పడతాయి. అందుకే RTE 2009 ప్రతి విద్యార్థికీ సామర్థ్యాల సాధనను కొలమానంగా నిర్ణయించింది. నిరంతర సమగ్రమూల్యాంకనానికి ఈ సామర్థ్యాధారిత అభ్యాసాలు తోడ్పడేలా రూపొందించారు.

పాఠం అంటే కేవలం విషయాన్ని అందించడానికి పరిమితం కాదు. పాఠంలోని విషయావగాహనతోపాటు భాషా సామర్థ్యాల సాధనకోసం చేర్చిన అభ్యాసాలను కూడా సాధన చేయాల్సి ఉంటుంది. అభ్యాసాల సాధనకు తద్వారా భాషాసామర్థ్యాలను పొందడానికి పాఠ్యాంశం ఒక సాధనంగా తోడ్పడుతుంది. కింది అంశాల గురించి ఆలోచించండి.

- ***4,5 తరగతులకు నిర్దేశించిన సామర్థ్యాలు ఏవి?***
- ***వీటి సాధనకు పాఠ్యపుస్తకంలో చేపట్టిన చర్యలు ఏవి?***
- ***అభ్యాసాల స్వభావం ఎలా ఉంది?***

పాఠ్యపుస్తకంలోని అభ్యాసాల గురించి, పై పట్టికలోని ప్రశ్నల గురించి అవగాహన పొందడానికి. పాఠ్యపుస్తకంలోని కొన్ని అభ్యాసాలను పరిశీలించండి.

- *పాఠం పేరు వినగానే మీకేమనిపించింది? చదివిన తరువాత మీకెలా అనిపించింది?*
- *మీ తరగతిలో ఎప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉండేవాళ్ళు ఎవరు? చిరచిరలాడుతూ కోపంతో ఉండేవాళ్ళు ఎవరు?*
- *పాఠం చదవండి, కథలోని పాత్రలు, అవి మనుషులతో పడుతున్న బాధలను పట్టికలో రాయండి.*
- *కింది పేరాను చదవండి సరైన సమాధానాలు గుర్తించండి.*
- *రమ్య తన గుర్రం బొమ్మకు అలంకరణ చేసిందికదా! నీకిష్టమైన బొమ్మకు నీవు ఏవిధంగా అలంకరిస్తావు?*

- *రామన్న స్థానంలో మీరే ఉంటే ఏం చేస్తారో రాయండి.*
- *పాఠంలో వచ్చిన పాత్రల పేర్లు వాటితో సంబంధం ఉన్న పదాలను రాయండి. వాటిని ఉపయోగించి వాక్యాలు రాయండి.*
- *జ్యోత్స్న ప్రత్యేకతలు కలిగిన అమ్మాయి. మీ స్నేహితులలో కూడా ఏవో కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. వాటిని పట్టికలో రాయండి.*
- *పాఠాన్ని సంభాషణ రూపంలో రాయండి. నాటకీకరణ చేయండి.*
- *పాఠం ఆధారంగా చెట్లను పెంచడం, విద్యుత్ పొదుపు, రోడ్డు, పక్షుల గురించి నినాదాలు రాయండి.*
- *మనకు గాయమైతే ఎలా బాధపడతామో, పక్షులను రాళ్ళతో కొట్టినపుడు, చెట్లను నరికినపుడు అవికూడా ఎంతో బాధపడతాయి తెలుసా! కాబట్టి వాటిపట్ల మన ప్రవర్తన ఎలా ఉండాలో రాయండి.*
- *ఇతర మతాలకు చెందిన మీ మిత్రులు ఏఏ పండుగలను జరుపుకొంటారో తెలుసుకోండి. ఆ పండుగల విశేషాలను అభినందిస్తూ గ్రీటింగ్ కార్డు తయారుచేయండి.*
- వాక్యాలను చదవండి. కర్తముందు విశేషణ పదాలు చేర్చి రాయండి.
- వాక్యాలను చదవండి. క్రియాపదాలను పట్టికలో రాయండి.

***పై ఉదాహరణలు పరిశీలించారు కదా! ఇవి ఏయే సామర్థ్యాలు సాధించడానికి తోడ్పడతాయి ? వీటి స్వభావం ఎలా ఉంది?***

పై అభ్యాసాలను పరిశీలిస్తే అవి కింది సామర్థ్యాలను సాధించడానికి తోడ్పడుతాయని తెలుసుకోవచ్చు.

1) వినడం - మాట్లాడడం
2) చదవడం - అర్థం చేసుకొని చెప్పడం
3) రాయడం (స్వీయరచన)
4) పదజాలం
5) సృజనాత్మకత
6) ప్రశంస
7) భాషను గురించి తెలుసుకుందాం

అట్లే పై అభ్యాసాలను విశ్లేషిస్తే వాటి స్వభావాలను కూడా మనం గ్రహించవచ్చు. వాటి స్వభావాలను గమనించండి.

- ఆలోచింపజేసేవిగా ఉన్నాయి.
- బహుళ సమాధానాలు వచ్చేవిగా ఉన్నాయి.
- స్వీయ అనుభవాలను పంచుకొనేవిగా ఉన్నాయి.
- సృజనాత్మకత, కల్పనాశక్తికి అవకాశం ఇచ్చేవిగా ఉన్నాయి.
- పిల్లలకు ఆసక్తిని కల్గించేవిగా ఉన్నాయి.
- సవాలును కలిగించేవిగా ఉన్నాయి.
- స్వయం అధ్యయనానికి అవకాశం కల్గించేవిగా ఉన్నాయి.

- దైనందిన జీవితానికి అన్వయించేవిగా ఉన్నాయి.
- సొంతంగా చేసేవిగా అభ్యాసాలున్నాయి.
- భాషాసామర్థ్యాలను పెంపొందించడానికి అనుకూలంగా ఉన్నాయి.
- జట్టులో పనిచేయడానికి వీలుగా ఉన్నాయి.
- తోటి వారిద్వారా నేర్చుకోవడానికి వీలుగా ఉన్నాయి.
- స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి అనుకూలంగా ఉన్నాయి.

**ఇప్పుడు ఒక్కో సామర్థ్యం, దాని స్వభావం, దాన్ని తరగతిగదిలో ఎలా నిర్వహించాలో చూద్దాం.**

## 1. వినడం – ఆలోచించి చెప్పడం :

భాషా సామర్థ్యాలలో వినడం, మాట్లాడటం చాలా ముఖ్యమైనవి. వీటిని ప్రాథమిక నైపుణ్యాలుగా భావిస్తున్నాం. కాని బడికి రాక ముందే పిల్లలు వినడం – ఆలోచించి చెప్పే / మాట్లాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. బడిలో చేరిన తర్వాత స్వేచ్ఛగా మాట్లాడడం, ఆత్మవిశ్వాసంతో మాట్లాడడం, సూటిగా మాట్లాడడం, సందర్భోచితంగా మాట్లాడడం, సరైన పదజాలంతో అర్థవంతంగా వినసొంపుగా మాట్లాడడం గురించి అభ్యసించాలి. అట్లే విన్నదాన్ని అర్థం చేసుకొని తమ అనుభవాలను జోడించి, ఆలోచించి తగురీతిలో మాట్లాడగలగాలి. ఆలోచించి మాట్లాడవలసిన అవసరాన్ని కల్పించడం ద్వారా పిల్లలు విషయాన్ని వినడం పట్ల ఏకాగ్రత చూపుతారు.

*పాఠ్యపుస్తకంలోని వినడం ఆలోచించి చెప్పడం కింద ఉన్న ప్రశ్నలను పరిశీలించండి. అవి ఎటువంటి స్వభావాన్ని కలిగి ఉన్నాయో చెప్పండి.*

**కింది ప్రశ్నలను గమనించండి.**

- *గేయం దేని గురించి చెబుతుంది ?*
- *కథలో మీకు నచ్చిన సంఘటన ఏది ?*
- *పార్వతీ దేవి వినాయకుని బొమ్మను నలుగు పిండితో చేసిందని కథలో ఉంది కదా! మీరైతే పిండితో ఏయే బొమ్మలు తయారు చేస్తారో చెప్పండి!*
- *"తెల్లమొహం" వేయడమంటే ఏమిటి? ఈ పదబంధాన్ని ఎప్పుడెప్పుడు వాడుతారో చెప్పండి.*
- *ప్రజ్ఞతో కాగితపు సంచులు తమ గురించి మాట్లాడాయి కదా! అట్లాగే పక్షులైతే తమ గురించి ఏం మాట్లాడి ఉంటాయో ఊహించి చెప్పండి.*
- *గోపి తన ఇంటికి వెళ్ళిన తరువాత తనకు ఎదురైన సంఘటనలను ఏమని చెప్పి ఉంటాడో ఊహించి చెప్పండి.*
- *పాఠంలోని చిత్రం చూడండి ఏం జరుగుతుందో చెప్పండి.*
- *కథ విన్న మీరు నవ్వుకున్నారు కదా! మీకు నవ్వు తెప్పించిన సంఘటనలు ఏమేమి ఉన్నాయి? చెప్పండి.*
- *ఉత్తరాలు రాసే వారి సంఖ్య బాగా తగ్గడానికి కారణాలు చెప్పండి.*
- *గేయాన్ని రాగయుక్తంగా పాడండి, అభినయం చేయండి.*
- *'బాల తిమ్మరుసు' కథను మీ సొంత మాటల్లో చెప్పండి.*

*వినడం - మాట్లాడడం ప్రశ్నల స్వభావం ఎలా ఉందో విశ్లేషించండి.*

- **స్వభావం:- ఈ ప్రశ్నలను విశ్లేషిస్తే కింది అంశాలు బోధపడతాయి.**
  - ఆలోచనాత్మకమైన సమాధానాలిచ్చేవిగా ఉన్నాయి.
  - చర్చల్లో పాల్గొనేలా, ప్రతిస్పందించేలా ఉన్నాయి.
  - అనేక రకాల సమాధానాలు చెప్పగలిగే విధంగా ఉన్నాయి.
  - పిల్లలు ఊహించడానికి అవకాశం కల్పించేవిగా ఉన్నాయి.
  - చిత్రాలను నిశితంగా పరిశీలించేవిగా ఉన్నాయి.
  - స్వీయ అనుభవాలను సొంతమాటల్లో చెప్పేవిగా ఉండడం.
  - పాఠాలపై స్వీయ అభిప్రాయం వ్యక్తం చేసేవిగా ఉన్నాయి.

**"వినడం - ఆలోచించి చెప్పడం" అభ్యాసాన్ని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?**

- వినడం - ఆలోచించి చెప్పడం గురించిన ఏ కృత్యమైనా **పూర్తి తరగతి కృత్యంగా** నిర్వహించాలి.
- వృత్తాకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి ఉపాధ్యాయుడు కూడా పిల్లల మధ్య కూర్చోవాలి.
- అభ్యాసంలోని ప్రశ్నలలో ఒక్కోప్రశ్న అడగాలి. ఒక ప్రశ్న గురించి పిల్లలందరితో మాట్లాడించాలి.
- పిల్లలు చెప్పిన విషయాన్ని ఆమోదించాలి. ఖండించరాదు.
- పిల్లలు తమ అనుభవాలను, అభిప్రాయాలను జోడించి చెప్పేలా ప్రోత్సహించాలి.
- పిల్లలు అనేక రకాలైన సమాధానాలు చెప్పేవిధంగా ప్రశ్నలు అడగాలి.
- పిల్లల సమాధానాలను క్రోడీకరించి ముగింపు / సమాధానం చెప్పించాలి / చెప్పాలి.
- బోధించేటప్పుడు గేయాలు/పద్యాలను రాగయుక్తంగా పాడమనాలి.
- తరగతిలో పిల్లల భాగస్వామ్యం అధికంగా ఉండేలా ఉపాధ్యాయుడు మార్గదర్శిలా ఉండాలి.
- అందరూ మాట్లాడేలా, చర్చల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. అవకాశాలు ఇవ్వాలి.
- వినడం-మాట్లాడడం అభ్యాసాన్ని కూడా నిర్వహించడానికి ఒక పీరియడ్‌ను ప్రత్యేకంగా కేటాయించుకోవాలి. ఆ పీరియడ్‌లో నిర్వహించాలి.

## 2. ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం

ముద్రిత అంశాలను వేటినైనా పిల్లలు ధారాళంగా స్పష్టమైన ఉచ్చారణతో చదవగలగాలి. చదివిన అంశం గురించి అర్థంచేసుకొని చెప్పగలగాలి, రాయగలగాలి. భాషాభ్యసనం యొక్క ముఖ్యలక్ష్యం పిల్లలను భాషాభిమానులుగా, స్వతంత్ర పాఠకులుగా తయారుచేయడం. కాబట్టి పిల్లల్లో చదివే అలవాటును పెంపొందించడం కోసం పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు తోడ్పడాలి.

పాఠశాల పిల్లల పఠనాభిరుచిని ఉన్నత శ్రేణికి తీసుకొని వెళ్లాలి. పఠనావగాహనను పెంపొందించాలి. విభిన్న ప్రక్రియలతో కూడిన పాఠాలను పిల్లలకు పరిచయం చేయడం వైవిధ్య భరితమైన అభ్యాసాల వల్ల వారు పాఠ్యపుస్తకాలకతీతమైన ప్రగతిని సాధిస్తారు. ఇలా చదవడంపై పట్టుకల్గిన పిల్లలే తప్పుల్లేకుండా రాయగల్గుతారు. చక్కటి పదాలను సందర్భోచితంగా మాట్లాడడంలో లేదా రాయడంలో వినియోగిస్తారు.

- *ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడానికి సంబంధించిన అభ్యాసాలను పాఠ్యపుస్తకంలో పరిశీలించండి. ఎన్ని రకాల అభ్యాసాలు ఉన్నాయి తెల్పండి.*
- *వీటిద్వారా పిల్లల్లో ఏవిధమైన పఠన సామర్థ్యం వృద్ధి చెందుతుంది?*
- *తరగతి గదిలో వీటిని ఎలా నిర్వహించాలి?*

పై అభ్యాసాలను అర్థం చేసుకోవడానికి కింది అభ్యాసాలను చదవండి ఆలోచించండి.

**అభ్యాసాలు :-**

- *పాఠాన్ని చదవండి, కవి వేటిని వేటితో పోల్చాడో జతపరచండి.*
- *వాక్యాలను చదవండి, వాటికి సంబంధించిన గేయంలోని పాదాల కింద గీత గీయండి.*
- *పదాలు చదవండి, ఆ పదాలతో వచ్చే వాక్యాలు పాఠంలో ఎక్కడున్నాయో గుర్తించండి. ఆ వాక్యాల కింద గీత గీయండి. ఆ వాక్యాల అర్థం చెప్పండి.*
- *యాదయ్యతో ఎవరెవరు ఎలా ప్రవర్తించారు? పాఠం చదివి చెప్పండి / రాయండి.*
- *పాఠం ఆధారంగా వాక్యాలు తప్పో, ఒప్పో గుర్తించండి.*
- *పాఠం చదివి ఇచ్చిన వాక్యాలు ఎవరు ఎవరితో అన్నారో తెల్పండి / రాయండి.*
- *గేయం ఆధారంగా పదాలను సరైన క్రమంలో రాయండి.*
- *గేయం చదవండి, సీతాకోక చిలుకలు ఎవరి నుండి ఏమేమి తెచ్చుకున్నాయో రాయండి.*

*పైన ఉన్న అంశాల స్వభావాన్ని విశ్లేషించండి.*

చదవడానికి సంబంధించిన పై ప్రశ్నలను విశ్లేషిస్తే కింది విషయాలు బోధపడతాయి.

**స్వభావం :**

- పిల్లలతో పాఠాన్ని మళ్ళీ మళ్ళీ చదివించేలా ఉన్నాయి.
- చదివిన పాఠం ఎంతమాత్రం అర్థమైందో తెలుసుకొనేలా ఉన్నాయి.
- పాఠంలోని పాత్రల మధ్య సంభాషణలను గుర్తుచేసుకొనేలా ఉన్నాయి.
- పాఠం ఆధారంగా తప్పు ఒప్పులను నిర్ణయించేలా ఉన్నాయి.

**"ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం" అభ్యాసాన్ని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?**

- చదవడం కోసం ఇచ్చిన కృత్యాలు పూర్తి తరగతి గది కృత్యంగా లేదా వ్యక్తిగతంగా లేదా జట్టు కృత్యంగా అభ్యాసాల కాఠిన్యత స్థాయిని బట్టి నిర్వహించాలి.
- ప్రతి అభ్యాసాన్ని పిల్లలతో మొదట వ్యక్తిగతంగా చదివించాలి. ఏం చేయాలో పిల్లలతోనే చెప్పించాలి.
- పాఠంలో గుర్తించేవి, పిల్లలతో వ్యక్తిగతంగా చేయించడానికి ముందు ఎలా చేయాలో సూచనలు ఇచ్చి అవగాహన చేయించాలి.
- తప్పొప్పులను గుర్తించడం, జతపరచడం, ఎవరు ఎవరితో అన్నారు వంటి అభ్యాసాలను పూర్తితరగతిలో అడగాలి. పిల్లలు చెప్పినది బోర్డుపై రాయాలి. పుస్తకాలలో రాసుకోమనాలి. చర్చించిన తర్వాత జట్లులోగాని వ్యక్తిగతంగా గాని రాయించాలి.
- మొదటి 45 నిమిషాలలో అవగాహన కల్పించేలా కృత్యాల నిర్వహణ జరగాలి. రెండవ 45 ని॥లో పిల్లలు వ్యక్తిగతంగా రాయించాలి.

## 3. ఆలోచించి సొంత మాటల్లో రాయడం (స్వీయరచన)

రాయడమంటే తప్పుల్లేకుండా రాయడం మాత్రమే కాదు. తాను విన్న లేదా చదివిన లేదా తెల్సిన విషయానికి తన అభిప్రాయం జోడించి సొంతంగా రాస్తేనే దాన్ని రాయడంగా భావించాలి. రాయడంలో పిల్లలు అంశాన్ని ఒక క్రమంలో, సంపూర్ణ వాక్యాలతో అర్థవంతంగా రాయాలి. అంశానికి తగిన పదజాలాన్ని ఉపయోగించి రాయగలగాలి. భావం, వాక్యనిర్మాణం, సరైన పదజాలవినియోగం ఉపయోగించి రాసినపుడే రాయడం ఫలవంతమైనదిగా భావించాలి.

పిల్లల్లో గల ఆసక్తిని పాఠశాలల్లో ప్రేరేపించి వారు స్వేచ్ఛగా రాయడాన్ని ప్రోత్సహించాలి. తద్వారా మరింత వేగంగా రాత నేర్చుకుంటారు. ప్రాథమిక తరగతుల్లో పిల్లలు రాతలో చేసిన దోషాలపై ఎక్కువ దృష్టి పెట్టక మరింత రాయడాన్ని ప్రోత్సహిస్తూ వారి దోషాలను వారే గుర్తించేలా చేయాలి. తరగతిలో చర్చ ద్వారా సరిదిద్దాలి. పిల్లలు బాల్యంలో మాట్లాడేటప్పుడు దోషాలు దొర్లుతుంటాయి. సరైన భాషా వాతావరణంలో పాల్గొనడం ద్వారా కాలక్రమంలో వారి దోషాలను వారే సవరించుకొని చక్కగా మాట్లాడడాన్ని ఒడిసి పట్టుకొంటున్నారు. ఈ ప్రక్రియంతా సుమారు ఆరు నెలల కాలంలో చోటు చేసుకొంటుంది. ఒకటిన్నర సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వయస్సులో జరుగుతుంది. అట్లే రాయడం కూడా! పిల్లలు రాయడాన్ని ప్రోత్సహించాలి. రాయడం అలవాటైన పిల్లలతో రాయించాలి. తెల్సినవాటి గురించి, చూసిన వాటి గురించి విన్నవాటిని, చదివిన వాటి గురించి సొంతంగా రాయమనాలి. రాసిన వాటిని సరిగా ఎలా రాయవచ్చో తరగతిలో ప్రతిరోజు చర్చిస్తే కొంతకాలానికి రాయడంలో దొర్లే తప్పులను పిల్లలే తమంతట తాముగా సరిదిద్దుకొంటారు.

- *4,5 తరగతులలో పిల్లలు వేటిని ఎలా రాయగల్గాలి?*
- *పాఠ్యపుస్తకంలో ఇందుకోసం ఎలాంటి ప్రశ్నలు ఉన్నాయి?*
- *వీటిని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?*

**అభ్యాసాలు :** పై అంశాలను అవగాహన చేసుకోడానికి కింది ప్రశ్నలను చదవండి.

- *గేయ భావాన్ని సొంత మాటల్లో రాయండి.*
- *పింగళి వెంకయ్యగారి గురించి సొంతమాటల్లో రాయండి.*

- *గోపిని అందరూ మంచివాడని పొగిడారు కదా! మరి మిమ్మల్ని మంచి వాళ్ళని ఇతరులు అనాలంటే మీలో ఏఏ గుణాలుండాలి.*
- *ప్రజ్ఞ కలలో కాగితపు సంచులు మాట్లాడుకుంటునట్లు చూసింది కదా! మరి వాటితో పాటు ప్లాస్టిక్ సంచులు ఉండి ఉంటే అవి ఏమి మాట్లాడేవో ఊహించి రాయండి.*
- *పిసినారి పాపయ్య స్వభావం గురించి మీ సొంత మాటల్లో రాయండి.*
- *నేటి విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే వాళ్ళకు ఎటువంటి లక్షణాలు ఉండాలి.*
- *కథ చదివారు కదా! పరమానందయ్య శిష్యులు ఎలాంటివారు? వాళ్ళను గురించి ఐదు వాక్యాలు రాయండి.*

**పైన పేర్కొన్న అంశాల స్వభావాన్ని విశ్లేషించండి.**

**స్వభావం :–** పై అభ్యాసాలను విశ్లేషిస్తే వాటి స్వభావాన్ని కింది విధంగా గుర్తించవచ్చు.

- గేయ / పద్యభావాలను / సారాంశాలను సొంతంగా రాయగలిగేలా ఉండడం.
- పిల్లలు తమ అభిప్రాయాలను వ్యక్తంచేయడానికి రాయడం.
- ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాయగలిగేవిగా ఉండడం.
- కారణాలను ఆలోచింపజేసేవిగా ఉండడం.
- తార్కిక ఆలోచనలతో కూడిన సమాధానాలు రాయగలిగేవిగా ఉండడం.
- ఊహించి రాయడం.
- ఇష్టమైన అంశాలను గురించి సొంత మాటల్లో రాయడం.
- విశ్లేషణతో కూడిన సమాధానాలు రాయడానికి అనుకూలంగా ఉండడం.
- పాత్రల సమస్యలకు తగిన పరిష్కారాలు సూచించేవిగా ఉండడం మొదలగునవి.

### స్వీయరచన అభ్యాసాన్ని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?

- తరగతి గదిలో స్వీయరచన ప్రశ్నలకు జవాబులు రాసే ముందు పూర్తి తరగతి కృత్యంగా ప్రశ్నలపై చర్చ నిర్వహించాలి.
- ముందుగా ప్రశ్నల్ని నల్లబల్లపై రాయాలి. పిల్లల్ని ప్రశ్నలను చదవమనాలి.
- ఒక్కో ప్రశ్నను తీసుకుని పిల్లలతో మాట్లాడించాలి. అనుబంధ ప్రశ్నలు వేస్తూ సమాధానాన్ని రాబట్టాలి.
- ఇలా మేధోమథనం ద్వారా ప్రశ్నలను గురించి చర్చించాలి. జవాబుకు సంబంధించిన కీలకపదాలను నల్లబల్లపై రాయాలి.
- పిల్లలను జట్లుగా చేసినప్పుడు ప్రశ్నల సమాధానాలు తోటి పిల్లలతో చర్చించుకొంటూ రాయమనాలి.
- జట్లలో పనిచేస్తున్న సమయంలో ఉపాధ్యాయుడు అందరూ పాల్గొనేలా చూడాలి. అవసరమైనచోట సహకరించాలి.
- పిల్లలు చేసిన జట్టు పనిని ప్రదర్శింపజేయాలి.

- పిల్లలు రాసిన సమాధానాలను సరిచేయాలి. (ఎడిటింగ్) ఇందుకోసం పిల్లల్లో ఎవరైనా రాసిన సమాధానాన్ని లేదా ఏదైనా జట్టురాసిన సమాధానాన్ని నల్లబల్లపై లేదా చార్టుపై ఉన్నదున్నట్లుగా అంటే దోషాలతో కూడి రాయాలి. ఇలా రాసందాన్ని పూర్తి తరగతిలో చదివించాలి. దోషాలపై కింది ప్రశ్నల ద్వారా చర్చ నిర్వహించాలి.
  - భావం సరిగా రాశారా?
  - సరైన క్రమంలో రాశారా?
  - సరైన వాక్యాలు రాశారా? వాక్యాలు పూర్తిగా రాసారా? సరిగా ఉన్నాయా?
  - వాక్యాలలో పదాలు సరిగా వున్నాయా? ఉన్న పదాల స్థానంలో ఇంకా మంచి పదాలను రాయవచ్చా?
  - అక్షర దోషాలు ఏవైనా ఉన్నాయా? ఏ ఏ అక్షరాలను సరిగా రాయాలి?

ఇలా చర్చిస్తూ పిల్లలే సవరించేలా పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. ఆ తర్వాత జవాబును రాయమనాలి. ఇందుకోసం మొదటి 45 నిముషాలలో ప్రశ్నల గురించి మాట్లాడించడం, జట్లలో వ్యక్తిగతంగా రాయించడం, సరిదిద్దడం జరగాలి. తర్వాత 45 నిముషాలలో పిల్లలతో వ్యక్తిగతంగా రాయించాలి.

## 4. పదజాలం :

భాష అంటే పదజాలసమూహం. పదజాలం ఎంత సంపాదిస్తే భాషపై అంత పట్టు పెరుగుతుంది. పదాలను అర్థవంతంగా వ్యాకరణబద్ధంగా వినియోగిస్తే భాషగా మారుతుంది. భావవినిమయం జరుగుతుంది.

విద్యార్థులకు పదజాలాన్ని సందర్భానుసారంగా వినియోగించడంపై అభ్యాసం కల్పించాలి. వివిధ సందర్భాలలో ఒకే పదం వేరు వేరుగా అర్థాలిస్తుంది. వీటిని గుర్తించి అర్థం చేసుకొనేలా ప్రోత్సహించాలి. పదజాల వినియోగంపై విద్యార్థి పట్టు సాధించినపుడే విషయాన్నైనా వినసొంపుగా, రసవత్తరంగా, వ్యక్తీకరించగలడు. సృజనాత్మకంగా, రసాత్మకంగా రాయగలరు.

- *4, 5 తరగతులలో ఏఏ పదజాలం గురించిన అభ్యాసాలు ఉన్నాయి?*
- *ఇందుకోసం ఏఏ రకాలైన అభ్యాసాలు ఉన్నాయి? ఎలా ఉన్నాయి?*
- *పిల్లలు పదజాలంలో ఏమేమి చేయగలగాలి?*
- *వీటిని తరగతిగదిలో ఎలా నిర్వహించాలి?*

**అభ్యాసాలు :–** పై అంశాలను అవగాహన చేసుకోడానికి కింది అభ్యాసాలను పరిశీలించండి.

- ***జ్యోత్స్నకు సంబంధించిన పదాలుఉన్నాయి. అట్లే మీకు సంబంధించిన పదాలు రాయండి.*** (Mindmaping *)*
- ***పుస్తకాలు, కాగితాలు, చెత్తబుట్ట, ప్లాస్టిక్, భూమి, వీటిలో ఏవైనా రెండు పదాలను ఒకే వాక్యంలో వచ్చేలా వాక్యాన్ని నిర్మించండి.***
- ***తెలుగు నేలపై ప్రవహిస్తున్న నదులు గళ్ళల్లో ఉన్నాయి. వాటిని వెతికి రాయండి.***
- ***సత్ప్రవర్తన వల్ల మంచిపేరు వస్తుంది. సత్ప్రవర్తన అంటే అర్థం ఏంటి? వీటికి సంబంధించిన పదాలు రాయండి.***

- *కింది పదాలను సొంతవాక్యాలలో రాయండి?*

  ***1. పిల్లికి బిచ్చం పెట్టు, 2. రుసరుసలాడు 3. కాలికి బుద్ధిచెప్పు 4. సత్ప్రవర్తన***

- *కింది వాక్యాలలో గీత గీసిన పదాల వచనాలను మార్చండి.*

  ***1. రహీం తాత <u>కథ</u> చెప్పాడు. 2. రామచిలుక <u>పండు</u> తిన్నది.***

***పైన ఉన్న అంశాల స్వభావాన్ని విశ్లేషించండి.***

**స్వభావం :–** పై అభ్యాసాలను విశ్లేషిస్తే పదజాలం అభ్యాసాల స్వభావాన్ని కింది విధంగా గమనించవచ్చు.

- నూతన పదాల అర్థాలను గ్రహించేలా ఉన్నాయి.
- ఏఏ సందర్భాలలో ఏఏ పదాన్ని ఉపయోగించాలో తెల్పుతాయి.
- నేర్చుకున్న పదజాలంతో సొంతంగా వాక్యాలు రాసేలా ఉన్నాయి.
- సంబంధించిన పదాలు రాసేలా ఉన్నాయి.
- భాషా క్రీడలకు సంబంధించినవిగా ఉండడం మొదలగునవి.

**తరగతి గదిలో పదజాలం అభ్యాసాన్ని ఎలా నిర్వహించాలి?**

- పదజాలానికి సంబంధించిన అభ్యాసాలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించి అభ్యాసాలపై అవగాహన కల్పించాలి.
- అభ్యాసాల కాఠిన్యత స్థాయినిబట్టి జట్టుపనిగా కూడా నిర్వహించవచ్చు. చర్చించి సమాధానాలు రాయమనాలి.
- పిల్లలు జట్లలో రాసిన వాటిని ప్రదర్శింపజేయాలి.
- పిల్లలు చెప్పిన దాన్ని నల్లబల్లపై రాయాలి.
- అన్ని జట్లులోని వాళ్ళు చెప్పినవి కూడా నల్లబల్లపై రాయాలి.
- సమాధానాలను క్రోడీకరించాలి.
- పిల్లలు చెప్పలేకపోయిన సందర్భాలలో ఉపాధ్యాయుడు సందర్భోచిత వాక్యప్రయోగాల ద్వారా ఆపదజాలాన్ని అర్థం చేయించాలి.

## 5. సృజనాత్మకత :

పిల్లల్లో ఊహాశక్తి, కల్పనాశక్తి అనంతంగా ఉంటాయి. పిల్లల్లోని ఈ శక్తి వెలికితీయడానికి తగిన భాషావాతావరణాన్ని తరగతిగదుల్లో కల్పించాలి. భాష కేవలం ఒక వ్యక్తీకరణ సాధనం మాత్రమే కాదు. భాష సజీవమైనది. దానికొక లయ ఉంటుంది. దాన్ని అర్థం చేయించినప్పుడు పిల్లల్లో సృజనాత్మక ఆవిష్కరణకు వీలు కలుగుతుంది. సొంతంగా రాసే సామర్థ్యం సృజనాత్మకతకు మరింత దోహదపడుతుంది. ఈ సృజనాత్మక వ్యక్తీకరణ మౌఖిక రూపంలో, రాత రూపంలో మరియు ప్రదర్శన రూపంలో ఉంటుంది. స్వాభావికంగా, అంతర్లీనంగా పిల్లల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీసేలా పాఠశాల తోడ్పడాలి. భాషా బోధనాలక్ష్యాలలో భాషానైపుణ్యాల సాధనతోపాటు సృజనాత్మకత, కల్పనాశక్తులు వెలికితీయడం అతి ముఖ్యమైనదిగా గుర్తించాలి.

- *4,5 తరగతుల్లో సృజనాత్మకత కోసం ఏఏ అభ్యాసాలు ఉన్నాయి?*
- *వీటి ద్వారా పిల్లలు ఏమేమి చేయగల్గుతారు?*
- *వీటిని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?*

**అభ్యాసాలు :-** పై అంశాలను అవగాహన చేసుకోడానికి కింది కృత్యాలను పరిశీలించండి.

- ***బాల తిమ్మరుసును అతని స్నేహితులు కలిశారు. వారు ఏమి మాట్లాడుకున్నారో ఊహించి సంభాషణ రాయండి.***
- ***పాఠం ఆధారంగా చిత్రం గీయండి, రంగులు వేయండి, చిత్రం గురించి రాయండి.***
- ***గేయాన్ని పొడిగించండి.***
- ***మీ చుట్టుపక్కల దొరికే పూలతో బొకే తయారు చేసి మీ ఉపాధ్యాయులకు /పెద్దలకు / మిత్రులకు / పాఠశాలలకు వచ్చిన అతిథులకు ఇవ్వండి.***
- ***బంక మట్టితో మీకు నచ్చిన బొమ్మను అందంగా తయారు చేయండి. ఎలా తయారు చేశారో చెప్పండి.***
- ***చెట్టు, రోడ్డు, స్తంభం తాము కదలలేమని బాధపడ్డాయి కదా! ఒక వేళ వాటికి కదల గలిగే శక్తి వస్తే అవి ఏమి చేస్తాయో నాటకీకరణ చేయండి.***

*పైన ఉన్న కృత్యాల స్వభావాన్ని విశ్లేషించండి.*

**స్వభావం :-** పై కృత్యాలను విశ్లేషిస్తే సృజనాత్మక అభ్యాసాల స్వభావాన్ని కింది విధంగా అర్థంచేసుకోవచ్చు.

- మౌఖిక, లిఖిత, ప్రదర్శనా రూపాల్లో ఉండడం.
- సృజనాత్మకంగా ఆలోచించేలా ఉండడం.
- తమ ఆలోచనలను, అనుభవాలను జోడించి చెప్పేలా ఉండడం.
- నాటకీకరణ చేయడానికి అనుకూలంగా ఉండడం.
- ఊహించి చెప్పగలిగేలా ఉండడం.
- వివిధ భాషా వ్యవహార రూపాలు / ప్రక్రియల్లో ఉండడం.
- జట్లలో చేసేవిగా ఉండడం, వ్యక్తిగతంగా చేసేవిగా ఉండడం.
- తోటి వారిద్వారా, సమాజ సభ్యులద్వారా నేర్చుకునే అవకాశం ఉండడం.
- మౌఖిక, లేఖన సామర్థ్యాల వృద్ధికి తోడ్పడేలా ఉండడం.
- పాల్గొనేలా, ఆనందించేలా, స్వయం అభ్యసనానికి తోడ్పడేలా ఉండడం.
- ఒక వ్యవహార రూపంలోని అంశాన్ని మరొక వ్యవహార రూపంలోకి మార్చడం మొదలగునవి.

**సృజనాత్మకత అభ్యాసాలను తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?**

- ఈ సామర్థ్యాన్ని మొదట పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. తగిన సూచనలు ఇవ్వాలి.
- ఇచ్చిన అంశంపై ఆలోచింపజేసి స్వేచ్ఛగా ప్రతిఒక్కరూ చెప్పేలా ప్రోత్సహించాలి.

- అవసరమైనచోట ఆధారాలను ఇచ్చి ఆలోచింపజేయాలి. అవగాహన కల్పించాలి.
- తర్వాత పిల్లలను విభజించాలి. జట్లలో చర్చించమనాలి. రాయమనాలి.
- జట్లలో చేసిన పనులను ప్రదర్శింపజేయాలి.
- వీటిని ప్రదర్శిస్తున్నపుడు ఉపాధ్యాయుడు పూర్తి తరగతిలో చర్చ నిర్వహించడం ద్వారా సలహాలు, సూచనలు అందజేయాలి.
- రాసిన సృజనాత్మక అంశాన్ని సరిచేయాలి. "స్వీయరచన" ప్రశ్నలను సరిదిద్దిన విధంగా పూర్తి తరగతిలో నిర్వహించాలి.
- తర్వాత వ్యక్తిగతంగా రాయమనాలి. పిల్లలు రాసిన వాటిని సంకలనం చేసి **'మా సృజనాత్మకత'** అని ఒక పుస్తకంలా తయారుచేయాలి.
- ప్రతీ పాఠానికి పిల్లలు రాసిన సృజనాత్మక అంశాలతో ఒక పుస్తక సంకలనం తయారుచేయాలి. దీన్ని తరగతి గదిలో ప్రదర్శించాలి.
- వీటిని నిర్వహించడానికి మొదటి 45 నిమిషాలలో అవగాహన కల్పించడం, జట్లలో రాయించడం, సరిదిద్దడం జరగాలి.
- తర్వాత 45 నిమిషాలలో పిల్లలతో వ్యక్తిగతంగా రాయించాలి.

## 6. ప్రశంస

విద్యార్థులలో సానుకూల దృక్పథాన్ని అలవర్చడానికి తగువిధంగా స్పందించడానికి ఈ సామర్థ్యం ఎంతగానో దోహదపడుతుంది. జంతువులు, మొక్కలపట్ల పిల్లలు సానుభూతిని కలిగి ఉండడంతోపాటు. ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలు, ముసలివాళ్ళకు తగిన సహాయం, సహకారం చేయగలిగేలా తయారవ్వాలి. అదే మాదిరిగా ఇతర భాషలు, సంస్కృతులు, పండుగలు, సాంప్రదాయాలను గౌరవించేలా, గొప్పదనాన్ని గుర్తించి అభినందించే వైఖరి పిల్లల్లో పెంపొందేలా చూడాలి. పిల్లలు ఎదుటివారిలోని గొప్పదనాన్ని గురించి ప్రశంసించాలి. దీనివల్ల విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణం రూపుదిద్దుకొంటుంది.

- ***4,5 తరగతుల్లో ప్రశంస గురించి ఏఏ అభ్యాసాలు ఉన్నాయి?***
- ***పిల్లలు ఏఏ ప్రశంస అంశాలు చేయగలగాలి?***
- ***వీటిని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?***

**పై అంశాలను అర్థంచేసుకోడానికి పాఠ్యాంశంలోని కొన్ని అభ్యాసాలను పరిశీలిద్దాం :**

- *పరమానందయ్యగారి శిష్యులు అమాయకులు కదా! మరి అటువంటి అమాయకులు మనకు ఎదురైతే వారి పట్ల మనం ఎలా ప్రవర్తించాలో చెప్పండి.*
- *మన దేశం కోసం ఎందరో మహావీరులు, గొప్పవాళ్ళు తమ జీవితాలను త్యాగం చేశారు వీరి గొప్పదనం వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. వారి గొప్పదనాన్ని ప్రశంశిస్తూ ఒక పేరా రాయండి.*
- *పాఠంలోని పద్యాలను పాడారు కదా! బాగా పాడిన వారిని మీరు ఎలా మెచ్చుకుంటారు?*

- *గోపి తన దగ్గర ఉన్న కర్ర చక్రం, మట్టిపాత్ర, రొట్టె, కంబళి ఇలా అన్నింటిని అవసరమైన వారికి ఇచ్చేశాడు కదా! ఇలా మీరుకూడా అవసరం పడిన వారికి మీ దగ్గర ఉన్నవి ఏమేమి ఇస్తారు?*
- *ఇర్ఫాన్ ఇంట్లో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేస్తే రక్షిత్ వెళ్లాడు. అతన్ని చాలా ప్రేమగా పలకరించి పండ్లు, హలీం పెట్టారు. రక్షిత్ ఇర్ఫాన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. మరుసటి రోజు ఈ విషయం బడిలో మిగతా మిత్రులకు చెప్పాడు. రక్షిత్ ఏం చెప్పి ఉంటాడో ఆలోచించి చెప్పండి.*

**పై అభ్యాసాలు గమనించారు కదా! వీటి స్వభావాన్ని తెల్పండి.**

**స్వభావం :- 'ప్రశంస' అభ్యాసాలు కింది స్వభావాన్ని కలిగి ఉండడం గమనించవచ్చు.**

- దయ / సానుభూతి చూపడాన్ని పెంపొందించేలా ఉండడం.
- ఇతరుల గొప్పదనాన్ని ప్రశంసించేలా, అభినందించేలా ఉండడం.
- ఇతరులకు సహాయం చేయడాన్ని ప్రేరేపించేలా ఉండడం.
- ఇతరుల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించేలా ఉండడం.
- అందరూ సమానమనే భావనను కల్గించేలా ఉండడం.
- ప్రకృతిని ప్రేమించడం - పరిరక్షించడం వంటి లక్షణాలను పెంచేలా ఉండడం.
- విలువలు పెంపొందించేలా ఉండడం.

**ఈ సామర్థ్యాన్ని తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?**

- దీన్ని ముందు ఇంటిపనిగా ఇవ్వాలి.
- దీన్ని పూర్తిచేసిన తర్వాత పునశ్చరణలో భాగంగా పిల్లల్ని ప్రశంస ప్రశ్నపై మాట్లాడించాలి / ప్రదర్శింపజేయాలి.
- ప్రతి విద్యార్థిని ప్రశ్నించాలి.
- పిల్లల సమాధానాలను క్రోడీకరించి ముగింపు ఇవ్వాలి.
- వ్యక్తిగతంగా రాయమన్న వాటిని రాయించాలి.
- పిల్లలు రాసిన ప్రశంసకు సంబంధించిన అంశాలతో పుస్తక సంకలనం తయారుచేయాలి.
- ఇలా రూపొందించిన పుస్తక సంకలనాన్ని తరగతిలో ప్రదర్శించాలి. ప్రతి పాఠానికి ఒక సంకలనం తరగతిలో అందుబాటులో ఉండాలి.

## 7. భాషను గురించి తెలుసుకుందాం :

తమ పరిసరాలలో అర్థవంతమైన సందర్భోచిత సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా తమకున్న సామర్థ్యాన్ని వినియోగించుకొని, పిల్లలందరూ భాషను అత్యంత సహజంగా సులువుగా పొందుతున్నారు. అందుకే పాఠశాలకు రాక ముందే పిల్లలు తమ పరిసరాల్లోని భాషను ఎంతో సులువుగా గ్రహించి సందర్భోచితంగా వినియోగిస్తున్నారు.

పాఠశాలలో భాష నేర్పడంలో ఉద్దేశం పిల్లవాడు కొత్తగా ఆలోచించగలగాలి. వాటిని క్రమబద్ధంగా వ్యక్తీకరించగలగాలి. సృజనాత్మకంగా చెప్పగలగాలి. రాయగలగాలి. ఈ సామర్థ్యం ద్వారా విద్యార్థులలో భాషా భాగాలు, కాలాలు, విరామ చిహ్నాలను ఉపయోగించగలిగేలా, కాలాలకు అనుగుణంగా క్రియలను గుర్తించి ఉపయోగించగలిగేలా చేయాలి. అందుకు పిల్లల మెదడు వాటిని స్వయంగానే సూత్రీకరించుకొంటుంది. దీన్ని తరగతిగదిలో బలోపేతం చేయడానికి అభ్యాసం చేయించాలి.

*పాఠ్యపుస్తకంలో 'భాషను గురించి తెలుసుకుందాం' సామర్థ్యానికి సంబంధించిన అభ్యాసాలను పరిశీలించండి, చర్చించండి.*

- *కింది పేరాను చదవండి (. ,) గుర్తులను సరైనచోట గుర్తించండి.*
- *వాక్యాలను చదవండి. అవి ఏ కాలాన్ని తెలియజేస్తాయో రాయండి.*
- *వాక్యాలను చదవండి. వాటిలోని క్రియా పదాలను పట్టికగా రాయండి.*
- *అసమాపక, సమాపక క్రియా పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.*
- *పట్టికలోని పదాల ఆధారంగా వాక్యాలు రాయండి. అవి ఏ కాలానికి చెందినవో రాయండి.*
- *క్రియాపదాల ఆధారంగా సంయుక్త వాక్యాలు రాయండి.*
- *కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి. వాటిలోని విభక్తులను గుర్తించి గీతగీయండి.*

*పై అంశాల స్వభావాన్ని విశ్లేషించండి.*

**స్వభావం:-** భాషను గురించి తెల్సుకొందాం అభ్యాసాల స్వభావాన్ని కింది విధంగా అర్థంచేసుకోవచ్చు.

- వ్యాకరణ నియమాలను సొంతంగా గ్రహించేలా ఉండడం.
- ఉదాహరణలు సొంతంగా చెప్పేలా ఉండడం.
- సులభంగా అర్థంచేసుకొనేలా ఉండడం.

**తరగతి గదిలో ఎలా నిర్వహించాలి?**

- "భాషను గురించి తెలుసుకుందాం" అభ్యాసాలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- అభ్యాసంలోని అంశాన్ని పిల్లలతో చర్చిస్తూ అవగాహన చేయించాలి.
- ఉదాహరణలను పిల్లలతో చెప్పించాలి. ఉదాహరణలద్వారా సూత్రాన్ని గ్రహించేలా / అర్థం చేసుకొనేలా చేయాలి.
- పిల్లలను జట్లలో కూర్చోమని నేర్చుకున్న భాషాంశాలపై ఉదాహరణలు రాయించాలి.
- పిల్లలతో ప్రదర్శింపజేయాలి.
- పిల్లలు చెప్పిన ఉదాహరణలను నల్లబల్లపై రాయాలి. వ్యక్తిగత నోటుపుస్తకాల్లో రాయించాలి.
- వీటిని అర్థంచేయించడానికి మొదటి 45 నిమిషాల సమయాన్ని వినియోగించాలి. తర్వాత 45 నిమిషాలలో వీటని పిల్లలతో వ్యక్తిగతంగా రాయమనాలి.

## 8. ప్రాజెక్టుపని :

భాష భావవినిమయ సాధనం. దీనితోపాటు సృజనాత్మకతను, కల్పనాశక్తిని, మానవ సంబంధాలు పెంపొందించే అద్భుతమైన సాధనం కూడా! పిల్లల్లో ఆలోచింపజేసే శక్తిని వికసింపజేసి, వారిఆలోచనలను వ్యక్తపరచడానికి భాషాబోధన తరగతి గదులు తోడ్పడాలి. ఇందుకోసం ఇంతకు ముందు చర్చించిన సామర్థ్యాలకు చెందిన అభ్యాసాలు తోడ్పడినప్పటికీనీ వీటిని సందర్భోచితంగా, అవసరం మేరకు సమ్మిళిత పరిచి వినియోగించే సామర్థ్యం పిల్లల్లో పెంపొందించాలి. అట్లే భాష వివిధ సబ్జెక్టుల అభ్యసనాన్ని ప్రభావితం చేస్తుంది. భాషపైన పట్టుకల్గిన పిల్లలే ఇతర సబ్జెక్టులను సులభంగా నేర్చుకోగల్గుతారు. తాము నేర్చుకున్న వాటిని భాష ద్వారానే వ్యక్తంచేయగల్గుతారు. ఈ అంశాలను సాకారం చేయడానికి తోడ్పడేవే భాషా ప్రాజెక్టు పనులు. నూతన తెలుగు వాచకాల్లో ప్రతి పాఠానికి ఒక ప్రాజెక్టు పనిని ఇచ్చారు. వీటి స్వభావాన్ని నిర్వహించే విధానాన్ని గురించి చర్చిద్దాం.

- ***4,5 తరగతుల పాఠ్యపుస్తకాలలోని ప్రాజెక్టు పనుల జాబితా రాయండి.***
- ***వీటి స్వభావాన్ని తెలుపండి.***
- ***వీటిని ఎలా నిర్వహించాలి?***

పాఠ్యపుస్తకంలో కొన్ని ప్రాజెక్టు పనులను పరిశీలించండి.

- *వర్షానికి సంబంధించిన గేయాలు, చిత్రాలు సేకరించండి. వాటి గురించి రాయండి.*
- *హాస్యకథలను సేకరించండి. మీకునచ్చిన కథనురాసి తరగతిలో ప్రదర్శించండి.*
- *వార్తాపత్రికలు, పేపర్లను, చార్టులను ఉపయోగించి కాగితపు సంచులు తయారుచేయండి. తయారుచేసిన విధానాన్ని వివరించండి.*
- *ఇతర మతాలకు చెందిన ఒక పండగ గొప్పతనాన్ని గురించి తెల్సుకోండి. దాన్ని వివరించండి.*
- *వేమన, సుమతీ, పద్యాలు సేకరించండి. పాడి వినిపించండి.*
- *పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలు చదవండి. వాటిలో ఎలుక, పిల్లి వీటికి సంబంధించిన కథలు చదవండి. వాటి గురించి డైరీలో రాయండి. చెప్పండి.*
- *"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు"*
  *"నేటి మొక్కే రేపటి చెట్టు" వంటి నినాదాలు సేకరించండి, ప్రదర్శించండి.*
- *ప్రకృతికి సంబంధించిన గేయాలు, పాటలు, కథలు సేకరించి చదవండి. వాటి గురించి చెప్పండి.*
- *బొమ్మలు, వస్తువులు తయారు చేసేవారు ఏమేం తయారుచేస్తారు? ఎలా తయారుచేస్తారు? తెల్సుకొని రాయండి.*
- *దేశభక్తి గేయాన్ని / పాటను, స్వాతంత్ర్యంకోసం పాటుపడిన వారి చిత్రాలు సేకరించండి. వారి గురించి రాసి ప్రదర్శించండి.*
- *పండుగ / నూతన సంవత్సరం / జన్మదినం ఇలా వివిధ సందర్భాలకు చెందిన గ్రీటింగు కార్డులను సేకరించండి. ఆయా సందర్భాలలో శుభాకాంక్షలు ఎలా తెలియజేస్తారో పట్టిక రాయండి.*

- *మన రాష్ట్రంలోని లేదా మీ జిల్లాలోని వివిధ దర్శనీయ స్థలాల చిత్రాలు సేకరించండి. చార్టుపై ప్రదర్శించండి.*
- *వివిధ కార్యక్రమాలలో ఆహారపదార్థాలు ఏ విధంగా వృథా అవుతున్నాయో పరిశీలించండి. దీనివల్ల జరిగే నష్టాల గురించి తెలుసుకొని రాసి ప్రదర్శించండి.*
- *వివిధ దేశాలకు చెందిన జెండాలు సేకరించండి. వీటి మధ్య పోలికలతో పట్టికను తయారుచేయండి.*

*పై ప్రశ్నలను విశ్లేషించండి. ప్రాజెక్టు పనుల స్వభావాన్ని తెలుపండి.*

**స్వభావం:–** పై ప్రశ్నలను విశ్లేషిస్తే ప్రాజెక్టు పనుల స్వభావాన్ని కింది విధంగా మనం అర్థంచేసుకోవచ్చు.

- ప్రాజెక్టు పనులు వివిధ కృత్యాల సమాహారం.
- ప్రాజెక్టు పనులు వివిధ సామర్థ్యాల సమాహారం కూడా.
- పరిశీలించడం, సేకరించడం, అన్వేషించడం, నమోదుచేయడం, విశ్లేషించడం, నిర్ధారించడం వంటి కృత్యాలతో కూడి ప్రాజెక్టు పనులున్నాయి.
- వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం, వంటి భాషానైపుణ్యాలతో కూడి ప్రాజెక్టు పనులుంటాయి.
- పాఠ్యపుస్తకాల పరిధిని దాటి పరిసరాల ద్వారా, అదనపు పఠన సామగ్రి అనగా బాలసాహిత్యం, వార్తాపత్రికలు మొదలగు వాటిని చదవడానికి ప్రోత్సహించేలా ప్రాజెక్టు పనులున్నాయి.
- స్వతంత్ర్య పాఠకులుగా ఎదగడానికి, భాషాభిరుచిని, పఠనాభిలాషను పెంపొందించడానికి తోడ్పడతాయి.
- తెలుసుకొన్న వాటిని, చదివిన వాటిని క్రమపద్ధతిలో సొంతంగా రాయడానికి తోడ్పడతాయి.
- పిల్లలు నివేదికలు తయారుచేయడం, పట్టికల రూపంలో సమాచారాన్ని ప్రదర్శించడం వంటి సామర్థ్యాలు వృద్ధి చెందుతాయి.
- తోటి వారితో కలిసి పనిచేసేలా, ఒకరికొకరు సహకరించుకునేలా తోటి వారి నుండి నేర్చుకునేలా దోహదపడతాయి.
- ఇతర సబ్జెక్టులకు సంబంధించిన అవగాహనను పెంపొందించడానికి తోడ్పడతాయి.

### ప్రాజెక్టుపనులను ఎలా నిర్వహించాలి?

- ప్రాజెక్టు పనులను ఇంటి పనిగా ఇవ్వాలి.
- పాఠం పూర్తయిన రోజు అనగా ఐదవ రోజు ఇంటి పనిగా ఇవ్వాలి.
- ఇంటి పనిగా ఇచ్చే ముందు పిల్లలకు ఏం చేయాలి? ఎలా చేయాలో సూచనలిచ్చి అర్థం చేయించాలి.
- ప్రాజెక్టు పని కాఠిన్యతా స్థాయిని బట్టి వ్యక్తిగతంగా లేదా జట్టుపనిగా ఇవ్వాలి.
- జట్టు పనులుగా ఇచ్చినప్పుడు ఆ ప్రాజెక్టు పనిని పూర్తి చేయడానికి జట్టులోని సభ్యులు ఎవరెవరు ఏమేం చేయాలో స్పష్టంగా చెప్పాలి.
- ప్రాజెక్టుపనిని పూర్తిచేసిన తర్వాత 8వ రోజు పునశ్చరణ సమయంలో పిల్లలతో ప్రదర్శింపజేయాలి.
- అయితే దీని ప్రదర్శనకంటే ముందు మధ్య మధ్యలో పిల్లలను అడిగి తెల్సుకోవాలి.

- పిల్లలు ప్రాజెక్టు పనులను ప్రదర్శించేటప్పుడు దోషాలుంటే సవరించాలి. అవసరమైన సలహాలు, సూచనలు అందించాలి.
- పిల్లలతో ప్రదర్శన చేయించిన రోజునాడే తదుపరి 45 నిమిషాల సమయంలో ప్రాజెక్టుపని గురించి నివేదిక రాయించాలి.
- ఈ నివేదికలో తాము ఏమేమి చేశారో అనగా ఏం చదివారు? ఎవరిని కలిసారు? ఏం అడిగారు? ఈ ప్రాజెక్టుపని ద్వారా వాళ్ళు ఏం తెల్సుకున్నారు? వంటి వివరాలతో నివేదికను రాయించాలి.
- ఇలా రాసిన నివేదికలను పిల్లల పోర్టు ఫోలియోల రూపంలో భద్రపరచాలి. లేదా పుస్తక సంకలనం లాగా తయారుచేసి తరగతిగదిలో ప్రదర్శించాలి.

## 9. నేనివి చేయగలనా?

పాఠ్యపుస్తకాలు పిల్లలు నేర్చుకోవడానికి తోడ్పడే సాధనం. తమ పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు? ఎంతవరకు నేర్చుకుంటున్నారు? అని తల్లిదండ్రులు తెల్సుకోవడానికి ఉపయోగపడే సాధనం కూడా! సాధారణంగా ఒక పాఠం పూర్తయిందా లేదా అనే విషయం తల్లిదండ్రులకు తెలుస్తుంది. పిల్లలైనా చెప్పగల్గుతారు. అయితే ఇటు పిల్లలకు అటు వారి తల్లిదండ్రులకు ఒక పాఠం పూర్తయిన పిదప ఏం నేర్చుకున్నారు? అని తెల్సుకునే అవకాశం గత వాచకాల్లో లేదు. ఎందుకు బోధిస్తున్నారో ఉపాధ్యాయులకు మాత్రం తెల్సి ఉంటుంది. తాము అనుకున్న ఈ లక్ష్యాలు తరగతిలో ఎంత శాతం మంది చేయగలరు? అనే అంశంపై సాధారణంగా దృష్టిపెట్టడం చాలా అరుదుగా జరుగుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని పిల్లలు ఒక పాఠం పూర్తయిన పిదప తామేమి నేర్చుకున్నారో తమనుతాము స్వంతంగా అంచనా వేసుకోవడానికి అనగా స్వీయమూల్యాంకనం చేసుకోవడానికి వీలుగా భాషా సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకొని **'నేనివి చేయగలనా?'** అభ్యాసాలు రూపొందించారు. దీని ఆధారంగా ఉపాధ్యాయులుకూడా సామర్థ్యాల వారీగా పిల్లల స్థాయిని అంచనా వేయడానికి అవకాశం లభిస్తుంది. అట్లే తల్లిదండ్రులకు కూడా బోధించిన పాఠం ద్వారా తమ పిల్లలు ఏ సామర్థ్యాలు పొందారో తెల్సుకోవడం సాధ్యమవుతుంది.

### వీటిని ఎలా నిర్వహించాలి?

- నేనివి చేయగలనా? లోని ఒక్కొక్క వాక్యాన్ని తరగతిలో చదివి వినిపించాలి.
- పిల్లలు వాటిని చేయగల్గితే ఔను వద్ద, చేయలేకుంటే కాదు వద్ద '✓' గుర్తును పెట్టమనాలి.
- తరువాత ఒక్కొక్క అంశాన్ని ఎంత మంది '✓' పెట్టారో చేతులెత్తమనాలి.
- చేతులెత్తినవారి సంఖ్యను లెక్కించాలి. ఒక అంశంలో 80% కంటె తక్కువ మంది చేతులెత్తితే దానిపై పునరభ్యాసం కల్పించాలి.

### ముగింపు :

పాఠ్యపుస్తకంలో అభ్యాసాలు చాలా కీలకమైనవి. వీటి సాధన అత్యవసరమని గుర్తించాలి. వీటిపై అభ్యాసం కల్పించడం ద్వారానే పిల్లల్లో భాషాపరంగా ఆశించిన సామర్థ్యాలను సాధించగలం. ఏ పాఠం బోధించినా ఆ పాఠానికి కేటాయించిన పీరియడ్లలో ఎక్కువ భాగం సుమారు 70శాతం సమయాన్ని అభ్యాసాలకు కేటాయించాలి. అప్పుడే భాషా లక్ష్యాలు నెరవేరుతాయి.

# 3 పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు

భాషా విద్యా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళికా పరిధి పత్రం 2011 భాషా విద్యాప్రమాణాలను తరగతి వారీగా నిర్ణయించింది. 4వ తరగతి స్థాయికి, 5వ తరగతి స్థాయికి తగిన ఇతివృత్తాలను పాఠ్యప్రణాళికలో పొందుపరచింది. 4వ, 5వ తరగతుల తెలుగు పాఠ్యపుస్తకాలలో ఇచ్చిన పాఠాల వివరాలు, వాటి ఇతి వృత్తాలు, వాటిద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల వివరాలు కింది పట్టికలలో చూడండి.

*పాఠాల ఇతివృత్తాలు ఏమిటి? ఏయే పాఠాల ద్వారా ఏయే సామర్థ్యాలు సాధించబడాలి?*

**4వ తరగతి పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు**

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 1. | వర్షాలు (గేయం) | • ప్రకృతి<br>• ప్రకృతి లోని అందాలను ఆస్వాదించడం పులకరించి, ఆనందించడం. | ♦ గేయాన్ని రాగయుక్తంగా పాడగలగాలి. వర్షం గురించి మాట్లాడగలగాలి.<br>♦ గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ వర్షాలను గురించి సొంత మాటల్లో రాయగలగాలి. |
| ♦ | పడవలు చేద్దాం (గేయం) (చదువు – ఆనందించు) | • ఆసక్తిని కలిగించడం<br>• పిల్లల ఆసక్తులను వెలికి తీయడం<br>• అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించడం | ♦ గేయాన్ని స్పష్టంగా ఉచ్ఛారణ దోషం లేకుండా రాగ యుక్తంగా పాడగలగాలి.<br>♦ గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 2. | సూదికథ (కథ) | • హాస్య కథ<br>• పిల్లల్లో పఠనాసక్తిని వినోదాన్ని కలిగించడం<br>• 'సూదికథ' "పరమానందయ్య శిష్యులకథలు" నుండి గ్రహింపబడినది. | ♦ కథను సొంత మాటల్లో చెప్పగలగాలి, పొడగించగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి, చదువుటలో తప్పొప్పులు గుర్తించగలగాలి.<br>♦ పరమానందయ్య శిష్యుల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ సూదికథను సంభాషణ రూపంలో రాయగలగాలి. |
| 3. | బాల తిమ్మరుసు (కథ) | • సృజనాత్మకత<br>• పిల్లలోని సృజనాత్మక శక్తులను వెలికి తీయుట | ♦ కథను సొంత మాటల్లో చెప్పగలగాలి. సాధ్యమయ్యే పనులు సాధ్యంకాని పనులేవో చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. చదివిన దానికి ప్రశ్నలు రాయగలగాలి.<br>♦ తిమ్మరుసు గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సంభాషణలు ఊహించి రాయగలగాలి. |
| 4. | చిన్నారి కల (కథనం) | • పర్యావరణం<br>• పిల్లల ఊహాశక్తిని పెంపొందించుట, పర్యావరణ కాలుష్యం పై జాగృతి కల్గించడం.<br>• పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం. | ♦ పాఠంలోని విషయాల ఆధారంగా వర్ణిస్తూ లేదా వివరిస్తూ మాట్లాడగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. పట్టికను నింపగలగాలి.<br>♦ తాను చేసే మంచి పనుల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ పక్షులకూ, ప్రజ్ఞకు మధ్య జరిగిన సంభాషణలను ఊహించి రాయగలగాలి. |
| ♦ | కవికోకిల సరోజిని నాయుడు (వ్యాసం) (చదువు – ఆనందించు.) | • దేశనాయకుల జీవిత విశేషాలు<br>• స్ఫూర్తి | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. సొంతంగా చెప్పగలగాలి. |
| 5. | జాతీయజెండా (గేయం) | • దేశభక్తి పెంపొందించడం<br>• జాతీయ జెండా ప్రాశస్త్యాన్ని, ఔన్నత్యాన్ని తెలుపడం. | ♦ గేయాన్ని రాగ, భావ యుక్తంగా పాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ ఆధారాలతో గేయాన్ని పొడిగించి రాయగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 6. | వినాయకచవితి (వ్యాసం) | • సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం.<br>• పండుగ ప్రత్యేకత తెల్పడం. | ♦ తనకు తెలిసిన పండుగలు జరుపుకునే విధానాన్ని చెప్పగలగాలి.<br>♦ చదివిన అంశం ఆధారంగా కారణాలు రాయగలగాలి. విషయానికి చెందిన పేరాలను గుర్తించగలగాలి.<br>♦ వినాయక చవితి పండుగ గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ మట్టితో వినాయకుని బొమ్మ చేసి రంగులు వేయగలగాలి. |
| ♦ | రంజాన్ (వ్యాసం) (చదువు ఆనందించు) | • పఠనాసక్తిని పెంపొందించడం.<br>• భిన్నమతాల సంస్కృతి, సంప్రదాయం, పండుగ ప్రాశస్త్యం తెల్పడం | ♦ ధారాళంగా చదవగలగాలి. భావం అర్థంచేసుకోగలగాలి. |
| 7. | ఆణిముత్యాలు (పద్యాలు) | • విలువలు<br>• నైతిక విలువలు పెంపొందింపచేయడం | ♦ పద్యాలను రాగ, భావయుక్తంగా పాడగలగాలి.<br>♦ పద్యాల భావాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ స్నేహితుని గురించి రాయగలగాలి.<br>♦ పద్యాల భావాలకు తగిన కథను రాయగలగాలి. |
| 8. | ఎలుక విందు (గేయ కథ) | • భాషాభిరుచి<br>• హాస్యం<br>• పిల్లలను ఆనందింప చేయడం. | ♦ గేయాన్ని లయబద్ధంగా రాగంతో పాడగలగాలి, కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. భావాలకు తగిన వాక్యాలను గుర్తించగలగాలి.<br>♦ గేయకథను సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ తొడుగులు (మాస్కులు) తయారు చేసుకొని గేయకథను నాటకీకరణ చేయగలగాలి. |
| ♦ | తెలుగు సంవత్సరాలు (వ్యాసం) (చదువు ఆనందించు) | • సంస్కృతి<br>• తెలుగు సంవత్సరాలు తెలుసుకోవడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ ఉచ్చారణ దోషరహితంగా చదవగల్గాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 9. | చిలుక సందేశం (గేయం) | • జీవవైవిధ్యం<br>• జీవులను కాపాడడం<br>• వృక్ష సంపద పెంచడం | ♦ గేయాన్ని లయబద్ధంగా పాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. ఇచ్చిన పదాలు వేటిగురించి చెబుతున్నాయో రాయగలగాలి.<br>♦ గేయసారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ గేయాన్ని నాటకీకరణ చేయగలగాలి. చిలుక బొమ్మను గీసి కవిత రాయగలగాలి. |
| ♦ | చిన్ని కృష్ణుడు (కథ) (చదువు - ఆనందించు) | • ఇతిహాసం<br>• పఠనాసక్తిని పెంపొందించడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి.<br>♦ పురాణ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి. |
| 10. | రైతు తెలివి (కథ) | • సమయస్ఫూర్తి<br>• భాషాభిరుచి పెంపొందించడం.<br>• జాతీయాలు, సామెతలు సమయస్ఫూర్తితో సందర్భానుసారంగా ఉపయోగించడం. | ♦ రైతు తెలివి కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. పాత్రల స్వభావాన్ని గురించి రాయగలగాలి.<br>♦ రైతు తెలివి కథను సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ జాతీయాలు, సామెతలు ఉపయోగిస్తూ కథను రాయగలగాలి. |
| 11. | మారిన అలవాటు (కథనం) | • పిల్లల స్వభావం<br>• వ్యక్తిత్వ నిర్మాణం<br>• సున్నితత్త్వ లక్షణాలు పెంపొందించుకోవడం<br>• తమ ప్రవర్తనలలోని లోపాలను సరిదిద్దుకోవడం | ♦ విద్యార్థి తన గురించి తాను సొంతంగా చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. తాను పాటించే మంచి అలవాట్లను గుర్తించగలగాలి.<br>♦ గోపిగురించి, తనలోని మంచి, చెడు అలవాట్లను గురించి సొంతంగా రాయగలగాలి.<br>♦ సూచించిన హావభావాలను గీయగలగాలి. చిత్రాలను గురించి నవ్వు కలిగించేలా వాక్యాలు రాయగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 12. | ఎవరు బాధ్యులు? (సంభాషణ) | • సామాజిక స్పృహ<br>• ప్రకృతి వనరులను, జీవరాశిని సంరక్షించుకోవడం | ♦ పాఠంలోని పాత్రల గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలోని సంభాషణలను ధారాళంగా చదవగలగాలి. సంఘటనలు, ఫలితాలు రాయగలగాలి.<br>♦ సామెతలను వివరించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ చెట్లను పెంచడం, విద్యుత్తు పొదుపు, రోడ్డు, పక్షులపై నినాదాలు రాయగలగాలి. |
| 13. | చక్రాల కుర్చీ (కథనం) | • వికలాంగుల మనోభావాలు తెల్సుకోవడం<br>• వికలాంగుల పట్ల సున్నితత్వం కలిగి ఉండాలి. వారిని అందరితోపాటు సమానంగా చూడగలగాలి. | ♦ చక్రాలకుర్చీ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. సునీత రోజువారి కార్యక్రమాన్ని రాయగలగాలి.<br>♦ సునీత గురించి సొంతంగా రాయగలగాలి.<br>♦ సునీతకు దుకాణుదారుకు మధ్య సంభాషణ రాయగలగాలి. |
| 14. | బొమ్మగుర్రం (కథ) | • పిల్లల స్వభావం<br>• ఇష్టమైన వాటిని ఇతరులతో పంచుకోవడంలో ఉన్న ఆనందం మరి దేనిలోనూ లేదని తెలుపడం. | ♦ రామి కథను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ బొమ్మగుర్రం కథను ధారాళంగా చదవగలగాలి, ఇచ్చిన వాక్యాలకు కారణాలు చెప్పగలగాలి.<br>♦ రామిగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ మట్టితో బొమ్మలు చేసి ఎలా తయారుచేశారో చెప్పగలగాలి.<br>♦ సూచనల ఆధారంగా బొమ్మలు గీయగలగాలి. వాటి గురించి చెప్పగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 15. | పల్లె చిత్రం (కథనం) | ● పిల్లల శక్తులు, కళలు.<br>● పిల్లల్లో దాగియున్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించడం, వాటిని పెంపొందించడం. | ♦ పల్లె చిత్రం కథను సొంతమాటల్లో చెప్పగలగాలి. సక్రూలో నచ్చిన గుణాలను గురించి చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. దేని తరవాత ఏమి జరిగిందో చెప్పగలగాలి.<br>♦ సక్రూ గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సూచనలకు తగిన చిత్రాన్ని గీసి, రంగులు వేసి దాని గురించి రాయగలగాలి. |
| ♦ | చిత్రకళ (వ్యాసం) (చదువు - ఆనందించు) | ● కళలు<br>● చిత్రకళ గురించి తెలుసుకోవడం | ♦ ధారాళంగా స్పష్టంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. |
| 16. | మాటల ప్రయాణం (కథనం) | ● సమాజం<br>● సామాజిక సంస్థలు అందించేసేవలు తెలుసుకొనుట. | ♦ తపాలా కార్యాలయంద్వారా పొందే సేవల గురించి చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ తపాలా వ్యవస్థను గురించి, మనం పొందే సేవలగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం రాయగలగాలి. |

## 5వ తరగతి

### పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 1. | స్వతంత్రోత్సవం (గేయం) | • దేశభక్తి<br>• దేశభక్తి భావాన్ని పెంపొందించడం. | ♦ గేయాన్ని రాగంతో పాడగలగాలి. అభినయం చేయగలగాలి.<br>♦ పాఠాన్ని భావయుక్తంగా చదవగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ చిత్రం గీసి రంగులు వేసి దాని గురించి రాయగలగాలి. |
| ♦ | తెలివైన జవాబు (కథ) (చదువు - ఆనందించు) | • సృజనాత్మకత | ♦ స్పష్టంగా, ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. |
| 2. | సహవాసం (కథనం) | • మానవ సంబంధాలు<br>• సజ్జనుల సహవాసంతో కలిగే ప్రయోజనం. | ♦ 'సహవాసం' కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో సామెతలు, జాతీయాలు గుర్తించగలగాలి, ఎవరెవరు ఎలాంటివారో రాయగలగాలి.<br>♦ వ్యక్తులస్వభావాలు పోల్చి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ వ్యక్తుల స్వభావాలు పోల్చి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గ్రీటింగ్ కార్డులు తయారు చేసి శుభాకాంక్షలు తెలుపగలగాలి. |
| 3. | త్రిలింగాలు (వ్యాసం) | • దర్శనీయస్థలాలు<br>• వివిధ ప్రాంతాల ప్రాశస్త్యాన్ని తెలుసుకోవడం. | ♦ త్రిలింగక్షేత్రాల గురించి సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని చదివి ప్రాంతాల వివరాలను పట్టికలో రాయాలి.<br>♦ త్రిలింగక్షేత్రాల్లో తాను చూసిన క్షేత్రం గురించి లేదా చూసిన మరో ప్రదేశం గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గేయాన్ని పొడిగించి రాయగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 4. | మాతోట (గేయం) | • పర్యావరణం<br>• ప్రకృతిపై ప్రేమ, ఆరాధన పెంపొందించుకోవడం.<br>• పర్యావరణ పరిరక్షణ | ♦ గేయాన్ని రాగయుక్తంగా పాడగలగాలి. సమర్థిస్తూ మాట్లాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి, ప్రాస పదాలను, భావానికి సంబంధించిన పాదాలను గేయంలో గుర్తించగలగాలి.<br>♦ గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ తోట అందాలను గురించి కవిత / గేయం రాయగలగాలి. |
| ♦ | శిబి చక్రవర్తి (కథ) (చదువు – ఆనందించు) | • మానవీయ విలువలు | ♦ స్పష్టంగా, ధారాళంగా చదవగలగాలి.<br>♦ కథలోని మానవతావిలువలను అర్థం చేసుకోగలగాలి. |
| 5. | గోపీడప్పు కథ (కథ) | • పిల్లలస్వభావం<br>• పిల్లలు స్వచ్ఛమైన, కపటం కల్మషంలేని స్వభావం కలిగి ఉంటారు, వారి నేపథ్యాన్ని అర్థం చేసుకోవడం. | ♦ గోపి డప్పు కథను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో ఎవరు, ఎవరితో ఏమన్నారో గుర్తించగలగాలి. పాఠంలోని ముఖ్యమైన సంఘటనలను గుర్తించగలగాలి.<br>♦ గోపి గురించి సొంతమాటల్లో రాయగలగాలి. కథను పొడిగించగలగాలి.<br>♦ సంఘటనకు సంభాషణలు రాయగలగాలి. డప్పు తయారుచేసి దాన్ని కొడుతూ పాట పాడగలగాలి. |
| 6. | అన్నం (వ్యాసం) | • శాస్త్రీయత<br>• అన్నం విలువ, రైతువిలువ, పంట పండించడంలోని వ్యయప్రయాసల్లోని శాస్త్రీయతను తెలుసుకోవడం. | ♦ తన అనుభూతులను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠం ఆధారంగా వరి పండించే విధానాన్ని క్రమపద్ధతిలో రాయగలగాలి.<br>♦ వరి పండించే విధానాన్ని, రైతు గొప్పదనం గురించి సొంత మాటల్లో రాయగలదాలి.<br>♦ ఆహారం, వృథా చేయకూడదని నినాదాలు రాయగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 7. | జెండావెంకయ్య (వ్యాసం) | • దేశభక్తి<br>• స్ఫూర్తి, విలువలు<br>• దేశ నాయకులనుండి స్ఫూర్తి పొందడం<br>• జాతీయజెండా విలువ తెలుసుకోవడం | ♦ జాతీయ జెండాగురించి, జెండా ఎప్పుడెప్పుడు ఎగురవేస్తారో చెప్పగలగాలి.<br>♦ పాఠంచదివి ఏ సంవత్సరంలో ఏ సంఘటన జరిగిందో పట్టిక తయారు చేయగలగాలి.<br>♦ పింగళి వెంకయ్యగారి గురించి, జెండాగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఆహ్వానపత్రికలు తయారు చేయగలగాలి. |
| 8. | మనసుంటే మార్గం ఉంది (లేఖ) | • వికలాంగుల ఆత్మగౌరవం<br>• వారిలో ఉండే నైపుణ్యాలు, పట్టుదల గురించి తెలుసుకోవడం | ♦ జ్యోత్స్న గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ లేఖల్లోని భావాన్ని గ్రహిస్తూ ధారాళంగా చదవగలగాలి.<br>♦ జ్యోత్స్నలాగా పట్టుదలతో తాను సాధించాలనుకున్న విషయాలను సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ తన అనుభూతులను తెలుపుతూ జ్యోత్స్నకు లేఖ రాయగలగాలి. |
| ♦ | సూక్ష్మబుద్ధి (కథ) (చదువు – ఆనందించు) | • పరిశీలనాశక్తి | ♦ విరామచిహ్నాలు పాటిస్తూ స్పష్టంగా చదవగలగాలి.<br>♦ కథను అర్థం చేసుకొని ఆనందించగలగాలి, ప్రశంసించగలగాలి. |
| 9. | సీతాకోక చిలుకలు (గేయకథ) | • జీవవైవిధ్యం<br>• జీవరాశిని కాపాడడం | ♦ గేయాన్ని రాగంతో పాడగలగాలి. అభినయం చేయగలగాలి.<br>♦ గేయాన్ని లయబద్ధంగా చదవగలగాలి.<br>♦ సీతాకోక చిలుకలను కవి వేటితో పోల్చారో చెప్పగలగాలి.<br>♦ సీతాకోకచిలుకల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గేయంలోని పదాల ఆధారంగా మరో గేయం / కవితను రాయగలగాలి. |

| క్రమ సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| ♦ | ఎండ (గేయం) (చదువు - ఆనందించు) | • ప్రకృతి<br>• భాషాభిరుచి పెంపొందించడం | ♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. రాగయుక్తంగా పాడగలగాలి. |
| 10. | నీడఖరీదు (కథ) | • హాస్యం<br>• పిల్లలను హాస్య సన్నివేశాలతో ఆనందింపజేయడం<br>• పఠనాసక్తిని, వినోదాన్ని కలిగించడం. | ♦ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ వ్యక్తుల స్వభావాన్ని తెలిపే వాక్యాలను పాఠంలో గుర్తించగలగాలి.<br>♦ కథను సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సన్నివేశ చిత్రంగీసి రంగులు వేయగలగాలి. దాని గురించి రాయగలగాలి. |
| 11. | ప్రయత్నిస్తే (కథనం) | • పిల్లల శక్తిసామర్థ్యాలు<br>• ప్రయత్నమనేది చాలా ముఖ్యమైనది<br>• పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియజేయడం. | ♦ ఎగ్జిబిషన్ గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో ఏపేరాలో ఏముందో చెప్పగలగాలి.<br>♦ అనుకున్నది సాధించడానికి ఏం చేయాలో సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఇచ్చిన ఆధారాలతో పోస్టరును తయారు చేయగలగాలి. |
| 12. | సంక్రాంతి (వ్యాసం) | • సంస్కృతి<br>• సంప్రదాయాలు<br>• మనం పండుగలను జరుపుకొనే విధానాన్ని గురించి తెలుసుకోవడం. | ♦ సంక్రాంతి పండుగగురించి చెప్పగలగాలి.<br>♦ పేరాకు శీర్షిక రాయగలగాలి.<br>♦ సంక్రాంతి పండుగ ప్రాధాన్యం గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఇచ్చిన ఆధారాలతో ప్రసంగ వ్యాసం రాయగలగాలి. |
| ♦ | క్రిస్మస్ (వ్యాసం) (చదువు - ఆనందించు) | • సంస్కృతి<br>• పండుగలు | ♦ ధారాళంగా చదవగలగాలి. భావం అవగాహన చేసుకోగలగాలి, చెప్పగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 13. | రామన్న కథ (కథనం) | • సహజ సంపదను, సహజ వనరులను కాలుష్యం నుండి కాపాడుకోవడం<br>• తమచుట్టూ జరుగుతున్న విషయాలపై స్పందించి ప్రశ్నించడం | ♦ రామన్న గురించి, మురికి వాడల్లోని సమస్యలను గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో రామన్న ఆలోచనలను ప్రశ్నలను గుర్తించగలగాలి.<br>♦ పల్లె, పట్నం మధ్య తేడాలను గుర్తించి, రామన్న గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ కాలుష్యభూతం బొమ్మగీసి దాని గురించి రాయగలగాలి. |
| 14. | నేను మీ ప్రియనేస్తాన్ని (ఆత్మకథ) | • పఠనాభిలాష<br>• పఠనాసక్తిని పెంపొందించడం | ♦ పుస్తకంలోని విషయాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. ఇచ్చిన విషయాలకుచెందిన వివరాలను పాఠంలో గుర్తించగలగాలి.<br>♦ పుస్తకాల ప్రాధాన్యత, గొప్పదనం గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ ఎంచుకున్న అంశాలకు ఆత్మకథ రాయగలగాలి. |
| 15. | వృథా చేయం (సంభాషణ) | • సామాజిక స్పృహ<br>• వనరులను పొదుపుగా వాడకం గురించి అవగాహన పొందడం. | ♦ పోస్టర్ల గురించి, విద్యుత్తు వినియోగంలో పొదుపు గురించి చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ ఎవరు ఎవరితో ఏమన్నారో చెప్పగలగాలి.<br>♦ మొక్కలు నాటడంపై పోస్టరును తయారుచేసి ప్రదర్శించగలగాలి.<br>♦ నీటి పొదుపుపై పోస్టరు తయారు చేయగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 16. | శతక పద్యాలు<br>(పద్యాలు) | • విలువలు<br>• నైతిక విలువలు పెంపొందించడం. | ♦ పద్యాలను రాగ, భావ యుక్తంగా చెప్పగలగాలి.<br>♦ పద్యాలను భావాలను చదువగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ పద్యభావాల ఆధారంగా సొంతమాటల్లో జవాబు రాయగలగాలి.<br>♦ పద్య భావాలకు తగిన కథను రాయగలగాలి. |
| ♦ | అన్నదమ్ముల కథ<br>(కథ)<br>(చదువు ఆనందించు) | • సమయస్ఫూర్తి<br>• తెలివిగా వ్యవహరించడంపై దృష్టిపెట్టడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావాన్ని అర్థంచేసుకొని ఆనందించగలగాలి, ప్రశంసించగలగాలి. |

పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు తెలుసుకున్నారు కదా! వీటిని సాధించడానికి పాఠాల వారీగా ప్రణాళికను రూపొందించుకోవాలి. వీటి ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి.

ప్రతి పాఠం ప్రారంభించడానికి ముందు సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఆలోచించుకోవాలి. పాఠం పూర్తైన పిదప ఇవి సాధించబడ్డాయో లేదో తెలుసుకోవలసి ఉంటుంది. ఇందుకనుగుణంగా నూతన పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రణాళికల గురించి తదుపరి యూనిట్‌లో తెలుసుకుందాం.

***భాష – ఆలోచన :***

*భాష ముందా? ఆలోచన ముందా? అను ప్రశ్న వాస్తవానికి కఠినమైనది. భాష మరియు ఆలోచనలు ఓ విధంగా వైయక్తికాలు మరియు ఒకదానిని ఒకటి ప్రభావితం చేస్తాయి. భాషలేని ఆలోచనను మనం ఊహించగలమా? శిశువుల ఉద్వేగ పార్శ్వాలను భాష స్పర్శిస్తుంది. వాటిని క్రియాశీలం (activate) చేస్తుంది. అలా వ్యక్తి ఆలోచించడానికి, దానికి అనుగుణంగా ఏదో ఒకటి చేయడానికి, సామాజిక సందర్భంలో జీవితాన్ని గడపడానికి భాష తోడ్పడుతుంది. ఆలోచన భాషను చైతన్యశీలిగా చేస్తుంది.*

***– భాష మరియు భాషా బోధన ఆధార పత్రం – 2011***

# 4 పీరియళ్ళ విభజన - ప్రణాళిక

బోధన సమర్ధంగా జరపడం, తద్వారా పిల్లల్లో ఆశించిన సామర్థ్యాలను అభివృద్ధిపరచడం సంపూర్ణంగా జరగాలంటే పకడ్బందీ ప్రణాళిక, పీరియడ్ల విభజన మరియు బోధనావ్యూహం అత్యంత ఆవశ్యకం. మనం రూపొందించుకొనే ప్రణాళిక పిల్లల స్థాయికి, ఆశించే సామర్థ్యాలకు, పాఠ్యాంశానికి కేటాయించిన సమయానికి, ఇచ్చిన అభ్యాసాలకు ఆ మాసంలోని పనిదినాల సంఖ్యకు అనుగుణంగా రూపొందించుకోవాలి. ప్రణాళికాబద్ధంగా, వ్యూహాత్మకంగా చేసే బోధన ఆశించిన ఫలితాలనిస్తుంది. ఇందుకు బోధనావ్యూహాలు ఎలా రూపొందించుకోవాలో ఆలోచిద్దాం.

- *4,5 తరగతులలో ఒక్కొక్క పాఠానికి ఎన్ని పీరియడ్లు అవసరమౌతాయి?*
- *ఎన్ని రోజుల కోసం ప్రణాళిక తయారుచేసుకోవాలి?*
- *తెలుగు భాషకు రోజు ఎంత సమయం లభిస్తుంది? ఏ పీరియడ్‌లో ఏం చేయాలి?*
- *వీటిలో ఏఏ సామర్థ్యాలపై పిల్లలకు అభ్యాసం కల్పించాలి?*
- *ఏదైనా ఒక పాఠాన్ని పరిశీలించండి. ఆ పాఠాన్ని పూర్తిచేయడానికి అనగా ఉన్ముఖీకరణ నుండి నేనివిచేయగలనా? వరకు ఎన్ని పీరియడ్లు అవసరమౌతాయి? ఏ పీరియడ్‌లో దేనిపై దృష్టిపెట్టాలి?*

- 160 పనిదినాలను దృష్టిలో పెట్టుకొని పాఠ్యపుస్తకాలను రూపొందించారు.
- విద్యాసంవత్సరంలోని 220 పనిదినాలలో కేవలం 160 పనిదినాలకు మాత్రమే బోధనావ్యూహాలను, ప్రణాళికలను రూపొందించుకోవాల్సి ఉంటుంది.
- తెలుగు భాషకు ప్రతిరోజు 45 నిమిషాల చొప్పున రోజుకు రెండు పీరియడ్లు అనగా మొత్తం 90 నిమిషాల సమయం లభిస్తుంది.
- బోధన ప్రణాళికనుు మొత్తం 90ని॥ల సమయాన్ని (సెషన్) దృష్టిలో పెట్టుకొని తయారు చేసుకోవాలి. మొదటి 45ని॥ల సమయాన్ని పిల్లల ఉన్ముఖీకరణకు, చిత్రంచూసి మాట్లాడించడం, పాఠంలోని చిత్రాలు చూసి కథను ఊహించమనడం, పాఠం చదివించడం, చర్చించడం, బోధించడం, వివరించడం, అభ్యాసకృత్యాలకు తగిన సూచనలను వివరించడం మొదలగు వాటికి వినియోగించుకోవాలి.

- తరవాత 45 నిమిషాలలో పిల్లలు అభ్యాసం చేయడానికి, చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక బోధనా కార్యక్రమాలను జట్లలోను / వ్యక్తిగతంగాను నిర్వహించుటకు ఉపయోగించుకోవాలి.
- 3,4,5 తరగతుల పాఠ్యపుస్తకాలలోని పాఠాలలోని విషయం కిందివరుస క్రమంలో ఉంటుంది.
    - ఉన్ముఖీకరణ చిత్రం, దానికి సంబంధించిన ప్రశ్నలు
    - అర్థాలు తెలుసుకోవడానికి, పాఠ్యాంశ విషయాన్ని ఊహించడానికి పిల్లలకు సూచనలు (వ్యక్తిగతంగా చదవడం, తెలియని పదాలను గుర్తించడం, పదాలు-అర్థాలు పట్టికలో వెతకడం ...... మొదలగునవి)
    - పాఠ్యాంశం
    - **'ఇవి చేయండి'** శీర్షికతో సామర్థ్యాల సాధనకోసం అభ్యాసాలు.
        - వినడం ఆలోచించి చెప్పడం
        - ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం.
        - ఆలోచించి రాయడం / స్వీయరచన
        - పదజాలం
        - సృజనాత్మకత
        - ప్రశంస
        - భాషను గురించి తెలుసుకుందాం
        - ప్రాజెక్టుపని
        - నేనివిచేయగలనా? (స్వీయ మూల్యాంకనం)
- వీటిని బోధించడానికి సుమారు 10 పీరియడ్లు అవసరమౌతాయి. ఏయే పీరియడ్లలో ఏ అంశాలపై దృష్టి పెట్టాలో ప్రణాళిక చేసుకోవాలి. సాధారణంగా పాఠ్యాంశ బోధనంటే పాఠంలోని విషయానికే ఎక్కువ పరిమితమౌతారు. కానీ దాంతోపాటు అభ్యాసాలపై కూడా పూర్తిగా దృష్టిపెట్టాల్సి ఉంటుంది. పాఠంలో విషయ వివరణకు పీరియడ్లను కేటాయించుకోవడంతో పాటు సామర్థ్యాల సాధనకు కూడా పీరియడ్లను కేటాయించుకోవాలి.
- ఉదాహరణకు ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడానికి ఒక పీరియడ్, అర్థ సంగ్రహణకు ఒక పీరియడ్, పాఠ్యాంశ చిత్రం గురించి మాట్లాడడంతోబాటు పాఠంలోని విషయాన్ని బోధించడానికి మూడు పీరియళ్ళు కేటాయించుకోవచ్చు. వీటితోబాటు మిగతా ఐదు పీరియళ్ళను అభ్యాసాల నిర్వహణకు కేటాయించుకోవాలి.
- ఇలా ప్రణాళిక చేసుకున్న పిదప ప్రతి పీరియడ్‌కు సోపానాల ప్రకారం బోధనా ప్రణాళికను రూపొందించుకొని బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఈ పని మొదటి 45 ని॥లలో జరగాలి. రెండవ 45ని॥లలో ఆరోజు బోధించిన అంశాలపై పిల్లలకు అభ్యాసం కల్పించాలి. ఇలా ప్రతి పాఠానికి 90 ని॥లకు సమయాన్ని విభజించుకొని పీరియడ్ల వారీగా ప్రణాళికలు రూపొందించుకొని బోధించాలి. వీటికి సంబంధించిన 4,5 తరగతులలోని పాఠాల వారీగా పీరియళ్ళ విభజన పట్టికను పరిశీలించండి.

***మీరు కూడా ఇదే విధంగా 3వ తరగతికి తయారు చేయండి.***

## 4వ తరగతి – పాఠాలవారీగా పీరియళ్ళ విభజన

| పాఠం సంఖ్య | పాఠం పేరు | ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడం, పాఠ్యాంశ పరిచయం - గేయం/ కథ... | పిల్లలూ!ఇలా చేయండి.పిల్లల బాహ్య పఠనం, ఉపాధ్యాయుని ఆదర్శపఠనం, పిల్లలు పాఠం చదవడం అర్థాలు తెలుసుకోవడం,వాక్యప్రయోగం | పాఠం చిత్రం గురించి మాట్లాడించడం కథను ఊహింపజేయడం, ♦ పాఠ్యబోధన - చర్చ అవగాహన ♦ పాఠ్యబోధన - చర్చ - అవగాహన ♦ ప్రాజెక్టు పని కేటాయింపు | ♦ వినడం - మాట్లాడడం అభ్యాసాలు చర్చ ♦ ధారాళంగా చదవడం అభ్యాసాలు చర్చ అవగాహన | ♦ స్వీయరచన చర్చ అవగాహన ఎడిటింగ్ | ♦ ప్రాజెక్టుపని ప్రదర్శన - చర్చ సరిచేయడం ♦ పదజాలం అభ్యాసాలు - చర్చ అవగాహన, ♦ ఇంటిపనిగా ప్రశంస | ♦ పునశ్చరణ ప్రశంసపై చర్చ అవగాహన ♦ సృజనాత్మకత - చర్చ - అవగాహన ఎడిటింగ్ | ♦ భాషను గురించి తెలుసుకుందాం చర్చ - అవగాహన ♦ నేనివి చేయగలనా? - పునరభ్యాసనం | అవసరమైన మొత్తం పీరియడ్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | వర్షాలు (గేయం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | పడవలు చేద్దాం! | | | 1 | | | | | | 1 |
| 2. | సూది కథ | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 3. | బాల తిమ్మరుసు | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 4. | చిన్నారికల | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | కవికోకిల సరోజినీనాయుడు | | | 1 | | | | | | 1 |
| 5. | జాతీయ జెండా | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 6. | వినాయకచవితి (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | రంజాన్ | | | 1 | | | | | | 1 |
| 7. | ఆణిముత్యాలు | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 8. | ఎలుక విందు | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | తెలుగు సంవత్సరాలు | | | 1 | | | | | | 1 |
| 9. | చిలుక సందేశం | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | చిన్ని కృష్ణుడు | | | 1 | | | | | | 1 |
| 10 | రైతు తెలివి | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 11 | మారిన అలవాటు | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 12 | ఎవరు బాధ్యులు? | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 13 | చక్రాల కుర్చీ | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 14 | బొమ్మగుర్రం | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 15 | పల్లె చిత్రం | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | చిత్ర కళ | | | 1 | | | | | | 1 |
| 16 | మాటల ప్రయాణం | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| | మొత్తం | | | | | | | | | 166 |

## 5వ తరగతి – పాఠాలవారీగా పీరియళ్ళ విభజన

| పాఠం సంఖ్య | పాఠం పేరు | ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడం | పిల్లలూ!ఇలా చేయండి. పిల్లల బాహ్య పఠనం, ఉపాధ్యాయుని ఆదర్శపఠనం, పిల్లలు పాఠం చదవడం అర్థాలు తెలుసుకోవడం,వాక్యప్రయోగం | పాఠం చిత్రం గురించి మాట్లాడించడం కథను ఊహింపజేయడం, ♦ పాఠ్యబోధన – చర్చ అవగాహన ♦పాఠ్యబోధన – చర్చ – అవగాహన ♦ప్రాజెక్టు పని కేటాయింపు | ♦వినడం – మాట్లాడడం అభ్యాసాలు చర్చ ♦ధారాళంగా చదవడం అభ్యాసాలు చర్చ అవగాహన | ♦స్వీయరచన చర్చ అవగాహన ఎడిటింగ్ | ♦ ప్రాజెక్టుపని ప్రదర్శన – చర్చ సరిచేయడం ♦పదజాలం అభ్యాసాలు – చర్చ అవగాహన, ♦ ఇంటిపనిగా ప్రశంస | ♦పునశ్చరణ ప్రశంసపై చర్చ అవగాహన ♦సృజనాత్మకత – చర్చ – అవగాహన ఎడిటింగ్ | ♦భాషను గురించి తెలుసుకుందాం చర్చ – అవగాహన ♦నేనివి చేయగలనా? – పునరభ్యాసనం | అవసరమైన మొత్తం పీరియడ్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | స్వతంత్రోత్సవం (గేయం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | తెలివైన జవాబు (కర) | | | 1 | | | | | | 1 |
| 2. | సహవాసం (కథనం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 3. | త్రిలింగాలు (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 4. | మాతోట (గేయం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | శిబి చక్రవర్తి | | | 1 | | | | | | 1 |
| 5. | గోపీడప్పు (కథ) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 6. | అన్నం (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 7. | జెండావెంకయ్య (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 8. | మనసుంటే మార్గం ఉంది (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | సూక్ష్మబుద్ధి (కథ) | | | 1 | | | | | | 1 |
| 9. | సీతాకోకచిలుకలు (గేయకథ) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | ఎండ (గేయం) | | | 1 | | | | | | 1 |
| 10 | నీడ ఖరీదు (కథ) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 11 | ప్రయత్నిస్తే (కథనం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 12 | సంక్రాంతి (వ్యాసం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | క్రిస్మస్ (వ్యాసం) | | | 1 | | | | | | 1 |
| 13 | రామన్న కథ (కథనం) | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 14 | మీ ప్రియనేస్తాన్ని | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 15 | వృధాచేయం | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| 16 | శతక పద్యాలు | 1 | 1 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 10 |
| ♦ | అన్నదమ్ముల కథ | | | 1 | | | | | | 1 |
| | మొత్తం | | | | | | | | | 166 |

భాషకు కేటాయించిన 90 నిమిషాల సమయంలో మొదటి 45 నిమిషాల పీరియడ్‌లో నిర్వహించాల్సిన బోధనాభ్యసన ప్రక్రియల గురించి రెండవ 45 నిమిషాల పీరియడ్‌లో దానికి అనుబంధంగా ఆరోజు నిర్వహించిన బోధనాంశపై అభ్యాసాలను కల్పించడం గురించి ప్రణాళిక చేసుకోవాలి. దీనికి సంబంధించిన 5వ తరగతిలోని స్వతంత్రోత్సవం పాఠానికి పీరియళ్ళ వారీగా ప్రణాళిక చూడండి.

## 5వ తరగతి – పాఠ్య ప్రణాళిక – తెలుగు

**1. పాఠం పేరు : స్వతంత్రోత్సవం**

**2. మొత్తం పీరియళ్ళు : 10**

**3. సాధించాల్సిన సామర్థ్యాలు (3వ అధ్యాయంలో ఉన్నాయి)**

**4. పీరియళ్ళ వారీ విభజన**

| పీరియడ్ సంఖ్య | మొదటి 45 ని॥లు<br>బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ | రెండవ 45 ని॥లు<br>పిల్లలకు అభ్యాసం |
|---|---|---|
| 1. | ♦ ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడం, చర్చ<br>♦ గేయం పరిచయం చేయడం<br>♦ పాడించడం | ♦ మాట్లాడించిన ఉన్ముఖీకరణ చిత్రంలోని పదాల పేర్లను రాయడం. వాక్యాలు రాయడం.<br>♦ చిత్రంలోని అంశాల గురించి / వ్యక్తుల గురించి వాక్యాలు రాయడం.<br>♦ చిత్రం గురించి రాయడం / సంభాషణలు రాయడం. |
| 2. | ♦ "పిల్లలూ! ఇలా చేయండి" నిర్వహణ.<br>♦ పాఠం చిత్రం గురించి మాట్లాడించడం కథను ఊహింపజేయడం<br>• పిల్లలచే బాహ్యపఠనం<br>• ఉపాధ్యాయుని ఆదర్శపఠనం<br>♦ పిల్లలు పాఠం చదవడం<br>• అర్థంకాని పదాల కింద గీత గీయడం<br>• నిఘంటువు ద్వారా అర్థాలు గ్రహించడం. పదాల అర్థాలను సందర్భోచిత వాక్యాల ద్వారా చర్చించడం,<br>• గేయం పాడించడం | ♦ పదాలకు అర్థాలను రాయడం.<br>♦ సొంతవాక్యాలు రాయడం.<br>♦ సరైన పదాలతో జతపరచడం. |
| 3. | ♦ పాఠ్య బోధన – గేయం పాడించడం, వివరణ (కీలక పదాలు, వాక్యాల గురించి ఆలోచింపచేసే ప్రశ్నల ద్వారా చర్చ నిర్వహించాలి) | • పాఠం చిత్రం ఆధారంగా పదాలు, వాక్యాలు రాయడం<br>♦ చిత్రంలోని పాత్రల మధ్య సంభాషణలు రాయడం.<br>• చిత్రం గీయించడం / చిత్రం గురించి రాయడం. |
| 4. | ♦ పాఠ్య బోధన – చర్చ – అవగాహన (కీలక పదాలు, వాక్యాల గురించి ఆలోచింపచేసే ప్రశ్నల ద్వారా చర్చ నిర్వహించాలి) | • గేయ చరణాలు ఖాళీలు పూరించడం.<br>• గేయం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయడం.<br>• ఆరోజు పాఠం సారాంశం రాయడం. |
| 5. | ♦ పాఠ్య బోధన – చర్చ – అవగాహన (కీలక పదాలు, వాక్యాల గురించి ఆలోచింపచేసే ప్రశ్నల ద్వారా చర్చ నిర్వహించాలి)<br>♦ ప్రాజెక్టు పని కేటాయింపు (ఇంటిపని) | • గేయ పాదాలు పూరించడం.<br>• గేయం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు రాయడం.<br>• ఆరోజు పాఠం సారాంశం రాయడం. |

| పీరియడ్ సంఖ్య | మొదటి 45 ని॥లు<br>బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ | రెండవ 45 ని॥లు<br>పిల్లలకు అభ్యాసం |
|---|---|---|
| 6. | ♦ వినడం - మాట్లాడడం, అభ్యాసాలు-చర్చ<br>♦ చదవడం అభ్యాసాలు - చర్చ - అవగాహన | ♦ ధారాళంగా చదవడం - అర్థంచేసుకొని చెప్పడం. అభ్యాసాలను పిల్లలు వ్యక్తిగతంగా రాయడం. |
| 7. | ♦ స్వీయరచన - ప్రశ్నలపై చర్చ - అవగాహన<br>♦ జట్లలో రాయించడం - ప్రదర్శన<br>♦ సరిదిద్దడం (ఎడిటింగ్) | ♦ స్వీయరచనకు సూచించిన అభ్యాసంలోని ప్రశ్నలకు పిల్లలు వ్యక్తిగతంగా సమాధానాలు రాయడం. |
| 8. | ♦ ప్రాజెక్టుపని ప్రదర్శన - చర్చ - సరిచేయడం<br>♦ పదజాలం అభ్యాసాలపై - చర్చ - అవగాహన<br>♦ ప్రశంసను ఇంటిపనిగా ఇవ్వడం | ♦ పాఠ్య పుస్తకంలోని పదజాలం అభ్యాసాలను పిల్లలు వ్యక్తిగతంగా రాయడం.<br>♦ ప్రాజెక్టుపని నివేదిక రాయడం. |
| 9. | ♦ ప్రశంస జవాబులను ప్రదర్శంపజేయడం<br>♦ సృజనాత్మకత అభ్యాసంపై - చర్చ - అవగాహన (జట్టుపని)<br>♦ సరిదిద్దడం (ఎడిటింగ్) | ♦ సృజనాత్మకత అభ్యాసంలోని వాటిని పిల్లలు వ్యక్తిగతంగా రాయడం / ప్రదర్శన. |
| 10. | ♦ భాషను గురించి తెలుసుకుందాం - అభ్యాసంపై చర్చ - అవగాహన (పూర్తి తరగతి కృత్యం)<br>♦ నేనివి చేయగలనా? అంశాల నిర్వహణ<br>♦ పునరభ్యాసం | • భాషాభాగాలు (నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణం) గుర్తించడం<br>• నామవాచకాలు, విశేషణాలు, క్రియలను పట్టికలో రాయడం.<br>• పునరభ్యసనం |

**5. ఉపాధ్యాయుడి తయారీ - అదనపు సమాచార సేకరణ**

**6. ప్రతిస్పందనలు**

ఈ అధ్యాయంలో పాఠాలవారీగా అవసరమైన పీరియళ్ళు, ఒక్కొక్క పీరియడ్‌లో దృష్టి పెట్టాల్సిన అంశాలు, 90 ని॥ల కాలంలో మొదటి 45 ని॥లలో చేపట్టాల్సిన చర్యలు, అట్లే రెండవ 45 ని॥లకు సంబంధించిన అభ్యాసాన్ని కల్పించడం గురించి తెలుసుకున్నారు కదా! తదుపరి అధ్యాయంలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సోపానాలను, పీరియళ్ళ వారీగా ప్రణాళికలను తెలుసుకుంటారు.

# 5 బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సోపానాలు – ప్రణాళికలు

బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా జరగాలి. ప్రతీ పీరియడ్ కూడా సోపానాల ప్రకారం నిర్వహించాలి. దీనివల్ల ఆశించిన ఫలితాలు సక్రమంగా, వేగంగా సాధించడానికి అవకాశముంటుంది. ఒక్కొక్క పాఠానికి ఎన్ని పీరియళు ్ళ అవసరమైతాయో, ఏ పీరియడ్‌లో దేనిపై అవగాహన కల్పించాలో, తదుపరి పీరియడ్‌లో అభ్యాసం దేనిపై కల్పించాలో గత అధ్యాయంలో తెల్సుకొన్నాం. ఈ అధ్యాయంలో మొదటి 45 ని॥ల సమయంలో ఏఏ సోపానాల ప్రకారం బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలో, రెండవ 45 ని॥లలో పిల్లలకు అభ్యాసం కల్పించేటప్పుడు ఏమేం చేయాలో ఈ అధ్యాయంలో తెల్సుకొందాం. వీటిని తెల్సుకోడానికి ముందు పాఠంలోని విషయం అమరిక వాటి ప్రాధాన్యత గురించి ఆలోచించండి.

### ✦ ఉన్ముఖీకరణ చిత్రం ఉద్దేశం

ప్రతీపాఠం ఒక చిత్రంతో ప్రారంభమైతుంది. దాని కింద కొన్ని ప్రశ్నలు ఉంటాయి. ఇది ఉన్ముఖీకరణ చిత్రం. ఉన్ముఖీకరణ చిత్రం గురించి మాట్లాడించడం వల్ల పిల్లలు వినడం పట్ల, పాఠంపట్ల ఆసక్తిని కనబరుస్తారు. పాఠం పట్ల పిల్లల్ని సంసిద్ధుల్ని చేయడానికి ఉద్దేశించినది ఉన్ముఖీకరణ చిత్రం. పిల్లలలో భయం పోగొట్టి స్వేచ్ఛగా మాట్లాడించడానికి, ఆలోచించడానికి, అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి, సమర్థంగా మాట్లాడగల నైపుణ్యాన్ని పెంచడానికి పిల్లలందరినీ భాగస్వామ్యం చేయడానికి ఈ సోపానం ఉద్దేశించబడింది.

ఇందుకోసం చిత్రాన్ని గురించి మాట్లాడించడం కోసం చిత్రంలో ఏమేమి ఉన్నాయో పదాలు చెప్పించడం, ఎవరెవరు ఏం చేస్తున్నారో వాక్యాలు చెప్పించడం, పాత్రల మధ్య సంభాషణలు చెప్పించడం లేదా చిత్రం గురించి చెప్పించడం వంటివి జరగాలి.

### ✦ ఇలా చేయండి – పఠనకృత్యాలు – అర్థసంగ్రహణం – ఉద్దేశం

ఉన్ముఖీకరణ చిత్రం ద్వారా పాఠం చదవడానికి ఉద్యుక్తులైన పిల్లల్ని పాఠాన్ని సరైన ఉచ్చారణతో బాహ్య పఠనం చేయించాలి. తరవాత పిల్లలను మౌనంగా చదవమనాలి. చదివేటప్పుడు తెలియని పదాల కింద గీతగీయమని చెప్పాలి. పిల్లలకు అర్థంకాని పదాల అర్థాలను పాఠ్యపుస్తకం చివరలో నున్న **'పదాలు – అర్థాలు పట్టిక'**, ద్వారా లేదా తోటి పిల్లల ద్వారా లేదా నిఘంటువు చూడడం ద్వారా తెల్సుకొనేటట్లుచేయాలి. ఇంకా అర్థం కాని పదాలకు ఉపాధ్యాయుడు

సందర్భోచిత వాక్యాలతో అర్థాలు తెల్సుకొనేలా చేయాలి. దీని ద్వారా పిల్లల్లో స్వయం అధ్యయనం చేయడం, నిఘంటువును ఉపయోగించడం ఒక అలవాటుగా మారుతుంది. చదివించడాన్ని పెంపొందిస్తుంది.

## ✦ పాఠం చిత్రం గురించి మాట్లాడించడం, పాఠ్యాంశ బోధన - ఉద్దేశం

పాఠంలోని విషయాన్ని ప్రతిబింబించేలా పాఠ్యాంశ చిత్రాలు ఉన్నాయి. ఈ పాఠ్యాంశ చిత్రాలగురించి మాట్లాడించడం ద్వారా పిల్లలు ఆ పాఠం భావాన్ని / సారాంశాన్ని ముందుగా ఊహిస్తారు. దీనివల్ల ఆసక్తిగా బోధనాభ్యసన ప్రక్రియల్లో పాల్గొనడానికి ఉద్యుక్తులౌతారు. పాఠం చిత్రం గురించి మాట్లాడించిన తరవాత పాఠాల స్వభావాన్ని బట్టి (వివిధ ప్రక్రియల కనుగుణంగా) పాఠ్య బోధన చేయాలి. పాఠం చిత్రం గురించి మాట్లాడించడంలో చిత్రంలో ఏమేమి ఉన్నాయో పదాలను చెప్పించడం, ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో వాక్యాలు చెప్పించడం, పాత్రల మధ్య సంభాషణ చెప్పించడం జరగాలి. గేయం, పాటలు, పద్యాలను ముందుగానే పాడించడం, కథను ముందుగానే చెప్పడం... మొదలగు వ్యూహాలను పాఠ్యబోధనలో అమలుపరచాలి.

## ✦ అభ్యాసాల నిర్వహణ - అవగాహన

భాషా సామర్థ్యాలను సాధించడానికి అనువుగా అభ్యాసాలు ఉన్నాయి. ఈ అభ్యాసాలను వాటి స్వభావాలను బట్టి ఎలా నిర్వహించుకోవాలో అవగాహన చేసుకోవాలి. అభ్యాసాలు **'ఇవి చేయండి'** శీర్షికతో ఉన్నాయి.

1. **వినడం - మాట్లాడడం :-** పూర్తితరగతి కృత్యంగా నిర్వహించాలి.
2. **చదవడం :-** ముందుగా పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించి అవగాహన కల్పించాలి. అభ్యాసాల కాఠిన్యాన్ని బట్టి కొన్ని వ్యక్తిగతంగా, కొన్ని జట్లలో చేయించాలి.
3. **స్వీయరచన :-** ముందుగా పూర్తితరగతిలో ప్రశ్నలపై చర్చద్వారా అవగాహన కల్పించాలి. తర్వాత జట్లలో రాయించాలి. ప్రదర్శింపచేయాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా జవాబులు రాయించాలి.
4. **పదజాలం :-** అభ్యాసాల స్వభావాన్ని బట్టి పూర్తితరగతి / వ్యక్తిగత / జట్టుకృత్యాలుగా నిర్వహించాలి.
5. **సృజనాత్మకత :-** ముందు పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించి, జట్లలో రాయించాలి. ప్రదర్శింపజేయాలి. ఎడిటింగ్ చేశాక వ్యక్తిగతంగా రాయమనాలి. పిల్లలు రాసిన సృజనాత్మకత అంశాలను సంకలనం చేయాలి. ప్రదర్శించాలి, భద్రపరచాలి.
6. **ప్రశంస :-** ఇంటిపనిగా కేటాయించాలి. పునశ్చరణలో భాగంగా పూర్తి తరగతిలో ప్రదర్శింపజేయాలి.
7. **భాషను గురించి తెలుసుకుందాం :** ముందు పూర్తిగా తరగతి కృత్యంగా అవగాహన కల్పించిన తరవాత జట్లలోను లేదా వ్యక్తిగతంగా చేయించాలి.
8. **ప్రాజెక్టు పనులు :-** వాటి స్వభావాన్ని బట్టి వ్యక్తిగతంగాను, జట్లలోనూ చేయించవచ్చు. అది కూడా పాఠ్యబోధన పూర్తికాగానే కేటాయించాలి. పదజాలం అభ్యాసం చేయించేరోజున ప్రాజెక్టుపనిని ప్రదర్శింపజేసి చర్చించాలి. సరిచేయాలి. పిల్లల ప్రాజెక్టుపనులను పోర్టుఫోలియోలలో భద్రపరచాలి లేదా సంకలనం చేయాలి.

9. **'నేనివి చేయగలనా?' ఉద్దేశం :–** పిల్లలు తమ ప్రగతిని తామే అంచనా వేసుకోవడానికి వీలుగా 'నేనివి చేయగలనా?' పేరిట స్వీయమూల్యాంకనానికి సంబంధించిన అభ్యాసం పాఠ్యపుస్తకంలో ఉంది. దీని గురించి పిల్లలకు అవగాహన కల్పించి వాళ్ళని వాళ్ళే మూల్యాంకనం చేసుకోమని చెప్పాలి. దీని ద్వారా పిల్లల స్థాయిని విశ్లేషించడానికి, పునరభ్యాసం కల్పించడానికి అవకాశం ఉంటుంది. ఇందుకోసం పిల్లల్ని నేనివి చేయగలనా? లోని ఒక్కో అంశం చేయగలరో లేదో గుర్తించమనాలి. ఒకవేళ పిల్లలు 80 శాతం మంది ఏ అంశమైనా చేయలేకపోతే దానిపై పునరభ్యాసం కల్పించాలి.

పై అంశాల ఆధారంగా మొదటి 45 ని॥లకు చెందిన సోపాన క్రమాన్ని రెండవ 45ని॥ల సోపానాల గురించి తెలుసుకుందాం.

## మొదటి 45 ని॥ పీరియడ్ – బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ – సోపానాలు

**I. ఉపోద్ఘాతం**

- అ) పరిచయం / సంబోధన
- ఆ) ఉన్ముఖీకరణ
- ఇ) శీర్షిక ప్రకటన
- ఈ) నేపథ్యం, కవిపరిచయం
- ఉ) లక్ష్యాలు

లేక పునశ్చరణ (ముందురోజు ఇంటిపనిగా ఇచ్చిన అంశాలు, ప్రశంస, ప్రాజెక్టుపని ప్రదర్శన)

**II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన**

- అ) పాఠ్యాంశ చిత్రం గురించి మాట్లాడించడం (పదాలు / వాక్యాలు / సంభాషణ / కథ)
- ఆ) గేయం / పద్యం / పాట ............. ఉపాధ్యాయుడు పాడడం లేదా కథ చెప్పడం.
- ఇ) పిల్లలతో పాడించడం
- ఈ) పిల్లలతో బాహ్య పఠనం
- ఉ) ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం
- ఊ) పిల్లల మౌనపఠనం
- ఎ) పిల్లలు తెలియని పదాల కింద గీత గీయడం, అర్థాలు తెల్సుకోవడం
- ఏ) పాఠ్యాంశం పై చర్చ, అవగాహన (కీలక పదాలు / వాక్యాలు / సంఘటనపై చర్చ)

(లేదా)

**సామర్థ్యాల సాధనపై అభ్యాసం ( వినడం మాట్లాడడం, చదవడం, ఆలోచించి రాయడం, పదజాలం, సృజనాత్మకత, భాషను గురించి తెలుసుకుందాం, నేనివి చేయగలనా? అభ్యాసాలు)**

**అ) పూర్తి తరగతిలో చర్చ**

**ఆ) మేధోమథనం**

**ఇ) జట్టుపని**

**ఈ) జట్టుపని ప్రదర్శన**

**ఉ) సరిదిద్దడం (భావం / వాక్యం / పదాలు / అక్షరదోషాలు)**

**III. పిల్లల అవగాహన పరిశీలన :**

ఆరోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను తెల్సుకోవడం.

**IV. ఇంటిపని :** (ప్రశంస / ప్రాజెక్టుపని/ పద్యాలు - పాటలు కంఠస్థం చేయడం మొ॥నవి)

## రెండవ 45 ని॥ పీరియడ్ - చేయాల్సినపని

**I. ఉపాధ్యాయులు పిల్లలకు సూచనలు ఇవ్వడం.**

**II. పిల్లలతో వ్యక్తిగతంగా చేయించడం / రాయించడం**

**(ఉపాధ్యాయుడు వెనుకబడిన పిల్లల దగ్గర కూర్చొని చేయించాలి.)**

**III. పిల్లలు రాసిన అంశాల పరిశీలన**

ఇప్పటి వరకు పాఠంలోని విషయాల అమరిక వాటి ఉద్దేశాలు తెల్సుకొన్నారు. వీటి ఆధారంగా మొదటి 45 నిముషాలకు సంబంధించిన బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సోపానాలను తెల్సుకొన్నారు. అట్లే పిల్లలకు అభ్యాసం కల్పించాల్సిన రెండవ 45 నిముషాల సమయంలో ఏమేం చేయాలో / చేయించాలో కూడా అర్థం చేసుకొన్నారు. ఇప్పుడు 5, 4, 3 తరగతులకు చెందిన రెండేసి పాఠాల పీరియడ్ ప్రణాళికలు చూడండి. ఒక పాఠానికి ఎన్ని రోజులు అవసరమో, దాంట్లో మొదటి పీరియడ్, రెండవ పీరియడ్‌లో ఏమేం జరగాలో తెల్సుకొన్నారుకాబట్టి ఈ విధంగానే పీరియళ్ళ వారీగా ప్రణాళికలు ఉంటాయి. పరిశీలించండి. ఇవి అవగాహన కోసం ఉద్దేశించబడినవి. ఉపాధ్యాయులు తమ పాఠ్యాంశ స్వభావాన్నిబట్టి, తమ అనుభవాల ఆధారంగా మరిన్ని మంచి ఫలితాలు సాధించడానికి అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఈ ప్రణాళికల ప్రకారం పిల్లలకు బోధనాభ్యస ప్రక్రియలు నిర్వహించి, వాటి ఫలితాలను, ప్రభావాన్ని విశ్లేషించుకోవాలి. ఈ అనుభవాల ఆధారంగా మిగతా పాఠాలకు కూడా పీరియళ్ళ వారీగా ప్రణాళికలు రూపొందించాలంటే మనం ఆశించే భాషా సామర్థ్యాల సాధన సులువైతుంది.

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

మొదటిరోజు

మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా?

**2. ఉన్ముఖీకరణ :**

**చిత్రం గురించి మాట్లాడించడం :**

పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని ఒకటవ పేజీలోని చిత్రాన్ని పరిశీలించండి. నేనడిగే ప్రశ్నలకు జవాబులివ్వండి.

- చిత్రంలో ఎవరెవరున్నారు?
- చిత్రంలో ఉన్నవారి గురించి మీకు తెలిసింది చెప్పండి?
- చిత్రంలో ఉన్నవారు కాకుండా మీకు తెలిసిన ఇంకొంతమంది దేశనాయకుల పేర్లు చెప్పండి.
- దేశనాయకుల్లో మీకిష్టమైన వారెవరో చెప్పి, ఎందుకు ఇష్టమో చెప్పండి.
- స్వాతంత్ర్య పోరాటంలో దేశనాయకుల కృషిని గురించి రిపబ్లిక్ దినోత్సవం రోజున ఏమి మాట్లాడతారో ఒక్కొక్కరుగా మాట్లాడండి.
- రిపబ్లిక్ దినోత్సవం కాకుండా మీ పాఠశాలలో ఇంకా ఏఏ సందర్భాలలో జెండా పండుగ జరుపుకుంటారు.

***(ఉపాధ్యాయుడు పైవిధంగా పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలతో పాటు వీలైనన్ని అదనపు ప్రశ్నలను అడగాలి చిత్రాలను గురించి పదాలు, వాక్యాలు, సంఘటన / సంభాషణ / కథ చెప్పించాలి)***

**3. శీర్షికా ప్రకటన :**

శభాష్ పిల్లలూ! స్వాతంత్ర్యదినోత్సవం రోజున జెండాపండుగ జరుపుకుంటామని చక్కగా చెప్పారు. ఈరోజు ఆ 'స్వతంత్రోత్సవం' గురించి చక్కని గేయం ఒకటి నేర్చుకుందాం.

***(ఉపాధ్యాయుడు 'స్వతంత్రోత్సవం' అని పాఠం పేరు నల్లబల్లపై రాయాలి)***

**4. నేపథ్యం :**

పిల్లలూ! ఈ గేయాన్ని గురించిన నేపథ్యాన్ని తెలుసుకుందాం. అలాగే ఈ గేయాన్ని ఎవరు రాసారో చూద్దాం.

***(పిల్లలకు నేపథ్యాన్ని వివరించి అవగాహనను చిన్న ప్రశ్నలతో పరిశీలించాలి)***

**5. లక్ష్యాలు :**

పిల్లలూ! నేపథ్యం గురించి తెలుసుకున్నారు కదా! ఈ గేయపాఠం పూర్తయ్యేసరికి మీరందరూ

- ఈ గేయాన్ని రాగంతో పాడగలుగుతారు. అభినయించగలుగుతారు.
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలుగుతారు. చదువగలుగుతారు. రాయగలుగుతారు.
- గేయంలోని నూతన పదాలకు అర్థాలు తెలుసుకొని వాక్యాల్లో ఉపయోగించగలుగుతారు.
- గేయం ఆధారంగా చిత్రం గీసి రంగులు వేసి దాని గురించి రాయగలుగుతారు.

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

పిల్లలూ! ఈ గేయపాఠం ద్వారా మీరేం నేర్చుకోగలరో తెలుసుకున్నారు కదా!

**1. ఉపాధ్యాయుడు గేయాన్ని పాడడం :**

పిల్లలూ! నేను గేయాన్ని పాడుతాను. అందరూ శ్రద్ధగా వినండి.

***(ఉపాధ్యాయుడు రాగంతో పాడి వినిపించాలి)***

**2. పిల్లలతో పాడించడం :**

పిల్లలూ! నేను పాడింది విన్నారు కదా! మీరు కూడా నన్నునుసరిస్తూ పాడండి.

***(పిల్లలతో గేయం పాడించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

శభాష్ ! పిల్లలూ! గేయం చక్కగా పాడారు

- ఈ గేయ పాఠం పేరేమిటో చెప్పండి
- ఈ గేయం రాసిన వారెవరో చెప్పండి.
- ఈ గేయాన్ని కవి ఏ సందర్భంలో రాశారో తెలుపండి.

## IV. ఇంటిపని :

బాగా చెప్పారు పిల్లలూ ! మీరు ఈ రోజు నేర్చుకున్న గేయపంక్తులను కంఠస్థం చేయండి,

5వ తరగతి

## పిల్లలకు అభ్యాసం

మొదటిరోజు
రెండవ 45 ని॥లు

అ) పదజాలం

పిల్లలూ! ఉన్ముఖీకరణ చిత్రంలో ఎవరెవరున్నారు వాళ్లపేర్లు రాయండి. వారి గురించి ఒక వాక్యం రాయండి.

ఆ) స్వీయరచన

చిత్రంలోని వారిలో ఒకరిగురించి రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

*ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్వావలంబకులుగా ఉండాలని గిజూభాయిగారు పిలుపునిచ్చారు. మనం మన వివేకాన్ని వికసింపజేసుకోవాలి. మన కాళ్ళపై మనం నిలబడాలి. 'పిల్లల ఇంద్రియాలను వికసింపజేయడం అనగా, వారికి ఈ ప్రపంచాన్ని అవలోకించే విద్య గరపడం, వారి మానసిక శక్తులు అనగా బౌద్ధిక శక్తి, తులనాత్మకశక్తి, తార్కిక శక్తి, నిర్ణయాలు చేసుకునే శక్తిని అభివృద్ధి చేసుకోవడం, పిల్లలకు సాహిత్యం పట్ల ఆసక్తి కల్పించడం, భౌగోళిక పరిసరాలను వారు ప్రేమించేటట్లు చేయడం – ఈ అన్ని గుణాలను వికసింపజేయడం ఉపాధ్యాయుల కర్తవ్యంగా ఉండాలి. ఈ పని నర్సరీ స్కూళ్ళ నుంచే లేక మొదటి తరగతి నుంచే ప్రారంభించబడాలి. ఇదే ఆ పిల్లలకు ఆధారమైన శిక్షణగా ఉంటుంది. దీనిపైనే విషయ జ్ఞానం అనే భవనం నిర్మింపబడుతుంది'.*

*ఉపాధ్యాయుడు ట్యూషన్లు చెప్పడం అతడికి గౌరవప్రదమైన విషయం కాదు. ఎందుకంటే ట్యూషన్లు చెప్పించే తల్లిదండ్రులు అలాంటి ఉపాధ్యాయుడిని తమ దుకాణంలోని గుమస్తాకన్నా ఎక్కువగా ఏమీ గౌరవించరు.*

*ఉపాధ్యాయులు సతతం అధ్యయనశీలురుగా ఉండాలి. వారు విద్యాసంబంధమైన మంచి వ్యాసాలు చదువుతూ ఉండాలి. విద్యాశాఖే వారికి మంచి మంచి సూచనలు ఇచ్చే విధంగా పత్రికలు నిర్వహించాలి లేదా అలాంటి పత్రికలు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచాలి. ఐదైదు పాఠశాలలకు ఒకటిగా గ్రంథాలయం, పఠనాలయం ఏర్పాటు చేయవచ్చు. వాటిలో ఆ ప్రాంతపు ఉపాధ్యాయులు పుస్తకాలు చదువుకోవాలి. పత్రికలు చదువుకోవాలి. అలా విద్యా సంబంధమైన తమ పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ ఉండాలి. ఉపాధ్యాయులు ఎప్పుడు కూడా తమ బాల్యాన్ని మరువరాదు. వారికి గాని తమ బాల్యం గుర్తుంటే ఈనాడు తమ ఎదుట ఉన్న బాలల బాల్యాన్ని కూడా ఆదరించడం నేర్చుకుంటారు.*

*– గిరిధారిలాల్ వ్యాస్, బికనీర్, రాజస్తాన్.*

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

| రెండవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న నేర్చుకున్న గేయ పంక్తులను అందరూ కలిసి పాడండి.

## II. పాఠ్యాంశ బోధన-చర్చ-అవగాహన :

చక్కగా పాడారు పిల్లలూ!

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! ఈ గేయాన్ని పాడతాను శ్రద్ధగా వినండి.

**2. పిల్లలతో పాడించడం :**

పిల్లలూ! ఇప్పుడు నన్ననుసరిస్తూ పాడండి.

**3. పిల్లలతో బాహ్యపఠనం :**

పిల్లలూ! చక్కగా పాడారు. మరిప్పుడు నేను చెప్పినవారు గేయ పాఠాన్ని చదవండి.

***(పిల్లలచేత బాహ్య పఠనం చేయించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

***(ఆదర్శ పఠనం చేయాలి. స్పష్టమైన ఉచ్చారణతో చదవాలి.)***

**5. పిల్లల మౌన పఠనం :**

పిల్లలూ! ఇప్పుడు మౌనంగా గేయపాఠం చదవండి.

**6. అర్థ సంగ్రహణం :**

పిల్లలూ! మౌనంగా చదివారు కదా! మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను 131వ పేజీలో ఉన్న పదాలు-అర్థాలు పట్టికను చూసి రాయండి. తెలియని పదాలను మిత్రులతో చర్చించి రాయండి. అవసరమైతే నిఘంటువును ఉపయోగించి పదాలకు అర్థాలు రాయండి.

- **ఉపాధ్యాయుని అర్థవివరణ :**

  పిల్లలూ! పదాలకు అర్థాలను చర్చించి చక్కగా రాశారు. ఇంకా మీరు అర్థం తెలియని పదాలు ఉంటే చెప్పండి.

  ***(పిల్లలు అర్థాలను సందర్భోచిత వాక్యాల ద్వారా వివరించాలి. పిల్లలు రాసిన అర్థాలను చదివించి నల్లబల్లపై రాయాలి)***

- **పదాల అర్థాలను పిల్లలచే చదివించడం :**

  పిల్లలూ! ఇప్పుడు అన్ని పదాలకు అర్థాలు తెలిశాయి కదా! నల్లబల్లపై రాసిన పదాలను ఒక్కొక్కరుగా చదవండి.

  ***(పిల్లలచే చదివించాలి. నోటుపుస్తకంలో రాయించాలి)***

- **పదాలతో సొంత వాక్యాలు చెప్పించడం :**

  పిల్లలూ! పదాలు, అర్థాలు బాగా చదివారు. ఇప్పుడు ఈ పదాల నుండి ఒకరు ఒక పదాన్ని చదవండి. ఆ పదాన్ని ఉపయోగించి ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

  పిల్లలూ! బాగా చెప్పారు.

## III. పిల్లల అవగాహన, పరిశీలన : :

శభాష్ ! పిల్లలూ! సొంత వాక్యాలను అందరూ చక్కగా చెప్పారు.

ఇప్పుడు నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- కేతనం అంటే అర్థం ఏమిటో చెప్పండి.
- కేతనం అనే పదాన్ని ఉపయోగించి ఒక వాక్యం చెప్పండి.
- 'సవిత్రి' అంటే అర్థం ఏమై ఉంటుందో చెప్పండి.
- 'లాల్‌ఖిల్లా' అంటే ఏమిటో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ ! మీరు నోటుపుస్తకంలో రాసుకున్న పదాలకు అర్థాలను చదువుకొని రండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | రెండవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

అ) పదజాలం

**1. కింది పదాలకు అర్థాలను రాయండి, వాటితో సొంతవాక్యాలు రాయండి.**

**సవిత్రి, కేతనం, పోరు, ప్రమందిన, సత్తువ, ముదము, సమైక్యం, కారల**

**2. పాఠం ఆధారంగా మొదటి వరుస పదాలను రెండవ వరుస పదాలతో జతపరచండి.**

మొదటి వరుస : **స్వతంత్ర – పోరుల – పిశాచ – హృదంబు – ముదశ్రు**

రెండవ వరుస : **జార్పణ – దాస్యం – తర్పణ – యోధుల – ప్రమందిన**

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

| మూడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! గేయంలోని తెలియని పదాలకు అర్థాలు నేర్చుకున్నారు కదా! ఒక్కొక్కరు ఒక్కో పదాన్ని సొంతవాక్యాలలో ఉపయోగించి చెప్పండి. శభాష్ పిల్లలూ! చక్కగా చెప్పారు. నిన్న మనం పాడుకున్న గేయాన్ని అందరూ కలిసి పాడండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

**1. పాఠం చిత్రం గురించి మాట్లాడించడం :**

పిల్లలూ! గేయాన్ని బాగా పాడారు. ఇప్పుడు రెండవ పేజీలోని పాఠం చిత్రం చూడండి.

- చిత్రంలో ఏమేమి ఉన్నాయి? ఎవరెవరున్నారో చెప్పండి.
- చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు?
- మీరు ఎప్పుడైనా అలా పాటలు పాడిన సందర్భాలున్నాయా? ఎప్పుడు?
- పిల్లలు ఏ సందర్భాలలో పాటలు పాడుతున్నారో ఊహించి చెప్పండి.
- ఈ చిత్రాల ఆధారంగా ఈ పాఠంలో ఏ విషయం గురించి తెలియజేస్తున్నారో ఊహించి చెప్పండి.

**సంభాషణలు చెప్పించడం :**

- జెండా పట్టుకున్న పిల్లవాడితో ముందరున్న పిల్లవాడు ఏమి మాట్లాడుతున్నాడో ఊహించి చెప్పండి.

***(అనుబంధ ప్రశ్నలు వేస్తూ పిల్లలను మాట్లాడించాలి. పాఠంలోని చిత్రం ఆధారంగా పదాలు, వాక్యాలు, సంభాషణలు చెప్పించాలి)***

**2. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! చక్కగా చెప్పారు. పాఠం చిత్రం గురించి బాగా మాట్లాడారు. ఇప్పుడు గేయంలోని మొదటి నాలుగు పాదాలను నేను పాడతాను. వినండి.

**3. పిల్లలచేత పాడించడం :**

పిల్లలూ! పాడింది విన్నారు కదా! ఇప్పుడు నేను పాడింది అనుసరిస్తూ మీరూ పాడండి.

**4. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! బాగా పాడారు. ఈ నాలుగు పాదాలు నేనడిగినవారు చదవండి.

***(పిల్లలు చదివేటప్పుడు ఉచ్చారణ దోషాలు సవరించాలి)***

**5. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

***(ఉపాధ్యాయుడు స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి)***

**6. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! ఈగేయాన్ని మౌనంగా చదవండి.

**7. అర్థవివరణ :**

పిల్లలూ! గేయం నాలుగు పాదాలు చదివారు కదా! మీకేం అర్థం అయిందో చెప్పండి.

***(పిల్లలందరూ ఒక్కక్కరు ఒక్కో వాక్యం చెప్పేలా విద్యార్థులను ప్రశ్నించాలి)***

- పిల్లలూ! ఈ గేయం పేరు స్వతంత్రోత్సవం, కదా! స్వతంత్రోత్సవం అంటే మీకేం అర్థం అయిందో చెప్పండి.
- 'పవిత్ర భారత సవిత్రి' అని ఎవరిని ఉద్దేశించి కవి ఈ వాక్యం రాశారు?
- త్రివర్ణ కేతనం అంటే ఏమిటో చెప్పండి?
- ఈ గేయంలో త్రివర్ణ కేతనాన్ని దేనిపై ఎగురవేశారని చెప్పారు?
- త్రివర్ణ కేతనం మధ్యలో ఉండే గుర్తు ఏమిటి?
- 'పవిత్ర భారత సవిత్రి కోహో' అంటే మీకేం అర్థం అయిందో చెప్పండి.
- గేయం యొక్క నాలుగు పాదాల సారాంశం విన్నారు కదా! ఈ గేయ సారాంశాన్ని మీసొంత మాటల్లో నేనడిగినవారు చెప్పండి.
- గేయ సారాంశం బాగా చెప్పారు పిల్లలూ! 3వ పేజీలో ఉన్న సారాంశం చదివి మీ సొంతమాటల్లో చెప్పండి.

(కీలక పదాలు, కీలక భావనలను అర్థం చేయించి సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పించాలి, గేయానికనుగుణంగా పిల్లలు అభినయించడానికి ప్రోత్సహించాలి)

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! గేయ సారాంశాన్ని చదివి మీ సొంతమాటల్లో చక్కగా చెప్పారు కదా!

- సవిత్రి అంటే అర్థం ఏమిటో చెప్పండి?
- త్రివర్ణ కేతనం ఎక్కడ ఎగురవేశారు?
- ఏ సందర్భంలో త్రివర్ణ కేతనం ఎర్రకోటపై ఎగిరింది?
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

పిల్లలూ! చక్కగా చెప్పారు. ఇవాళ మనం నేర్చుకున్న గేయ భావానికి అనుగుణంగా జట్లుగా అభినయం చేసి చూపండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! చక్కగా చెప్పారు. 3వ పేజిలోని పిల్లల మధ్య సంభాషణను చెప్పారు కదా! దాన్ని ఇంటివద్ద సంభాషణల రూపంలో రాసుకొని రండి.

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

పిల్లలకు అభ్యాసం

| మూడవరోజు |
| --- |
| రెండవ 45 ని॥లు |

**I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.**

అ) పదజాలం

1. పిల్లలూ! పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

................................... ...................................

................................... ...................................

................................... ...................................

................................... ...................................

2. పిల్లలూ! పాఠం చిత్రంలోని పిల్లలు ఎవరెవరు ఏమి చేస్తున్నారో రాయండి.

ఉదా - పిల్లలు పాడుతున్నారు.

................................... ...................................

................................... ...................................

................................... ...................................

ఆ) సృజనాత్మకత

1. పాఠం చిత్రంలో ఇద్దరు పిల్లలు వాళ్ళ పాఠశాలలో జరుపుకున్న జెండా పండుగ గురించి మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు ఏమి మాట్లాడుకొని ఉంటారో ఊహించి రాయండి.

అమ్మాయి : మా బడిలో ఈరోజు జెండా పండుగ ఎంత బాగా చేశామో తెలుసా!

అమ్మాయి : ఏమి చేశారు?

అమ్మాయి :

అమ్మాయి :

అమ్మాయి :

అమ్మాయి :

అమ్మాయి :

అమ్మాయి :

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 1. స్వతంత్రోత్సవం

**5వ తరగతి**

| నాల్గవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న ఇచ్చిన ఇంటిపనిని అందరూ చేశారా? మీరు ఇద్దరుగా వచ్చి మీరు రాసిన సంభాషణలను నాటకీకరణ చేయండి.

***(పిల్లలు రాసిన సంభాషణలతో నాటకీకరణ (role play) చేయించాలి)***

పిల్లలూ! నిన్న నేర్చుకున్న గేయంలోని నాలుగు పంక్తులను కలిసి పాడండి. అభినయించండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

పిల్లలూ! చక్కగా పాడుతూ అభినయం చేశారు. ఈ రోజు ఈ గేయంలోని మరో రెండు చరణాలను నేర్చుకుందాం.

***(మతం తలపక .... నుండి ..... శంఖాలూదండి వరకు)***

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! ముందుగా ఈ గేయాన్ని నేను పాడుతాను వినండి.

**2. పిల్లలచేత పాడించడం :**

పిల్లలూ! నేను పాడిన గేయాన్ని విన్నారు కదా! ఇపుడు నన్ను అనుసరిస్తూ మీరూ గేయం పాడండి. అభినయించండి.

**3. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! మతం తలపక ............. శంఖాలూదండి వరకు ఉన్న గేయపాఠాన్ని నేను అడిగిన వారు చదవండి.

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. శ్రద్ధగా వినండి.

**5. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివింది విన్నారు కదా! ఇప్పుడు మీరు మౌనంగా పాఠం చదవండి.

6. **అర్థవివరణ :**

పిల్లలూ! పాఠం చదివారు కదా! మీకేం అర్థం అయిందో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

***(పిల్లలందరు ఒక్కొక్కటి ఒక్కో వాక్యం చెప్పేలా ప్రోత్సహించాలి)***

- పిల్లలూ! మతం తలుపక అంటే మీరేం అర్థం చేసుకున్నారో చెప్పండి.
- 'పిశాచ దాస్యం నశించిందని' కవి అనడంలో అర్థం ఏమిటి?
- ప్రపంచమంతా ప్రతిధ్వనించేలా ఏమని చాటి చెప్పాలి?
- స్వతంత్ర భారత పతాకానికి మనమెలా మ్రొక్కాలి?
- స్వతంత్ర శంఖాలనెందుకు ఊదాలి?
- 'ప్రపంచమంతా వినిపించేలా స్వతంత్ర శంఖాలూదాలి' అని అర్థం వచ్చే గేయ పంక్తులను చెప్పండి.
- సత్తువ అంటే అర్థం ఏమై ఉంటుందో చెప్పండి.
- తడవక అంటే అర్థం ఏమై ఉంటుందో చెప్పండి.
- 'నెత్తురులోడ్చిన సత్తువలూడ్చిన' అంటే అర్థమేంటో చెప్పండి.

***(గేయంలోని ప్రతి పంక్తికి అర్థం చెప్పించాలి)***

పిల్లలూ! వాక్యాల సారాంశం తెల్సుకున్నారు కదా! ఈ రోజు మీరు నేర్చుకున్న గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

బాగా చెప్పారు పిల్లలూ! 3వ పేజీలో ఉన్న గేయ పంక్తుల సారాంశాన్ని చదవండి. ఏం అర్థమైందో మీ సొంతమాటల్లో చెప్పండి.

***(కీలక పదాలను, కీలక భావనలను అర్థం చేయించి సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పించాలి. గేయానికి అనుగుణంగా అభినయం చేయించాలి.)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! గేయ సారాంశాన్ని బాగా చెప్పారు. గేయాన్ని భావానికి అనుగుణంగా చక్కగా అభినయించారు.

(పిల్లలను చప్పట్లతో అభినందించాలి)

ఇప్పుడు నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- తలపక అంటే అర్థం ఏమిటో చెప్పండి.
- 'పిశాచదాస్యం నశించిందని' కవి ఎవరి గురించి చెప్పారు?
- స్వతంత్ర శంఖాలను ఎందుకు ఊదాలి అని కవి చెప్పారు?
- గేయ సారాంశాన్ని నేనడిగినవారు సొంతమాటల్లో చెప్పండి.
- మొదటి చరణాన్ని అభినయించి చూపండి.

పిల్లలూ! చక్కగా చేశారు. శభాష్! మీ అందరికీ అభినందనలు.

## IV. ఇంటిపని :

పిల్లలూ! ఈరోజు నేర్చుకున్న గేయ పంక్తులను కంఠస్థం చేయండి. రాగంతో పాడుతూ చక్కగా అభినయించడం నేర్చుకోండి.

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | నాల్గవరోజు రెండవ 45 ని॥లు

**I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.**

అ). చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.

1. పిల్లలూ! గేయంలోని మొదటి రెండు చరణాలు చదవండి. గేయాన్ని చూడకుండా రాయండి.

పవిత్ర భారత ...............................

..................................................

..................................................

..................................... మిగిలింది.

మతం తలపక ...............................

..................................................

..................................................

..................................... మ్రొక్కింది.

2. క్రింది ప్రశ్నలకు గేయం ఆధారంగా సమాధానాలు రాయండి.

త్రివర్ణ పతాకం ఎక్కడ ఎగిరింది?

..........................................................................................................

గేయంలో మనం దేన్ని మరవాలని చెప్పారు?

..........................................................................................................

ఏవి తలవకూడదని గేయంలో చెప్పారు?

..........................................................................................................

గేయంలో మనం దేనికి మొక్కాలన్నారు?

..........................................................................................................

ఆ) ఆలోచించి సొంత మాటల్లో రాయండి.

1. గేయం మొదటి రెండు చరణాల సారాంశం రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

ఐదవరోజు

మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న ఇచ్చిన గేయాన్ని కంఠస్థం చేశారు కదా! నేనడిగినవారు ఒక్కొక్కరుగా పాడండి.

**అభినయిస్తూ పాడడం :**

పిల్లలూ! ఈ గేయానికి అభినయం కూడా నేర్చుకు రమ్మన్నాను కదా! బాగా సాధన చేశారా! ఐతే అందరూ గుండ్రంగా నిలబడండి. అందరూ కలిసి గేయం పాడుతూ అభినయిద్దాం.

*(అందరినీ గుండ్రంగా నిలిపి గేయం పాడుతూ అభినయం నేర్పించాలి)*

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

పిల్లలూ! చక్కగా పాడుతూ అభినయం చేశారు. మీ అందరికీ అభినందనలు.

*(చప్పట్లతో అభినందించాలి.)*

ఈరోజు ఈ గేయంలోని చివరి రెండు చరణాలు అంటే పోరుల ప్రమందిన ..... విజయం పాడండి. వరకు నేర్చుకుందాం.

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! ముందుగా ఈ గేయాన్ని నేను పాడుతాను వినండి.

**2. పిల్లలచేత పాడించడం :**

పిల్లలూ! నేను పాడిన గేయాన్ని విన్నారు కదా! ఇపుడు నన్ను అనుసరిస్తూ మీరూ గేయం పాడండి. అభినయించండి.

**3. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! గేయంలోని చివరి రెండు చరణాలు అంటే 'పోరుల ప్రమందిన' నుండి 'విజయం పాడండి' వరకు గేయ పాఠాన్ని నేనడిగినవారు చదవండి.

*(చదివేటప్పుడు ఉచ్చారణ దోషాలు సవరించాలి)*

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. శ్రద్ధగా వినండి.

*(సరైన ఉచ్చారణతో చదివి వినిపించాలి)*

**5. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివింది విన్నారు కదా! ఇప్పుడు మీరు మౌనంగా పాఠం చదవండి.

**6. అర్థవివరణ :**

పిల్లలూ! చివరి రెండు చరణాలు చదివారు కదా! మీకేం అర్థం అయిందో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

***(పిల్లలందరూ ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పేలా ప్రోత్సహించాలి)***

పిల్లలూ! ఇంతకుముందే మీరు తెలియని పదాలకు అర్థాలు తెలుసుకున్నారు కదా?

- 'మ్రందిన' అంటే అర్థం ఏమిటో చెప్పండి.
- 'కారల కుందిన' అంటే మీరేం అర్థం చేసుకున్నారో చెప్పండి.
- 'ముదశ్రు తర్పణ హృదాంబుజార్పణ' అనే వాక్యానికి అర్థం ఏమిటో చెప్పండి.
- మనకున్న ఆమోఘశక్తులను ఎందుకు సమీకరించుకోవాలి?
- భారత విజయం గురించి ఎక్కడినుండి ఎక్కడి వరకు ఎలా పాడాలి?
- మనం ఆనందంతో కూడిన కన్నీళ్ళను ఎవరికి అర్పించాలి?
- 'పోరుల మ్రందిన కారల కుందిన' ఈ వాక్యం అర్థం చెప్పండి.

***(గేయంలోని ప్రతి పంక్తికి అర్థాన్ని చెప్పించాలి)***

పిల్లలూ! గేయంలోని వాక్యాల భావాలను తెలుసుకున్నారు కదా! ఈరోజు మనం నేర్చుకున్న గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

బాగా చెప్పారు పిల్లలూ! ఐతే 3వ పేజీలో 4,5 చరణాల సారాంశాలను కూడా చదివి ఏం అర్థం అయిందో సొంత మాటల్లో చెప్పండి.

***(కీలకపదాలు, కీలక భావనలను అర్థం చేయించి సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పించాలి. గేయ భావానికి అనుగుణంగా పిల్లలు అభినయించడానికి ప్రోత్సహించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! గేయ సారాంశాన్ని బాగా చెప్పారు. గేయాన్ని భావానికి అనుగుణంగా చక్కగా అభినయించారు.

***(పిల్లలను చప్పట్లతో అభినందించాలి)***

ఇప్పుడు నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- 'మ్రందిన' అంటే అర్థం ఏమిటి?
- మనకున్న ఆమోఘశక్తులను ఎందుకు సమీకరించుకోవాలి?
- 'పోరులమ్రందిన కారల కుందిన' ఈ వాక్యం అర్థం చెప్పండి?
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.
- చివరి చరణాన్ని అభినయించి చూపండి.

శభాష్ పిల్లలూ! అందరూ చక్కగా చేశారు. చక్కగా అభినయం కూడా చేశారు. మీ అందరికీ అభినందనలు

## IV. ఇంటిపని : :

పిల్లలూ! ఈరోజు నేర్చుకున్న గేయం కంఠస్థం చేయండి. పాఠం చివర ఇచ్చిన ప్రాజెక్టు పనిని చదివి దాన్ని సకాలంలో నివేదికలను తయారు చేసి ప్రదర్శించండి.

***(ఇచ్చిన ప్రాజెక్టుపనిని నేటి నుంచి 3వ రోజు అంటే 8వ రోజు ఉదయం ప్రదర్శించాల్సి ఉంటుందని సూచించాలి)***

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

పిల్లలకు అభ్యాసం

| ఐదవరోజు |
|---|
| రెండవ 45 ని॥లు |

**I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.**

అ) చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.

1. కింది గేయ పాదాలను పూరించండి.

పోరుల ........................ చేయండి.

అమోఘ ........................ పాడండి.

2. క్రింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా సమాధానాలు రాయండి.

అ) స్వతంత్ర శంఖాలు ఎలా ఊదాలి?

..........................................................................................

ఆ) ఏది నశించిందని గేయంలో చెప్పారు?

..........................................................................................

ఇ) మనం ఎవరిని స్మరించుకోవాలని గేయంలో చెప్పారు?

..........................................................................................

ఈ) భారత విజయం ఎలా పాడాలి?

..........................................................................................

3) పైన రాసిన గేయ పాదాల సారాంశం రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఆ) స్వీయరచన

1. మన జెండా గురించి రాయండి.

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

| ఆరవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

నమస్కారం పిల్లలూ! శుభోదయం. ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ఈ గేయపాఠం పూర్తిగా అవగాహన చేసుకున్నారు కదా! ఒకసారి గేయాన్ని అందరూ కలిసి పాడండి. అలాగే అభినయించండి.

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

**1. వినడం, ఆలోచించి చెప్పడం, అభ్యాసాలు :**

పిల్లలూ! చక్కగా పాడారు. ఇప్పుడు నాల్గవపేజీలోని 'ఇవి చేయండి' శీర్షికలోని 'వినడం ఆలోచించి చెప్పడం' సామర్థ్యానికి ఇచ్చిన ప్రశ్నలను చదవండి.

***(పిల్లలు చదివిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

- పిల్లలూ! గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి. అని మొదటి ప్రశ్న ఉంది కదా! ఎవరు చేస్తారో చెప్పండి.

  ***(ఇద్దరు, ముగ్గురితో పాడించాలి, అభినయం చేయించాలి)***

- శభాష్ పిల్లలూ! ఇప్పుడు రెండవ ప్రశ్న చదవండి. బాగా చదివారు. మరి ఈ గేయానికి 'స్వతంత్రోత్సవం' అనే పేరు సరైనదేనా? ఎందుకో ఒక్కొక్కరుగా చెప్పండి.

  ***(అందరు పిల్లలచేత మాట్లాడించాలి)***

- వెరీగుడ్ పిల్లలూ! చక్కగా సమాధానం చెప్పారు. మరి మూడవ ప్రశ్న చదవండి. బాగా చదివారు.

  పిల్లలూ! భారత విజయం గురించి హిమాలయ పర్వతాలు మొదలుకొని కన్యాకుమారి వరకు పాడండి. అని కవి ఎందుకు చెప్పి ఉంటాడో ఒక్కొక్కరు మీకు తెలిసిన సమాధానం చెప్పండి.

  ***(వినండి, ఆలోచించి చెప్పడంలోని ప్రశ్నలకు పిల్లలచేత సమాధానాలు చెప్పించాలి. చివరగా సమాధానాలను క్రోడీకరించి చెప్పాలి)***

**2. ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం అభ్యాసాలు :**

పిల్లలూ! వినడం, ఆలోచించి చెప్పడం గురించిన ప్రశ్నలను గురించి తెలుసుకున్నాం కదా! ఇప్పుడు చదవడం, అర్థం చేసుకుని చెప్పడం, రాయడం ప్రశ్నలను చదవండి.

*(పిల్లలు చదివిన ప్రశ్నలలో మొదటి ప్రశ్న 'అ' ను నల్లబల్లపై రాయాలి)*

వెరీగుడ్ పిల్లలూ! ముందుగా మొదటి ప్రశ్నలోని వాక్యాలను చదవండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

*(పిల్లలచే గుర్తింపజేయాలి)*

**శభాష్ ! వాక్యాలను గుర్తించారు కదా! పాఠం ఆధారంగా నల్లబల్లపై వాక్యాలను వరుసక్రమంలో రాయండి.**

*(పిల్లలచే ఈ వాక్యాలను వరుసక్రమంలో రాయించండి)*

**శభాష్ పిల్లలూ! గేయ వాక్యాలను చక్కగా క్రమంలో రాశారు. ఇప్పుడు 'ఆ' అభ్యాసం సూచన చదవండి, వాక్యాలను చదవండి. వాటికి సంబంధించిన గేయ పాదాలకింద గీత గీయండి.**

*(పిల్లలచేత చదివించి పుస్తకంలో గీత గీయించాలి. ఏదీ! నాకు చూపండి.)*

**బాగా చేశారు పిల్లలూ! ఇప్పుడు గేయం చదవండి. గేయంలోని పవిత్ర, సవిత్రి వంటి పదాలు ఉన్నాయి కదా! ఇటువంటి పదాల కింద గీత గీయండి. ఆ పదాలను ఒక్కొక్కరూ చదవండి.**

*(పాఠంలోని ప్రాస పదాలను నల్లబల్లపై రాయాలి. వాటిని ప్రాసపదాలు అంటారని తెలియజేయాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! చదవడం అభ్యాసాలను చక్కగా చేశారు. ఇప్పుడు నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- స్వతంత్ర భారత పతాకానికి మనమెలా మ్రొక్కాలి?
- స్వతంత్ర భారత శంఖాలను ఎందుకు ఊదాలి?
- మనం ఆనందంతో కూడిన కన్నీళ్ళను ఎవరికి అర్పించాలి?

*(పాఠం ఆధారంగా ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులను చెప్పించండి)*

## IV. ఇంటిపని :

పిల్లలూ! జవాబులు చక్కగా చెప్పారు. మీరు మరో దేశభక్తి గేయాన్ని సేకరించండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఆరవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) ధారళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం.**

**పాఠ్యపుస్తకంలోని చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడంలోని అభ్యాసాలను రాయండి.**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

| ఏడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! గేయపాఠాన్ని చక్కగా నేర్చుకుంటున్నారు కదా! ఇలాంటి మరో దేశభక్తి గీతం సేకరించుకమన్నాను కదా! ఎవరెవరు, ఏఏ గేయాలు సేకరించారో చెప్పండి. పాడండి.

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! చక్కగా పాడారు. ఇప్పుడు మనం 5వపేజీలోని ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన) అనే సామర్థ్యానికి చెందిన ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలో తెలుసుకుందాం.

**1. మేధో మథనం :**

పిల్లలూ !ముందుగా మీరు ఆ ప్రశ్నలు చదవండి.

*(నల్లబల్లపై ప్రశ్నలను రాయాలి)*

పిల్లలూ! ఈ ప్రశ్నలకు ఒక్కో ప్రశ్న గురించి అందరూ జవాబులు చెప్పాలి. మీకు తెలిసిన ఒక్కోవాక్యం ప్రతి ప్రశ్నకు చెప్పాలి.

- ముందుగా బ్రిటీషువారి పిశాచదాస్యం నశించిందని కవి ఎందుకన్నాడో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.
- చక్కగా చెప్పారు పిల్లలూ! మన స్వాతంత్ర్యయోధులను స్మరించాలని కవి అన్నారు కదా! ఎందుకో చెప్పండి.

*(ఇలాంటి మిగిలిన రెండు ప్రశ్నలను కూడా పూర్తితరగతి గదిలో అందరు పిల్లలచేత మాట్లాడించాలి. అందరూ పాల్గొనేలా చూసి, ఒక్కొక్కరిచేత ఒక్కో వాక్యం చెప్పించాలి)*

**2. జట్టుపని :**

పిల్లలూ! మీరంతా ముగ్గురు చొప్పున జట్లలో కూర్చోండి. ఇప్పటి వరకు మీరు చెప్పిన సమాధానాలను చర్చిస్తూ నోటుబుక్‌లో గాని చార్టులోగాని రాయండి.

*(జట్టులో పిల్లలందరూ పాల్గొని చర్చించుకొనేలా గమనించండి. సూచనలు, సలహాలు ఇవ్వండి.)*

**3. జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు జట్లలో రాసిన సమాధానాలను ఒక్కో జట్టు వచ్చి ప్రదర్శించండి.

**4. సరిదిద్దడం :**

పిల్లలూ! అన్ని జట్లు చక్కగా రాశారు. శభాష్ పిల్లలూ! ఒక జట్టువారు వచ్చి మీ సమాధానాలను నల్లబల్లపై రాయండి.

*(పిల్లలు జట్లలో రాసిన సమాధానాలను పూర్తి తరగతి చర్చ ద్వారా సరిదిద్దాలి)*

ఈ రాసిన సమాధానంలో

- భావం సరిగా ఉందా?
- సమాధానాన్ని క్రమంలో రాశారా?
- వాక్యాలు సరిగా రాశారా?
- సరైన పదాలు ఉపయోగించారా? ఇంకా ఏమైనా మంచి పదాలు ఉపయోగించవచ్చా?
- అక్షర దోషాలు ఏమైనా ఉన్నాయా? గమనించి చెప్పండి.

*(పైన తెల్పిన ప్రశ్నలను అడుగుతూ చర్చ ద్వారా నల్లబల్లపై రాసిన సమాధానాలను సరిదిద్దాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలో తెలుసుకున్నాం కదా! మరి ఈ గేయ సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని : :

పిల్లలూ! మీకు ఇచ్చిన ప్రాజెక్టుపని రేపు ప్రదర్శించవలసి ఉంటుంది. కాబట్టి రేపటికి నివేదికలను సిద్ధం చేసుకోవాలి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఏడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

అ) స్వీయరచన

**ఆలోచించి సొంత మాటల్లో రాయండి.**

**1)** బ్రిటీష్ వారి పిశాచదాస్యం నశించిందని కవి ఎందుకన్నాడు?

**2)** మనం స్వాతంత్ర యోధులను స్మరించాలని కవి అన్నాడు కదా! ఎందుకు?

**3)** స్వతంత్ర భారత పతాకానికి ద్వేషం, రోషం, అన్ని మరచి మొక్కాలని కవి చెప్పాడు కదా! దీన్ని బట్టి మీకు ఏమి అర్థమైంది?

**4)** 'స్వతంత్రోత్సవం' గేయం సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. స్వతంత్రోత్సవం

5వ తరగతి

| ఎనిమిదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! ఇప్పటి వరకూ గేయ పాఠంలో చాలా విషయాలు చర్చించుకున్నాం కదా! మీరేం తెలుసుకున్నారో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ఎన్నో విషయాలు నేర్చుకున్నారు కదా? మరి ఈరోజు ప్రాజెక్టుపని ప్రదర్శించాలి కదా! సిద్ధంగా ఉన్నారు కదా! ఎవరెవరు ఏమేమి తీసుకొచ్చారు?

*(పిల్లలందరితో ప్రదర్శింపజేయాలి)*

**ప్రాజెక్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! వెరీగుడ్! ముందుగా మీలో దేశభక్తి గేయాన్ని / పాటను సేకరించి రాసుకొచ్చిన చార్టును ప్రదర్శించండి.

ఒక్కో చరణం పాడి వినిపించండి.

పిల్లలూ! చక్కగా చేశారు. మంచి గీతాలను సేకరించి పాడినందుకు అభినందనలు. తర్వాత స్వాతంత్ర్యం కోసం పాటుపడిన గొప్పవారి చిత్రాలను సేకరించి వారి గురించి రాసిన చార్టులను ప్రదర్శించండి. చదివి వినిపించండి. వెరీగుడ్ పిల్లలూ!

పిల్లలూ! ప్రాజెక్టుపనిని అందరూ చక్కగా చేశారు. మీకు నచ్చిన ప్రాజెక్టుపని ఏదో చెప్పండి. ప్రాజెక్టుపని ప్రదర్శనలో మీరు గమనించిన దోషాలు చెప్పండి.

*(ప్రాజెక్టుపని దోషాలను చర్చ ద్వారా సవరించాలి. పిల్లలు చేసిన ప్రాజెక్టుపనిని గోడపత్రికలో ప్రదర్శించాలి. అ తర్వాత పోర్ట్‌ఫోలియోలో భద్రపరచాలి లేదా పుస్తకంలా సంకలనం చయాలి.)*

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! ప్రాజెక్టుపని చక్కగా ప్రదర్శించినందుకు మీ అందరికీ అభినందనలు. ఇప్పుడు పేజి.నం.5లో పదజాల కృత్యాలను చదవండి.

- పిల్లలూ! 'అ' అభ్యాస కృత్యంలో ఇవ్వబడిన వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలను నేనడిగినవారు చెప్పండి.

*(పిల్లలచేత ఒక్కొక్కరిచేత ఒక్కో వాక్యం చదివించి గీత గీసిన పదాలకు అర్థాలను తెలియజేయాలి)*

- పిల్లలూ! చక్కగా చెప్పారు. ఇప్పుడు ఆ) అభ్యాసంలో ఇవ్వబడిన గళ్ళలోని అక్షరాలను చదవండి. మీరంతా ముగ్గురు చొప్పున జట్లలో కూర్చోండి.

**జట్టు పని :**

పిల్లలూ! ప్రతి జట్టు వారు గళ్ళలోని అక్షరాల ఆధారంగా పాఠంలోని కొన్ని పదాలను గుర్తించి రాయండి. రాసిన పదాలతో సొంత వాక్యాలు రాయండి.

**జట్టు ప్రదర్శన :**

పిల్లలూ! మీరు జట్లలో రాసిన పదాలను, వాక్యాలను చదవండి.

***(పిల్లలు చెప్పిన పదాలు, వాక్యాలు నల్లబల్లపై రాయాలి)***

- పిల్లలూ! ఇప్పుడు (ఇ) అభ్యాస కృత్యాలను చూడండి. ఇదే జట్లలో చర్చిస్తూ పట్టికలో సంబంధించిన పదాలను పాఠం ఆధారంగా రాయండి.

***(పిల్లలు జట్లలో రాసిన పదాలను ప్రదర్శింపజేయాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ప్రాజెక్టుపని ద్వారా మీరు ఏమేమి తెలుసుకున్నారో చెప్పండి. ఎలా సేకరించారో చెప్పండి.

## IV. ఇంటిపని : :

పిల్లలూ! చక్కగా చెప్పారు. 6వ పేజీలో ఇవ్వబడిన ప్రశంస కృత్యాన్ని చదివి ఇంటివద్ద రాసుకొని రండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఎనిమిదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

అ) పదజాలం

**పాఠ్యపుస్తకంలోని పదజాలంలోని అభ్యాసాలను రాయండి.**

ఆ) ప్రాజెక్టుపని

**పిల్లలూ! స్వాతంత్ర్యం కోసం పాటుపడిన గొప్పవారి చిత్రాలు సేకరించి ఒకరి గురించి రెండు, మూడు వాక్యాలు రాయమన్నాను కదా! మీరు ఎవరెవరి చిత్రాలు ఎలా సేకరించారు? ఎవరి గురించి రాసారో నివేదిక రాయండి.**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. స్వతంత్రోత్సవం

**5వ తరగతి**

**తొమ్మిదవరోజు**
**మొదటి 45 ని॥లు**

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! ప్రాజెక్టు పనిని మీరంతా చక్కగా ప్రదర్శించారు.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న మీకు 'ప్రశంస' కృత్యం ఇంటిపనిగా ఇచ్చాను కదా! దానికి సమాధానం అందరూ రాసుకొచ్చారు కదా! మీలో ఎవరొచ్చి ముందుగా మీ సమాధానాన్ని ప్రదర్శిస్తారో చెప్పండి.

**3. ప్రశంస ప్రదర్శన :**

పిల్లలూ! స్వాతంత్ర్య వీరుల ప్రాణాలను గొప్పదనాన్ని ప్రశంసిస్తూ రాసుకొచ్చిన వాటిని చదవండి.

***(పిల్లలందరి చేత ప్రదర్శింపజేసి, బాగా రాసిన వారిని ప్రత్యేకంగా అభినందించాలి)***

## II. సామర్థ్యాల సాధన - అవగాహన :

పిల్లలూ! ప్రశంస గురించి బాగా చెప్పారు. 6వ పేజీలో ఇవ్వబడిన సృజనాత్మక కృత్యంలోని అభ్యాసాలను చదవండి.

***(ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

పిల్లలూ! ముందుగా (అ) ప్రశ్నకు సమాధానంగా పాఠం ఆధారంగా చిత్రం గీసి రంగులు వేయండి. చిత్రం గురించి రాయండి.

**ప్రదర్శన :**

పిల్లలూ! మీరు అంతా బొమ్మలు గీసి వాటి గురించి రాశారు కదా! వాటిని ప్రదర్శించండి.

***(చక్కగా చిత్రాలు గీసి రాసిన వాటిని అభినందించి గోడపత్రికలో ఉంచండి. చిత్రాలు గీయడంలో, రాయడంలో అందరూ పాల్గొనేలా సహకరించాలి)***

**1.మేధోమథనం**

పిల్లలూ! ఇప్పుడు (ఆ) ప్రశ్నను చదవండి. మీరెప్పుడైనా నినాదాలను విన్నారా? ఆ నినాదాలను మీరు ఎక్కడ, ఎప్పుడు విన్నారో చెప్పండి. మీరంతా ఒక్కొక్కరుగా నేనడిగినవారు ఒక్కో నినాదం చెప్పండి.

**జట్టు పని :**

పిల్లలూ! మీరంతా ముగ్గురు చొప్పున జట్లలో కూర్చుని చర్చించి మనదేశ గొప్పదనాన్ని తెలిపే మరికొన్ని నినాదాలను రాయండి.

***(జట్లలో అందరూ చర్చలో పాల్గొనేలా చూడాలి. అవసరమైన చోట సహకారం అందించాలి.***

**జట్టు పని ప్రదర్శన :**

పిల్లలూ! మీరంతా జట్లలో రాసిన వాటిని ఒక్కొక్కరుగా వచ్చి ప్రదర్శించండి.

**సరిదిద్దడం:**

పిల్లలూ! మీలో ఏదైనా ఒక జట్టువారు రాసిన నినాదాలను నల్లబల్లపై రాయండి.

***(పిలలు జట్లలో రాసిన నినాదాలను పూర్తి తరగతి చర్చ ద్వారా సరిదిద్దాలి)***

***(భావం, వాక్యప్రయోగం, పద ప్రయోగం, అక్షర దోషాల గురించి పిల్లలతో చర్చిస్తూ సరిదిద్దాలి)***

పిల్లలూ! నినాదాలు చక్కగా రాశారు. ఒక్కొక్కరుగా వచ్చి ఈ నినాదాలను పలకండి. పలికించండి.

**పుస్తక సంకలనం :**

పిల్లలూ! మనం రాసిన నినాదాలను పుస్తకంగా తయారు చేద్దామా?

***(పిల్లలు రాసిన నినాదాల పేపర్లలో పుస్తకం తయారు చేయాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! నినాదాలను చక్కగా రాశారు కదా! మనదేశం గురించి జీవితం త్యాగం చేసిన మహనీయులు గురించి ప్రశంసిస్తూ సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! మనదేశం గొప్పదనం గురించి తెలిపే వాటితోపాటు వివిధ అంశాలకు సంబంధించిన మరికొన్ని నినాదాలను తెలుసుకొని సేకరించుకొని రండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | తొమ్మిదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

అ) సృజనాత్మకత

**పాఠ్యపుస్తకంలోని పదజాలంలోని అభ్యాసాలను రాయండి.**

**1. మన దేశం గొప్పదనాన్ని తెలిపేలా నినాదాలు రాయండి.**

**2. పాఠం ఆధారంగా చిత్రం గీయండి. రంగులు వేయండి. చిత్రం గురించి రాయండి.**

ఆ) ప్రశంస

**మన దేశం కోసం ఎందరో మహావీరులు, గొప్పవాళ్ళు తమ జీవితాలను త్యాగం చేశారు కదా! వీరి గొప్పదనాన్ని ప్రశంసిస్తూ ఒక పేరా రాయండి.**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. స్వతంత్రోత్సవం

**5వ తరగతి**

| పదవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! మీరు కొత్తగా తెలుసుకున్న లేదా సేకరించిన నినాదాలను చదవండి. పిల్లలూ! మీరంతా చక్కటి నినాదాలు సేకరించినందుకు అభినందనలు.

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! ఇప్పుడు 6వ పేజీలోని భాషను గురించి తెలుసుకుందాం కృత్యంలో ఇచ్చిన ప్రశ్నలను గురించి తెలుసుకుందాం ముందుగా (అ) అభ్యాసంలో ఇచ్చిన వాక్యాలను చదవండి.

*(వాక్యాలను నల్లబల్లపై రాయాలి)*

పిల్లలూ! నల్లబల్లపై రాసిన వాక్యాలను గమనించండి. నేనడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. ముందుగా దేశభక్తుని పేరేమిటి? పేర్లను తెలిపే ఈ పదాలను ఏమంటారు? పాఠంలో మీరు తెలుసుకొన్న కొన్ని పేర్లను చెప్పండి.

*(పేర్లను తెలిపే పదాలను 'నామవాచకాలు' అంటారు అని అవగాహన చేయించాలి)*

పిల్లలూ! రెండవ ప్రశ్నలో అడిగిన భగత్‌సింగ్ ఎటువంటి దేశభక్తుడో చెప్పండి? వెరీగుడ్, ఇలా గుణాన్ని తెలిపే ఈ భాషా భాగాన్ని ఏమంటారు? పాఠంలో మీరు గుర్తించిన గుణాన్ని తెలిపే పదాలను చెప్పండి.

*(గుణాన్ని తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు అని అవగాహన చేయించాలి)*

పిల్లలూ! 3వ ప్రశ్న చదవండి. 'అతడు' అనేది ఈ వాక్యంలో ఎవరికి బదులుగా వాడారో చెప్పండి.

వెరీగుడ్! నామవాచక పదాలకు బదులుగా వాడే పదాలను ఏమంటారో చెప్పండి.

(నామవాచకానికి బదులుగా వాడే పదాలను 'సర్వనామాలు' అంటారు అని అవగాహన చేయాలి)

పిల్లలూ! పై వాక్యాలలో క్రియా పదాలను గుర్తించి చెప్పండి.

వెరీగుడ్! క్రియాపదాలు అంటే ఏమిటో చెప్పండి.

(పనిని తెలిపే పదాలను 'క్రియా పదాలు' అంటారని తెలియజేయాలి)

- పిల్లలూ! మీరిప్పుడు నామవాచకం, విశేషణం, సర్వనామం, క్రియాపదాలను గురించి తెలుసుకున్నారు కదా! ముందుగా గేయం చదవండి (ఆ) అభ్యాస పట్టికలోని అంశాలకు తగిన పదాలను చప్పండి.)

*(పిల్లలందరూ పాల్గొనేలా చేసి ఒక్కొక్కరిచే ఒక్కో పదం చెప్పించాలి)*

- పిల్లలూ! ఇప్పుడు (ఇ) అభ్యాసం చదవండి. అందులో ఇవ్వబడిన సంభాషణ చదవండి. (. ! :) ఈ గుర్తులను ఏమంటారో చెప్పండి. ఇలాంటివి మీ పాఠంలో ఎక్కడున్నాయో గుర్తించండి.

చక్కగా చెప్పారు. ఇప్పుడు ఈ గుర్తులతో ఏ గుర్తును ఈ వాక్యాలలో ఎక్కడ ఉంచాలో చెప్పండి.

నల్లబల్లపై సంభాషణ వాక్యాలు రాసి విరామ చిహ్నాలను పిల్లలచేత గుర్తింపజేయాలి. వాక్యాలలో విరామ చిహ్నాలను ఎక్కడ ఉంచాలో చెప్పించాలి.

పిల్లలూ! విరామచిహ్నాలను ఎక్కడెక్కడ ఉంచాలో తెలుసుకున్నారు కదా! ఈ వాక్యాలను ఎలా చదవాలో ఒక్కొక్కరు హావభావాలతో చదవండి.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

### 1. నేనివి చేయగలనా?

పిల్లలూ! భాషను గురించి తెలుసుకుందాం కృత్యాలను బాగా చేశారు. ఇప్పుడు చివరిగా 'నేనివి చేయగలనా?' శీర్షిక కింద పట్టికలోని అంశాలను చదవండి. ఒక్కో అంశం చదివి అది మీరు చేయగలిగితే 'ఔను' అని, చేయలేకుంటే 'కాదు' అని (✓) గుర్తు పెట్టండి.

పిల్లలూ! మొదటి అంశాన్ని 'ఔను' అని ఎంతమంది 'కాదు' అని ఎంతమంది గుర్తించారో చేయెత్తండి.

***(ఇలా ఒక్కో అంశాన్ని పిల్లలను అడుగుతూ, ఏ అంశాలకైతే 80% కాదు అని సమాధానం చెప్పారో ఆ అంశాలను పునరభ్యాసం చేయించాలి)***

## IV. ఇంటిపని :

పిల్లలూ! 'నేనివి చేయగలనా?' శీర్షికలో మీరు చేయలేని అంశాలను మిత్రుల సహాయంతో లేదా మరొకసారి మీరే అభ్యాసం చేయండి.

---

| 5వ తరగతి | **పిల్లలకు అభ్యాసం** | పదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) భాషను గురించి తెలుసుకుందాం.**

**పాఠ్యపుస్తకంలోని భాషను గురించి తెలుసుకుందాంలోని అభ్యాసాలను రాయండి.**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సహవాసం

5వ తరగతి

| మొదటిరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

### 1. పలకరింపు :

శుభోదయం పిల్లలూ! ఎలా ఉన్నారు? బాగున్నారా?

సరేగాని పిల్లలూ! మీ ఇంట్లో ఎవరెవరుంటారు. మీ ఇంటి పక్కన ఎవరెవరు ఉన్నారు? మీరు వారితో ఎలా ఉంటారు.

### 2. ఉన్ముఖీకరణ :

✦ **చిత్రం గురించి మాట్లాడించడం :**

పిల్లలూ! మీఇంటి విషయాలు చక్కగా చెప్పారు. ఇప్పుడు 9వ పేజీలోని చిత్రాన్ని పరిశీలించండి. నేనడిగే ప్రశ్నలకు జవాబులివ్వండి.

- చిత్రంలో ఎవరెవరున్నారు?
- చిత్రంలోని వారు ఏమిచేస్తున్నారు?
- చిత్రంలో వారి గురించి మీరేమి అనుకుంటున్నారో చెప్పండి.
- చిత్రంతో పోల్చుకొని మీ ఇంట్లో వారి గురించి చెప్పండి.
- మంచి వాళ్ళు ఉన్న ఇంట్లో అక్కడ కొన్ని రోజులు ఉంటే మనకు ఏం లాభం కలుగుతుంది.

***(పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలతోపాటు వీలైనన్ని అదనపు ప్రశ్నలు అడగాలి. చిత్రం గురించి చర్చ జరపాలి)***

✦ **పదాలు చెప్పించడం**

పిల్లలూ! చిత్రంచూసి పదాలు చెప్పండి.

చిత్రంలోని వస్తువుల పేర్లు చెప్పండి.

✦ **వాక్యాలు చెప్పించడం**

పిల్లలూ చిత్రంలో ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో చెప్పండి.

***(పిల్లలతో వాక్యాలు చెప్పించాలి)***

✦ **సంభాషణలు చెప్పించడం**

పిల్లలూ! చిత్రంలో అమ్మ, నాన్న, వంటింట్లో ఏమి మాట్లాడుకుంటున్నారో ఊహించి చెప్పండి.

***(పిల్లలచేత సంభాషణలు చెప్పించండి)***

**3. శీర్షికా ప్రకటన :**

పిల్లలూ! ఉన్ముఖీకరణ చిత్రం గురించి చక్కగా మాట్లాడారు. ఇప్పుడు 10వ పేజీలోని బాక్సు నందలి వాక్యాలు చదవండి. ఆరునెలలు సహవాసం చేస్తే వాళ్ళు వీళ్ళవుతారంట అని ఉందికదా! సహవాసానికికున్న ప్రాముఖ్యతను తెల్పుతుంది కదా! ఈ ప్రాముఖ్యాన్ని తెలిసే "సహవాసం' అనే పాఠం గురించి ఈరోజు తెల్సుకుందాం.

***(పాఠం పేరు నల్లబల్లపై రాయాలి)***

**4. లక్ష్యాలు :**

పిల్లలూ! సహవాసం పాఠం గురించి తెల్సుకోబోయేముందు ఈ పాఠం పూర్తయ్యేసరికి మీరేమి నేర్చుకోగలరో చూద్దాం.

ఈ పాఠం పూర్తయ్యేసరికి మీరందరూ

- పాఠాన్ని ధారాళంగా చదవగల్గుతారు.
- సారాంశం సొంతంగా రాయగల్గుతారు.
- నూతన పదాలకు అర్థాలు తెలుసుకొని వినియోగించగల్గుతారు.
- పాత్రల స్వభావాన్ని సొంతమాటల్లో చెప్పగల్గుతారు. రాయగల్గుతారు.
- జాతీయాలు, సామెతలు గురించి తెలుసుకుంటారు, వినియోగించగల్గుతారు.
- పాఠంలోని పాత్రల ఆధారంగా సంభాషణలు రాయగల్గుతారు.
- గ్రీటింగ్ కార్డులు సేకరించి తయారు చేయగల్గుతారు.
- భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి తెల్సుకోగల్గుతారు.

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

పిల్లలూ! ఈ పాఠం ద్వారా ఏం నేర్చుకోగలరో తెలుసుకున్నారు కదా!

మరి ముందు 10వపేజీలోని బాక్స్‌లో ఇచ్చిన ప్రేరణ వాక్యాలను చదివారు కదా! పాఠం కథను ఊహించి చెప్పండి.

**ఉపాధ్యాయుడు కథను చెప్పడం**

శభాష్ పిల్లలూ! చక్కగా చెప్పారు. ఎంతో ఆసక్తిగా ఈ పాఠం కథ గురించి తెలుసుకోవాలనుకుంటున్న మీకు సంక్షిప్తంగా కథ చెబుతాను వినండి.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

శభాష్ ! పిల్లలూ! కథ విన్నారు గదా.

కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ ! కథను సొంత మాటల్లో బాగా చెప్పారు. ఈ పాఠం కథను ఇంటి వద్ద చదువుకొని రండి.

# 2. సహవాసం

5వ తరగతి

పిల్లలకు అభ్యాసం

| మొదటిరోజు |
| --- |
| రెండవ 45 ని॥లు |

**I.** పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.

అ) పదజాలం :

1. పుస్తకంలోని 9వ పేజిలోని చిత్రం చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయో పదాలు రాయండి.

........................ ........................ ........................ ........................

........................ ........................ ........................ ........................

........................ ........................ ........................ ........................

2. పైన రాసిన పదాలతో వాక్యాలు రాయండి.

................................................................................................................

................................................................................................................

................................................................................................................

................................................................................................................

................................................................................................................

ఆ) సృజనాత్మకత :

1. చిత్రంలో వంటింట్లో భార్యాభర్తలు ఏమి మాట్లాడుతుండవచ్చు ఊహించండి. సంభాషణలు రాయండి.

భార్య : ..........................................................................................

భర్త : ..........................................................................................

భార్య : ..........................................................................................

భర్త : ..........................................................................................

భార్య : ..........................................................................................

భర్త : ..........................................................................................

**II.** పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)

# 2. సహవాసం

5వ తరగతి

| రెండవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న కథను చదువుకురమ్మన్నాను కదా! నేనడిగినవారు వచ్చి మీకర్థమైన రీతిలో కథను చెప్పండి.

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

పిల్లలూ! కథను బాగా చెప్పారు.

**1. పిల్లలతో బాహ్యపఠనం :**

పిల్లలూ! కథను చెప్పారు కదా! మరి పాఠంలో కథను నేనడిగినవారు చదవండి.

*(పిల్లలచేత బాహ్యపఠనం చేయించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి)*

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను జాగ్రత్తగా వినండి.

*(ఆదర్శపఠనం చేయాలి)*

**3. పిల్లలచే మౌన పఠనం :**

పిల్లలూ! ఇప్పుడు మౌనంగా పాఠం చదవండి.

**4. అర్థ సంగ్రహణం :**

పిల్లలూ! మౌనంగా చదివారు కదా! మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి. తెలిసిన పదాలకు అర్థాలు రాయండి.

వెరీగుడ్. తెలియని పదాలకు అర్థాలను 131వ పేజీలో గల పదాలు - అర్థాలు పట్టిక నుండి చూసి రాయండి.

ఇంకా తెలియని పదాలుంటే మీ మిత్రులతో చర్చించి రాయండి. అవసరమైతే నిఘంటువును ఉపయోగించి రాయండి.

**5. ఉపాధ్యాయుని అర్థవివరణ :**

పిల్లలూ! పదాలకు అర్థాలను చర్చించి చక్కగా రాశారు. ఇంకా మీరు అర్థం తెలియని పదాలు ఉంటే చెప్పండి.

*(పిల్లలకు తెలియని అర్థాలను సందర్భోచితంగా వాక్యాల ద్వారా వివరించాలి. పిల్లలు రాసిన అర్థాలను చదివించాలి. నల్లబల్లపై రాయించాలి.)*

పదాల అర్థాలను పిల్లలచే చదివించడం :

పిల్లలూ! ఇప్పుడు అన్ని పదాలకు అర్థాలు తెలిశాయి కదా! నల్లబల్లపై రాసిన పదాలను ఒక్కొక్కరుగా చదవండి.

*(పిల్లలచే చదివించాలి. నోటుపుస్తకంలో రాయించాలి)*

పదాలతో సొంత వాక్యాలు చెప్పించడం :

పిల్లలూ! పదాలు, అర్థాలు బాగా చదివారు. ఇప్పుడు ఈ పదాల నుండి ఒకరు ఒక పదాన్ని చదవండి. వెరీగుడ్! ఇప్పుడు ఏదైనా ఒక పదాన్ని ఉపయోగించి ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

*(పిల్లలందరిచేత ఒక్కో వాక్యం చెప్పించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

శభాష్ ! పిల్లలూ! సొంత వాక్యాలను అందరూ చక్కగా చెప్పారు.

ఇప్పుడు నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- 'మోతుబరి' అంటే అర్థం ఏమిటో చెప్పండి.
- 'నేర్పరి' అంటే అర్థం చెప్పండి.
- 'అందెవేసిన చేయి' అనేది జాతీయం కదా! దీనినుపయోగించి ఒక్కొక్క వాక్యం చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ ! మీరు నోటుపుస్తకంలో రాసుకున్న పదాలకు అర్థాలను చదువుకొని రండి.

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | రెండవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

అ) **పదజాలం**

**1. కింది పదాలకు అర్థాలు రాయండి.**

**మితభాషి, పరిష్కరించడం, ఆప్యాయంగా, సంభాలించుకొని**

**2. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

**సహాయం, మాటంటే వేదం, కబుర్లు, మాటకారి**

**3. కింది పదాలలోని అక్షరాలు తారుమారైనాయి సరిచేసి రాయండి.**

**మరానుమలు, అదుకుయమా, క్షపణమా, కృతలుజ్ఞత**

ఆ) **స్వీయరచన**

**9వ పేజిలోని చిత్రం చూడండి. దీని ఆధారంగా ఒకపేరా రాయండి.**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సహవాసం

5వ తరగతి

| మూడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ!

**2. పునశ్చరణ :**

పిల్లలూ! పాఠంలో తెలియని పదాలకు అర్థాలు నేర్చుకున్నారు కదా! ఒక్కొక్కరు ఒక్కో పదాన్ని సొంతవాక్యంలో ఉపయోగించి చెప్పండి. శభాష్ పిల్లలూ!

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

**1. పాఠం చిత్రం గురించి మాట్లాడించడం :**

పిల్లలూ! 10,11,12, 13 పేజీలలో చిత్రాలను పరిశీలించండి.

- చిత్రంలో ఎవరెవరున్నారో చెప్పండి, ఎవరెవరు ఏమేం చేస్తున్నారో చెప్పండి.

**సంభాషణలు చెప్పించడం :**

**10వ పేజీలో చిత్రంలో పడక కుర్చీలో కూర్చున్న పెద్దాయనతో నిలబడిన వ్యక్తులు ఏం మాట్లాడుతున్నారో ఊహించి చెప్పండి.**

***(పిల్లలతో ఆ ముగ్గురు ఏం మాట్లాడుకుంటున్నారో సంభాషణలు చెప్పించండి. ముగ్గురు పిల్లలతో నాటకీకరణ చేయమని చెప్పండి)***

- పిల్లలూ! 11వపేజీలో పాప ఆ వ్యక్తితో ఏం మాట్లాడుతుందో ఊహించి చెప్పండి.
- అలాగే పిల్లలూ! 12వపేజీలో పిల్లలు ఆ యువకునితో ఏం ఏమాట్లాడుతున్నారో ఊహించి చెప్పండి.
- పిల్లలూ! 11వపేజీలో చిత్రంలో రకరకాల పూలు అమ్ముతున్న వ్యక్తి ఉన్నాడు కదా! మీరే ఆస్థానంలో ఉంటే పూలను ఎలా అమ్ముతారని, కొనేవారితో ఎలా మాట్లాడుతారో చెప్పండి.

***(మీ పరిసరాలలో అమ్మేపూల పేర్లు చెప్పండి. ఆ పూలను ఏఏ సందర్భాలలో ఎక్కడ ఎలా ఉపయోగిస్తారో చెప్పండి)***

- పిల్లలూ! ఈ పాఠం చిత్రాలన్నీ చూసిన తర్వాత ఈ పాఠంలో కథ ఏమై ఉంటుందో చెప్పండి.

**2. పిల్లల బాహ్య పఠనం :**

శభాష్ పిల్లలూ! పాఠం చిత్రాల ఆధారంగా చక్కగా మాట్లాడారు. ఇకమనం ఈరోజు 10వ పేజీలోని మూడు పేరాలను గురించి తెలుసుకుందాం.

ఒక్కొక్కరుగా నేను చెప్పినవారు మొదటి మూడు పేరాలు చదవండి.

**3. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

వెరీగుడ్ పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

**6. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివినది విన్నారు కదా! ఇప్పుడు ఆ మూడు పేరాలు మౌనంగా అందరూ చదవండి.

**7. అర్థవివరణ :**

పిల్లలూ! పేరాలు చదివారు కదా! మీకేం అర్థం అయిందో చెప్పండి.

***(పిల్లలందరిచేత ఒక్కో వాక్యం చెప్పించాలి)***

పిల్లలూ! పాఠంలో పరంధామయ్య అనే మోతుబరి రైతు ఉండేవాడు అన్నారు కదా! అంటే మీరేమి అర్థంచేసుకున్నారో చెప్పండి. వెరీగుడ్ పిల్లలూ! "ఊళ్ళో వాళ్ళకు ఆయన మాటంటే వేదం" అని ఉంది కదా! అంటే మీరేమి అర్థం చేసుకున్నారో చెప్పండి.

- పరంధామయ్య కుటుంబంతో ఎవరేమన్నారో చెప్పండి.
- పరంధామయ్య స్వభావం ఎటువంటిదో చెప్పండి.
- రెండో మనుమరాలు ఎవరు? ఆమె ఎటువంటి స్వభావం గలదో చెప్పండి.
- పిల్లలూ! ఈ మూడు పేరాలు చదివారు కదా! ఎవరి గురించి ఏమేమి చెప్పారో తెల్పండి. ఆ పాత్రలతో నాటకీకరణ చేయండి.

***(కీలక పదాలు, కీలక భావనలను అర్థం చేయించి చర్చ జరపాలి. భావానుగుణంగా నాటీకీకరణకు అవకాశం కల్పించండి. కథను అవగాహన పరచండి.)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! పాఠం కథను బాగా అర్థం చేసుకున్నారు. చక్కగా చెప్పారు కదా!

- పరంధామయ్య మనమరాలు సౌజన్య వారి ఇంటికి వచ్చిన వారితో ఎలా ప్రవర్తించేదో చెప్పండి.
- 'వస పిట్టలా వాగుతూనే ఉంటాడు' అంటే అర్థం ఏమిటో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! పాఠంచదివి సౌజన్యలా, పరంధామయ్యలా నాటకీకరణ సాధన చేసుకొనిరండి.

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మూడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) పదజాలం : పాఠంలోని 10,11,12,13 పేజీలలోని చిత్రాలు చూడండి. వీటి ఆధారంగా వీలైనన్ని పదాలు రాయండి.**

**ఆ) స్వీయరచన : పాఠంలోని 11వ పేజి చిత్రం చూడండి. దీని ఆధారంగా ఒక పేరా రాయండి.**

**ఇ) సృజనాత్మకత : 10 పేజిలోని చిత్రం చూడండి. పరంధామయ్య, రామయ్య, యాదయ్యలు ఏం మాట్లాడుతున్నారో సంభాషణలు రాయండి.**

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సహవాసం

5వ తరగతి

నాల్గవరోజు
మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా? నిన్న చెప్పిన కథ నచ్చిందా? కథలో మీకేమి నచ్చాయో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న చెప్పిన ఇంటిపనిని చేశారా? సౌజన్యలా, **పరంధామయ్యలా నాటకీకరణ చేయండి.**

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

పిల్లలూ! బాగా నాటకీకరణ చేశారు. ఈరోజు 4వ పేరా ఒకరోజు...... నుండి 12వ పేజీలోని రెండవ పేరా లోని... తెలుసుకోగలిగాడు వరకు నేర్చుకుందాం.

**1. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! "ఈరోజు" ............ "తెలుసుకోగలిగాడు" వరకు నేను చెప్పినవారు చదవండి.

***(పిల్లలచే బాహ్యపఠనం చేయించాలి)***

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. శ్రద్ధగా వినండి.

**3. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివింది విన్నారు కదా! ఇప్పుడు మీరు మౌనంగా ఈరోజు చెప్పినంతవరకు చదవండి.

**4. అర్థవివరణ :**

పిల్లలూ! పాఠం చదివారు కదా! కథ మీకేం అర్థం అయిందో చెప్పండి. ఒక్కొక్కరూ ఒక్కో వాక్యం చెప్పండి.

***(పిల్లలందరిచేత ఒక్కోవాక్యం చెప్పించాలి)***

- పిల్లలూ! **పరంధామయ్య ఇంటికి ఎవరువచ్చారు?**
- 'నోట్లో నాలుకలేని మనిషి' అంటే మీకేమి అర్థమైందో చెప్పండి.
- బెల్లం కొట్టిన రాయిలా ఉండడం అంటే ఏమిటి?
- 'మాటామంతీ' అంటే అర్థం ఏమిటి?
- "ఆరునెలలు సహవాసం చేస్తే వాళ్ళు వీళ్ళవుతారట" అంటే మేకేమి అర్థమైందో చెప్పండి.
- సౌజన్య, యాదయ్యకు ఎలా సహకరించింది?

- సౌజన్య, యాదయ్యకు చెప్పిన కుందేలు కథ మీకేమి అర్థమైందో చెప్పండి.
- 'నరేశ్ మాటలు యాదయ్యకు ముల్లులా గుచ్చుకున్నాయి' అంటే అర్థం ఏమిటి?
- యాదయ్యలో వచ్చిన మార్పు ఏమిటి?

*(కీలక భావనలను అర్థం చేయిస్తూ కథను అవగాహన పరచాలి. అవసరమైనచోట ఆ భావానికి అనుగుణంగా నాటకీకరణను ప్రోత్సహించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! పాఠం గురించి అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పారు. కథ బాగా అవగాహన అయ్యింది కదా! నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- యాదయ్యను ఎందుకు పరంధామయ్య ఇంట్లో ఉంచారు?
- యాదయ్యను ప్రభావితం చేసిన అంశాలు ఏమిటి?
- నరేశ్ ప్రవర్తించిన తీరు సరైనదేయని భావిస్తున్నారా? ఎందుకు?

## IV. ఇంటిపని : :

పిల్లలూ! సౌజన్య, యాదయ్యకు కుందేలు కథ చెప్పింది కదా! మీరు ఇంటివద్ద ఏదైనా కుందేలుకు చెందిన కథ తెలుసుకొనిగానీ, చదువుకొనిగానీ రండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | నాల్గవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం :**

**1.** పాఠం చదవండి. కింది పదాలు ఎక్కడ ఉన్నాయో వెతకండి. వాటి కింద గీత గీయండి.

మాటంటే వేదం, నమస్కారమండి!, మాటామంతి, నోట్లో నాలుక లేని మనిషి, కళ్ళునెత్తికెక్కాయా.

**2.** కింది వాక్యాలలోని పదాలు తారుమారైనాయి. వాటిని సరిచేసి వాక్యాలు సరిగా రాయండి.

- ఒకరోజున కథ సౌజన్య చెప్పింది యాదయ్యకు కుందేలు.
- ఆరోజు అయిపోయాడు నుంచి ఇంటిమనిషి పరంధామయ్య, యాదయ్య.
- యాదయ్యకు అంటే చాలా కూడా ఇష్టం సౌజన్య.
- సౌజన్య ఉండేది చాలా యాదయ్యతో చనువుగా.

**ఆ) స్వీయరచన**

**1.** నోట్లో నాలుకలేని మనిషి అని ఎవరిని అంటారు?

**2.** కళ్ళు నెత్తికెక్కడం అంటే ఏమిటి?

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సహవాసం

**5వ తరగతి**

| ఐదవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ఈరోజు కుందేలుకథ చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా? నేను చెప్పినవారు వచ్చి కుందేలు కథ మీ సొంతమాటల్లో చెప్పండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

పిల్లలూ! కథ బాగా చెప్పారు. మీ అందరికీ అభినందనలు.

***(చప్పట్లతో అభినందించాలి)***

ఈరోజు 12వ పేజీలోని "ఆరోజు జులై".... నుండి పాఠం చివర వరకు నేర్చుకుందాం.

**1. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! 12వ పేజీలోని "ఆరోజు జులై ............ పాఠం చివర వరకు నేను చెప్పినవారు ఒక్కొక్కరుగా నిలబడి చదవండి.

***(పిల్లల ఉచ్చారణ దోషాలు సవరించాలి)***

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠన :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. శ్రద్ధగా వినండి.

***(సరైన ఉచ్చారణతో స్పష్టంగా హావభావాలతో చదివి వినిపించాలి)***

**3. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివింది విన్నారు కదా! ఇప్పుడు మీరు మౌనంగా పాఠాన్ని చదవండి.

**4. అర్థవివరణ :**

పిల్లలూ! పాఠం చదివారు కదా! మీ సొంత మాటల్లో చెప్పండి.

***(పిల్లలందరిచేత ఒక్కోవాక్యం చెప్పించాలి)***

- పిల్లలూ! పాఠంలో జులై 8వ తేది ప్రత్యేకత ఏంటి?
- పరంధామయ్య సౌజన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎలా తెలిపాడు?
- యాదయ్య జన్మదిన శుభాకాంక్షలు ఎలా తెలిపాడు?
- "ఉబ్బితబ్బిబ్బయిపోయాడు" అంటే అర్థం ఏమిటి?
- పరంధామయ్య రామయ్యకు ఎలా సహకరించాడు?

- సౌజన్యకు అభినందనలు చెప్పిన సన్నివేశాన్ని చదివి ఆ పాత్రలతో మీరు నాటకీకరణ చేయండి.
- యాదయ్యలో మార్పు ఎలా సాధ్యమయ్యిందో చెప్పండి.

***( ఇలా కీలక పదాలు, కీలక భావనలను అర్థం చేయిస్తూ కథను అవగాహన పరచాలి. కథలో భావానికి అనుగుణంగా నాటకీకరణను గూడా ప్రోత్సహించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! కథను పూర్తిగా అవగాహన చేసుకున్నారు కదా! నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- యాదయ్యలో మార్పుకు ఎవరెవరు ఎలా సహకరించారో చెప్పండి.
- పాఠంలో స్నేహితులందరూ గ్రీటింగ్ కార్డులు ఇచ్చారు కదా!
  మీరైతే మీ స్నేహితులకు ఎలా అభినందనలు తెల్పుతారో చెప్పండి.
- యాదయ్య ఇక ఎక్కడైనా బతకగలడనే నమ్మకం పరంధామయ్యకు ఎలా కలిగింది?

## IV. ఇంటిపని : :

పిల్లలూ! " మూడు పువ్వులు ఆరు కాయలు" వంటి జాతీయాలు కొన్ని సేకరించండి. అలాగే పాఠం చివరన ఇచ్చిన ప్రాజెక్టు పనిని చదవండి. సూచనలకు అనుగుణంగా చేయండి. ఇప్పటి నుండి మూడోరోజువరకు ప్రాజెక్టుపనిని సిద్ధం చేసుకొని తరగతిలో ప్రదర్శించండి.

---

**5వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఐదవరోజు** / **రెండవ 45 ని॥లు**

---

**అ) అ) ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం :**

**1. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఆరోజు జులై 8వ తేదీ. సౌజన్య పుట్టినరోజు. ముందురోజే యాదయ్యకు తన పుట్టిన రోజు గురించి చెప్పింది. ఇల్లంతా అలంకరించారు. ఇంటికివచ్చే వారందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాడు యాదయ్య. పట్టు పరికిణితో ముద్దొస్తున్న సౌజన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి "ఇలాంటి పుట్టినరోజు పండుగలు మళ్ళీ మళ్ళీ జరుపుకోవాలి" అని ఆశీర్వదించాడు పరంధామయ్య.

ప్ర : సౌజన్య పుట్టినరోజు ఎప్పుడు?

ప్ర : పుట్టినరోజు గురించి సౌజన్య ఎవరికి చెప్పింది?

ప్ర : పుట్టినరోజునాడు యాదయ్య ఏం చేసాడు?

ప్ర : పరంధామయ్య సౌజన్యను ఏమని ఆశీర్వదించాడు?

**ఆ) స్వీయరచన**

**మీ పుట్టినరోజును ఎలా  జరుపుకుంటారు? ఆరోజు ఏమేమి చేస్తారు?**

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సహవాసం

**5వ తరగతి**

| ఆరవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

### 1. పలకరింపు :

శుభోదయం పిల్లలూ! బాగున్నారా? కథ మొత్తం తెలుసుకున్నారు కదా! కథ మీకు నచ్చిందా? ఎందుకు?

### 2. పునశ్చరణ :

పిల్లలూ! మీరందరూ సేకరించిన జాతీయాలు సామెతలు ప్రదర్శించండి. చదవండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

### 1. వినడం, ఆలోచించి చెప్పడం, అభ్యాసాలు :

పిల్లలూ! జాతీయాలను చక్కగా ప్రదర్శించారు. ఇప్పుడు 13వపేజీలోని “ఇవి చేయండి” శీర్షికలోని “వినడం ఆలోచించి చెప్పడం” సామర్థ్యానికి చెందిన ప్రశ్నలను చదవండి.

*(పిల్లలు చదివిన ప్రశ్నలను నల్లబల్లపై రాయండి)*

(ఒక్కోప్రశ్నను అడుగుతూ పిల్లలందరూ పాల్గొనేలా సమాధానాలు రాబట్టండి)

పిల్లలూ! మొదటి ప్రశ్న చూడండి.

పరంధామయ్య ఎలాంటివాడు? ఆయనలాంటి వాళ్ళగురించి తెలుసామీకు? వాళ్ళ గురించి చెప్పండి.

*(అందరు పిల్లలతో మాట్లాడించాలి)*

వెరీగుడ్ పిల్లలూ! మరో రెండు ప్రశ్నలు చూడండి. సౌజన్య ఇంటికి వచ్చేవాళ్ళతో చక్కగా మాట్లాడింది కదా! మీరైతే మీ ఇంటికి వచ్చిన వాళ్ళతో ఎలా మాట్లాడతారు?

*(నాటకీకరణ చేస్తూ మాట్లాడమని ప్రోత్సహించండి)*

శభాష్ పిల్లలూ! చక్కగా మాట్లాడారు. మూడోప్రశ్నను చూడండి. ఈకథలో మీకు నచ్చిన సంఘటన ఏది? ఎందుకు?

*(పిల్లలందరిచేత జవాబును చెప్పించండి)*

వెరీగుడ్ పిల్లలూ! చివరగా ‘సహవాసం’ కథను మీసొంతమాటల్లో చెప్పండి.

*(అందరిచేత మాట్లాడిస్తూ కథను సొంతమాటల్లో చెప్పించండి, చివరగా అన్నింటిని క్రోడీకరించి కథా సారాంశం చెప్పాలి.)*

**2. ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం అభ్యాసాలు :**

పిల్లలూ! వినడం, ఆలోచించి చెప్పడంలోని ప్రశ్నలను గురించి చర్చించుకున్నాం కదా! ఇప్పుడు ధారాళంగా చదవడంలోని అభ్యాసాలను చేద్దాం. ముందుగా మొదటి ప్రశ్నలో ఇచ్చినట్లు పాఠం చదవండి. పాఠంలోని సామెతలు, జాతీయాల కింద గీత గీయండి.

వెరీగుడ్ ఇప్పుడు గీతగీసిన సామెతలను, జాతీయాలను చదవండి.

**(సామెతలు, జాతీయాల గురించి వివరించండి)**

వెరీగుడ్ పిల్లలూ! ఇప్పుడు రెండోప్రశ్న చూద్దాం

పిల్లలూ! పాఠం ఆధారంగా ఎవరు ఎలాంటివారో పట్టికలోని పేర్లు చదవండి వారు ఎలాంటి స్వభావం గలవారో ఒక్కొక్కరుగా చెప్పండి. ***(పిల్లలందరిచేత చెప్పించాలి)***

శభాష్ పిల్లలూ! కథలోని పాత్రల స్వభావాన్ని చక్కగా గ్రహించారు. ఇప్పుడు ఒక్కొక్కరుగా పాఠం ఆధారంగా నేనడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

***(నల్లబల్లపై రాసిన ప్రశ్నలను ఒక్కొక్క ప్రశ్నవారీగా సమాధానం అందరిచేత చెప్పించాలి)***

- యాదయ్య ఎవరు? అతణ్ణి పరంధామయ్య ఇంటికి రామయ్య ఎందుకు తీసుకొచ్చాడు?
- పరంధామయ్య ఇంట్లో ఎవరెవరు ఉన్నారు? వాళ్ళు ఎలాంటి వాళ్ళు?
- యాదయ్యతో ఎవరెవరు ఎలా ప్రవర్తించారు?
- సౌజన్యను చూసి ఊరివాళ్ళు ఏమనుకునేవారు? ఎందుకు?
- యాదయ్యలో మార్పు రావడానికి గల కారణాలు ఏమిటో చెప్పండి.

శభాష్ పిల్లలూ! పాఠం ఆధారంగా అన్ని ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పారు. మీ అందరికీ అభినందనలు ***(చప్పట్లతో అభినందించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు వినడం, మాట్లాడడం మరియు చదవడం అభ్యాసాలకు అందరూ చక్కగా సమాధానాలు చెప్పారు. చివరగా నేనడిగే ప్రశ్నకు సమాధానం చెప్పండి.

పిల్లలూ! ఈ కథలో మీకు బాగా నచ్చిన పాత్ర ఏది? ఎందుకో చెప్పండి.

## IV. ఇంటిపని : :

శభాష్ పిల్లలూ! బాగా చెప్పారు. కథను బాగా అర్థం చేసుకున్నారు కదా! ఇంటివద్ద ఈ కథలో మీకు నచ్చిన పాత్రలను ఎంపిక చేసుకొని ఒక చిన్న సంఘటనను నాటకీకరణ ఎలా చేయాలో సాధన చేసుకొని రండి.

# 2. సహవాసం

5వ తరగతి

పిల్లలకు అభ్యాసం

ఆరవ రోజు
రెండవ 45 ని॥లు

**I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.**

**అ) ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం :**

1. పాఠం చదవండి. పాఠంలోని సామెతలు, జాతీయాల కింద గీత గీయండి. వాటిని రాయండి.
2. పాఠం ఆధారంగా ఎవరు ఎలాంటివారో పట్టికను పూరించండి.

| పేరు | ఎలాంటివారు (స్వభావం) |
|---|---|
| పరంధామయ్య | |
| నరేశ్ | |
| సౌజన్య | |
| యాదయ్య | |
| హరిత | |

**ఆ) కింది ప్రశ్నలకు పాఠం చదివి సమాధానాలు రాయండి.**

- యాదయ్య ఎవరు? అతణ్ణి పరంధామయ్య ఇంటికి రామయ్య ఎందుకు తీసుక వచ్చాడు?

  ..........................................................................................

  ..........................................................................................

- పరంధామయ్య ఇంట్లో ఎవరెవరు ఉన్నారు? వాళ్ళు ఎలాంటి వాళ్ళు?

  ..........................................................................................

  ..........................................................................................

- యాదయ్యతో ఎవరెవరు ఎలా ప్రవర్తించారు?

  ..........................................................................................

  ..........................................................................................

- సౌజన్యని చూసి ఊరివాళ్ళు ఏమనుకునేవారు? ఎందుకు?

  ..........................................................................................

  ..........................................................................................

- యాదయ్యలో మార్పు రావడానికి గల కారణాలు ఏమిటి?

  ..........................................................................................

  ..........................................................................................

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 2. సహవాసం

5వ తరగతి

| ఏడవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా? మీరు బాగా ఇష్టపడే కథలు ఏమిటో చెప్పండి. నిన్న మనం చెప్పుకున్న కథ బాగుందా? ఇలాంటి కథ ఎప్పుడైనా విన్నారా? మీ ఇంట్లో ఇలాంటి స్వభావం గలవాళ్ళు ఎవరైనా ఉన్నారా?

**2. పునశ్చరణ :**

వెరీగుడ్ పిల్లలూ! ఉల్లాసంగా మాట్లాడుతున్నారు సరేగానీ నిన్న చెప్పిన ఇంటిపని సాధన చేశారు కదా! మీకు నచ్చిన పాత్రలను ఎంపిక చేసుకొని కథలోని ఒక చిన్న సంఘటన నాటకీకరణ చేయండి.

***(పిల్లలను వారి ఇష్టానుసారం పాత్రలకనుగుణంగా నాటకీకరణ చేయించండి)***

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! నటన అద్భుతంగా చేశారు. ఇప్పుడు మనం ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన)లోని ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలో తెలుసుకుందాం.

**1. మేధో మథనం :**

పిల్లలూ !ముందుగా స్వీయరచనలోని ప్రశ్నలు చదవండి.

***(స్వీయరచన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

పిల్లలూ! వీటిలో ఒక్కో ప్రశ్న గురించి అందరూ జవాబులు చెప్పాలి. ఎవరిని అడిగితే వారే జవాబు చెప్పాలి.

- "అందెవేసిన చేయి" అంటే అర్థం ఏమిటి? ఆ పదాన్ని ఏఏ సందర్భాలలో వాడతారు?

ఒక్కొక్కరుగా మీకు తెలిసినది చెప్పండి

***(ఇలా స్వీయరచన ప్రశ్నలను ఒక్కొక్కటిగా అడిగి అందరు పిల్లలూ జవాబులు చెప్పేలా ప్రోత్సహిస్తూ ఒక్కోవాక్యం చెప్పేలా చూడాలి)***

**2. జట్టుపని :**

పిల్లలూ! మీరంతా ముగ్గురు చొప్పున జట్లలో కూర్చోండి. ఇప్పటి వరకు మనం మాట్లాడుకున్న ప్రశ్నలకు జవాబులను మీరంతా జట్లతో చర్చించి చార్టుపైగానీ లేదా నోటుబుక్‌లో రాయండి.

***(జట్టులో పిల్లలందరూ పాల్గొనేలా చూడాలి. అవసరమైనచోట సూచనలు, సలహాలు ఇవ్వాలి.)***

**3. జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు రాసిన సమాధానాలను జట్టువారీగా ప్రదర్శించండి.

**4. సరిదిద్దడం :**

పిల్లలూ! మీరు ఒక జుట్టువారు వచ్చి మీ సమాధానాలను నల్లబల్లపై రాయండి.

***(పిల్లలు జట్లలో రాసిన సమాధానాలను పూర్తి తరగతి చర్చ ద్వారా సరిదిద్దాలి)***

పిల్లలూ! నల్లబల్లపై రాసిన సమాధానాన్ని అందరూ పరిశీలించండి. చదవండి రాసిన సమాధానంలో

- భావం సరిగా ఉందా?
- సమాధానాన్ని క్రమంలో రాశారా? అని గమనించండి. సరిచేయండి.
- సరైన పదాలను రాశారా?
- అక్షర దోషాలు ఏమైనా ఉన్నాయా?

***(ఒక్కో ప్రశ్నను అడుగుతూ చర్చ ద్వారా నల్లబల్లపై రాసిన సమాధానాలను సరిదిద్దాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! స్వీయరచన ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలో తెలుసుకున్నారు కదా! ఈ పాఠానికి “సహవాసం” అన్న పేరు తగినదేనా? ఎందుకో చెప్పండి.

## IV. ఇంటిపని : :

పిల్లలూ! రేపు మీరు మీకు కేటాయించిన ప్రాజెక్టుపనిని ప్రదర్శించవలసి ఉంటుంది కాబట్టి అందరూ నివేదికలతో సహ సిద్ధం చేసుకొని ప్రాజెక్టుపనిని ప్రదర్శించండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఏడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) స్వీయరచన :** కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. “అందె వేసిన చేయి” అంటే అర్థం ఏమిటి? ఆ పదాన్ని ఏఏ సందర్భాలలో వాడతారు?
2. యాదయ్య “బొకేలు చేయడం తనకు తెలిసిన విద్య” అని చెప్పాడు కదా! అంటే ఏమిటి? మీకు తెలిసిన విద్యలు ఏమేమి ఉన్నాయి?
3. పరంధామయ్య కుటుంబంలో ఎవరెవరు ఎలాంటివారో తెలుసుకున్నారు కదా! మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు? వాళ్ళను పరంధామయ్య కుటుంబంతో పోల్చి రాయండి.
4. “ఆరు నెలలు సహవాసం చేస్తే వాళ్ళు వీళ్ళవుతారు” అనే వాక్యానికి అర్థం ఏమిటి?
5. ఈ పాఠానికి సరిపడేలా ఉన్న సామెత ఏది? అది ఎందుకు తగినదో చెప్పండి. రాయండి.
6. సౌజన్య గురించి సొంత మాటల్లో రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సహవాసం

5వ తరగతి

| ఎనిమిదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! బాగున్నారా? బాగానేర్చుకుంటున్నారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! మీరు ఈరోజు ప్రాజెక్టుపని ప్రదర్శించాలికదా! ఎవరెవరు ఏంచేసుకొచ్చారో ప్రదర్శించండి.

ప్రాజెక్టుపని ప్రదర్శన

పిల్లలూ! వివిధ సందర్భాలకు తగిన గ్రీటింగ్‌కార్డులు సేకరించినవి ప్రదర్శించండి. ఆయా సందర్భాలలో శుభాకాంక్షలు ఎలా తెలియజేస్తారో రాసిన పట్టికను ప్రదర్శించండి. చదవండి.

***(పిల్లలందరిచేత ప్రాజెక్టు పనిని ప్రదర్శింపజేయాలి)***

పిల్లలూ! చక్కగా చేశారు. శుభాకాంక్షలు వివిధ సందర్భాలలో ఎలా తెలియజేయాలో బాగా చెప్పారు. మీ అందరికీ ప్రత్యేక అభినందనలు.

***(చప్పట్లుతో అభినందించాలి)***

పిల్లలూ! ప్రాజెక్టు ప్రదర్శనలో మీరు గమనించిన దోషాలు చెప్పండి.

***(ప్రాజెక్టుపనిలో దోషాలను చర్చద్వారా సవరించాలి)***

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! ప్రాజెక్టుపనిని చక్కగా ప్రదర్శించారు ఇక ఈరోజు 15వ పేజీలోని “పదజాల” కృత్యాలను ముందుగా చదవండి. ***(ఈ కృత్యాన్ని నల్లబల్ల పై రాయాలి)***

పిల్లలూ! ‘అ’ అభ్యాసకృత్యంలోని ఎడమవైపుగల వాక్యాలను కుడివైపున ఉన్న సంబంధిత పదాలతో జతపరచాలి. ఐతే ముందుగా ఒక్కొక్కరు ఒక వాక్యం చదవండి. ఎదురుగాగల సంబంధిత పదానికి జత పరచి వెళ్ళండి.

***(ఒక్కొక్క పిల్లవానిచే పదాలను జత పరచాలి, చర్చిస్తూ సరియైన పదాలను జతపరచాలి)***

పిల్లలూ! ‘ఆ’ అభ్యాసం చదవండి పాఠం ఆధారంగా ‘ా’ ‘ే’ ‘ై’ ‘ొ’ ‘ో’ ‘ౌ’ గుణింతాలతో ఉన్న పదాలు వెతికి చెప్పండి.

***(ఒక్కొక్కరిచేత ఒక్కో పదం చెప్పించాలి)***

అలాగే మీకు తెలిసిన మరికొన్ని పదాలు చెప్పండి.

***(పిల్లలు మరికొన్ని గుణింత పదాలను చెప్పేలా ప్రోత్సహించాలి)***

పిల్లలూ! గుణింత పదాలు చక్కగా చెప్పారు. ఇప్పుడు (ఇ) అభ్యాసంలోని భావనలకు చెందిన పదాలను చదవండి.

*(పిల్లలచేత చదివించాలి. నల్లబల్లపైరాయాలి)*

పిల్లలూ! ఎడమవైపుగల పదాలను ఒక్కొక్కరు ఒక్కోపదం చదవండి. కుడివైపుగల పదంతో జతపరచండి. వాటితో ఒక వాక్యం చెప్పండి.

*(ఒక్కో పిల్లవానిచే ఒక్కోపదం చర్చను జరుపుతూ జత పరవాలి వాక్యాలను కూడా చెప్పించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ప్రాజెక్టు పనిద్వారా మీరు ఏమేమి తెలుసుకున్నారో చెప్పండి. పాఠంలో ఇవ్వబడిన జాతీయాలను, సామెతలను చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! బాగా చెప్పారు. 16వ పేజీలోని 'ప్రశంస' కృత్యాన్ని చదవండి. ఆ పనులను ఎలా నిర్వహించాలో ప్రణాళిక వేసుకొని ఆ వివరాలను రేపు తరగతి గదిలో నిర్వహించండి. తరగతిగదిలో చెప్పండి.

---

**5వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఎనిమిదవరోజు** / **రెండవ 45 ని॥లు**

---

అ) **పదజాలం :** పాఠ్యపుస్తకంలోని 15వ పేజీలోని పదజాలంలోని అభ్యాసాలను రాయండి.

1. ఎడమ వైపుఉన్న కింది వాక్యాలు చదవండి. వాటికి సంబంధించిన పదాలు కుడివైపున ఉన్నాయి. జతపరచండి.

2. పాఠం చదవండి. కింది గుణింతాలతో ఉన్న పదాలు వెతికి రాయండి. మీకు తెలిసిన మరికొన్ని పదాలు రాయండి

| ా | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |

3. యాదయ్య సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయి పోయాడు కదా! ఇలా మనలో కలిగే భావనలను ఒక్కోదాన్ని ఒక్కోవిధంగా వర్ణిస్తారు. కింది పదాలు చదవండి. సరైన వాటితో జతపరచండి. వాటితో వాక్యాలు రాయండి.

| (అ) | (ఆ) | కోపంతో ఊగిపోవడం |
|---|---|---|
| 1. కోపంతో | కుంగిపోవడం | ........................................ |
| 2. బాధతో | పొంగిపోవడం | ........................................ |
| 3. ఊహల్లో | గంతులేయడం | ........................................ |
| 4. ఆకలితో | ఉరకలేయడం | ........................................ |
| 5. ఉత్సాహంతో | విహరించడం | ........................................ |
| 6. ఆనందంతో | ఊగిపోవడం | ........................................ |
| 7. పొగడ్తలకు | అలమటించడం | ........................................ |

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సహవాసం

5వ తరగతి

| తొమ్మిదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

### 1. పలకరింపు :

పిల్లలూ! శుభోదయం. ప్రాజెక్టుపనిని చక్కగా ప్రదర్శించారు. మీకు ప్రాజెక్టు పని నచ్చిందా? ఇంకా మీకు ఎలాంటి పనులంటే ఇష్టమో చెప్పండి.

### 2. పునశ్చరణ :

పిల్లలూ! మీకిష్టమైన పనులు గురించి చక్కగా చెప్పారు. మరి ఈరోజు ముందుగా 'ప్రశంస' కృత్యాలను ప్రదర్శించండి.

***(పిల్లలందరి చేత ప్రదర్శింపజేయాలి. అభినందించాలి)***

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! ప్రశంస గురించి కృత్యాలను చక్కగా నిర్వహించినందుకు అభినందనలు. ఈరోజు సృజనాత్మక కృత్యాలు ఎలా నిర్వహించాలో చూద్దాం.

### 1. మేధో మథనం :

పిల్లలూ ! 15వ పేజీలోని సృజనాత్మక కృత్యాలు చదవండి. (గ్రీటింగ్ కార్డులు తయారు చేసి మీ స్నేహితులకు ఇచ్చి అభినందనలు చెప్పమన్నారు కదా! మరి ముందుగా గ్రీటింగ్ కార్డులు తయారు చేయాలంటే ఏమేం కావాలో చెప్పండి. ఎలా చేయాలో చెప్పండి. ***(గ్రీటింగ్‌కార్డు తయారీకి ఏం కావాలో చెప్పించండి, ఆ వనరులను ముందుగా తరగతిగదిలో సిద్ధంచేసుకోవాలి)***

### 2. జట్టుపని :

బాగా చెప్పారు పిల్లలూ! ఇక జట్లలో కూర్చొని ఒక కాగితం మడచి కార్డువలె చేయండి. బోర్డరు గీతలు గీయండి. మీకు నచ్చిన చిత్రాలు గీసిరంగులు వేయండి. అవసరమైనచోట వివిధ పత్రికలలో వచ్చిన బొమ్మలు కత్తిరించి కూడా అతికించండి.

***(పిల్లలందరు జట్లలో తెగిన సామగ్రి సమకూర్చుకొనేలా సిద్ధంచేసి సూచనలు, సహకారం అందిస్తూ కార్డులు తయారు చేయాలి)***

పిల్లలూ! కార్డులు చేశారు కదా! ఇప్పుడు ఎవరు మీరు శుభాకాంక్షలు తెలియజేయాలనుకున్నారో వారిపేరు కార్డులపై భాగాన రాయండి.

వెరీగుడ్ మధ్యభాగంలో వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు రాయదలచిన వాక్యాలు రాయండి.

కార్డుకింద భాగాన మీ సంతకంతో పూర్తిగా సిద్ధంచేసి ప్రదర్శించండి.

**3. జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు సిద్ధం చేసిన కార్డులను మీ మిత్రులకు ఇచ్చి శుభాకాంక్షలు తెలపండి. వాళ్ళేమన్నారో చెప్పండి.

***(ఈ విధానం అంతా తరగతి గదిలో జట్లలో నిర్వహణ జరిగేలా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకొని అందరు విద్యార్థులు పాల్గొనేలా ఒక ఉత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించండి)***

పిల్లలూ! బాగా చేశారు ఇలాగే రెండో కృత్యం 'ఆ' చదవండి. ఇలాగే జట్లలో కూర్చొని మీ చుట్టుపక్కల దొరికే పూలతో బొకే తయారు చేసి ఉపాధ్యాయులకు గానీ పెద్దలకుగానీ ఇవ్వండి. అభినందనలు తెల్పండి.

***(పిల్లలో ఈ కృత్యం చేయడానికి తగిన వనరులు సమకూర్చుకొని అందరూ చక్కగా పాల్గొనేలా ప్రోత్సహించండి)***

**4. సరిదిద్దడం :**

పిల్లలూ! ఈ కార్యక్రమాలు చేయడంలోని దోషాలను చెప్పండి.

***(పిల్లలు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకొని సరైన సూచనలు చేయండి)***

**5. భద్రపరచడం :**

పిల్లలూ! మీరు చేసిన గ్రీటింగ్ కార్డులు గోడపత్రికలలో, తర్వాత ఫైల్ చేయండి. ***(పోర్ట్‌ఫోలియోలలో భద్రపరచండి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు చక్కగా గ్రీటింగ్ కార్డులు తయారుచేసి అందరికీ శుభాకాంక్షలు చక్కగా తెలిపారు. అలాగే పూలబొకేలు సొంతంగా చేశారు కదా! వీటిని మీరు ఎలా తయారు చేశారో మీ అనుభవాలను చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! శుభాకాంక్షలు తెలిపే కార్డులు తయారుచేసే మరికొన్ని పద్ధతులను తెల్సుకొనిరండి.

---

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | తొమ్మిదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) పదజాలం**

పుస్తకంలోని 12వ పేజి చూడండి. ఎవరెవరున్నారు. ఏం చేస్తున్నారో రాయండి.

**ఆ) స్వీయరచన**

గ్రీటింగ్ కార్డులను ఎప్పుడెప్పుడిస్తారు? ఎందుకోసం ఇస్తారు?

**ఇ) సృజనాత్మకత :**

మీరు తయారు చేసిన గ్రీటింగ్ కార్డు నమూనాను రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సహవాసం

5వ తరగతి

| పదవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాగున్నారా? ఇప్పటివరకు ఈ పాఠంలో ఏమేమి నేర్చుకున్నారు? ఏవి మీకు బాగా నచ్చాయి?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! మీరు కొత్తగా తెలుసుకున్న, సేకరించిన గ్రీటింగ్‌కార్డులను ప్రదర్శించండి.

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

పిల్లలూ! ఈరోజు 16వ పేజీలోని "భాషను గురించి తెలుసుకుందాం" సామర్థ్యంలోని కృత్యాలను తెలుసుకుందాం. పిల్లలూ! 'అ' కృత్యంలోని వాక్యాలను చదవండి. ***(నల్లబల్లపై రాయాలి)***

పిల్లలూ! నల్లబల్లపై రాసిన వాక్యాలలో మొదటి వాక్యాన్ని ఒకరు చదవండి అది ఏ కాలాన్ని తెలియజేస్తున్నదో చెప్పండి. వెరీగుడ్, 'వహీదా, రజని కూరగాయలు కొన్నారు' అనే వాక్యం గతించిన కాలాన్ని తెలిపే వాక్యం కావున అది భూత కాలమని చక్కగా చెప్పారు.

పిల్లలూ! అలాగే రెండో వాక్యం మరొకరు చదవండి.

శభాష్ బాగా చదివారు ఇది ఏకాలమో చెప్పండి.

వెరీగుడ్ వర్తమానకాలం అని అన్నారుకదా! ఎందుకో చెప్పండి.

***(ఇలా పిల్లలతో చర్చిస్తూ కాలాలపట్ల అవగాహన కల్గించండి)***

**1. జట్టుపని :**

పిల్లలూ! ఇప్పుడు ముగ్గురుచొప్పున జట్లలో కూర్చోండి. 1,2,3 పాఠాల ఆధారంగా భూతకాల, భవిష్యత్‌కాల, వర్తమానకాల పదాలను వెతికి నోటుబుక్కులో రాయండి. వాటితో వాక్యాలను చెప్పండి. రాయండి.

***(అందరూ జట్లలో పాల్గొని రాసేలా ప్రోత్సహించాలి)***

**3. జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! జట్లలో రాసిన పదాలను, వాటితో రాసిన వాక్యాలను ఒక్కొక్క జట్టు వారీగా ప్రదర్శించండి.

పిల్లలూ! మూడు కాలలోని పదాలను, వాక్యాలను చక్కగా రాశారు. ఇలాంటివి మరికొన్ని తయారు చేయండి.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

### 1. నేనివి చేయగలనా?

పిల్లలూ! భాషను గురించి తెలుసుకుందాం! కృత్యాలను చక్కగా చేశారు కదా! ఇప్పుడు చివరగా పాఠం చివరగల 'నేనివి చేయగలనా?' శీర్షికలోని వాక్యాలను చదవండి.

మొదటి వాక్యం "కథను సొంత మాటల్లో చెప్పగలను" అని ఉంది కదా! ఆ అంశం చేయగలిగితే 'ఔను' అనే పదంపై '(✓)' (టిక్) గుర్తు ఉంచండి. 'ఆ' అంశం చేయలేకపోతే మీరు 'కాదు' అనే పదంపై '(✓)' (టిక్) గుర్తు ఉంచండి.

పిల్లలూ! ఇప్పుడు అందరూ మొదటిదానికి '(✓)' చేయండి. వెరీగుడ్ ఇలాగే మిగిలిన అంశాలు కూడా చదివి చేయగలిగితే '(✓)' ఔను పదంపైన, చేయలేకుంటే 'కాదు' పై '(✓)' చేయండి.

***(ఇలా అన్ని అంశాలను చదివి ఒక్కో అంశాన్ని గుర్తింపజేయాలి)***

పిల్లలూ! మొదటి అంశాన్ని 'ఔను' అని ఎంతమంది 'కాదు' అని ఎంతమంది గుర్తించారో చెయ్యిపైకి లేపండి.

***(ప్రతి అంశాన్ని 80 శాతం పిల్లలు చేయగలగాలి. అలా చేయని అంశాలను పునరభ్యసనం చేయించాలి)***

## IV. ఇంటిపని :

పిల్లలూ! నేనివి చేయగలనా? శీర్షికతో మీరు చేయలేని అంశాలను మీ మిత్రులు సహాయంతో గానీ, ఉపాధ్యాయుని సహాయంతోగానీ, పెద్దల సహాయంతోగానీ నేర్చుకొని రండి.

| 5వ తరగతి | పిల్లలకు అభ్యాసం | పదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) భాషను గురించి తెలుసుకుందాం.**

1. కింది వాక్యాలను చదవండి. అవి ఏకాలాన్ని తెలియజేస్తున్నాయో రాయండి.

✦ వహీదా, రజని కూరగాయలను కొన్నారు. ..................................................
✦ శ్రీనివాస్ పుస్తకం చదువుతూ ఉన్నాడు. ..................................................
✦ నిఖిల్, నితీష్ క్రికెట్ పోటీలకు వెళతారు. ..................................................
✦ పిల్లి గిన్నెలోని పాలు తాగుతూ ఉంది. ..................................................
✦ అతడు కవిత్వం రాస్తూ ఉన్నాడు. ..................................................
✦ జేమ్స్ గుర్రం మీద స్వారీ చేయాలనుకున్నాడు. ..................................................

2. ఇంతవరకు మీరు నేర్చుకున్న 1,2,3 పాఠాలు ఆధారంగా కింది పట్టికను పూరించండి. వాటితో వాక్యాలు రాయండి.

| భూతకాల పదాలు | భవిష్యత్‌కాల పదాలు | వర్తమానకాల పదాలు |
|---|---|---|
| | | |

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

## పీరియడ్ల విభజన

# 1. వర్షాలు

**4వ తరగతి**

| మొదటిరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం ఎలా ఉన్నారు?

**2. ఉన్ముఖీకరణ :**

*చిత్రం గురించి మాట్లాడించడం.*

పిల్లలూ! మీ పాఠ్యపుస్తకంలోని 1వ పేజీలోని చిత్రం చూడండి. నేను అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

- చిత్రంలో ఏమేమి కనబడుతున్నాయి?
- చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు?
- మీరు ఎప్పుడైనా ఇలా చేశారా?
- వర్షం పడుతూంటే ఎవరెవరు ఏమేం చేస్తారో చెప్పండి?
- చిత్రంలోని పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి చెప్పండి.

***(ఇలా పిల్లలందరినీ మాట్లాడించాలి. చిత్రంలోని పదాలు చెప్పించాలి. ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో వాక్యాలలో చెప్పించాలి. చిత్రంలోని పాత్రల మధ్య సంభాషణను చెప్పించాలి.)***

**3. శీర్షికా ప్రకటన :**

పిల్లలూ! చిత్రం గురించి బాగా మాట్లాడారు. పిల్లలంతా వాన పాట పాడుతూ ఆనందంగా ఆడుకుంటున్నారుకదా! అలాంటి వాన గురించిన గేయమే “వర్షాలు”. ఈ పాఠం గురించి తెలుసుకుందాం.

***(పాఠం పేరు నల్లబల్లపై రాయాలి)***

**4. నేపథ్యం / కవిపరిచయం :**

పిల్లలూ! వర్షాలు పడేటప్పుడు ప్రకృతిలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. ఎందరికో వర్షం ఆనందాన్ని కల్గిస్తుంది. రైతులు పంటలు వేయడానికి సంసిద్ధులౌతారు. ఇలా వర్షాలు పడుతున్నప్పుడు పరిసరాలు ఎలా ఉంటాయో వర్ణిస్తూ శ్రీ వానమామలై వరదాచార్యులు ‘వర్షాలు’ అనే గేయాన్ని రచించారు. దీన్ని ఆయన రాసిన ‘విప్రలబ్ధ’ నుండి తీసుకున్నారు.

**5. లక్ష్యాలు :**

పిల్లలూ! వర్షాలు పాఠం ఎవరు రాసారో తెలుసుకున్నారుకదా! ఈ పాఠం నేర్చుకోవడం ద్వారా మీరు

- వర్షాలు గేయాన్ని రాగంతో, అభినయంతో పాడగలరు.
- గేయాన్ని ధారాళంగా చదవగల్గుతారు. గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయగల్గుతారు.

- వర్షాలను గురించి సొంతమాటల్లో రాయగలరు.
- గేయాన్ని పొడిగించి రాయగలరు.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

పిల్లలూ! మీరు 'వర్షాలు' పాఠం ద్వారా ఏమి నేర్చుకుంటారో తెలుసుకున్నారు కదా! ఇప్పుడు వర్షాలు గేయాన్ని పాడుకుందాం.

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! గేయాన్ని ముందుగా నేను పాడుతాను. వినండి.

***(ఉపాధ్యాయుడు గేయాన్ని లయబద్ధంగా రాగంతో పాడి వినిపించాలి.)***

**2. పిల్లలు పాడడం :**

పిల్లలూ! నేను పాడినది విన్నారు కదా! ఇప్పుడు నన్ను అనుసరిస్తూ మీరు పాడండి.

***(ఉపాధ్యాయుడు పాడుతూ పిల్లలతో పాడించాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

చాలా బాగా పాడారు పిల్లలూ! ఈ రోజు నేర్చుకున్న అంశాల గురించి అడుగుతాను సమాధానాలు చెప్పండి.

- ఉన్ముఖీకరణ చిత్రం గురించి ఏమి మాట్లాడారు?
- వర్షాలు గేయాన్ని ఎవరు రాసారు?
- పిల్లల మధ్య సంభాషణ గురించి చెప్పండి.

***(ఆరోజు నేర్చుకున్న అంశాలపై పిల్లలను ప్రశ్నించాలి.)***

## IV. ఇంటిపని

పిల్లలూ! వాన పాటలు నేర్చుకొని రండి లేదా తెలుసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మొదటిరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) పదజాలం :** 1. ఉన్ముఖీకరణ చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయో రాయండి.

2. పై పదాలను ఉపయోగించి ఎవరెవరు ఏం చేస్తున్నారో వాక్యాలను రాయండి.

**ఆ) సృజనాత్మకత :** చిత్రంలో అమ్మాయిలు, అబ్బాయిలు ఏం మాట్లాడుతున్నారో ఊహించి రాయండి.

అమ్మాయి :

అబ్బాయి :

అమ్మాయి :

అబ్బాయి :

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. వర్షాలు

4వ తరగతి

| రెండవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న వర్షాలు గేయం పాడుకున్నాం కదా! అలాగే ఇంటిపనిగా వానపాటలు నేర్చుకొని రమన్నాను కదా! ఎవరెవరు ఏమేమి వాన పాటలు తెలుసుకున్నారో చెప్పండి.

***(ముగ్గురు, నల్గురు పిల్లలతో చెప్పించాలి.)***

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

పిల్లలూ! ఇప్పుడు వర్షాలు గేయాన్ని పాడుకుందాం.

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! నిన్న నేర్చుకున్న గేయాన్ని నేను పాడుతాను, వినండి.

***(ఉపాధ్యాయుడు రాగయుక్తంగా లయబద్ధంగా పాడి వినిపించాలి.)***

**2. పిల్లలు పాడడం :**

పిల్లలూ! నన్ను అనుసరిస్తూ పాడండి.

***(ఉపాధ్యాయుడు పాడుతూ పిల్లలతో పాడించాలి.)***

**3. పిల్లల బాహ్యపఠనం :**

పిల్లలూ! బాగాపాడారు. ఇప్పుడు గేయాన్ని నేను చెప్పినవాళ్ళు పుస్తకంలో చూసి చదవండి.

***(ఒకరు ఇద్దరు పిల్లలతో గేయాన్ని చదివించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను వినండి.

***(ఉపాధ్యాయుడు స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి.)***

**5. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివింది విన్నారుకదా! ఇప్పుడు ఎవరికి వాళ్ళు గేయాన్ని చదవండి.

**6. అర్థసంగ్రహణం :**

పిల్లలూ! మీరు చదువుతున్నప్పుడు మీకు అర్థంగాని పదాల కింద గీత గీయండి.

- పదాలకు అర్థాలను 132, 133, 134 పేజీలలోని పదాలు - అర్థాలు పట్టికలో చూసి తెలుసుకొని రాయండి.
- మీకు తెలియనిపదాల అర్థాలను మీ మిత్రులనడిగి తెలుసుకోండి.
- మీరు తెలుసుకున్న అర్థాలను చెప్పండి. వీటితో ఒక్కొక్కరు ఒక్కో సొంతవాక్యం చెప్పండి.

  *(ముగ్గురు, నలుగురు పిల్లలతో పదాలు - అర్థాలు చెప్పించాలి. నల్లబల్లపై రాయాలి.)*

- పిల్లలూ! ఈ పదాలకు అర్థాలను తెలుసుకున్నారు కదా! ఇంకా ఏవైనా తెలియనివి ఉంటే నేను చెబుతాను.

  *(పిల్లలకు తెలియని పదాల అర్థాలను ఉపాధ్యాయుడు సందర్భోచిత వాక్యాలతో అర్థం చేయించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! ఈ రోజు గేయం మళ్ళీ ఒకసారి పాడుకున్నాం. అలాగే గేయంలోని అర్థాలను తెలుసుకున్నారు కదా!

- గేయాన్ని పాడండి.
- తోగులు అంటే అర్థం ఏంటి?
- పశుపతి అంటే ఎవరు?
- ముదము అనే పదం ఉపయోగించి సొంత వాక్యం చెప్పండి.

## IV. ఇంటిపని

పిల్లలూ! గేయం బాగా సాధన చేయండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | రెండవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) పదజాలం**

1. కింది పదాలకు అర్థాలను రాయండి. వాటితో సొంత వాక్యాలు రాయండి.

   దివి, శిల, జిమ్ము, తానం, భూపాలుడు :

2. గేయంలోని 5 అక్షరాల పదాలు, 6 అక్షరాల పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.
3. గేయంలోని మొదటి చరణం చదవండి. 'చకచక' లాంటి పదాలను రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. వర్షాలు

4వ తరగతి

| మూడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న పాడుకొన్న పాటలు ఒకసారి పాడండి.

***(పిల్లలతో కొంత మంది చేత పాడించాలి.)***

శభాష్! బాగా పాడారు పిల్లలూ! ఇప్పుడు అభినయంతో అందరూ కలిపి పాడండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

**1. పాఠ్యాంశ చిత్రం గురించి మాట్లాడించండి.**

పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని 2, 3 పేజీలలోని చిత్రాలను చూడండి.

- చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

  ***(పిల్లలకు ఒక్కొక్కరితో ఒక్కో పదం చెప్పించాలి. నల్లబల్లపై రాయాలి.)***

- చిత్రంలోని ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో చెప్పండి.

  ***(పిల్లలతో వాక్యాలు చెప్పించాలి.)***

- పిల్లలూ! చిత్రంలో ఎవరెవరు మాట్లాడుతున్నారు? ఏమి మాట్లాడుతున్నారో చెప్పండి.

  ***(పిల్లలతో సంభాషణలు చెప్పించాలి.)***

**2. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! గేయాన్ని పాడి వినిపిస్తాను. అభినయం ఎలా చేయాలో చూడండి. నేను అభినయం చేస్తాను మీరూ చేయండి.

***(ఉపాధ్యాయుడు గేయాన్ని అభినయిస్తూ పాడాలి.)***

**3. పిల్లలు పాడడం :**

పిల్లలూ! మీరు గేయాన్ని అభినయంతో పాడండి.

**4. పిల్లల బాహ్యపఠనం :**

శభాష్! పిల్లలూ! నిన్న కొంత మంది చదివారు కదా! ఇప్పుడు ఇంకొంతమంది అడిగినవాళ్ళు గేయాన్ని చదవండి.

***(ముగ్గురు, నలుగురు పిల్లలతో చదివించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**5. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను జాగ్రత్తగా వినండి.

***(ఉపాధ్యాయుడు సరైన ఉచ్చారణతో స్పష్టంగా చదవాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! నేను చదివినది విన్నారుకదా? ఇప్పుడు ఈరోజు మీరు ఏమేమి నేర్చుకున్నారో చెప్పండి.

- చిత్రం గురించి ఏమి చెప్పారు?
- సంభాషణ ఎలా చెప్పారు?

## IV. ఇంటిపని

పిల్లలూ! గేయాన్ని పాడుకున్నాం కదా! పాఠం చిత్రంలో మీకు నచ్చిన చిత్రాన్ని గీయండి. దాని గురించి రాయండి.

**4వ తరగతి**

## పిల్లలకు అభ్యాసం

**మూడవరోజు**
**రెండవ 45 ని॥లు**

**అ) పదజాలం**

1. పిల్లలూ! పాఠం చిత్రంలో మీకు ఏమేమి కనిపించాయో రాయండి.
2. పై పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

**ఆ) సృజనాత్మకత :** చిత్రంలో పిల్లలు ఏమి మాట్లాడుకుంటున్నారో సంభాషణ రాయండి.

అమ్మాయి :

అబ్బాయి :

అమ్మాయి :

అబ్బాయి :

అమ్మాయి :

అబ్బాయి :

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. వర్షాలు

4వ తరగతి

నాల్గవరోజు

మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ!

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న చిత్రం గురించి మాట్లాడారు కదా! చిత్రంలో వాళ్ళు ఏమి మాట్లాడుకుంటున్నారో సంభాషణ రాసారు కదా! ఆ సంభాషణను ఇద్దరు ప్రదర్శించండి.

***(సంభాషణ ఇద్దరి పిల్లలతో రోల్‌ప్లే చేయించాలి.)***

శభాష్ పిల్లలూ! చాలా బాగా చేశారు.

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! గేయంలో మొదటి 3 చరణాలు పాడుకుందాం.

***(ఉపాధ్యాయుడు మొదటి 3 చరణాలు పాడి వినిపించాలి.)***

**2. పిల్లలు పాడడం :**

పిల్లలూ! గేయాన్ని అభినయంతో పాడండి.

**3. పిల్లల బాహ్యపఠనం :**

చాలా బాగా పాడారు పిల్లలూ! ఇప్పుడు గేయంలోని మొదటి 3 చరణాలు చదవండి.

***(పిల్లలను ఇద్దరు, ముగ్గురితో చదివించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను. ఎలా చదువుతున్నానో జాగ్రత్తగా గమనించండి.

***(ఉపాధ్యాయుడు స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి.)***

**5. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! పాఠాన్ని మౌనంగా చదవండి.

**6. పాఠ్యాంశ వివరణ :**

పిల్లలూ! గేయాన్ని చదివారు కదా! మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

- వసుధారాణి అంటే ఎవరు?
- గేయాలలో మీకు మంచిగా అనిపించిన పదాలు ఏవి? ఎందుకు?

- వర్షం వచ్చే ముందు ఏం జరిగింది?
- వర్షాన్ని కవి దేనితో పోల్చాడు?

*(ఇలా ఆరోజు చదివిన విషయంలోని కీలక పదాలు, భావనలు అర్థసంగ్రహణలపై ప్రశ్నలువేయుట చేయాలి. జవాబు చెప్పలేకపోతే ఉపాధ్యాయుడే అర్థాలను సందర్భోచిత వాక్యాలతో అర్థం చేయించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! పాఠంలో ఈ రోజు చదివిన భాగం గురించి తెలుసుకున్నారు కదా!

- గేయ సారాంశాన్ని చెప్పండి.
- కరవు అంటే మీకు ఏమి అర్థమైంది?
- వాక్యాలను దేనితో పోల్చాడు?

*(ఇలా ఆరోజు బోధించిన అంశానికి సంబంధించిన ప్రశ్నలను అడుగుతూ పిల్లల అవగాహనను పరిశీలించాలి. అందరినీ మాట్లాడించాలి.)*

శభాష్ పిల్లలూ! చాలా బాగా చెప్పారు.

## IV. ఇంటిపని

పిల్లలూ! ఈ రోజు నేర్చుకున్న గేయంలోని గేయపంక్తులను రాసుకొని రండి. నేర్చుకొని రండి.

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | నాల్గవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) ధారాళంగా చదవడం అర్థం చేసుకొని చెప్పడం, రాయడం :**

1. కింది గేయ పాదాలను పూరించండి.

పాడు కరవులకు ____________________

______________________________

______________________________

____________________ పైట సవరించె.

2. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) వర్షం వచ్చేటప్పుడు ఆకాశం ఎలా ఉంది?

ఆ) వర్షాన్ని కవి వేటితో పోల్చాడు?

ఇ) వాగులు ఎలా ఉరికాయి?

ఈ) పచ్చికను ఏ విధంగా కవి పోల్చాడు?

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. వర్షాలు

4వ తరగతి

| ఐదవవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న గేయం మొదటి 3 చరణాలు నేర్చుకున్నారు కదా! ఎవరు పాడి వినిపిస్తారు?

***(ఉపాధ్యాయుడు కొంత మందితో పాడించాలి.)***

చాలా బాగా పాడారు. ఈ రోజు గేయంలోని తరవాత చరణాలు పాడుకుందాం.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

**1. ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! గేయం 4, 5, 6, చరణాలు పాడుకుందాం. నేను పాడుతాను వినండి.

***(ఉపాధ్యాయుడు రాగంతో పాడి వినిపించాలి.)***

**2. పిల్లలు పాడడం :**

పిల్లలూ! గేయాన్ని మీరు అభినయంతో పాడండి.

***(పిల్లలచే గేయాన్ని అభినయంతో పాడించాలి.)***

పిల్లలూ! బాగా పాడారు.

**3. పిల్లల బాహ్యపఠనం :**

పిల్లలూ! పాట పాడారు కదా! ఇప్పుడు 4, 5, 6 చరణాలు చదవండి.

***(ముగ్గురు, నల్గురు పిల్లలతో ఆరోజు బోధించే భాగాన్ని చదివించాలి. ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**4. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇంత వరకు మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా గమనించండి.

***(ఉపాధ్యాయుడు సరైన ఉచ్చారణతో స్పష్టంగా చదవాలి.)***

**5. పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! గేయాన్ని మౌనంగా చదవండి.

**6. పాఠ్యాంశ వివరణ :**

పిల్లలూ! గేయాన్ని చదివారు కదా! మీరు చదివింది మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

- ముదితం అంటే అర్థం ఏమిటి?
- ఆవులు ఎక్కడ మేసాయి? అవి ఎలా ఉన్నాయి?
- రైతు ఎలా వెళ్తున్నాడని కవి చెప్పాడు?
- గేదెలు ఎలా ఉన్నాయి?
- కాలుడంటే ఎవరు?

*(ఇలా సమాధానాలు రాబట్టాలి. ఆ రోజు చదివిన విషయంలోని కీలక పదాలు, భావనలు, అర్థసంగ్రహణంపై ప్రశ్నలు వేయాలి. జవాబు చెప్పలేకపోతే ఉపాధ్యాయుడే వాటిని వివరించాలి. అర్థాలను సందర్భోచిత వాక్యాలతో అర్థం చేయించాలి.)*

చాలా బాగా చెప్పారు పిల్లలూ!

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! ఈ రోజు చదివిన గేయభాగం గురించి తెలుసుకున్నారు కదా!

- గేయ సారాంశాన్ని చెప్పండి.
- కవి వేటిని ఎలా వర్ణించాడు?

## IV. ఇంటిపని

**1. ప్రాజెక్టుపని కేటాయింపు :**

పిల్లలూ! వర్షానికి సంబంధించిన గేయాలు / చిత్రాలు సేకరించండి. వాటి గురించి తెలుసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఐదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) పదజాలం :** గేయం చదవండి. గేయంలోని ఒత్తుపదాలను రాయండి.

**ఆ) చదవడం అర్థంచేసుకొని చెప్పడం రాయడం :** 1. కింది గేయ పాదాలను పూరించండి.

మద వృషభమ్ములు ____________ ____________ సలిపింది.

కమ్మ గొడుగుతో ____________ ____________ కాలుండయ్యె.

2. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

- వృషభాలు ఎలా ఱంకెవేసాయి?
- ఆవులు ఎక్కడ ఉన్నాయి? ఎలా మేసాయి?
- గేదెలను వేటితో పోల్చాడు? అవి ఎక్కడ ఉన్నాయి?
- రైతును ఎవరితో పోల్చాడు?

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. వర్షాలు

4వ తరగతి

| ఆరవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం!

**2. పునశ్చరణ :**

పిల్లలూ! గేయాన్ని పూర్తిగా నేర్చుకున్నారు కదా! గేయ సారాంశాన్ని ఒకరు చెప్పండి. గేయాన్ని అందరూ కలిసి పాడండి.

*(పిల్లలతో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పేలా అందరితో గేయసారాంశాన్ని చెప్పించాలి.)*

వెరీగుడ్ పిల్లలు. బాగా చెప్పారు.

## II. సామర్థ్యాలపై అవగాహన

**1. వినడం ఆలోచించి చెప్పడం :**

పిల్లలూ! 4వ పేజీలో 'ఇవిచేయండి' అనే అభ్యాసాన్ని చూడండి. అందులో మొదటి అభ్యాసం ఏముంది?

వెరీగుడ్ బాగా చెప్పారు. ఇప్పుడు ఈ "వినడం, ఆలోచించి చెప్పడం" అభ్యాసం కింద ఉన్న ప్రశ్నలను ఒక్కొక్కరు చదవండి.

**అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.**

పిల్లలూ! ప్రశ్న విన్నారు కదా! గేయాన్ని పాడండి. అభినయం చేయండి.

వెరీగుడ్ పిల్లలూ! ఇప్పుడు తర్వాత ప్రశ్న చూద్దాం.

**ఆ) వర్షాలు పడకపోతే ఏమవుతుందో చెప్పండి.**

పిల్లలూ! ప్రశ్న విన్నారు కదా! వర్షం పడకపోతే ఏమౌతుందో మీ అభిప్రాయాలను ఒకరి తర్వాత ఒకరు చెప్పండి.

*(పిల్లలతో ప్రశ్న గురించి ఆలోచించమనాలి. ఒక్కొక్కరితో చెప్పించాలి. అందరి సమాధానాలు క్రోడీకరించి ఉపాధ్యాయుడు ముగింపు చెప్పాలి.)*

వెరీగుడ్ పిల్లలూ! బాగా మాట్లాడారు.

*(ఇలా ఈ సామర్థ్యం కింద ఉన్న ప్రశ్నలన్నీ పిల్లలతో మాట్లాడించాలి. అందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలి. అందరి సమాధానాలు క్రోడీకరించి ముగింపు ఒకరితో చెప్పించాలి.)*

చాలా బాగా చెప్పారు పిల్లలూ! ఇప్పుడు తర్వాత అభ్యాసం ఏముందో చూడండి.

**2. ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం :**

పిల్లలూ! వినడం, ఆలోచించి మాట్లాడడం అభ్యాసం పూర్తిచేసారు కదా! ఇప్పుడు, ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం కింద ఉన్న అభ్యాసాలను చూడండి. మొదటి అభ్యాసం ఒకరు చదవండి.

- పిల్లలూ ప్రశ్న విన్నారు కదా! గేయంలోని ప్రాస పదాలను గుర్తించి వాటి కింద గీతగీయండి. ఏఏ పదాలు గుర్తించాలో చెప్పండి.

  ***(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి.)***

  బాగా చెప్పారు పిల్లలూ! తర్వాత అభ్యాసం ఇంకొకరు చదవండి.

- పదాలు జతపరచడం :

  పిల్లలూ ! గేయం చదివారు కదా! కవి వేటిని వేటితో పోల్చారో జతపరచండి.

  ***(అభ్యాసంలోని పదాలను నల్లబల్లపై రాయాలి. పిల్లలను పిలిచి నల్లబల్లపై పదాలను జతపరచమని చెప్పాలి.)***

  వెరీగుడ్! బాగా చేశారు.

- ఇప్పుడు తర్వాత అభ్యాసం చూడండి. ప్రశ్నలకు జవాబులు చెప్పండి.
  - వానలో స్నానమాడింది ఎవరు?
  - మట్టిని జిమ్మి అంకె వేసిందెవరు?

  ***(పిల్లలను ఇలా అన్ని ప్రశ్నలను అడగాలి. సమాధానాలు చెప్పించాలి.)***

- గేయ పంక్తులను సరిచేసి రాయండి.

  ***(ఉపాధ్యాయుడు గేయాన్ని నల్లబల్లపై రాసి పిల్లలచే సరిచేయించాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! ఈ రోజు రెండు సామర్థ్యాల అభ్యాసాలు చేసారు కదా! మీకు ఏమర్థమైందో చెప్పండి.

- ఈ పాఠంలో వేటిని గురించి చెప్పారు?
- పాఠం సారాంశం సొంతమాటల్లో చెప్పండి.
- పాఠంలో ఏఏ ప్రాసపదాలను గుర్తించారు.

## IV. ఇంటిపని

పిల్లలూ! గేయాన్ని చూసి అందరూ రాసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఆరవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం.**

పాఠ్యపుస్తకంలోని పేజీ సంఖ్య 4, 5 లలోని ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడంలోని **'అ', 'ఆ', 'ఇ', 'ఈ'** అభ్యాసాలను రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. వర్షాలు

4వ తరగతి

ఏడవరోజు

మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. గేయం అందరూ రాసుకొని వచ్చారా!

వెరీగుడ్! మీ అందరికీ అభినందనలు.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న 'ఇవిచేయండి'లోని ఏఏ అభ్యాసాలను పూర్తిచేసారు? ఎలా చేసారు చెప్పండి.

వెరీగుడ్ పిల్లలూ! అందరూ పూర్తిగా అభ్యాసాలను రాసారా? ఈ రోజు తర్వాత అభ్యాసాలను చేద్దాం.

## II. సామర్థ్యాలపై అవగాహన

**1. ఆలోచించి సొంతమాటల్లో రాయడం.**

పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని "ఆలోచించి సొంతమాటల్లో రాయడం" లోని ప్రశ్నలను చదవండి.

***(ఒక్కొక్కరితో ఒక్కో ప్రశ్న చదివించాలి. పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి.)***

**అ) మేథోమథనం :**

పిల్లలూ! నల్లబల్లపై మీరు రాసిన ప్రశ్నలు రాసారు కదా! ఇప్పుడు మొదటి ప్రశ్న.

1) 'రైతును దేశానికి వెన్నెముక' అంటారు కదా! ఎందుకు?

పిల్లలూ! ఈ ప్రశ్న చదివాక మీకేమి అర్థమైందో చెప్పండి. మనం తినే ఆహారం ఎవరు పండిస్తే వస్తుంది? రైతులు పంటలు పండించకపోతే ఏమవుతుంది? వెన్నెముక మనిషి నిలబడడానికి ఆధారం. మరి రైతు లేకపోతే మనకు జీవనాధారం ఉంటుందా? మరి రైతును దేశానికి వెన్నెముక అనడం సరైనదేనని మీరనుకుంటున్నారా?

***(ఇలా పిల్లలను మాట్లాడిస్తూ ఆలోచింపజేస్తూ సమాధానం రాబట్టాలి. సమాధానాలు చెప్పలేకపోతే అనుబంధ ప్రశ్నలు అడిగి పిల్లలను ఆలోచింపజేయాలి.)***

పిల్లలూ! బాగా చెప్పారు. ఇప్పుడు మిగిలిన ప్రశ్నలను చూద్దాం.

2) వానకురిసేటప్పుడు మీకు ఎలా ఉంటుందో రాయండి.

3) వానపడ్డప్పుడు మీ ఇంట్లో, ఇంటి బయట వీధులు ఎలా ఉంటాయో వర్ణించి రాయండి.

4) గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

ప్రతి ప్రశ్న గురించి పూర్తి తరగతి కృత్యంగా పిల్లలందరితో మాట్లాడించాలి. ఒక్కొక్కరినీ ఒక్కో వాక్యం చెప్పమనాలి.

**ఆ) జట్టుపని :**

పిల్లలూ! మీరంతా ముగ్గురు చొప్పున జట్టుగా కూర్చోండి. ఇప్పటి వరకూ మనం మాట్లాడిన ప్రశ్నలకు జవాబులను జట్టులో చర్చించి చార్టు లేదా నోటుపుస్తకంలో జవాబును రాయండి.

***(పిల్లలు జట్లలో పనిచేస్తున్నప్పుడు అందరూ పాల్గొంటున్నారా చూడాలి. రాయడంలో ఇబ్బందులు పడుతున్నవారికి అవసరమైనచోట్ల ఉపాధ్యాయుడు సహకరించాలి.)***

**ఇ) జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు జట్లలో రాసిన దాన్ని ప్రదర్శించండి.

***(చార్టుపైన రాసింది ప్రదర్శించాలి లేదా నల్లబల్లపై పిల్లలచే రాయించాలి, చదివించాలి.)***

**ఈ) సరిదిద్దడం :**

పిల్లలూ! ఇప్పుడు ఒక జట్టువాళ్ళు ప్రదర్శించిన వాటిని చూశారు కదా! ఈ జవాబును పరిశీలించండి.

- రాసిన భావం సరిగా ఉందా?
- వాక్యాలు సరిగా రాసారా?
- పదాలు సరిగా రాసారా? ఏదైనా పదాలు కలపచ్చా.
- అక్షర దోషాలు ఏమైనా ఉన్నాయా?

***(ఇలా పిల్లల్ని ప్రశ్నించుకుంటూ నల్లబల్ల / చార్టుపైన రాసిన వాటిని సరిదిద్దాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! ప్రశ్నలకు జవాబులు రాయడం గురించి చర్చించాం కదా! గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని

పిల్లలూ! మీకు ఇచ్చిన ప్రాజెక్టుపనిని పూర్తిచేయండి.

---

**4వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఏడవరోజు — రెండవ 45 ని॥లు**

---

**అ) స్వీయరచన : ఆలోచించి సొంతమాటల్లో రాయడం.**

1. రైతును 'దేశానికి వెన్నెముక' అంటారు కదా! ఎందుకు?
2. వాన కురిసేటప్పుడు మీకు ఎలా ఉంటుందో రాయండి.
3. వాన పడ్డప్పుడు మీ ఇంట్లో, ఇంటి బయట వీధులు ఎలా ఉంటాయో వర్ణించి రాయండి.
4. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. వర్షాలు

4వ తరగతి

| ఎనిమిదవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం! పిల్లలూ!

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న 'ఆలోచించి సొంతమాటల్లో రాయండి' లోని ప్రశ్నలను చర్చించాము కదా! ఒక్కొక్కరు ఒక్కో ప్రశ్న సమాధానం చెప్పండి.

పిల్లలూ! మీకు ప్రాజెక్టుపని ఇచ్చాను కదా! మీరు వర్షాల గురించి ఏమేమి సేకరించారు వాటి గురించి ఏమి తెలుసుకున్నారో ఎవరెవరు ఏమేమి రాసుకొని వచ్చారో చెప్పండి.

**ప్రాజెక్టుపని ప్రదర్శన :**

మీరు తయారుచేసిన ప్రాజెక్టుపనిని చూడండి. వాటి గురించి మాట్లాడండి.

***(పిల్లలందరితో ప్రదర్శింపజేయాలి.)***

శభాష్ పిల్లలూ! బాగా ప్రదర్శించారు. బాగా మాట్లాడారు. మీకు అభినందనలు.

## II. సామర్థ్యాలపై అవగాహన

**1. పదజాలం :**

పిల్లలూ! 5వ పేజీలోని పదజాలం అభ్యాసాలను చూడండి.

- వర్ణమాల చార్టు ఉంది కదా! దానిలోని అక్షరాలతో రెండక్షరాల పదాలు చెప్పండి.

  ***(పిల్లలందరితో పదాలు చెప్పించాలి.)***

  వెరీగుడ్! అలాగే 3 అక్షరాలు, 4 అక్షరాల పదాలను చెప్పండి.

  ***(పిల్లలు చెప్పిన పదాలను పట్టికవేసి నల్లబల్లపై రాయాలి.)***

- పిల్లలూ! గళ్ళనుడికట్టు చూడండి. వాటిలో వర్షాలకు సంబంధించిన పదాలు ఉన్నాయి. వాటిని చెప్పండి. వాటితో ఒక్కొక్కరూ ఒక్కో వాక్యం చెప్పండి.

  ***(పిల్లలు చెప్పిన పదాలు, వాక్యాలు నల్లబల్లపై రాయాలి.)***

- పిల్లలూ! బాగా చెప్పారు మీ ప్రాంతంలో పండే పంటల పేర్లు చెప్పండి.

  ***(పిల్లలు చెప్పినవి నల్లబల్లపై రాయాలి.)***

- పిల్లలూ! గేయంలో గడగడ ఉరిమింది, చకచక మెరిసింది లాంటి పదాలు మీరు కొన్ని చెప్పండి.

  *(పిల్లలు చెప్పినవి నల్లబల్లపై రాయలి.)*

- పిల్లలూ! ఈ అభ్యాసంలో కొన్ని పదాలు ఉన్నాయి. వాటికి బహువచనాలు పాఠంలో ఉన్నాయి. వాటిని వెతికి చెప్పండి.

  *(పిల్లలందరితో ఒక్కో పదానికి ఒక్కొక్కరితో బహువచనాలు చెప్పించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! ఈరోజు ప్రాజెక్టుపని ద్వారా ఏమి తెలుసుకున్నారు చెప్పండి. ఎవరు బాగా చేశారని మీకు అనిపించింది? ఎందుకో చెప్పండి.

## IV. ఇంటిపని

పిల్లలూ! 7వ పేజీలోని ప్రశంస ప్రశ్నను చూడండి. రైతులు కష్టపడి పంటలు పండిస్తారు కదా! ఇలా వివిధ రంగాలలో కష్టపడి పంటలు పండిస్తారు కదా! ఇలా వివిధ రంగాలలో కష్టపడి పనిచేసేవారు ఎవరు? వారిని మనం ఎందుకు గౌరవించాలో తెలుసుకొని రండి.

---

**4వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఎనిమిదవరోజు — రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం**

1. పాఠ్యపుస్తకంలోని 5వ పేజీలోని వర్ణమాలను చూడండి. దాని ఆధారంగా కింది పట్టికలో పదాలను రాయండి.

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు | జంట పదాలు |
|---|---|---|---|
| | | | |

2. కింది గళ్ళలో వర్షానికి సంబంధించిన పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఆ పదాలతో సొంత వాక్యాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మ | పి | వా | మ | న | ఉ |
| గొ | డు | గు | బ్బు | ది | రు |
| ది | గు | వ | లు | క | ము |
| జ | వ | మె | రు | పు | లు |
| ల్లు | ర | ల | తు | ఫా | ను |
| లు | ద | వ | డ | గ | ళ్ళు |

ఉదా: గొడుగు : వర్షం కురుస్తూ ఉంటే గొడుగు పట్టుకొని బయటకు వెళ్ళాను.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. వర్షాలు

4వ తరగతి

తొమ్మిదవరోజు
మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. నిన్న ఇంటిపనిగా జంటపదాలు తెలుసుకొని రమ్మన్నాను కదా! ఎవరెవరు ఏమేమి తెలుసుకొని వచ్చారో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ప్రశంస గురించి ఇంటిపని చేసుకొచ్చారు కదా! ఒక్కొక్కరు ఏమి రాసారో చెప్పండి.

పిల్లలూ! నిన్న ప్రాజెక్టుపని ప్రదర్శించారు కదా! అందరూ చాలా బాగా గేయాలు / చిత్రాలు సేకరించారు. వాటినన్నింటినీ కలిపి ఒక పుస్తకం తయరుచేద్దాం.

*(పిల్లలు రాసిన వాటిని, సేకరించిన వాటిని ఒక పుస్తకంలో తయారుచేయాలి "మా ప్రాజెక్టుపని" అని పుస్తకం పైన రాయాలి.)*

## II. సామర్థ్యాలసాధన – అభ్యాసం

పిల్లలూ! ఇప్పటి వరకూ మీరు ఏ ఏ అభ్యాసాలను చేసారు?

వెరీగుడ్. ఇప్పుడు సృజనాత్మకతలోని గేయం చదవండి. మిమ్మల్ని ఏమి చేయమన్నారు?

- గేయం దేని గురించి ఉంది?

**అ) మేధోమథనం :**

- గేయం పల్లె గురించి ఉంది కదా! దాన్ని పొడిగించి చెప్పండి.

*(పిల్లలను అడిగి ప్రయత్నింపజేయాలి.)*

- పిల్లలూ! గేయంలో పల్లెలో ఏమేమి ఉంటాయో చెబుతూ ఆపాడుకదా! ముందు పల్లెలో ఏముంటాయో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

*(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై మేధోమథనంలో రాయాలి.)*

**ఆ) జట్టుపని :**

పిల్లలూ! మీరు ముగ్గురు చొప్పున జట్టుగా కూర్చోండి. గేయం ఎలా పొడిగించి రాయాలో చర్చించాం కదా! మీ జట్టులో మిత్రులతో చర్చించి రాయండి.

*(పిల్లలను జట్లలో రాయించాలి. ఉపాధ్యాయుడు అందరూ పాల్గొనేలా చూడాలి. సహకరించాలి.)*

ఇ) **జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు పొడిగించిన గేయాన్ని చదవండి.

*(ప్రతి జట్టు చేత చదివించాలి.)*

ఈ) **సరిదిద్దడం :**

పిల్లలూ! మీరు చదివినదాన్ని నల్లబల్లపై రాయండి.

*(ఒక జట్టువాళ్ళు రాసిన దాన్ని ప్రదర్శించాలి.)*

- పిల్లలూ! ఈ గేయం ఎలా రాసారో చూడండి.
- గేయంలో వాక్యాలు సరిగా ఉన్నాయా?
- పదాలు ఇంకా ఏమి మార్చాలి?
- అక్షరా దోషాలు ఏమైనా ఉన్నాయా?

*(ఇలా ప్రశ్నలు అడుగుతూ పిల్లలు రాసిన వాటిని సరిచేయించాలి.)*

ఉ) **పుస్తక సంకలనం :**

పిల్లలూ! ఇలా మీరు రాసినవి సరిదిద్దారు కదా! వాటిని సరిగా ఒక కాగితంపై రాయండి. అందరివీ కలిపి ఒక పుస్తకంలా తయారుచేయండి. పైన "మా సృజనాత్మకత" అని పేరు పెట్టండి.

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! మీరు పొడిగించిన గేయాన్ని చెప్పండి.
- పిల్లలూ! ఎవరినైనా కష్టపడి పనిచేసే వాళ్ళను మీరు ఎలా గౌరవిస్తారు? ఎలా అభినందిస్తారో చెప్పండి.

## IV. ఇంటిపని

పిల్లలూ! ఈ రోజు గేయం పొడిగించి రాసారు కదా! మీ గేయానికి తగిన చిత్రాన్ని గీసుకొనిరండి.

---

**4వ తరగతి**

## పిల్లలకు అభ్యాసం

**తొమ్మిదవరోజు**

**రెండవ 45 ని॥లు**

---

అ) **సృజనాత్మకత :** కింది గేయాన్ని పొడిగించి రాయండి.

పోదాం పోదాం పల్లెకు పోదాం – పల్లెను చూసి పరవశించుదాం

చుట్టు ఎత్తుగ కొండలుంటవి – పచ్చ పచ్చని పొలాలుంటవి

______________________________

______________________________

ఆ) **ప్రశంస :** రైతులు కష్టపడి పంటలు పండిస్తారు కదా! ఇలా వివిధ రంగాలలో కష్టపడి పనిచేసేవారు ఎవరు? వారిని మనం ఎందుకు గౌరవించాలో రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. వర్షాలు

4వ తరగతి

| పదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలందరికీ శుభోదయం. ఎలా ఉన్నారు? నిన్న ఇంటిపని చిత్రం ఎవరెవరు వేసుకొని వచ్చారు? చూపించండి.

**2. పునశ్చరణ :**

వెరీగుడ్ పిల్లలూ! చాలా బాగా వేసారు. మీరు వేసిన వాటిని గోడపత్రికలో అతికించండి.

## II. సామర్థ్యాలసాధన - అభ్యాసం

**1. భాషను గురించి తెలుసుకుందాం :**

పిల్లలూ! ఈ రోజు మీరు 'భాషను గురించి తెలుసుకుందాం' అనే అభ్యాసంలో ఏముందో తెలుసుకుంటారు. ముందుగా ఒకరు అభ్యాసాన్ని చదవండి.

***(పిల్లలతో మొదటి అభ్యాసం చదివించాలి.)***

పిల్లలూ! ఇప్పుడు చెప్పండి అచ్చు అక్షరాలని వేటిని అంటారు. హల్లు అక్షరాలని వేటిని అంటారు?

***(పిల్లలు చెప్పిన అక్షరాలను నల్లబల్లపై రాయాలి.)***

వెరీగుడ్ పిల్లలూ! బాగా చెప్పారు.

- పిల్లలూ! ఇప్పుడు 5వ పేజీలోని వర్ణమాలను చూడండి. వాటిలో మీకు తెలియని అక్షరాలు ఏమున్నాయో చెప్పండి.

  పిల్లలూ! ☐ లోని అక్షరాలు ప్రస్తుతం వాడుకలో లేవు.

  ఁ, ం, ః వీటిని ఉభయక్షరాలంటారు. ఁ పద్యాలలో ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తుంది.

- పిల్లలూ! చ, జ, ఱ లను ఎలా పలుకుతారో పలకండి. ఇప్పుడు ఇవి ఉన్నాయా? వీటి స్థానంలో ఏ అక్షరాలను ఉపయోగిస్తున్నామో పట్టిక చూడండి. చదవండి.

  ***(పిల్లలతో పట్టికలోని అంశాలను చెప్పమనాలి. నల్లబల్లపై రాయాలి.)***

- పిల్లలూ! ఈ పదాలలో మీరు ఏం గమనించారు? ఏ అక్షరాలు ఎలా మారాయో గమనించారా?
- పిల్లలూ! నిఘంటువుగాని ప్రాచీన గ్రంథాలలో గాని ఇలాంటి పదాలు ఉంటాయి. వాటిని గుర్తించండి. అవి ఎలా మారాయో రాయండి.

## III. పిల్లల అవగాహన పరిశీలన

**1. నేనివి చేయగలనా?**

పిల్లలూ! 7వ పేజిలో 'నేనివి చేయగలనా' అనే డబ్బాలో నాలుగు వాక్యాలను చదవండి.

- గేయాన్ని రాగంతో పాడగలరా? వర్షం గురించి మాట్లాడగలరా?

  పిల్లలూ! మీరు పాడగల్గితే 'ఔను'కు '✓' పెట్టండి. లేకుంటే 'కాదు'కు '✓' పెట్టండి.

  *(ఇలా అన్ని వాక్యాల గురించి పిల్లలను అడగాలి, '✓' పెట్టమని చెప్పాలి.)*

- పిల్లలూ! ఇప్పుడు గేయాన్ని పాడగలను అని ఎంతమంది 'ఔను'కు ✓ చేశారో చేతులు ఎత్తండి.

  *(పిల్లలు చేతులెత్తినప్పుడు నిజంగా వాళ్ళు రాసారో లేదో చూడాలి. లెక్కపెట్టాలి. ఎవరు గుర్తించలేకపోయారో వాళ్ళకు ఉపాధ్యాయుడు పునరభ్యసనం కల్పించాలి.)*

## IV. ఇంటిపని

పిల్లలూ! మీరు ఏవి సరిగా చేయలేకపోతున్నారో వాటిని మరోసారి అభ్యాసం చేయండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | పదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) భాషను గురించి తెలుసుకుందాం.**

1. పిల్లలూ! పాఠం చదివి అచ్చు అక్షరాలను, హల్లు అక్షరాలను రాయండి.

| అచ్చు అక్షరాలు | హల్లు అక్షరాలు |
|---|---|
| | |

2. పిల్లలూ! పై అక్షరాలతో పదాలు రాయండి.

| అచ్చు అక్షర పదాలు | హల్లు అక్షర పదాలు |
|---|---|
| | |

3. పిల్లలూ! కింది అక్షరాలు ఇప్పుడు ఎలా మారాయో అంతకు ముందు ఎలా ఉండేవో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| చేలి | = | ______________ | రంపం | = | ______________ |
| జెంకు | = | ______________ | చందమామ | = | ______________ |
| జేమ | = | ______________ | రెక్క | = | ______________ |
| ఔమ్ము | = | ______________ | జల్లెడ | = | ______________ |

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సూదికథ

4వ తరగతి

| మొదటిరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! బాగున్నారా? శుభోదయం, మీకు కథలంటే ఇష్టమేనా? మీకు ఎలాంటి కథలంటే ఇష్టం? చెప్పండి. మీకు తెలిసిన ఒక కథను చెప్పండి.

**2. ఉన్ముఖీకరణ :**

**అ) చిత్రం గురించి మాట్లాడించడం :**

- పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని 9వ పేజీలోని చిత్రం చూడండి.
- చిత్రంలో ఎవరెవరున్నారు?
- వారు తలపై ఏమి తెస్తున్నారు?
- అలా వాళ్ళు వరుసలో ఎందుకు వస్తున్నారు? వాళ్ళు వస్తున్న తీరును గమనిస్తుంటే మీకు ఏమనిపిస్తుంది?
- చిత్రం చూసి కథను ఊహించి చెప్పండి.

***(చిత్రం గురించి మాట్లాడిస్తూ చిత్రంలోని పదాలను, వాళ్ళు ఏం చేస్తున్నారో వాక్యాలను అలాగే కథను ఊహించి పిల్లలతో చెప్పించాలి)***

**3. శీర్షికా ప్రకటన :**

పిల్లలూ! చిత్రంలో కథను ఊహించి చెప్పారు కదా! వాళ్ళను చూస్తే మీకు నవ్వుకూడా వస్తుంది కదూ! ఇలాంటి నవ్వు తెప్పించే ఒక కథ మీకు పాఠంగా ఉంది. ఆ కథ పేరు 'సూదికథ'

***(పాఠం పేరు నల్లబల్లపై రాయాలి)***

**4. నేపథ్యం :**

పిల్లలూ! ఒక గురువుగారికి అమాయకులైన శిష్యులు ఉంటే వాళ్ళ అమాయకత్వంతో చేసే పనులు ఎలా ఉంటాయో తెలియజేసే కథ ఇది.

**4. లక్ష్యాలు :**

పిల్లలూ! ఈ పాఠం పూర్తయ్యేసరికి మీరందరూ

- కథను సొంతమాటల్లో చెప్పగలరు. కథను పొడిగించగలరు.
- కథను ధారాళంగా చదవగలరు. తప్పొప్పులను గుర్తించగలరు.

- పరమానందయ్య శిష్యుల గురించి సొంమాటల్లో రాయగలరు.
- సూదికథను సంభాషణ రూపంలో రాయగలరు.
- అమాయకులెవరైనా ఎదురైతే ఎలా ప్రవర్తించాలో చెప్పగలరు.

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

పిల్లలూ! ఒక గురువుగారికి అమాయకులైన శిష్యులున్నారు. గురువుగారికి కాలిలో ముల్లుగుచ్చుకుంది. సూది కావాల్సివచ్చి శిష్యులను పంపాడు. శిష్యులు సూది ఎక్కడనుండి తీసుకు వచ్చారు. ఎలా తీసుకువచ్చారు? వాళ్ళ అమాయకత్వం వల్ల చివరికి ఏమి జరిగింది? అనేది ఈ కథ ద్వారా తెలుసుకుంటారు.

***(ఉపాధ్యాయుడు పాఠంలోని కథను టూకీగా చెప్పాలి. ఆసక్తిని కలిగించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- పిల్లలూ! ఈరోజు చిత్రం గురించి ఏమి మాట్లాడారు?
- కథను ఎలా ఊహించి చెప్పారో చెప్పండి.
- ఈరోజు ఏ పాఠం గురించి మాట్లాడుకున్నాం?

## IV. ఇంటిపని :

పిల్లలూ ! మీకు నవ్వు తెప్పించిన కథలను తెలుసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మొదటిరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

అ) **పదజాలం :** 1. 9వ పేజీలోని ఉన్ముఖీకరణ చిత్రాన్ని చూసి పదాలు రాయండి. పదాలతో సొంతవాక్యాలు రాయండి.

2. కింది పదాలు చదవండి ఏవైనా రెండు పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

*బాట, మాట, మోయలేక, గుమ్మడికాయ, శిష్యులు, క్రమం, బరువు, నడవడం*

ఆ) **స్వీయరచన : ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు ఊహించి రాయండి.**

అ) చిత్రంలో ఎవరెవరు కనిపిస్తున్నారు? ఏం చేస్తున్నారు?

ఆ) చిత్రంలో వారిని చూస్తే మీకు ఏమనిపిస్తుంది? వారు వరుసలో ఎందుకు వస్తున్నారు?

ఇ) వారు తలపై తెస్తున్నదేమిటి?

ఈ) ముందున్న శిష్యుడు ఎందుకు ఆగి వెనక్కి చూస్తున్నాడు?

ఇ) **సృజనాత్మకత : ఉన్ముఖీకరణ చిత్రం గురించి కథను ఊహించి రాయండి.**

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సూదికథ

4వ తరగతి

| రెండవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. ఎలా ఉన్నారు? విన్న చిత్రం గురించి కథను ఊహించి చెప్పారు కదా! ఒకసారి ఆ కథను ఎవరైనా చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న మిమ్మల్ని నవ్వు తెప్పించే కథలను తెలుసుకొని రమ్మన్నాం కదా! ఏం తెలుసుకున్నారో చెప్పండి.

***(4,5 పిల్లలతో కథలు చెప్పించాలి)***

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

పిల్లలూ! నిన్న సూదికథ గురించి కొంత చెప్పాను కదా! ఇప్పుడు సూదికథ పాఠంలో ఏం జరిగిందో? ఏమేమి ఉన్నాయో? తెలుసుకోవడానికి కథను చదవండి.

**1. పిల్లల బాహ్యపఠనం :**

పిల్లలూ! ఒకరి తర్వాత ఒకరు నేనడిగినవాళ్ళు కథను ధారాళంగా బిగ్గరగా చదవండి.

***(పిల్లల చదువుతున్నప్పుడు ఉచ్చారణ దోషాలను సవరించాలి)***

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీరు చదివింది విన్నారు కదా! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

***(ఉపాధ్యాయుడు సరైన ఉచ్చారణతో హావ భావాలతో చదివి వినిపించాలి)***

**3. పిల్లలమౌనపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు పాఠాన్ని మౌనంగా చదవండి.

**4. అర్థసంగ్రహణ :**

- పిల్లలూ! పాఠం చదివారు కదా! మీకు అర్థం కాని పదాలకింద గీతగీయండి.
- గీతగీసిన పదాలకు అర్థాలను పుస్తకం చివర 132, 133, 134 పేజిలలోని పదాలు - అర్థాలు పట్టిక చూసి తెలుసుకొని రాయండి.
- మీకు తెలియని పదాలకు అర్థాలను మీ మిత్రులను అడిగి తెలుసుకోండి.
- మీరు తెలుసుకున్న అర్థాలను చెప్పండి. వీటితో ఒక్కొక్కరు ఒక్కో సొంత వాక్యం చెప్పండి.

***(పిల్లలు చెప్పిన పదాలను అర్థాలను నల్లబల్లపై రాయాలి)***

- పిల్లలూ! మీరు తెలుసుకున్న పదాలు అర్థాలను నల్లబల్లపై రాసాను కదా! ఇంకా మీకు అర్థాలు తెలియని పదాలుంటే చెప్పండి. నేను అర్థం వివరిస్తాను.

***(పిల్లలకు ఇంకా తెలియని పదాల అర్థాలను ఉపాధ్యాయుడు వివిధ సందర్భోచిత వాక్యాలతో అర్థం చేయించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈ రోజు పాఠం చదివి అర్థాలు తెలుసుకున్నారు కదా!

- ఏఏ పదాల అర్థాలు మీకు కష్టమనిపించాయి.
- ఏ పదాలు మీకు బాగా నచ్చాయి?
- మీకు నచ్చిన పదాలతో కొన్ని సొంతవాక్యాలు చెప్పండి.

## IV. ఇంటిపని : :

పిల్లలు పాఠాన్ని ఇంటి వద్ద ధారాళంగా తప్పులేకుండా చదవడం సాధన చేయండి.

---

**4వ తరగతి**

## పిల్లలకు అభ్యాసం

**రెండవరోజు**
**రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం**

1. పాఠం ఆధారంగా కింది గుణింతాలతో మొదలయ్యే పదాలను వెతికి రాయండి. పదాలతో సొంతవాక్యాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ |
|---|---|---|---|---|---|
| | | | | | |

**2. కింది పదాలు పాఠంలో గుర్తించి ఆ పదాలతో వాక్యాలు రాయండి.**

అ) కాలిలో ముల్లు = ..............................................................

ఆ) తాటి దూలం = ..............................................................

ఇ) సలహా = ..............................................................

ఈ) పరుగు పరుగున = ..............................................................

ఉ) అనుసరించారు = ..............................................................

ఊ) నేనంటే నేనని = ..............................................................

ఎ) అమాయకులైన = ..............................................................

ఏ) నవ్వుతెప్పిస్తాయి = ..............................................................

ఐ) తగాదా = ..............................................................

ఒ) అవ్వ = ..............................................................

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సూదికథ

4వ తరగతి

| మూడవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! బాగున్నారా? నిన్న ఇంటివద్ద ధారాళంగా చదివారా? ఎవరు చదువుతారో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న మీరు ఏఏ పదాలకు అర్థాలను తెలుసుకున్నారో చెప్పండి.

వెరీగుడ్ పిల్లలూ! బాగా చెప్పారు.

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

**1. పాఠ్యాంశ చిత్రం గురించి మాట్లాడించడం :**

పిల్లలూ! పాఠ్య పుస్తకంలోని 10,11 పేజీలలోని చిత్రాలను చూడండి.

- చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

*(పిల్లలతో ఒక్కొక్కరితో ఒక్కో పదం చెప్పించాలి. నల్లబల్లపై రాయాలి.*

- చిత్రంలో వాళ్ళు ఎవరెవరు ఏమేమి చేస్తున్నారో చెప్పండి.

*(పిల్లలతో వాక్యాలు చెప్పించాలి. నల్లబల్లపై రాయాలి)*

- 11వ పేజీలోని చిత్రంలో ముందున్న ఇద్దరు శిష్యులు నడుస్తూ ఏమి మాట్లాడుకుంటున్నారో ఊహించి చెప్పండి.

*(పిల్లలతో శిష్యుల మధ్య సంభాషణను చెప్పించాలి)*

**2. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! ఈరోజు పాఠంలోని మొదటి పేరాను ధారాళంగా తప్పులులేకుండా చదవండి.

*(ఇప్పుడు ముగ్గురు పిల్లలతో చదివించాలి ఉచ్చారణ దోషాలు సవరించాలి)*

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీతోటి విదార్థులు చదివింది విన్నారు కదా! ఇప్పుడు నేను చదువుతాను వినండి.

*(ఉపాధ్యాయుడు సరైన ఉచ్చారణతో ధారాళంగా హావభావాలతో చదివి వినిపించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! నేను చదివింది విన్నారు కదా! ఈరోజు మీరు ఏమి నేర్చుకున్నారో చెప్పండి.

- చిత్రం గురించి ఏమేమి మాట్లాడారు?
- శిష్యుల మధ్య సంభాషణ ఎలా చెప్పారు?
- మొదటి పేరాలో దీని గురించి ఏం ఉంది?

## IV. ఇంటిపని : :

పిల్లలూ! శిష్యుల మధ్య సంభాషణను తయారుచేశారు కదా! ఇద్దరు చొప్పున ఆ సంభాషణలు రాసుకొని సాధన చేయండి. రేపు నాటకీకరణ చేయాలి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మూడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) పదజాలం**

1. పిల్లలూ! పాఠంలోని చిత్రాలను గమనించండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయో రాయండి.

   ఉదా :- ఇల్లు

2. మీరు రాసిన పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.

3. చిత్రం ఆధారంగా కింది వాక్యాలకు వ్యతిరేకార్థక వాక్యాలు రాయండి.

   - గురువుగారు ఆనందంగా ఉన్నారు
   - శిష్యులు చాలా తెలివైన వాళ్ళు
   - చెట్టు చాలా పెద్దది.
   - ఆవు గడ్డి మేయడం లేదు

**ఆ) సృజనాత్మకత :** పిల్లలూ! 10వ పేజీలోని చిత్రంలో శిష్యులు గురువుగారిని చూసి ఒక్కొక్కరు ఏమనుకుంటున్నారో ఊహించి రాయండి.

1వ శిష్యుడు : ................................................................................................

2వ శిష్యుడు : ................................................................................................

3వ శిష్యుడు : ................................................................................................

4వ శిష్యుడు : ................................................................................................

5వ శిష్యుడు : ................................................................................................

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సూదికథ

4వ తరగతి

| నాల్గవ రోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! ఎలా ఉన్నారు. అందరూ వచ్చారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న పాఠం చిత్రం గురించి మాట్లాడారు. అలాగే శిష్యులమధ్య సంభాషణను చెప్పారు. ఇప్పుడు ఇద్దరు వచ్చి శిష్యులుగా నాటకీకరణ చేయాలి.

*(పిల్లలచే శిష్యుల మధ్య సంభాషణను నాటకీకరణ చేయించాలి)*

వెరీగుడ్ పిల్లలూ! చాలా బాగా చేశారు. మీకు అభినందనలు.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

**1 పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! నిన్న ఒకటవ పేరా చదివారు కదా! ఈ రోజు 10వ పేజీలో రెండవ పేరా నుండి చివర పేజీలో వాదులాడుకున్నారు వరకు దచవండి.

*(4,5 గురు పిల్లలతో చదివించాలి. ఉచ్చారణ దోషాలు గమనించి సవరించాలి)*

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను జాగ్రత్తగా వినండి.

*(ఉపాధ్యాయుడు హావభావాలతో స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి)*

**3. పాఠ్యాంశ వివరణ - చర్చ :**

పిల్లలూ! పాఠాన్ని చదివారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి?

- శిష్యులు పొరుగూరు ఎందుకు వెళ్ళవలసి వచ్చింది?
- శిష్యుడు సూదిని భయంతో ఎందుకు చూశాడు?
- శిష్యునికి ఎందుకు అనుమానం వచ్చింది?
- శిష్యులకు గొడవ ఎందుకు జరిగింది?
- శిష్యుల గొడవవల్ల ఏమి జదిగింది?

*(పిల్లలు ఆరోజు చదివిన విషయంలోని కీలక పదాలు, భావనలు, అర్థ సంగ్రహణంపై ప్రశ్నలు వేయాలి జవాబు చెప్పలేకపోతే సందర్భోచిత వాక్యాలతో అర్థం చేయించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! పాఠంలో ఈరోజు చదివిన భాగం గురించి మీరు తెలుసుకున్నారు కదా!

- మొదటి పేరాలో దేని గురించి ఉంది?
- మీకు నవ్వు తెప్పించిన సంఘటన ఏ పేరాలో ఉంది? ఏమిటది?
- గొడవ జరగడానికి కారణం ఏంటి? దానివల్ల ఏం జరిగింది?

***(ఇలా ఆరోజు బోధించిన అంశానికి సంబంధించిన ప్రశ్నలను అడుగుతూ పిల్లల అవగాహనను పరిశీలించాలి. అందరినీ మాట్లాడించాలి)***

శభాష్ పిల్లలూ! చాలా బాగా చెప్పారు.

## IV. ఇంటిపని :

పిల్లలూ! ఈరోజు చదివిన కథలో మీకు నచ్చిన భాగాన్ని చదువుకొని రండి. ఎందుకు నచ్చిందో రేపు చెప్పాలి.

---

**4వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **నాల్గవరోజు / రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం**

1. కింద గీతగీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి.

- <u>తగాదా</u>లో సూది ఎక్కడో పడిపోయింది. (గొడవ / పండుగ)
- అపకారికి <u>ఉపకారం</u> చెయ్యాలి. (మేలు / కీడు)
- తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది <u>పర్వదినం.</u> (జాతర / పండగ)
- బంగారం ఎక్కువ <u>ఖరీదు</u> గలది. (ధర / అంగడి)

2. కింది పదాలను ఒకే వాక్యంలో రాయండి.

అ) పూలు, దేవుడు, ఆ) పాఠశాల, పుస్తకాలు, ఇ) స్త్రీలు, ఆభరణాలు, ఈ) టికెట్టు, బస్సు

**ఆ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని రాయడం.**

1. పేరాను చదవండి వీలైనన్ని ప్రశ్నలు తయారు చేయండి.

ఒకసారి పపమానందయ్య గారికి కాలిలో ముల్లు విరిగింది. ఆ ముల్లు తీయడానికి సూది కావలసి వచ్చింది. అది తన ఇంట్లో లేకపోవడంతో ఇరుగు పొరుగు వారిని ఎవరినైనా అడిగి సూదిని తెమ్మని శిష్యులను పురమాయించారు. "సరే ! అలాగే!" అంటూ అయిదుగురు శిష్యులు సూది తీసుకురావడానికి వెళ్ళారు. శిష్యుల గురించి అదివరకే తెలిసి ఉండడంతో అందరూ "మా దగ్గర లేదు" అనీ, "మా ఇంట్లో సూదిలేదు" అని చెప్పి తప్పించుకున్నారు.

2. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) శిష్యులు ఎందుకు వాదులాడుకున్నారు?

ఆ) శిష్యులు సూదిని ఎలా సంపాదించారు?

ఇ) ఇరుగు పొరుగువారు శిష్యులకు ఏం చెప్పారు?

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సూదికథ

4వ తరగతి

| ఐదవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

గుడ్ మార్నింగ్ పిల్లలూ! ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న సగం కథ చదివి తెలుసుకున్నారు కదా! ఏం తెలుసుకున్నారో చెప్పండి. నిన్న ఇంటిపనిలో మీకు నచ్చిన సంఘటన ఏదో? ఎందుకు నచ్చిందో చెప్పమన్నాను కదా! రండి వచ్చి చెప్పండి.

***(ఇద్దరు, ముగ్గురు పిల్లలతో మాట్లాడించాలి)***

వెరీగుడ్ పిల్లలూ! చాలా బాగా చెప్పారు. ఈరోజు తర్వాత పాఠం గురించి తెలుసుకుందామా?

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

**1 పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! నిన్న 10వ పేజీ చదివారు కదా! ఈ రోజు 11వ పేజీలోని కథను ధారాళంగా చదవండి.

***( పిల్లలతో చదివించాలి. ఉచ్చారణ దోషాలు గమనించి సవరించాలి)***

**2. ఉపాధ్యాయుని ఆదర్శపఠనం :**

పిల్లలూ! మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను జాగ్రత్తగా వినండి.

***(ఉపాధ్యాయుడు హావభావాలతో స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి)***

**3. పాఠ్యాంశ వివరణ – చర్చ :**

పిల్లలూ! పాఠాన్ని చదివారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి?

- సూదిని పట్టుకొని నడుస్తూంటే దారిలో ఏం జరిగింది?
- పరమానందయ్య ఏమని హితవు చెప్పారు? ఎందుకు?
- అమాయకులైన శిష్యులు గురువు మాటను ఎలా అర్థం చేసుకున్నారు? ఏం జరిగింది?
- శిష్యునికి వచ్చిన ఉపాయం ఏంటి? ఏం జరిగింది?
- కథ చివరికి ఏం జరిగిందో చెప్పండి?

***(పిల్లలు ఆరోజు చదివిన విషయంలోని కీలక పదాలు, భావనలు, అర్థం చేయించాలి, ప్రశ్నలు అడుగుతూ అవగాహనను పరిశీలించాలి.)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! పాఠంలో ఈరోజు చదివిన భాగం గురించి మీరు తెలుసుకున్నారు కదా!

- శిష్యులు చేసిన అమాయకపు పనులు ఏంటి?
- మీకు ఏ సంఘటన నచ్చింది? ఎందుకు?
- కథ చివరలో ఏం జరిగిందో చెప్పండి.
- పూర్తి కథను సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

**ప్రాజెక్టుపని కేటాయింపు :**

పిల్లలూ! 'సూదికథ' లాంటి హాస్య కథలను సేకరించండి. మీకు నచ్చిన కథను రాసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఐదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) పదజాలం :** 1. కింద ఇచ్చిన ఆధారాలతో పదాలను పూరించండి.

| | | | |
|---|---|---|---|
| అ) పర్వదినానికి మరొక పేరు | పం | | |
| ఆ) రైతు పండించేది | పం | | |
| ఇ) పక్షులను ఉంచకూడని చోటు | పం | | |
| ఈ) పెళ్ళికి వేసేది. | పం | | |
| ఉ) కాయ పక్వానికి వస్తే | పం | | |

**ఆ) చదవడం అర్థం చేసుకొని రాయడం.**

1. కింది వాక్యాలు చదివి ఎవరు ఎవరితో అన్నారో రాయండి.
   - "కష్టం వచ్చినా, సుఖం వచ్చినా మీరంతా కలసి పంచుకోవాలి" నాయనా.
   - "మాదగ్గరలేదు" అని "మాఇంట్లో సూది లేదు" అని చెప్పి తప్పించుకున్నారు.
   - "ఇక దాన్ని పట్టండిరా" మనందరం కలిసి ఈ తాటి దూలాన్ని మోసుకెళ్దాం
   - గురువుగారికి ఉపకారం చేసి ఆ పుణ్యాన్ని మీరు ముగ్గురు పొందాలనుకుంటున్నారా?
2. ఈ కింది ప్రశ్నలకు పాఠం చదివి సమాధానాలు రాయండి.
   - ఇద్దరు శిష్యులకు ఎందుకు కోసం వచ్చింది?
   - ఈరోజు చదివిన దాంట్లో మీకు నవ్వు తెప్పించిన సంఘటన రాయండి.
   - శిష్యులకు గురువుగారు చెప్పిన హితవు ఏమి?
   - శిష్యులు సూదిని ఎలా తీసుకెళ్ళారు? తరువాత ఏం జరిగిందో ఊహించి రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సూదికథ

4వ తరగతి

| ఆరవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! ఎలా ఉన్నారు? సూదికథ ఎలా ఉంది?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! కథను సొంతమాటల్లో చెప్పండి. ఒక్కొక్కరు కొంత చెప్పండి. దాన్ని ఇంకొకరు కొనసాగిస్తూ చెప్పండి.

*(పిల్లలందరితో ఒకరి తర్వాత ఒకరితో కథను చెప్పించాలి)*

వెరీగుడ్ పిల్లలూ! చాలా బాగాచెప్పారు.

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

**1 వినడం ఆలోచించి చెప్పడం :**

పిల్లలూ! 12వ పేజీలో 'ఇవి చేయండి' కింద ఉన్న మొదటి అభ్యాసాన్ని చూడండి. అందులో ఏముందో చదవండి.

పిల్లలూ! వినడం – ఆలోచించి చెప్పడం కింద ఉన్న ప్రశ్నలను చదవండి.

*(పిల్లలచే ప్రశ్నలు చదివించాలి. పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)*

పిల్లలూ! మొదటి ప్రశ్నను చూద్దాం.

అ) కథనం పొడిగించండి. శిష్యుల అమాయకత్వాన్ని చూసి గురువుగారు ఏమంటారు?

పిల్లలూ! ఈ ప్రశ్నకు ఒక్కొక్కరు ఆలోచించుకొని సమాధానం చెప్పండి.

*(పిల్లల అందరితో మాట్లాడించాలి. అందరి సమాధానాలను క్రోడీకరించుకొని పిల్లలతో గాని / ఉపాధ్యాయుడు గాని చెప్పాలి)*

వెరీగుడ్ పిల్లలూ! చాలా బాగా చెప్పారు. పిల్లలూ! తర్వాత ప్రశ్నలను చూడండి.

ఆ) ఈ కథను విన్న మీరు నవ్వుకున్నారు కదా! ఇలాంటివి మీకు నవ్వు తెప్పించిన సంఘటనలు ఏమేమి ఉన్నాయి? చెప్పండి.

ఇ) మీరు మీ గురువుగారికి ఏఏ విషయాలలో సాయబడ్డారో చెప్పండి.

*(ఈ సామర్థ్యం కింద ఉన్న ప్రశ్నలన్నీ పిల్లలతో చర్చించి పిల్లలు స్వేచ్ఛగా సమాధానాల క్రోడీకరించుకొని ముగింపు చెప్పేలా చూడాలి.)*

చాలా బాగా చెప్పారు పిల్లలూ! ఇప్పుడు తర్వాత అభ్యాసం ఏమి ఉందో చూడండి.

**2. ధారాళంగా చదవడం అర్థం చేసుకొని చెప్పడం, రాయడం :**

పిల్లలు వినడం, ఆలోచించి చెప్పడం అభ్యాసం పూర్తి చేసారు కదా! ఇప్పుడు ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం. రాయడం కింద ఉన్న అభ్యాసాలను చేద్దాం. మొదటి అభ్యాసాన్ని ఒకరు చదవండి.

***(పిల్లలచే చదవడం కింద ఉన్న మొదటి అభ్యాసాన్ని చదివించాలి.)***

పిల్లలూ! చదివింది విన్నారు కదా! ఈ వాక్యాలు తప్పో ఒప్పో చెప్పండి?)

***(వాక్యాలను నల్లబల్లపై రాసి పిల్లలతో తప్పు, ఒప్పు అనేది పక్కన రాయించాలి)***

- వెరీగుడ్ పిల్లలూ! ఇప్పుడు తర్వాత అభ్యాసం చూడండి. ఇచ్చిన వాక్యాలకు ప్రశ్నలను తయారు చేయాలి. చెప్పండి ఎలా తయారు చేస్తారు?

  ఉదా:- మా ఇంట్లో సూదిలేదు - మీ ఇంట్లో సూది ఉందా?

  ***( వాక్యాలు నల్లబల్లపై రాసి, పిల్లలను పిలిచి ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

- పిల్లలూ! పాఠం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలను చదవండి.

  ***(పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

  పిల్లలూ! ఈ ప్రశ్నలకు ఒక్కొక్కరూ సమాధానాలు చెప్పండి.

  ***(పిల్లలను అన్ని ప్రశ్నలూ అడగాలి. సమాధానాలు చెప్పించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు రెండు సామర్థ్యాలు అభ్యాసాలు చేసారు కదా!

- వేటి గురించి ఈరోజు మాట్లాడారు?
- చదవడం అభ్యాసాలు ఏమేమి చేశారు? ఎలా చేశారు?

## IV. ఇంటిపని :

పిల్లలూ! కథలో మీకు నచ్చిన పేరాను రాసుకొని రండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఆరవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.**

పాఠ్యపుస్తకంలోని పేజీ సంఖ్య 12లోని ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడంలోని 'అ', 'ఆ', 'ఇ' అభ్యాసాలను రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సహనం

**4వ తరగతి**

| ఏడవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం. పిల్లలూ! ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదవడం అభ్యాసాలు చేశారు కదా! అందరూ అభ్యాసాలను రాసారా? ఈరోజు తర్వాత అభ్యాసాలను చేద్దాం.

## II. సామర్థ్యాల సాధన – అవగాహన :

**1. ఆలోచించి సొంతమాటల్లో రాయడం :**

పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని ఆలోచించి "సొంతమాటల్లో రాయడం"లోని ప్రశ్నలను చదవండి.

***(ఒక్కొక్కరితో ఒక్కొక్క ప్రశ్న చదివించాలి. పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)***

**అ. మేధో మథనం :**

పిల్లలూ ! నల్లబల్లపై మీరు చదివిన ప్రశ్నలు నల్లబల్లపై రాసాను కదా! ఇప్పుడు ఒక్కొక్క ప్రశ్న చర్చిద్దాం. మొదటి ప్రశ్న

1. కథలో ముల్లు తీయడానికి సూది అవసరం ఏర్పడింది కదా! సూదిని ఇంకా ఏఏ పనులకు ఉపయోగిస్తారో చెప్పండి.

పిల్లలూ! సూదిని ఏఏ పనులకు ఉపయోగిస్తారో ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పింది.

***(ఇలా పిల్లలను మాట్లాడిస్తూ ఆలోచింపజేస్తూ సమాధానం రాబట్టాలి.)***

చాలా బాగా చెప్పాడు పిల్లలు. తర్వాత ప్రశ్నలను చూద్దాం.

2. కథలో ఏ సన్నివేశం చదివితే మీకు చాలా నవ్వువచ్చింది? ఆ సంఘటనను సొంతమాటల్లో రాయండి.

3. సూదిని చాలా జాగ్రత్తగా పట్టుకొని వచ్చారు కదా! మరి మీరు వేటిని జాగ్రత్తగా తీసుకొస్తారు?

4. కథలో కష్టసుఖాలను కలిసి పంచుకోవాలన్నారు కదా! పిల్లలుగా మీరు ఏవేవి ఎవరితో కలిసి పంచుకొంటారు?

5. కథ చదివారు కదా! పరమానందయ్య శిష్యులు ఎలాంటివారు?

వాళ్ళను గురించి ఐదు వాక్యాలు రాయండి.

***(ఇలా ప్రతి ప్రశ్న గురించి పూర్తి తరగతి కృత్యంగా పిల్లలతో మాట్లాడించాలి. ఒక్కొక్కరితో ఒక్కో వాక్యం చెప్పించాలి. అందరు చెప్పిన సమాధానాలు క్రోడీకరించుకొని ఒకరితో సమాధానం చెప్పించాలి)***

**2. జట్టుపని :**

పిల్లలూ! మీరు ముగ్గురు చొప్పున జట్టుగా కూర్చోండి. ఇప్పటి వరకూ మనం చర్చించిన ప్రశ్నలకు జవాబును జట్టులో చర్చించి చార్టులో లేదా నోటుపుస్తకంలో రాయండి.

*(పిల్లలు జట్లలో పనిచేస్తున్నప్పుడు అందరూ పాల్గొనేలా చూడాలి. రాయడంలో ఇబ్బందులు పడుతున్న వారికి అవసరమైన చోట ఉపాధ్యాయుడు సహకరించాలి.)*

**3. జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు జట్లలో రాసిన దాన్ని ప్రదర్శించండి.

*(చార్టుపై రాసినవి ప్రదర్శించాలి లేదా నల్లబల్లపై పిల్లలతో జవాబును రాయించాలి, చదివించాలి)*

**4. సరిదిద్దడం :**

పిల్లలూ! ఇప్పుడు ఒక జట్టువాళ్ళ ప్రదర్శించిన వాటిని చూశారు కదా! ఈ జవాబును గమనించండి.

- రాసిన జవాబు భావం సరిగా ఉందా?
- వాక్యాలు సరిగా రాసారా?
- పదాలు సరిగా రాసారా? ఏదైనా పదాలు కలపచ్చా?
- అక్షర దోషాలు ఏవైనా ఉన్నాయా?

*(ఇలా పిల్లల్ని ప్రశ్నించుకుంటూ నల్లబల్ల / చార్టుపైన రాసిన వాటిని సరిదిద్దాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! పాఠంలో ఈరోజు మీరు ఏఏ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నారు?

- జవాబులను ఎలా రాసారు?
- సరిదిద్దిన సమాధానాన్ని సొంతమాటల్లో చెప్పండి?
- కథను సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! మీకు ఇచ్చిన ప్రాజెక్టుపనిని పూర్తి చేయండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఏడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) స్వీయరచన**

పాఠ్యపుస్తకంలోని పేజీ సంఖ్య 12, 13లోని “ఆలోచించి సొంతమాటల్లో రాయడం” అభ్యాసంలోని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సూదికథ

4వ తరగతి

| ఎనిమిదవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! ఎలా ఉన్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న ఆలోచించి సొంత మాటల్లో రాయడానికి ప్రశ్నలను చర్చించాం కదా! ఒక్కొక్కరు ఒక్కో ప్రశ్న సమాధానం చెప్పండి.

పిల్లలూ! మీకు ప్రాజెక్టపని ఇచ్చాం కదా! హాస్య కథలను సేకరించారా? ఎవరెవరు ఏఏ కథలను సేకరించారో చెప్పండి. కథను వినిపించండి.

***(ఒకరిద్దరు పిల్లలతో కథను చెప్పించాలి)***

శభాష్ పిల్లలూ! బాగా చెప్పారు. మీకు అభినందనలు.

పిల్లలూ! మీరు సేకరించినవి గోడపత్రికలో అతికించండి.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

**1 పదజాలం :**

పిల్లలూ! 13వ పేజీలోని పదజాలం అభ్యాసాలను చూడండి.

పిల్లలూ! పాఠాన్ని చదివారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి?

- పాఠం ఆధారంగా గుణింతాలలో మొదలయ్యే పదాలను చెప్పండి. అలాగే మీకు తెలిసినది మరికొన్ని చెప్పండి.

  ***(నల్లబల్లపై ా ి ీ ు ూ పట్టిక రాయాలి. పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి. పిల్లలందరితో చెప్పించాలి)***

- పిల్లలూ! తర్వాత అభ్యాసాన్ని చదవండి.

  పిల్లలూ! ప్రశ్నవిన్నారు కదా! మీ ఇంట్లో వాళ్ళు ఎవరెవరు మీకు ఏమేమి పనులు పురమాయిస్తారో చెప్పండి.

- బాగా చెప్పారు పిల్లలూ! తర్వాత అభ్యాసాలు చూడండి.

  బహువచన పదాలు ఉన్నాయి కదా! వాటికి ఏకవచన పదాలను చెప్పండి.

  ***(ఇలా ప్రతి అభ్యాసాన్ని పిల్లలతో మాట్లాడించి సమాధానాలు రాబట్టాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు పదజాలం అభ్యాసాలలో ఏమేమి చేసారో చెప్పండి.

- ప్రాజెక్టుపనిలో కథలు విన్నారు కదా! ఏఏ కథలు మీకు నచ్చాయి? ఎందుకు నచ్చాయో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! 14వ పేజీలోని ప్రశంస ప్రశ్నను చూడండి పరమానందయ్య శిష్యులు చాలా అమాయకులు కదా! మరి ఇటువంటి అమాయకులు మనకు ఎదురైతే వారి పట్ల మనం ఎలా ప్రవర్తించాలో ఆలోచించుకొని రండి.

---

4వ తరగతి | **పిల్లలకు అభ్యాసం** | ఎనిమిదవరోజు / రెండవ 45 ని॥లు

---

**అ) పదజాలం :**

1. మీకు తెలిసిన జంటపదాలు వీలైనన్ని రాయండి.
2. మీకు ఎవరెవరు ఏమేమి పురమాయిస్తారో కింది పట్టికలో రాయండి.

| ఎవరు? | వేటిని పురమాయిస్తారు |
|---|---|
| అమ్మ | ............................ |
| నాన్న | ............................ |
| తాత / అమ్మమ్మ | ............................ |
| నాయనమ్మ | ............................ |
| ఉపాధ్యాయుడు | ............................ |

3. కింద కొన్ని బహువచన రూపంలో ఉన్న పదాలున్నాయి. వాటి ఏకవచన రూపాలు పాఠంలో ఉన్నాయి. గుర్తించండి. రాయండి.

అ) సూదులు - ..................... ఈ) ఉపకారాలు - .....................

అ) శిష్యులు - ..................... ఉ) ఆశ్రమాలు - .....................

ఇ) అనుమానాలు - ..................... ఊ) దూలాలు - .....................

**ఆ) ప్రాజెక్ట్ నివేదిక రాయడం :**

1. ప్రాజెక్టు పనిలో మీరు సేకరించిన హాస్య కథలను ఎలా సేకరించారో నివేదిక రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2. సూదికథ

4వ తరగతి

| తొమ్మిదవ రోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

శుభోదయం పిల్లలూ! నిన్న ప్రాజెక్టుపని ప్రదర్శన ఎవరెవరు ఏం చేశారో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ప్రశంస అభ్యాసం గురించి ఆలోచించమన్నాను కదా! ఎవరెవరు ఏమి ఆలోచించారో చెప్పండి.

మీకు అమాయకు లెదురైతే ఎలా ప్రవర్తిస్తారో చెప్పండి.

*(పిలలందరితో మాట్లాడించాలి. వారి సమాధానాలను క్రోడీకరించుకోవాలి. ముగింపు ఇవ్వాలి.)*

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం

పిల్లలూ! ఇప్పటి వరకూ మీరు ఏఏ అభ్యాసాలను చేసారు?

వెరీగుడ్ పిల్లలూ! ఇప్పుడు సృజనాత్మకత అభ్యాసాన్ని ఎలా చేయాలో చూద్దాం.

**1. మేధో మథనం :**

పిల్లలూ ! సృజనాత్మకతలోని (అ) అభ్యాసాన్ని చదవండి శిష్యులు, గురువు మధ్యలో సంభాషణను రాయమన్నారు కదా! సూది పోగొట్టుకొని వచ్చిన శిష్యులతో గురువు ఏమి మాట్లాడి ఉంటాడో ఊహించి ఒక్కొక్కరు ఒక్కో వాక్యం చెప్పండి.

గురువు :

శిష్యులు :

గురువు :

శిష్యులు :

*(ఇలా నల్లబల్లపై రాసి సంభాషణను పిల్లలతో చెప్పించాలి. చెప్పలేని చోట ఉపాధ్యాయుడు సహకరిస్తూ పిల్లల్ని ఆలోచింపజేస్తూ సంభాషణను పూర్తి చేయించాలి.)*

**2. జట్టు పని :**

పిల్లలూ ! మీరు ఇంతవరకూ సంభాషణ ఎలా రాయాలో చర్చించాం కదా! ఇప్పుడు ముగ్గురు చొ॥న జట్టుగా కూర్చోండి. మీ మిత్రులతో చర్చించి సంభాషణలు రాయండి.

*(పిల్లలను జట్లలో రాయించాలి. ఉపాధ్యాయుడు అందరూ పాల్గొనేలా చూడాలి. సహకరించాలి.)*

**3. జట్టు ప్రదర్శన :**

పిల్లలూ ! మీరు రాసిన సంభాషణను చదవండి.

*(ప్రతి జట్టు చేత చదివించాలి)*

**4. సరిదిద్దడం :**

పిల్లలూ ! మీరు చదివిన దాన్ని నల్లబల్లపై రాయండి.

*(ఒక జట్టువాళ్ళు రాసిన దాన్ని ప్రదర్శించాలి)*

పిల్లలూ! సంభాషణ ఎలా రాసారో చూడండి.

- సంభాషణలో వాక్యాలు సరిగా ఉన్నాయా?
- పదాలు ఇంకా ఏమైనా మార్చాలా?
- అక్షర దోషాలు ఏమైనా ఉన్నాయా?

*(ఇలా ప్రశ్నలు అడుగుతూ పిల్లలు రాసిన వాటిని సరిచేయాలి)*

**5. పుస్తక సంకలనం :**

పిల్లలూ ! ఇలా మీరు రాసినవి సరిదిద్దారు కదా! వాటిని సరిగా ఒక కాగితంపై రాయండి. అందరినీ కలిపి ఒక పుస్తకంలో తయారు చేయండి. పైన 'మా సృజనాత్మకత' అని పేరు పెట్టండి.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- పిల్లలూ! మీరు రాసిన సంభాషణ గురించి చెప్పండి. ఎలా రాసారో చెప్పండి.
- పిల్లలూ! అమాయకుల పట్ల మీరు ఎలా ప్రవర్తిస్తారో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! సృజనాత్మకతలు సూదికథను నాటకీకరణ చేయమన్నారు మీరు జట్టుగా నాటకీకరణను ఇంటివద్ద సాధన చేసుకొని రండి.

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | తొమ్మిదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) సృజనాత్మకత**

1) శిష్యులు సూదిని జారవిడచి తాటిమొద్దుతో వచ్చారు కదా! అప్పుడు గురువుగారు శిష్యులతో ఏమి మాట్లాడి ఉంటారో ఊహించుకొని గురు శిష్యుల మధ్య సంభాషణ రాయండి.

2) "సూదికథ" నాటకీకరణ తరగతి గదిలో ఎలా ప్రదర్శిస్తారో రాయండి.

**ఆ) ప్రశంస :** పరమానందయ్యగారి శిష్యులు చాలా అమాయకులు కదా! అటువంటి అమాయకులు మనకు ఎదురైతే వారిపట్ల మీరు ఎలా ప్రవర్తిస్తారో రాయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2. సూదికథ

4వ తరగతి

| పదవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలందరికీ శుభోదయం పిల్లలూ! నిన్న ఇంటివద్ద నాటకీకరణ సాధన చేసారా?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న నాటకీకరణ సాధన చేయమన్నాను కదా! ఒక్కో జుట్టు ప్రదర్శించండి.

***(ఒక జట్టు వారిచే నాటకీకరణ ప్రదర్శింపజేయాలి)***

పిల్లలూ! చాలా బాగా చేసారు.

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం

**1. భాషను గురించి తెలుసుకుందాం :**

పిల్లలూ! ఈరోజు భాషను గురించి తెలుసుకుందాం అనే అభ్యాసంలో ఏముందో తెలుసుకుందాం. ముందుగా ఒకరు అభ్యాసాన్ని చదవండి.

***(పిల్లలతో అభ్యాసాన్ని చదివించాలి)***

పిల్లలూ! విన్నారా. అక్కడ మీకు ఇచ్చిన పేరాలో మీరు (. ,) గుర్తులను సరైనచోట గుర్తించాలి. నామవాచకం, సర్వనామం. క్రియా పదాలను గుర్తించాలి. సరేనా.

***(పేరాను నల్లబల్లపై రాయాలి. పిల్లలచేత (. ,)లు గుర్తింపజేయాలి. అలాగే నామవాచక, సర్వనామ, క్రియాపదాలను పిల్లలచేతనే గుర్తింపజేసి అవి ఎలా గుర్తించాలో అడగాలి)***

శభాష్ పిల్లలూ! బాగా గుర్తించారు. ఇప్పుడు మీరు పాఠం చదివి . , గుర్తుల ముందున్న పదాలను చెప్పండి.

. ముందున్న పదాలు

, ముందున్న పదాలు

***(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)***

పిల్లలూ! . ముందున్న పదాలకు , ముందున్న పదాలకు తేడా ఏమిటి? వీటిని ఎలా గుర్తించగలగారు. ఏ పదాల తర్వాత . వస్తుంది? ఏ పదాల తర్వాత , వస్తుంది దీనిలోని నియమం ఏమిటి?

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

**1. నేనివి చేయగలనా ?**

పిల్లలూ! 14వ పేజీలో 'నేనివి చేయగలనా' అనే బాక్స్‌లోని నాలుగు వాక్యాలు చదవండి.

***(పిల్లలతో చదివించాలి)***

- కథను సొంతమాటల్లో చెప్పగలరా? పొడిగించి చెప్పగలరా?

పిల్లలూ! ఈ ప్రశ్నకు మీరు చేయగల్గిగతే 'ఔను'కు '✓' పెట్టండి. చేయలేకపోతే 'కాదు'కు '✓' పెట్టండి

***(ఇలా మిగిలిన వాక్యాలను చదవాలని ✓ చేయించాలి)***

పిల్లలూ ఇప్పుడు మొదటి వాక్యానికి 'ఔను' కు ✓ పెట్టిన వాళ్ళ చేతులు పైకెత్తండి.

***(పిల్లల చేతులెత్తినపుడు లెక్కపెట్టాలి. నిజంగా వాళ్ళు చేయగల్గుతున్నారో లేదో చూడాలి. చేయలేదని ✓ పెట్టిన వాళ్ళకు ఉపాధ్యాయుడు పునరభ్యాసనం కల్పించాలి)***

## IV. ఇంటిపని :

పిల్లలూ! మీరు ఏవేవి సరిగా చేయలేక పోతున్నారో వాటిని మరోసారి అభ్యాసం చేయండి.

---

| 4వ తరగతి | పిల్లలకు అభ్యాసం | పదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) భాషను గురించి తెలుసుకుందాం.**

1. కింది పేరాను చదవండి. (. ,) గుర్తులను సరైన చోట గుర్తించండి.

స్నిగ్ధ ఫణి రమ్య వర్ధన్ జంతు ప్రదర్శనశాలకు వెళ్ళారు. అక్కడ సింహం పులి ఏనుగు జిరాఫీ కోతి మొదలైన జంతువులను చూసారు అంతేకాకుండా చిలుక నెమలి పావురం లాంటి రకరకాల పక్షులను చూసారు. జంతుప్రదర్శనశాల ముందు పండ్లబండి ఉంది. వారు జామ బత్తాయి అరటిపండ్లుకొని తిన్నారు ఆటో ఎక్కి ఇంటికి వచ్చారు.

2. పై పేరా చదవండి. నామవాచకం, సర్వనామం, క్రియా పదాలను గుర్తించి పట్టికలో రాయండి.

3. పాఠం చదవండి . , గుర్తులు ముందున్న పదాలు గుర్తించి రాయండి.

(.) కు ముందున్న పదాలు : ............. .............. ............... ...............

(,) కు ముందున్న పదాలు : ............. .............. ............... ...............

4. నామవాచకం, సర్వనామం, క్రియాపదాల పట్టిక పరిశీలించి ఆయా పదాలతో వాక్యాలు రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

| మొదటిరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

### 1. పలకరింపు :

పిల్లలూ! శుభోదయం! బాగున్నారా? వేసవి సెలవుల్లో ఏం చేసారు? ఎక్కడికి వెళ్లారు?

### 2. ఉన్ముఖీకరణ :

**1) చిత్రం గురించి మాట్లాడించడం :**

- పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని 1వ పేజీలోని చిత్రం చూడండి.
- చిత్రంలో ఎవరెవరున్నారు? ఏమేం కన్పిస్తున్నాయి?
- చిత్రంలోని పక్షులు, పూలు ఏం చేస్తున్నాయి?
- చిత్రంలోని పిల్లలు ఎవరితో మాట్లాడుతున్నారు?
- వాళ్ళు పక్షులతో లేదా పూలతో ఏం మాట్లాడుతుండవచ్చు.

**సంభాషణలు చెప్పించడం :**

- పిల్లలూ! మీలో ఒకరు బాలికలాగా, ఇంకొకరు పక్షిలాగా మాట్లాడాలి. చిత్రంలో పిల్లలు, పక్షులతో మాట్లాడడం గురించి తెల్సుకున్నాం కదా! దీనిఆధారంగా మీరు మాట్లాడడం అభినయం చేసి చూపండి.

***(ఇద్దరు పిల్లలతో సంభాషణలు చెప్పించాలి)***

### 3. శీర్షికా ప్రకటన :

పిల్లలూ! చిత్రంలోని పిల్లలందరూ తోటలో ఉన్నారుకదా! వీరికి పూలంటే, ఆటలంటే, ఇష్టం కదూ! మరి పిల్లల గురించి తెలిపే పాట గురించి తెల్సుకొందామా! పిల్లలగురించి తెలిపే పాటనే ఈ పాఠం. "తొలకరిచిరుజల్లులు"

***(పాఠం పేరు నల్లబల్లపై రాయాలి)***

### 4. నేపథ్యం :

పిల్లలూ! నవ్వులు కురిపిస్తారు. తమ చేష్టలతో అందరినీ అలరిస్తారు. తోటలోని పూలలాగా అందంగా ఆహ్లాదంగా చూపరులకు ఉల్లాసాన్ని ఆనందాన్ని కల్గిస్తారు. అలా పిల్లల గురించి, వారి స్వభావం గురించి తెలిపే పాటనే ఈ పాఠం, దీన్ని జంధ్యాల వెంకటేశ్వర శాస్త్రిగారు రాసారు.

**5. లక్ష్యాలు :**

పిల్లలూ! ఈ పాఠం పూర్తయ్యేసరికి మీరు

- గేయాన్ని చక్కగా రాగంతో, అభినయంతో పాడుతారు.
- గేయంలోని ప్రాస పదాలను గుర్తిస్తారు.
- గేయాన్ని ధారాళంగా చదువుతారు.
- గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాస్తారు.
- పిల్లల గురించి సొంతమాటల్లో రాయగల్గుతారు.
- గేయాన్ని పొడిగించగలరు.

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

పిల్లలూ! పిల్లల గురించి తెలిపే గేయం ఈ పాఠం అని విన్నారు కదా! ఈ గేయాన్ని పాడుకొందామా!

**1) ఉపాధ్యాయుడు గేయాన్ని పాడి వినిపించడం :–**

పిల్లలూ! గేయాన్ని నేను పాడతాను వినండి.

*(ఉపాధ్యాయుడు గేయాన్ని రాగంతో పాడాలి.)*

**2) పిల్లలతో పాడించడం :**

పిల్లలూ! విన్నారు కదా! ఇప్పుడు నేను పాడుతాను. నన్ను అనుసరిస్తూ పాడండి.

*(రెండోసారి ఉపాధ్యాయుడు పాడుతూ, పిల్లలతో అనిపించాలి.)*

**3) పిల్లలు, ఉపాధ్యాయుడు కల్సి పాడడం :**

పిల్లలూ! ఇప్పుడు గేయాన్ని అందరం కల్సిపాడుదామా!

పిల్లలూ! చాలా బాగా పాడారు! మీకు అభినందనలు.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- పిల్లలూ! ఈరోజు గేయాన్ని ఎవరురాసారు?
- ఈ గేయంలో ఎవరి గురించి ఉంది?
- ఈగేయాన్ని రాగంతో పాడండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ ! ఇప్పుడు ఈ పాడుకొన్న 'కిలకిలమను పిల్లలం' అనే గేయాన్ని కంఠస్థం చేసుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **మొదటి రోజు** / **రెండవ 45 ని॥లు**

## I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.

**అ) పదజాలం :**

1. 1వ పేజీలోని ఉన్ముఖీకరణ చిత్రం చూడండి. ఏమేం కన్పిస్తున్నాయో వాటి పేర్లు రాయండి.

   ఉదా :- పక్షి    చెట్టు    ..............    ................

**2. చిత్రంలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారో రాయండి.**

**3. కింది గళ్ళలోని పదాలు చదవండి. వాటిలో ఏవైనా రెండు పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| పక్షి | చెట్టు | ఆకాశం |
| తోట | గులాబి | మందారం |
| అందం | నీలం | ఆకుపచ్చ |

..........................................................
..........................................................
..........................................................
..........................................................
..........................................................

**ఆ) స్వీయరచన :**

1. గులాబి పువ్వు గురించి మూడు వాక్యాలు సొంతంగా రాయండి.

..........................................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

**ఇ) సృజనాత్మకత :**

నీకు నచ్చిన పక్షి బొమ్మగీసి రంగులు వేయండి. దానిగురించి రాయండి.

..........................................................................................
..........................................................................................
..........................................................................................
..........................................................................................

## II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

**రెండవరోజు**
**మొదటి 45 ని॥లు**

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! బాగున్నారా? నిన్న మనం తొలకరి చిరుజల్లులు పాఠంలోని 1వ పేజీలోని చిత్రం గురించి మాట్లాడుకున్నాం కదా! ఏమి మాట్లాడుకున్నాం?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న మిమ్మల్ని పాట నేర్చుకొని రమ్మన్నాను కదా!

- ఎవరెవరు నేర్చుకొని వచ్చారు? పాడండి.
- ఎవరు బాగా పాడారు?

*( ఇద్దరు ముగ్గురు పిల్లలతో పాడించాలి మాట్లాడించాలి)*

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన :

**1) గేయాన్ని ఉపాధ్యాయుడు పాడడం :- పిల్లలూ! తొలకరి చిరుజల్లులు పాట విన్నారు కదా! ఇప్పుడు ఆ పాటను నేను మళ్ళీ పాడతాను. వినండి. నేను పాడిన తర్వాత నాతోపాటు కలిసి మీరు పాడాలి.**

*(ఉపాధ్యాయుడు గేయాన్ని మొదట, రాగంతో పాడాలి తర్వాత పిల్లలతో అన్పించాలి)*

**2) పిల్లలతో పాడించడం :**

పిల్లలూ! గేయాన్ని ఇపుడు మీరు అందరూ కల్సి పాడాలి.

(పిల్లలతో పాడించాలి)

**3) పిల్లలు, ఉపాధ్యాయుడు కల్సి పాడడం :**

పిల్లలూ! పాటపాడుకున్నాం కదా! ఇపుడు మీరు పేజీ నెంబరు 2,3 చూడండి.

- ఈ పేజీల్లో ఏముంది?
- మీలో ఎవరు "కిలకిలమను పిల్లలం ....... తొలకరి చిరుజల్లులం......." పాటను చూసి చదువుతారు? చదవండి.

*(నలుగురు, ఐదుగురు పిల్లలతో బాహ్య పఠనం చేయించాలి పిల్లలు చదివేటపుడు స్పష్టోచ్ఛారణతో, రాగంతో/భావంతో చదువుతున్నారా గమనించాలి)*

**4) ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇప్పుడు నేను చదువుతాను జాగ్రత్తగా పుస్తకంలో చూడండి.

***(ఉపాధ్యాయుడు పుస్తకంలోచూస్తూ గేయాన్ని చదవాలి)***

**5) పిల్లల మౌనపఠనం :**

పిల్లలూ! నేను చదివాను కదా! ఇప్పుడు మీరు మౌనంగా పాఠాన్ని చదవండి.

**6) అర్థసంగ్రహణం :**

పిల్లలూ! పాటను చదివారు కదా! ఈ పాటలో మీకు తెలియని పదాలు ఏమేమి ఉన్నాయి? వాటికింద గీతగీయండి.

- మీకు తెలియని పదాలు ఏమేమి ఉన్నాయి?

***(నలుగురు, ఐదుగురు పిల్లలను అడగాలి. వాళ్ళు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)***

- ఈ పదాలకు అర్థాలు తెల్సుకోడానికి పుస్తకంలో 124, 125, 126 పేజీలలో వెదకండి.
- పిల్లలూ! ఏఏ పదాలకు అర్థాలు తెల్సుకొన్నారు? ఇంకా తెలియని పదాలు ఏమేమి ఉన్నాయి? మీ మిత్రులను అడగండి.

***(పదాలను వాక్యప్రయోగం ద్వారా వివరించాలి. అర్థాలు తెల్సుకొనేలా చూడాలి. ఆ పదాలు, అర్థాలు నల్లబల్లపై రాయాలి)***

ఉదా:– అలరించు –

పిల్లలు తాము చేసే చిలిపి పనుల ద్వారా అందరినీ అలరిస్తారు.

అలరించు – ఆకట్టుకొను

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఇప్పటి వరకు పాఠంలో తెలియని పదాలకు అర్థాలు తెల్సుకొన్నారు కదా! కింది పదాలకు అర్థాలు చెప్పండి.

విశ్వం, పరిమళాలు, నర్తనశాల.

## IV. ఇంటిపని : :

పిల్లలూ ! ఈ రోజు మనం పాడుకున్న " కిలకిలమను పిల్లలం" గేయాన్ని కంఠస్థం చేసుకొని రండి.

---

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **రెండవరోజు**<br>**రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం :** కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంత వాక్యాలు రాయండి.

విశ్వం, నలుదిశలు, జగము

**ఆ) ధారాళంగా చదవడం – అర్థం చేసుకొని చెప్పడం – రాయడం.**

1. గేయం చదవండి. గేయంలోని 5 అక్షరాల పదాలను రాయండి.
2. కిలకిలమను పిల్లలం .......... పాటను ఎగజిమ్మే పువ్వులం వరకు చూసి తప్పు లేకుండా రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

| మూడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! నిన్న పాఠం బాగుందా!

**2. పునశ్చరణ :**

- నిన్న మనం పాడుకున్న పాటను ఎవరు పాడతారు! పాడండి.
- ఈరోజు ఈ పాటకు అభినయం నేర్చుకొందామా! ఎవరు చేస్తారు? అభినయం చేసి చూపండి.

*( పిల్లలకు కిలకిలమను పిల్లలం .......... గేయాన్ని అభినయం చేస్తూ పాడమనాలి.)*

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

**1) పాఠ్యాంశ చిత్రం గురించి మాట్లాడించడం :**

- పిల్లలూ! **పుస్తకంలోని 2, 3 పేజీలలోని బొమ్మలు చూడండి.**
- వీటిలో ఏమేం కన్పిస్తున్నాయి? ఒక్కొక్కరు ఒకటి చెప్పాలి.

*(పిల్లలు చెప్పే పదాలను నల్లబల్లపై రాయాలి)*

- 2, 3 పేజీలలోని చిత్రాలలో ఎవరు ఏమేం చేస్తున్నారు? ఒక్కొక్కరు ఒక వాక్యం చెప్పాలి.

**సంభాషణలు :** పిల్లలూ! చిత్రంలో ఎవరు మాట్లాడతున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏం మాట్లాడుతుండవచ్చు?

- భారతమాత పిల్లలను చూస్తుంది కదా! ఆమె పిల్లలతో ఏం మాట్లాడుతుండవచ్చు?
- పిల్లలు భారత మాతతో ఏం చెప్పిఉంటారు?
- మీలో ఒకరు భారతమాతలాగా, కొంతమంది పిల్లల్లాగ మాట్లాడాలి. ఎవరు మాట్లాడుతారు?

*(పిల్లలతో సంభాషణలు చెప్పించాలి)*

**2) ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! గేయాన్ని నేను పాడుతాను వినండి.

*(ఉపాధ్యాయుడు రాగయుక్తంగా అభినయంతో పాడాలి.)*

**3) పిల్లలు పాడడం :**

పిల్లలూ! నేను పాడడం విన్నారు కదా! ఇప్పుడు మీరు అభినయంతో పాడండి.

**4) పిల్లలతో బాహ్యపఠనం :**

పిల్లలూ! పాటను పుస్తకంలో చూసి తప్పులేకుండా చక్కగా చదవాలి. ఎవరుచదువుతారు?

***(4, 5 పిల్లలతో చదివించాలి. ఉచ్ఛారణదోషాలు సవరించాలి)***

**5) ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! నేను చదువుతాను జాగ్రత్తగా పుస్తకంలో చూడండి.

**6) పాఠ్యాంశంపై చర్చ – వివరణ :**

"కిలకిల మను పిల్లలలం.... నుండి ఎగజిమ్మే పువ్వులం" వరకు చదివి విన్పించాలి. ***(దీంట్లోని కీలకపదాలు, వాక్యాలు విడమర్చి వివరించాలి)***

ఉదా:– చిరుజల్లులంటే ఏమిటి? పిల్లలను దేనితోపోల్చారు?

- పువ్వులు ఏం చేస్తాయి?
- పరిమళాలు అంటే ఏమిటి?

***(పై విధంగా పిల్లలత మాట్లాడుతూ, భావాన్ని అర్థం చేయించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- తొలకరి చిరు జల్లులను ఎవరితో పోల్చారు?
- వెలుగులీను పువ్వులు అంటే ఏమిటి?
- తెలుగు తల్లి తోట అంటే ఏమిటి?

## IV. ఇంటిపని :

పిల్లలూ ! పరిమళాలు అంటే సువాసన అని అర్థం. మరి మంచి వాసన ఇచ్చేవి మీ ఇంట్లో ఏమేమి ఉన్నాయో తెల్సుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మూడవ రోజు / రెండవ 45 ని॥లు

**I. పిల్లలూ! కింది అభ్యాసాలు చేయండి.**

**అ) పదజాలం :**

1. తొలకరి చిరు జల్లులు పాఠంలోని 2,3 పేజీలోని చిత్రాలు చూడండి. ఏమేమి కన్పిస్తున్నాయో పదాలు రాయండి.

.............. ................ .............. ................

.............. ................ .............. ................

.............. ................ .............. ................

2. కింది వాక్యాన్ని చదవండి. ఆ వాక్యంలోని అక్షరాలతో వీలైనన్ని పదాలు రాయండి.

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తె | లు | గు | త | ల్లి | తో | ట | లో | ని | వె | లు | గు | లీ | ను | పు | వ్వు | లం |

.............. ................ .............. ................

.............. ................ .............. ................

.............. ................ .............. ................

3. పాఠ: చిత్రం చూశారు కదా! ఎవరెవరు ఏమేం చేస్తున్నారో వాక్యాలు రాయండి.

అ) భరతమాత : ...............................................................................

అ) బాలికలు : ...............................................................................

అ) పక్షులు : ...............................................................................

అ) సూర్యుడు : ...............................................................................

**II. సృజనాత్మకత :**

**పిల్లలూ ! భరతమాత పిల్లలతో మాట్లాడితే ఏమి మాట్లాడింది? దానికి పిల్లలు ఏమిని ఉంటారు? వారు మాట్లాడినట్లుగా సంభాషణలు రాయండి.**

భరతమాత : ................................................................

పిల్లలు : ................................................................

భరతమాత : ................................................................

పిల్లలు : ................................................................

భరతమాత : ................................................................

పిల్లలు : ................................................................

**III. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

నాల్గవరోజు

మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! మీరంతా కులాసాగా ఉన్నారా?

**2. పునశ్చరణ :**

- "కిలకిలమను పిల్లలం" గేయాన్ని అందరం అభినయం చేస్తూ పాడుదామా!

***(ఉపాధ్యాదు పిల్లలు అభినయం చేస్తూ పాడాలి)***

- పిల్లలూ! నిన్న మీరు పరిమళాలు ఇచ్చేవి మీఇంట్లో ఏమేమి ఉన్నాయో తెల్సుకొన్నారు కదా! చెప్పండి.

***(4,5 గురు పిల్లలతో చెప్పించాలి)***

- నిన్న మీరు భరతమాత, పిల్లలు ఏమేం మాట్లాడారో రాసారు కదా! ఎవరైనా ఇద్దరు వచ్చి అభినయం చేసి చూపండి.

***(సంభాషణలను నాటకీకరణలాగా అభినయం చేయించాలి)***

## II. పాఠ్యాంశ బోధన చర్చ అవగాహన :

**1)** పిల్లలూ నిన్న మనం "కిలకిలమను పిల్లలం అనేపాటలో ఎగజిమ్మే పువ్వులం" వరకు తెల్సుకొన్నాం కదా! ఇపుడు మిగతా పాటను నేర్చుకొందాం.

**2) ఉపాధ్యాయుడు పాడడం :**

పిల్లలూ! ఈరోజు భారతి చిరుపెదవులపై నుండి పాడుతాను వినండి.

***(ఉపాధ్యాయుడు రాగంతో అభినయంతో పాడి వినిపించాలి.)***

**3) పిల్లలు పాడడం :**

పిల్లలూ! పాట విన్నారు కదా! మీరు రాగంతో అభినయంతో పాడండి.

**4) పిల్లలతో బాహ్యపఠనం :**

పిల్లలతో "భారతి చిరుపెదవులపై నుండి వివరించే మువ్వలం" వరకు తప్పులు లేకుండా చదవాలి ఎవరు చదువుతారు?

***(4, 5 గురు పిల్లలతో బాహ్యపఠనం చేయించాలి. ఉచ్చారణదోషాలను గమనించి సవరించాలి)***

**5) ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! నేను పాఠం చదువుతాను జాగ్రత్తగా చూడండి.

***(ఉపాధ్యాయుడు స్పష్టమైన ఉచ్చారణతో చదివి వినిపించాలి)***

**6) పాఠ్యాంశ వివరణ - చర్చ :**

- పిల్లలూ భారతి అంటే ఎవరు?
- పరవశించడం అంటే ఏమిటి?
- విశ్వమెల్లవెన్నెల అంటే ఏమిటి?
- రత్నగర్భ అంటే ఏమిటి?

*(ఇలా గేయంలోని కీలకపదాలను అడుగుతూ వివరిస్తూ చర్చద్వారా భావాన్ని పిల్లలకు అవగాహన కల్పించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- పిల్లలూ! మనదేశాన్ని రత్నగర్భ అని ఎందుకు అంటారు?
- పిల్లలను మువ్వలతో ఎందుకు పోల్చారు?
- గేయంలో బహువచన పదాలు ఏమున్నాయి?

## IV. ఇంటిపని :

"పరుగులెత్తి" అంటే ఉరికేటివి / ప్రవహించేటివి అని అర్థం. పిల్లలూ! వీటికి సంబంధించినవి ఏమేమిఉన్నాయో తెల్సుకొని రండి.

---

| 3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | నాల్గవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) ధారాళంగా చదవడం - అవగాహన చేసుకోవడం.**

**1) పాఠం చదవండి. కింది గేయపాదాలను పూరించండి.**

రత్న గర్భ పదములపై ............ మువ్వలం.

**ఆ) పదజాలం : 1) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

- ♦ హారం : ..........................................................................
- ♦ భరతమాత : ..........................................................................
- ♦ పరవశించు : ..........................................................................
- ♦ వెన్నెల : ..........................................................................

**2) అంత్యాక్షరి : పదం చివరిఅక్షరంతో పదం రాస్తూ వెళ్ళండి.**

తోట, టమాట, ........................ ......................... .........................

**3) మెరిసేటివి ఏవి?**

**ఇ) స్వీయరచన : వెన్నెల ఎలా ఉంటుంది? వెన్నెలలో ఏం చేయాలనిపిస్తుంది?**

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

| ఐదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం! ఈరోజు మీకెలా అన్పిస్తుంది! మీరంతా ఆనందంగా ఉన్నారా? ఎందుకు?

**2. పునశ్చరణ :**

- గేయాన్ని అభినయంతో పాడండి.
- నిన్న మీరు "పరెగెత్తేటివి" ఏవో తెల్సుకొన్నారా? చెప్పండి.
- మీరు ఎప్పుడెప్పుడు పరుగెత్తుతారు?

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన :

**1) ఉపాధ్యాయుడు పిల్లలు కలిపి పాడడం :**

పిల్లలూ! గేయం పూర్తిగా నాతో కలిసి పాడండి.

**2) పిల్లలతో బాహ్యపఠనం :**

పిల్లలూ! పుస్తకం చూసి కిలకిలమను గేయాన్ని ధారాళంగా తప్పులేకుండా ఎవరు చదువుతారు? చదవండి.

***(4, 5 పిల్లలతో బాహ్యపఠనం చేయించాలి. ఉచ్చారణ దోషాలను సవరించాలి)***

**3) ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! పాఠంలోని చివరిరెండు చరణాలు అనగా "పాలపుంత... నుండి అమృతంబు – బువ్వలం" వరకు నేను చదువుతాను చూడండి.

**4) పాఠ్యాంశ వివరణ – చర్చ :**

- పిల్లలూ! పాలపుంత అంటే ఏమిటి?
- గువ్వలు అంటే ఏమిటి?
- "పరుగులెత్తే జువ్వలం" అంటే ఏమిటి?

***(పై విధంగా ప్రశ్నలు అడుగుతూ చర్చద్వారా, కీలక పదాలు, వాక్యాలను వివరిస్తూ భావాన్ని అర్థం చేయించాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

- పిల్లలూ! ఈరోజు మీరు నేర్చుకున్నదేమిటి?
- "ఆనందం చేకూర్చే అమృతంబు బువ్వలం" అంటే అర్థం ఏమిటి?

## IV. ఇంటిపని :

ప్రాజెక్టుపని : మీకిష్టమైన పూలబొమ్మలు సేకరించండి. వాటిని ఒక చార్ట్‌పై అతికించండి. వాటి పేర్లు రాయండి. వాటిని ఇతర భాషల్లో ఏమంటార తెల్సుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

పిల్లలకు అభ్యాసం

ఐదవ రోజు
రెండవ 45 ని॥లు

**I. పదజాలం :**

**1) పరుగెత్తేటివి :** ..................... ..................... .....................

..................... ..................... ..................... .....................

..................... ..................... ..................... .....................

**2) మీరు పంచిపెట్టేవి ఏవి?**

..................... ..................... ..................... .....................

..................... ..................... ..................... .....................

**3) కింది పదాలలోని అక్షరాల తారుమారైనవి సరిచేసి రాయండి.**

త ర భ త మా : .....................

లు రు జు చి ల్లు : .....................

ర ర్భ త్న గ : .....................

ప ళా రి లు మ : .....................

**II. ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం.**

**1) గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ) పిల్లలు వేటితో అలరిస్తారు?

.............................................................................................................

ఆ) పిల్లలు ఏమి వెదజల్లుతారు?

.............................................................................................................

ఇ) పిల్లలు దేన్ని పంచిపెడతారు?

.............................................................................................................

ఈ) భరతమాత హారంలో పిల్లలు దేనివలె మెరుస్తారు?

.............................................................................................................

ఉ) పిల్లలు తమ పరిమాళాలను ఎక్కడ వెదజల్లుతారు?

.............................................................................................................

**III. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

ఆరవరోజు

మొదటి 45 నిు॥లు

## I. ఉపోద్ఘాతం

1. **పలకరింపు :** పిల్లలూ! నిన్న మీరు ఏంచేసారు? ఏమేం కొత్త విషయాలు తెల్సుకొన్నారు? "కిలకిలమను పిల్లలు" పాట ఎలా ఉంది? వెరీగుడ్! పిల్లలూ! చాలా బాగా మాట్లాడుతున్నారు.

2. **పునశ్చరణ :** ఈరోజు గేయాన్ని అందరం కల్సి అభినయంతో పాడుదామా!

*(పిల్లలు, ఉపాధ్యాయుడు అందరూ అభినయం చేస్తూ పాడాలి)*

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం :

- పిల్లలూ! పాఠంలో పేజీ నెం. 4 చూడండి. ఏముంది?

"ఇవి చేయండి" అని అభ్యాసాలు ఉన్నాయి కదా! మొదటి అభ్యాసంలో ఏముంది?

**1) వినడం – ఆలోచించి చెప్పడం :**

- పిల్లలూ! మొదటి అభ్యాసం వినడం, ఆలోచించి చెప్పడానికి సంబంధించినది. దీంట్లో ఎన్ని ప్రశ్నలు ఉన్నాయి? వాటిని చదవండి. *(పిల్లలు చదివిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)*
- పిల్లలూ! దీంట్లో మొదటి ప్రశ్న ఏది? గేయాన్ని రాగంతో అభినయంతో పాడమని ఉంది కదా! ఎవరు అభినయంతో పాడతారు. *(ఇద్దరిముగ్గురితో పాడించాలి)*
- పిల్లలూ! ఈ గేయం ఎవరి గురించి ఉంది? గేయంలో పిల్లల గురించి ఏమని చెప్పారు? ఒక్కొక్కరు ఒక్కోక్కవాక్యం చెప్పండి. *(అందరు పిల్లలతో మాట్లాడించాలి)*
- వెరీగుడ్ చాలా బాగా చెప్పారు! గేయంలో పిల్లలగురించి ఉంది. పిల్లలను వర్షాకాలంలో పడే తొలకరి జల్లులతో, తోటలోని పూలతో, మెరిసే రత్నాల హారంలోని రత్నాలతో, నాట్యంచేసే మువ్వలతో, ఆకాశంలో పరుగెత్తే పక్షులతో పోల్చారు. పిల్లలు పూలవలె సువాసనలు వెదజల్లుతారు! ఆనందాన్ని చేకూరుస్తారు కదా!

*(ఇలా అన్ని ప్రశ్నలను అడగాలి. పూర్తి తరగతిగదిలో ఒక్కొక్కరితో ఒక్కొక్క వాక్యం చెప్పించాలి. చివరకు ఉపాధ్యాయుడు అన్నింటిని క్రోడీకరించి సారాంశం చెప్పాలి)*

**2) ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం – అభ్యాసాలు :**

పిల్లలూ! వినడం, మాట్లాడడంలోని ప్రశ్నలగురించి చర్చించుకొన్నాం కదా! ఇపుడు రెండవ అభ్యాసం ధారాళంగా చదవడంలోని అభ్యాసాలు చేద్దాం!

- పిల్లలూ! గేయం చదవండి. గేయంలో జల్లులం, పిల్లలం, పువ్వులం వంటి పదాలు ఉన్నాయి కదా! వాటి కింద గీతగీయండి.
- వెరీగుడ్ ఏమేమి పదాలు ఉన్నాయో చెప్పండి.

*(పిల్లలు చెప్పే పదాలను నల్లబల్లపై రాయాలి వీటిని ప్రాస పదాలంటారని తెలపాలి)*

- పిల్లలు తమ నవ్వులతో వెన్నెలను కురిపిస్తారని తెల్సుకొన్నారు కదా! ఈ భావం వచ్చే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయో వెదకండి? ఆ వాక్యం ఏదో చెప్పండి.
- పదాలు జతపరచడం : పేజీ నెం. 4లో పదాలు ఉన్నాయి కదా! వాటిని చదవండి.

*(ఈ పదాలను నల్లబల్లపై రాయాలి)*

పిల్లలూ! వీటిలో ఎడమవైపు పదాలతో కుడివైపు పదాలను జత చేయాలి. మీలో ఎవరైనా నల్లబల్ల వద్దకు వచ్చి వాటిని కలపండి.

*(పిల్లలను నల్లబల్ల వద్దకు పిల్చి చేయించాలి. అవగాహన కల్పించాలి)*

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు వినడం, మాట్లాడం ప్రశ్నల గురించి, చదవడం అభ్యాసాలు గురించి తెల్సుకొన్నాం కదా! గేయం సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! ఇలాంటి ఇంకో గేయాన్ని తెల్సుకొనిరండి.

---

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఆరవరోజు** / **రెండవ 45 ని॥లు**

**అ) పదజాలం : 1) లోపించిన అక్షరాలను రాయండి.**

పాల ........ త; పరుగు ....... త్తు; భా ....... తి; వెలు ...... ...... ను; ప ..... ...... శిం .....

**2) ఆధారాలతో 'పా' తో మొదలయ్యే పదాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ) | సర్వం కాదు : | పా [ ] | ఆ) | కొత్త కాదు : | పా [ ] |
| ఇ) | గేయం : | పా [ ] | ఈ) | అరికాలు : | పా [ ] |
| ఉ) | పుణ్యం కాదు : | పా [ ] | ఊ) | గుడిసె : | పా [ ] |
| ఎ) | శివుని భార్య : | పా [ ] [ ] | | | |

**ఆ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం : కింది పదాలు జతపరచండి. రాయండి.**

| | |
|---|---|
| అలరించే | బువ్వలం |
| వెదజల్లే | రవ్వలం |
| రవళించే | నవ్వలం |
| పాలు పెరుగు | పిల్లలం |
| పరవశించు | గువ్వలం |
| వెలుగులీను | మువ్వలం |

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

| ఏడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

1. **పలకరింపు :** పిల్లలూ! మీరు చాలా బాగా నేర్చుకుంటున్నారు. చక్కగా గేయాన్ని పాడుతున్నారు. అభినయంచేస్తున్నారు. మీకు అభినందనలు.

2. **పునశ్చరణ :**
   - ఈగేయం ద్వారా మీరేం తెల్సుకొన్నారు?
   - ఏమేమి కొత్త పదాలు తెల్సినవి?
   - పిల్లల గురించి ఇంకా మీకేమేమి కొత్త పాటలు వస్తాయో పాడండి.

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం :

పిల్లలూ! పాఠ్యపుస్తకంలోని వినడం, మాట్లాడడం, చదవడం అభ్యాసాల గురించి తెల్సుకొన్నారు కదా! ఈ రోజు పేజీ నెం. 5లోని ఆలోచించి రాయడం అభ్యాసంలోని ప్రశ్నల గురించి తెల్సుకొందామా!

**1) మేధోమధనం :**
- పిల్లలూ! "ఆలోచించి రాయండి"లో ఏ ఏ ప్రశ్నలు ఉన్నాయో చదవండి.

*(వాటిని నల్లబల్లపై రాయాలి)*

- వీటిలో ఒక్కొక్క ప్రశ్న గురించి అందరూ జవాబు చెప్పాలి. ఎవరిని అడిగితే వాళ్ళే చెప్పాలి.
- మీకు ఏపూవంటే ఇష్టం? ఎందుకు? ఒక్కొక్కరు చెప్పాలి.
- చందమామ వెన్నెలను ఇస్తాడు కదా! చందమామ గురించి ఒక్కొరు ఒక్కొక్క వాక్యం చెప్పాలి.
- పిల్లలు ఎలాంటి వాళ్ళని గేయంలో చెప్పారు?

***(ప్రతి ప్రశ్న గురించి పూర్తి తరగతిలో అందరు పిల్లలతో మాట్లాడించాలి. ఒక్కొక్క వాక్యం చెప్పించాలి)***

**2) జట్టుపని :**

పిల్లలూ! మీరంతా ముగ్గురు చొప్పున జట్టుగా కూర్చోండి. ఇప్పటి వరకు మనం మాట్లాడిన ప్రశ్నలకు జవాబులను మీరంతా చర్చించుకొని చార్టుపై లేదా నోటుబుక్కులో రాయండి.

***(జట్టు పనిలో పిల్లలంతా పాల్గొనడాన్ని చర్చించుకోడాన్ని గమనించాలి. అవసరమైతే సలహాలు, సూచనలు ఇవ్వాలి)***

**3) జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! జట్లలో రాసిన సమాధానాలను తరగతిలో ప్రదర్శించండి.

**4) సరిదిద్దడం :** ***(పిల్లలు జట్లలో రాసిన సమాధానాలను పూర్తి తరగతిలో చర్చద్వారా సరిదిద్దాలి. ఇందుకోసం ఏదైనా ఒక జట్టువారు రాసిన జవాబులను నల్లబల్లపై రాయాలి)***

పిల్లలూ! మీలో ఎవరైనా మీ జట్టురాసిన జవాబులను నల్లబల్లపై రాయండి.

- పిల్లలూ! మీరు రాసిన జవాబును నల్లబల్లపై రాశారు కదా!
- మరి రాసిన భావం సరిగా ఉందా?
- వాక్యాలు సరిగా రాశారా?
- పదాలు సరిగా రాసారా? ఇంకేమైనా మంచిపదాలు ఉపయోగించవచ్చా?
- అక్షరదోషాలు ఏమున్నాయి?

***(పైన తెల్పిన ప్రశ్నలు అడుగుతూ చర్చద్వారా నల్లబల్లపై రాసిన సమాధానాలను సరిదిద్దాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ప్రశ్నలకు జవాబులు రాయడం గురించి చర్చించుకొన్నాం కదా! పిల్లల గురించి పాఠంలో ఏమని చెప్పారు? సొంతమాటల్లో చెప్పండి.

## IV. ఇంటిపని :

పిల్లలూ! మీకు ఇచ్చిన ప్రాజెక్టుపనిని పూర్తిచేయండి.

| 3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఏడవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

**అ) ఆలోచించి రాయండి :**

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**1) మీకు ఇష్టమైన పువ్వు ఏది? దాని గురించి సొంతమాటల్లో రాయండి.**

**2) చందమామ వెన్నెలను ఇస్తాడు కదా! చందమామను గురించి రాయండి.**

**3) పిల్లలు ఎలాంటివాళ్ళని గేయంలో చెప్పారు?**

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

| ఎనిమిదవ రోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! మీరు ఈరోజు చాలా ఉల్లాసంగా ఉన్నారే! ఎందుకు? ఈరోజు మీరేమిమి తీసుకొచ్చారు?

**2. పునశ్చరణ :** పిల్లలూ! మీకు ప్రాజెక్టుపని ఇచ్చారు కదా! పూలబొమ్మలు సేకరించుకొని చార్టుపై రాసుకొని వచ్చారు కదా! ఎవరెవరు ఏమేమి తీసుకొచ్చారు?

**ప్రాజెక్టుపని ప్రదర్శన :** పిల్లలూ! మీరు రాసి తెచ్చిన చార్టును ప్రదర్శించండి.

- ఎన్ని పూలపేర్లు రాశారు?
- వీటిని ఏఏ ఇతర భాషల్లో ఏమంటారు?

## II. సామర్థ్యాల సాధన - అభ్యాసం :

- ప్రాజెక్టుపనిలో ఎవరెవరు బాగా రాసారు?
- వీటిలో ఏమైనా దోషాలు ఉన్నాయా?

***(ప్రాజెక్టు పనిలోని దోషాలను చర్చద్వారా సవరించాలి)***

**పదజాలం అభ్యాసాలు :** పిల్లలూ! పేజీ నెం. 5లోని వర్ణమాల చార్టును చూడండి. అక్షరాలను చదవండి.

- వీటిలోని అక్షరాలలో ఏమేమి పాఠంలో ఉన్నాయి?

**జట్టు పని :** పిల్లలూ! వర్ణమాల చార్టులోని అక్షరాలతో పదాలు రాయండి. ఇందుకోసం ముగ్గురు ముగ్గురు జట్టుగా కూర్చొని రాయాలి.

**జట్టు ప్రదర్శన :** పిల్లలు మీరు జట్లలో ఏమేం పదాలు రాసారో చదవండి.

***(అన్ని జట్ల పిల్లలతో చదివించాలి)***

**మైండ్ మ్యాపింగ్ :** పిల్లలూ! ఇపుడు పిల్లలకు సంబంధించిన పదాలకు ఒక్కొక్కరు ఒకటి చెప్పాలి.

***(పిల్లలు చెప్పిన పదాలకు నల్లబల్లపై రాయాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! ఈరోజు మీరు ప్రాజెక్టుపని ద్వారా ఏమేమి తెల్సుకొన్నారో చెప్పండి.

## IV. ఇంటిపని :

మీకు తెల్సిన 6 అక్షరాల పదాలు తెల్సుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | ఎనిమిదవ రోజు / రెండవ 45 ని॥లు

## I. పదజాలం :

1) కింది వర్ణమాలను చదవండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | | | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | |
| చ | ఛ | జ | ఝ | ఞ | | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | |
| త | థ | ద | ధ | న | ప | ఫ | బ | భ | మ |
| య | ర | ల | వ | శ | ష | స | హ | | |
| ళ | క్ష | ఱ | | | | | | | |

2) వర్ణమాలలోని అక్షరాలతో పదాలను పట్టికలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

2) 'పిల్లలకు' సంబంధించిన పదాలు రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

ఉదా:- ఆటలు ................ ................ ................

................ ................ ................ ................

................ ................ ................ ................

(మిగిలిన వాక్యాలను నోటుబుక్కులో రాయండి)

## II. ప్రాజెక్టుపని :ప్రాజెక్టుపని ద్వారా మీరు తెల్సుకొన్న పూలపేర్లు రాయండి.

................ ................ ................ ................

................ ................ ................ ................

................ ................ ................ ................

## III. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

**తొమ్మిదవ రోజు**
**మొదటి 45 ని॥లు**

## I. ఉపోద్ఘాతం

1. **పలకరింపు :** పిల్లలూ! శుభోదయం. రకరకాల పూల గురించి తెల్సుకున్నారు కదా! బాగుంది. ఈరోజు ఏం నేర్చుకొందాం చెప్పండి.
2. **పునశ్చరణ :** ఈ పాఠంలో మీకు బాగా నచ్చింది ఏమిటి? పిల్లలూ! మీరు ప్రాజెక్టుపని గురించి చార్టు తయారుచేశారు కదా! వాటన్నంటిని కలిపి పుస్తకం తయారు చేద్దామా!

*(మీరు రాసిన పూలపేర్లు కాగితాలను సేకరించి వాటన్నింటిని పిన్‌చేసి ఒక పుస్తకంలాగా సంకలనం చేయాలి)*

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం :

- పిల్లలూ! ఇప్పటి వరకు ఏఏ అభ్యాసాల గురించి తెల్సుకొన్నాం? ఈరోజు సృజనాత్మకతలోని గేయం పొడిగించడం గురించి నేర్చుకొందామా!
- పేజీనెం. 7 లోని సృజనాత్మకతలోని "పిల్లలం మేం పిల్లలం" అనే గేయాన్ని చదవండి.

**మేధోమధనం :**
- గేయం పూర్తిగా ఉందా? దీన్ని పొడిగిద్దామా?
- పిల్లలూ! గేయంలో ఆటలంటే ఇష్టం అని ఉంది కదా! మీకు ఇంకా ఏమేమి ఇష్టమో చెప్పండి.

*(అందరు పిల్లలతో చెప్పించాలి. పిల్లల ఇష్టాలను నల్లబల్లపై రాయాలి)*

**జట్టు పని :** పిల్లలూ! మీరు ముగ్గురు ముగ్గురు జట్లుగా కూర్చోవాలి. గేయాన్ని పొడిగించి రాయండి.

**జట్టు ప్రదర్శన :** మీరు జట్లలో పొడిగించి రాసిన గేయాన్ని చదవండి.

**సరిదిద్దడం :**
- పిల్లలూ! మీరు రాసిన వాటిలో ఏదైనా ఒక జట్టువారు రాసింది నల్లబల్లపై రాయండి.

*(ఒక జట్టువారు రాసిందాన్ని నల్లబల్లపై రాయాలి)*

- ఈ గేయం బాగా రాశారా?
- వాక్యాలు సరిగా ఉన్నాయా?
- పదాలు ఇంకా ఏమి మార్చవచ్చు?
- అక్షరదోషాలు ఏమున్నాయి?

*(పైన తెల్పిన ప్రశ్నలడుగుతూ చర్చద్వారా అవగాహన కల్పించాలి)*

**పుస్తకసంకలనం :** పిల్లలూ! మీరు రాసిన గేయాన్ని తప్పులు లేకుండా చక్కగా రాయండి. వాటిని కలిపి ఒక పుస్తకంలాగా తయారు చేసి ప్రదర్శించండి.

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

పిల్లలూ! గేయాన్ని పొడిగించగలిగారా?? మీకెక్కడైనా ఇబ్బంది కల్గిందా! ఇలా మీరు గేయాన్ని పొడిగించగలరా?

## IV. ఇంటిపని :

పిల్లలూ! మీరు మరికొన్ని బాల గేయాల్ని తెల్సుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

| 3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | తొమ్మిదవ రోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

## I. పదజాలం :

1) పిల్లలూ! మీకిష్టమైన వాటిని రాయండి.

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................

## II. సృజనాత్మకత :

పై పరాల ఆధారంగా గేయాన్ని పొడిగించి రాయండి.

పిల్లలం మేం పిల్లలం

పిల్లలం చిరు జల్లులం

ఆటలంటే మాకిష్టం

......................

......................

......................

......................

......................

......................

## III. ప్రాజెక్టుపని : పిల్లలూ! మీకు తెల్సిన పూలపేర్లు రాసి వాటిని ఆంగ్లంలో మీ మాతృభాషలో ఏమంటారో రాయండి.

గులాబి, తామర, బంతి, కలువ, చామంతి, మల్లి

| పూవు పేరు | ఆంగ్లంలో | మీ మాతృభాషలో |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## IV. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)

# 1. తొలకరి చిరుజల్లులు

**3వ తరగతి**

**పదవ రోజు**
**మొదటి 45 ని॥లు**

## I. ఉపోద్ఘాతం

1. **పలకరింపు :** పిల్లలూ! నిన్న మీరు గేయాన్ని పొడిగించి రాశారు కదా! చాలా బాగా రాసారు! అభినందనలు.
2. **పునశ్చరణ :** మీరు రాసిన గేయాలను మీరు ఒక్కొక్కరు అభినయం చేస్తూ పాడండి.

***(మీరు రాసిన పూలపేర్లు కాగితాలను సేకరించి వాటన్నింటిని పిన్‌చేసి ఒక పుస్తకంలాగా సంకలనం చేయాలి)***

## II. సామర్థ్యాల సాధన – అభ్యాసం :

- పిల్లలూ! ఈరోజు మనం "భాషను గురించి తెల్సుకొందాం"! అభ్యాసం ఎలా చేయించాలో చూద్దాం!
- ఈ వాక్యం చదవండి. "అమల మంచి బాలిక"

***(వాక్యాన్ని నల్లబల్లపై రాయాలి)***

- మరి "అమల" అంటే ఏమిటి?
- పిల్లలూ! అ, వు, క – – ఇవన్నీ ధ్వనులు. ధ్వనులతో పదాలు ఏర్పడతాయి. పదాలతో వాక్యాలు ఏర్పడతాయి. ధ్వనులకు ఏర్పరుచుకొన్న గుర్తులచే అక్షరాలు అంటారు. అక్షరాలన్ని కలిపి వర్ణమాల అంటారు.

***(వర్ణమాల చార్టు చూపాలి అక్షరాలను గుర్తింపచేయాలి)***

- పిల్లలూ! వర్ణమాల చూసారు కదా! వీటిని ఏమంటారో తెలుసా?

***(అచ్చులు, హల్లులు పరిచయం చేయాలి)***

## III. పిల్లల అవగాహన, పరిశీలన :

**1. నేనివి చేయగలనా? :** పిల్లలూ! '8' వపేజీలో కింద డబ్బాలో 4 వాక్యాలు ఉన్నాయి వాటిని చదవండి.

- మీరు "కిలకిలమను పిల్లలం...." గేయాన్ని అభినయంతో పాడగలరా? పాడగల్గితే 'ఔను' వద్ద '✓' ఉంచండి. లేకుంటే 'కాదు' వద్ద '✓' ఉంచాలి.

***(అట్లే మిగతా వాక్యాలను కూడా పిల్లలతో చదివించాలి. వాళ్ళు చేయగలిగితే 'ఔను' లేకుంటే 'కాదు' వద్ద '✓' ఉంచమనాలి. పాఠ్యపుస్తకంలోనే పిల్లలు సొంతంగా గుర్తించాలి)***

- పిల్లలూ! "కిలకిలమనే పిల్లలం' గేయాన్ని ఎంతమంది పాడగలరు? చేతులెత్తండి.

***("నేనివి చేయగలనా?" లోని ఒక్కొక్క ప్రశ్నను పైవిధంగా మొదట 'ఔను / కాదు' గుర్తింపజేయాలి. తర్వాత చేతులెత్తాలి. లెక్కించాలి. 80 శాతం కంటే ఎక్కువచేయలేని అంశంపై మళ్ళీ అభ్యాసం కల్పించాలి.)***

## IV. ఇంటిపని :

పిల్లలూ! మీరు ఏమేమి చేయలేకపోయారో వాటిగురించి అభ్యాసం చేసుకొని రండి.

# 1. తొలకరి చిరుజల్లులు

3వ తరగతి

పిల్లలకు అభ్యాసం

| పదవ రోజు |
| --- |
| రెండవ 45 ని॥లు |

**I. పిల్లలు కింది అభ్యాసాలు చేయండి :**

అ) భాషను గురించి తెలుసుకుందాం.

1) వర్ణమాలలోని అచ్చులను రాయండి.

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

2) హల్లులు రాయండి.

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........ ........

3) కింది వాక్యం చదవండి. దీంట్లో పదాలు గుర్తించండి. అక్షరాలు రాయండి.

వాక్యం : మేము పాటలు బాగా పాడుతాం

పదాలు: ........ ........ ........ ........ ........

అక్షరాలు: ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........

4) మీరు ఒక వాక్యం రాయండి. దాంట్లోని పదాలు, అక్షరాలు రాయండి.

వాక్యం : ..............................................................................................

పదాలు: ........ ........ ........ ........ ........

అక్షరాలు: ........ ........ ........ ........ ........

........ ........ ........ ........ ........

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి (పిల్లలు రాసినవి సరిచేయాలి)**

# 2 బాల భీముడు

3వ తరగతి

| మొదటిరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. మీరంతా ఎలా ఉన్నారు? మొదటి పాఠంలో గేయం నేర్చుకొన్నారు కదా! గేయం నచ్చిందా? మీకు ఇంకా ఏమేమి నచ్చుతాయి?

**2. ఉన్ముఖీకరణ :**

పిల్లలూ! ఈరోజు మనం 9వ పేజీలోని చిత్రం గురించి మాట్లాడుకుందాం! ఆ పేజీలోని చిత్రం చూడండి.

చిత్రం గురించి మాట్లాడించడం:

- పిల్లలూ! చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?
- చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు? పెద్దలు ఏం చేస్తున్నారు?
- చిత్రంలో ఎవరు మాట్లాడుతున్నారు? ఏం మాట్లాడుతుండవచ్చు?
- చిత్రంలోని పోటీలో ఎవరు గెలవవచ్చు? ఎందుకు చెప్పండి.
- మీరే ఆ పోటీలో పాల్గొంటే ఆ సమయంలో ఏం మాట్లాడతారు.

*(చిత్రం గురించి పిల్లలతో మాట్లాడించాలి.)*

**3. శీర్షికాప్రకటన :**

- పిల్లలూ! చిత్రంలోని బాలుడు గెలుస్తాడని చెప్పారుకదా! ఎందుకు?
- ఆ బాలుడు బలంగా ఉన్నాడు కదా! మరి చాలా బలం కల్గినవారి గురించి తెలుసా? మీకు?
- ఈరోజు మనం “బాలభీముడు” అనే పాఠాన్ని ప్రారంభించుకొందాం!

*(పాఠం పేరు నల్లబల్లపై రాయాలి.)*

**4. ఉద్దేశం :**

చాలా బలంకల్గిన వారిని బలశాలురు అంటారు. ఇలా బలం కల్గిన వారిలో భీముడు, హనుమంతుడు మొదలగువారు గొప్పవారు. వారు చిన్నతనంలో తమ బలంతో ఎన్నో గొప్ప గొప్ప పనులు చేసారు. భీముడు తన బాల్యంలో ఏమేంచేసాడో ఈ పాఠంలో తెలుసుకొందాం.

**5. లక్ష్యాలు :**

పిల్లలూ! మీరు పాఠం పూర్తయ్యేసరికి,

- బాలభీముడి గురించి సొంతమాటల్లో చెప్పగలరు.

- బాలభీముడు కథను ధారాళంగా చదువగలరు.
- భీముడి గురించి సొంతమాటల్లో రాయగలరు.
- చిత్రం ఆధారంగా సంభాషణలు రాయగలరు.

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

**1. బాలభీముడు కథను చెప్పడం :**

పిల్లలూ! భీముడు బలశాలి అని చెప్పానుకదా! బాల భీముడి గురించి కథ చెపుతాను జాగ్రత్తగా వినండి.

**2. పిల్లలతో కథను చెప్పించడం :**

- పిల్లలూ! బాలభీముడి గురించి కథ విన్నారు కదా! ఈ కథను మీరు ఎవరు చెబుతారు?
- ఒక్కొక్కరు ఒక వాక్యం చెప్పడం ద్వారా కథను చెప్పుకొందాం!
- నేను మొదలుపెడతాను "పాండురాజుకు ఐదుగురు కుమారులు".
- తర్వాత ఎవరు చెపుతారు చెప్పండి.

***(ఇలా ఒక్కొక్కరితో ఒక వాక్యం చెప్పించి కథను పూర్తిచేయాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! భీముడి గొప్పదనం గురించి ఏం తెలుసుకొన్నారు?
- భీముడు అంత బలంగా ఎందుకు ఉన్నాడు?
- పాండవులు, కౌరవులలో ఎవరు మంచివారు? ఎందుకు?

## IV. ఇంటిపని

పిల్లలూ! బాల్యంలో భీముడు ఏమేం చేసాడో తెలుసుకొన్నారుకదా! మరి శ్రీకృష్ణుడు కూడా బాల్యంలో ఎన్నో గొప్ప పనులు చేసాడు తెలుసా? శ్రీ కృష్ణుడి గురించి తెలుసుకొని రండి.

---

| 3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | మొదటిరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

---

**అ) పదజాలం**

1. పుస్తకంలోని '9'వ పేజీలోని చిత్రం చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయో పదాలు రాయండి.
2. పైన రాసిన పదాలతో వాక్యాలు రాయండి.

**ఆ) సృజనాత్మకత :**

'9'వ పేజీలోని చిత్రరాధారంగా ఒక పేరా రాయండి.

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2 బాల భీముడు

**3వ తరగతి**

| రెండవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! మీరు కులాసానా? నిన్న బాల భీముడు గురించి తెల్సుకొన్నారు కదా! కథ బాగుందా? కథ వింటే మీకెలా అన్పించింది?

**2. పునశ్చరణ :**

- పిల్లలూ! భీముడి గురించి మీరేమి తెలుసుకొన్నారో చెప్పండి.
- నిన్న శ్రీకృష్ణుడి గురించి తెల్సుకొన్నారు కదా! ఏమేం తెల్సుకొన్నారో చెప్పండి.

***(నలుగురు, ఐదుగురు పిల్లలతో మాట్లాడించాలి.)***

## II. పాఠ్యాంశం బోధన – చర్చ – అవగాహన

పిల్లలూ! నిన్న బాలభీముడి కథ విన్నారు కదా! పాఠం చదువుతారా?

**1. పిల్లల బాహ్యపఠనం :**

పిల్లలతో పాఠాన్ని చదివించాలి.

***(నలుగురు, ఐదుగురు పిల్లలతో చదివించాలి. చదివేటప్పుడు ఉచ్చారణ దోషాలను గమనించాలి.)***

**2. ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! ఇంతకు ముందు మీరు చదివారు కదా! ఇప్పుడు నేను చదువుతాను. జాగ్రత్తగా పుస్తకంలో చూడండి.

3. పిల్లల మౌన పఠనం :

పిల్లలూ! ఇప్పుడు మీరు పాఠాన్ని మౌనంగా చదవండి.

**4. అర్థ సంగ్రహణం :**

పిల్లలూ! పాఠం చదివారు కదా! పాఠంలో మీకు తెలియని పదాలు ఏమేమి ఉన్నాయి? వాటి కింద గీతగీయండి.

- గీతగీసిన పదాలు పుస్తకం చివర 124, 125, 126 పేజీల్లోని పదాలు – అర్థాలు పట్టికలో ఉన్నాయా వెతకండి.
- ఏ ఏ పదాలకు అర్థాలు తెల్సుకొన్నారు? ఇంకా తెలియని పదాలు ఏమున్నాయి?

  ***(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి. ఉదా : ఘనుడు, ద్వేషం, రోషం, హితము.)***
- పిల్లలూ! ఈ పదాలకు అర్థాలు తెల్సుకొందామా! నేను వాక్యం చెబుతాను. వినండి.

  మనదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఘనులలో ఒకరు సుభాష్‌చంద్రబోస్.

- వాక్యంలో ఘనులు అంటే ఏమని అర్థం?

  ఘనులు - గొప్పవారు.

  *(ఇలా పదాన్ని వాక్య ప్రయోగం ద్వారా తెలిపి అర్థాలు తెల్సుకొనేలా చేయాలి. ఆ పదాలు - అర్థాలు నల్లబల్లపై రాయాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! మీరందరూ పాఠంలోని ఏ ఏ కొత్త పదాలను తెల్సుకొన్నారు?
- ఆ పదాలకు అర్థాలు ఏమిటి?
- ఆ పదాలతో వాక్యాలు చెప్పండి.

  ఉదా: ఘనులు, హితవు, రోషం

## IV. ఇంటిపని

పిల్లలూ! పాఠాన్ని ఇంటి వద్ద చదవండి. ఆపకుండా ధారాళంగా చదవగలరేమో ప్రయత్నించండి.

---

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **రెండవరోజు** / **రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం :** 1. కింది పదాలకు అర్థాలు రాయండి.

హితవు = ____________________

ఘనుడు = ____________________

దురాలోచన = ____________________

రక్షించడం = ____________________

2. కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

తడబడడం : ________________________________________

కంగారుపడడం : ________________________________________

మురిసిపోవడం : ________________________________________

రాలిపడడం : ________________________________________

3. కింది పదాలు చూడండి. అక్షరాలు తారుమారైనవి. సరిచేసి పదాలు రాయండి.

దుధదునుర్యో : ________________________________________

ధృష్టుదురాత : ________________________________________

తీకుంవిదే : ________________________________________

బక్షలరీప : ________________________________________

**ఆ) సృజనాత్మకత :** బాలభీముడి చిత్రం గీయండి. రంగులు వేయండి.

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2 బాల భీముడు

**3వ తరగతి**

| మూడవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! బాగున్నారా! ఈ రోజు మీరెలా ఉన్నారు? ఏం చేద్దామనుకుంటున్నారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! ఈరోజు ఒక చిన్న పోటి పెట్టుకొందాం! పాఠాన్ని ఆగకుండా, గొణగకుండా గణగణమని ఎవరు చదువుతారు? చదవండి.

*(పిల్లల్లో ఎవరు ముందుకువస్తే వారితో చదివించాలి. ఒక్క క్షణం కూడా ఆగకుండా చదువుతున్నాడా అని చూడాలి. పోటి నిర్వహించాలి.)*

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

**1. బాలభీముడు కథను చెప్పడం :**

- పిల్లలూ! 10, 11వ పేజీలను చూడండి. ఆ పేజీల్లోని పాఠం బొమ్మలు చూడండి.
- చిత్రంలో ఏమేమి కన్పిస్తున్నాయి?
- ఎవరెవరు ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?
- వారు ఏమేం చేస్తున్నారు?
- చిత్రంలో బాలభీముడు చెట్టు ఊపుతూ ఏం మాట్లాడుతుండవచ్చు?
- చెట్టుపై నుండి కింద పడుతున్న కౌరవబాలలు ఏమంటుండవచ్చు?
- మీలో ఒకరు భీమునిలాగా, ఇద్దరు ముగ్గురు పిల్లలు కౌరవ బాలలలాగా అభినయించాలి! వాళ్ళలాగా మాట్లాడాలి. రండి. చేసి చూపండి.

*(పిల్లలతో సంభాషణలు అభ్యాసం చేయించాలి.)*

**2. పిల్లల బాహ్య పఠనం :**

పిల్లలూ! ఈరోజు పాఠంలోని మొదటి పేరాను తప్పులు లేకుండా చదవాలి.

*(ఇద్దరు, ముగ్గురు పిల్లలతో చదివించాలి.)*

**3. ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం :**

పిల్లలూ! పాఠం నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

*(హావ భావంతో చదవాలి.)*

4. **పాఠ్యాంశ వివరణ - చర్చ :**

పిల్లలూ! కుంతీ దేవి ఎవరు? ఆమె ఎవరిని ఎత్తుకొంది? అప్పుడు ఏం జరిగింది?

- 'తడబడింది' అంటే ఏమిటి?
- కంగారు పడడమంటే ఏమిటి? ఎప్పుడెప్పుడు కంగారుపడతారో!
- మురిపెంతో ముద్దాడడమంటే ఏమిటి?

*(ఇలా పేరాలోని కీలక పదాలు, వాక్యాలపై చర్చ నిర్వహిస్తూ అవగాహన కల్పించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! పాఠంలోని మొదటి పేరాలో ఏముంది?
- కుంతీదేవి ఎందుకు కంగారుపడింది?
- ఆత్రుత పడడం అంటే ఏమిటి?
- ఈ పేరాలో ముఖ్యపదాలు ఏమున్నాయి?

## IV. ఇంటిపని

- పిల్లలూ! కుంతీదేవి గురించి పాఠంలో తెల్సుకొన్నారు కదా! ఈమె గురించి మీ పెద్దలను అడిగి తెల్సుకొనిరండి.
- కుంతీదేవి బాల భీముడిని మురిపెంతో ముద్దాడిందికదా! మరి మీ అమ్మా నాన్నలు మిమ్మల్ని ఎప్పుడెప్పుడు మురిపెంతో ముద్దాడారో తెల్సుకొనిరండి.

---

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **మొదటిరోజు — రెండవ 45 ని॥లు**

---

**అ) పదజాలం**

1. 10, 11 పేజీలలోని చిత్రాలు చూడండి. వీటి ఆధారంగా పదాలు రాయండి.
2. కింది పట్టికలోని పదాలు చదవండి. ఏవైనా రెండు పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| కుంతీదేవి | భీముడు | ధర్మరాజు | దుర్యోధనుడు |
| పాండవులు | కౌరవులు | ధృతరాష్ట్రుడు | బలశాలి |
| రక్షించడం | శిక్షించడం | ఆనందం | మురిసిపోవడం |

**ఆ) సృజనాత్మకత :**

1. బాలభీముడు చెట్టును ఊపడం, కౌరవులు కిందపడడం చిత్రం ఆధారంగా సంభాషణలు రాయండి.

బాలభీముడు : ________________

కౌరవబాలలు : ________________

బాలభీముడు : ________________

కౌరవబాలలు : ________________

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2 బాల భీముడు

3వ తరగతి

| నాల్గవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

### 1. పలకరింపు :

పిల్లలూ! రాం! రాం! నమస్కారం. నిన్న పాఠం విన్నారు కదా! ఎలా అన్పించింది? పాఠంలోని పేరాలో మీకు ఏఏ పదాలు బాగానచ్చాయి? ఎందుకు? చెప్పండి.

### 2. పునశ్చరణ :

- పిల్లలూ! నిన్న మీరు కుంతీదేవి గురించి తెల్సుకొన్నారా? ఏమి తెల్సుకొన్నారో చెప్పండి.

  *(ఇద్దరు, ముగ్గురు పిల్లలు చెప్పండి)*

- పిల్లలూ! మిమ్మల్ని మీ అమ్మానాన్నలు మురిపెంతో ముద్దాడడం గురించి తెల్సుకొన్నారా? మీ అమ్మా నాన్నలు చెబుతుంటే మీకెలా అన్పించింది? చెప్పండి.

  *(నలుగురైదుగురు పిల్లలతో మాట్లాడించాలి.)*

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

### 1. పిల్లలతో బాహ్య పఠనం :

పిల్లలూ! నిన్న ఒకటవ పేరా గురించి మాట్లాడుకొన్నాం కదా! ఈరోజు 2, 3, 4, 5 పేరాల గురించి తెల్సుకొందాం! మీలో నేను ఎవరిని అడిగితే వాళ్ళు చదవాలి.

*(4, 5 గురు పిల్లలతో చదివించాలి. ఉచ్చారణ దోషాలను గమనించి వివరించాలి.)*

### 2. ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం :

పిల్లలూ! మీరు చదివారు కదా! నేను చదువుతాను. జాగ్రత్తగా పుస్తకంలో చూడండి.

### 3. పాఠ్యాంశ వివరణ – చర్చ :

- పిల్లలూ! "సామాన్యుడు కాదమ్మ ఈ బాలుడు" అని ఎవరి గురించి అన్నారు? ఎందుకన్నారు?
- సామాన్యులు కానివారని ఎవరిని అంటారు? ఎందుకంటారు?
- పాండవులు ఎవరు? కౌరవులు ఎవరు?
- భీముడు ఏమేం చేసేవాడు?
- కోపం, రోషం, ద్వేషం అంటే ఏమిటి? ఇవన్నీ ఒకటేనా?

  *(ఇలా పిల్లలతో మాట్లాడిస్తూ పాఠాన్ని వివరించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పాఠం విన్నారు కదా! ఎవరికి కోపం వచ్చింది? ఎవరు రోషంతో వెళ్ళారు? ఎవరు ద్వేషం పెంచుకొన్నారు?

## IV. ఇంటిపని

- కోపం, రోషం, ద్వేషం.... వంటి గుణాలు ఉంటే ఏమైతుంది? దుర్యోధనుడి గురించి విన్నారుకదా! ఆయన అసలు పేరేమిటి? మరి ఎందుకు దుర్యోధనుడని పేరొచ్చింది. తెల్సుకోండి.

# 2 బాల భీముడు

3వ తరగతి

పిల్లలకు అభ్యాసం

| నాల్గవరోజు |
| --- |
| రెండవ 45 ని॥లు |

## I. పిల్లలూ! కింది అభ్యాసాలను మీరు రాయండి.

**అ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం :**

1. పాఠం చదివి కింది ఖాళీలు పూరించండి.

అ) కింద వాడిన బాలుడిని చూసి కొండల్నే పిండిచేసే ______________ అవుతాడని పొగిడిరి.

ఆ) బాలుడు వద్ద బండ మాత్రం ______________.

ఇ) కుంతీదేవి బాలుణ్ణి ఎంతో మురిపెంతో ______________.

ఈ) కౌరవులలో పెద్దవాడు ______________.

ఉ) భీముడు ఆటల్లో ______________ ఓడించేవాడు.

2. కింది పేరా చదవండి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

పాండురాజు కుమారులు పాండవులు. వీరిలో పెద్దవాడు ధర్మరాజు. రెండవవాడు భీముడు. భీముడు కంటె చిన్నవాడు అర్జునుడు, నకులుడు, సహదేవుడు. పాండురాజు అన్నయ్య ధృతరాష్ట్రుడు. ఈయనకు నూరుగురు కుమారులు. వీరిని కౌరవులు అంటారు.

పాండవులు ఎవరు?

______________________________________________

పాండవుల పేర్లు ఏమిటి?

______________________________________________

పాండవులకు ధృతరాష్ట్రుడు ఏమౌతాడు?

______________________________________________

కౌరవులు ఎవరి కుమారులు?

______________________________________________

**ఆ) ఆలోచించి రాయడం :**

1. బలమున్నవారు ఏం చేయాలి.

______________________________________________

______________________________________________

2. కోపంవల్ల కలిగే నష్టాలు ఏవి?

______________________________________________

______________________________________________

## II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి.

*(పిల్లలు రాసిన వాటిని సరిదిద్దాలి.)*

# 2 బాల భీముడు

3వ తరగతి

ఐదవరోజు
మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! ఈ రోజు మీరంతా ఆనందంగా ఉన్నారా? ఎందుకు ఆనందంగా ఉంది? ఈ రోజు ఏం చేద్దాం? మిగతా పాఠం పూర్తిచేద్దామా!

**2. పునశ్చరణ :**

- పిల్లలూ! నిన్న దుర్యోధనుడికి ఆపేరు ఎందుకు వచ్చిందో తెల్సుకొని రమ్మన్నాను కదా! తెల్సుకొన్నారా? చెప్పండి.
- వెరీగుడ్ పిల్లలూ! చెడ్డ పనులు చేసాడు కాబట్టి సుయోధనుడి పేరు దుర్యోధనుడిగా మారిందికదా!
- మరి కోపం, రోషం, ద్వేషం వంటి గుణాలు కల్గిన వారిని ఏమంటారు?

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

**1. పిల్లలతో బాహ్య పఠనం :**

పిల్లలూ! పాఠాన్ని చదవాలి. చివరి రెండు పేరాలు చదవండి.

***(పిల్లల ఉచ్చారణ దోషాలు సవరించాలి.)***

**2. ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం :**

పిల్లలూ! నేను చదువుతాను. జాగ్రత్తగా వినండి.

విన్నారుకదా! మీరు చదివినదానికి, నేను చదవడానికి తేడా ఏమిటి? చెప్పండి.

**3. పాఠ్యాంశ వివరణ – చర్చ :**

- పిల్లలూ! మొదటి పేరా చూడండి. దీంట్లోని ముఖ్యమైన పదాలు ఏవో చెప్పండి.
- 'దురాలోచన' అంటే ఏమిటి? ఎవరికి కల్గింది?
- 'అపాయం' అంటే ఏమిటి? ఎవరు అపాయం తలపెట్టారు? ఎవరికి? దీనివల్ల ఏం జరిగింది?
- 'బలపరీక్ష' అంటే ఏమిటి?
- శిక్షించడం, రక్షించడం తేడాలు ఏమిటి?

***(ఇలా కీలక పదాలు, వాక్యాలను చర్చ ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! పాఠం పూర్తయింది కదా! ఈ పాఠం ద్వారా మీరేమి తెల్సుకొన్నారు? మనం ఏఏ మంచి గుణాలు కల్గిఉండాలి? ఏ గుణాలు కల్గిఉండరాదు?
- మేలు, రక్షించడం పదాలకు అర్థాలు ఏమిటి? వీటితో వాక్యాలు చెప్పండి.

## IV. ఇంటిపని

ప్రాజెక్టుపని :

- భీముడు పెద్దయ్యాక ఏయే మంచి పనులు చేసాడో తెల్సుకోండి.
- మీరు ఏయే మంచి పనులు చేస్తే మీ అమ్మ మెచ్చుకొంటుంది?

---

**3వ తరగతి** | **పిల్లలకు అభ్యాసం** | **ఐదవరోజు** – **రెండవ 45 ని॥లు**

---

**అ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం :**

1. పదాలు చదవండి. ఖాళీలో పదాలు పూరించండి.

అ) భీముని తండ్రి ________________.

ఆ) దుర్యోధనునికి ________________ అంటే ద్వేషం.

ఇ) చెట్టును ________________ ఊపాడు.

ఈ) కౌరవులలో పెద్దవాడు ________________.

ఉ) పాండురాజు ________________ రాజ్యానికి రాజు.

**ఆ) పదజాలం :**

కింది వాక్యాలలో గీతగీసిన పదానికి సమాన పదం రాయండి.

1. కుంతీదేవి <u>కుమారుడు</u> బాలభీముడు. (            )
2. భీముని <u>సోదరుడు</u> ధర్మరాజు. (            )
3. ఇతరులకు మనం <u>హితవు</u> చేయాలి. (            )
4. ఆపదలో ఉన్నవారిని <u>రక్షించాలి</u>. (            )

**ఇ) ఆలోచించి రాయండి :**

1. నీవు ఎప్పుడెప్పుడు ఏయే సందర్భాలలో తడబడతావు?
2. నీవు ఏ పనులు చేస్తే మీ అమ్మా నాన్నలు మురిసిపోతారు?

***(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)***

# 2 బాల భీముడు

3వ తరగతి

| ఆరవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం. బాలభీముడి పాఠం పూర్తయింది కదా! కథ ద్వారా, ఇంకా ఎవరెవరి గురించి తెల్సుకోవాల్సి ఉంది? ఇలాంటి కథలు బాగుంటాయా?

**2. పునశ్చరణ :**

- మీరు ఏయే మంచి పనులుచేస్తే మీ అమ్మ మెచ్చుకొంటుంది? చెప్పండి.

***(నలుగురైదుగురు పిల్లలతో మాట్లాడించాలి.)***

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

పిల్లలూ! పాఠం పూర్తయింది కదా! పేజీ నెంబరు 12 చూడండి. "ఇవి చేయండి"లోని అభ్యాసాలు నేర్చుకొందామా? మొదటి అభ్యాసం ఏముంది?

**1. వినడం, ఆలోచించి చెప్పడం :**

- పిల్లలూ! 'వినండి - ఆలోచించి చెప్పండి' ప్రశ్నలు చదవండి.

**మేథోమథనం :**

- ఇప్పుడు మొదటి ప్రశ్న గురించి మాట్లాడుకుందాం!
- కథలో ఎవరిని గురించి చెప్పారు? ఏమని చెప్పారు? ఒక్కొక్కరు ఒక వాక్యం చెప్పండి.

***(ఇలా ఒక్కొక్క ప్రశ్న గురించి అందరు పిల్లలతో మాట్లాడిస్తూ పూర్తి తరగతిలో 'వినడం, మాట్లాడడం' అభ్యాసంలోని ప్రశ్నలపై అవగాహన కల్పించాలి.)***

**2. ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని చెప్పడం :**

పిల్లలూ! 12వ పేజీలోని 'ఆ' అభ్యాసంలోని పదాలు చదవండి. వీటిని పాఠంలో గుర్తించండి. సున్నా చుట్టండి.

- "బండను పగలగొట్టిన ఈ బాలుడు సామాన్యుడు కాదమ్మా" అని ఎవరు ఎవరితో అన్నారు? ఆ వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయి? చూపండి.
- పిల్లలూ! పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు చెప్పండి.
- భీముడి ఎవరి కుమారుడు?
- పాండురాజు అన్న ఎవరు? అతను ఏ రాజ్యానికి రాజు?

***(ఇలా అన్ని ప్రశ్నలను అడగాలి పిల్లలతో పూర్తి తరగతిలో చెప్పించాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! "అయ్యో! నా చిట్టి తండ్రికి ఏమైంది?" అని ఎవరన్నారు? ఎందుకు?
- పాఠంలోని చిత్రాలకు చెందిన వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయి? గుర్తించండి.

## IV. ఇంటిపని

- మీరే భీముడైతే ఏమేం చేస్తారో ఆలోచించుకొనిరండి. రేపు మీరు భీముడిలాగా అభినయం చేసి చూపాలి.

# 2 బాల భీముడు

3వ తరగతి

## పిల్లలకు అభ్యాసం

| ఆరవరోజు |
|---|
| రెండవ 45 ని॥లు |

**I. పిల్లలూ! కింది అభ్యాసాలను మీరు రాయండి.**

**అ) పదజాలం :**

1. ఆధారాలు చదవండి. గళ్ళలో సరైన అక్షరాన్ని నింపండి.

అ) మగవారు ధరించే వస్త్రం.


ఆ) చదరంగం ఆటలోని గది.

ఇ) పాండును పిలవండి.

ఈ) మఱ్ఱిచెట్టు కొమ్మల నుండి వేలాడేవి.

ఉ) చుట్టాలు.

ఊ) కుళ్ళిపోయిన, పాడైన పదార్థాలలో ఉండేవి.



**ఆ) ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం :**

1. పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) భీముడు ఎవరి కుమారుడు?

______________________________

ఆ) పాండురాజు అన్న ఎవరు? ఆయన ఏ రాజ్యానికి రాజు?

______________________________

______________________________

ఇ) కౌరవులు ఎంతమంది? వారు ఎవరి కుమారులు?

______________________________

______________________________

ఈ) పాండవులు ఎవరు? వారి పేర్లు రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

**II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి.**

*(పిల్లలు రాసిన వాటిని సరిదిద్దాలి.)*

# 2 బాల భీముడు

**3వ తరగతి**

| ఏడవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! బాగున్నారా! ఇవి చేయండి అభ్యాసాలు బాగా అర్థమైతున్నాయా? వీటి గురించి మాట్లాడినప్పుడు అందరూ పాల్గొంటున్నారా?

**2. పునశ్చరణ :**

♦ ఈ రోజు మీరు భీముడిలాగా అభినయం చేయాలి. ఎవరు ముందు చేస్తారు? చేసి చూపండి.

***(ఇద్దరు, ముగ్గురు పిల్లలతో అభినయం చేయించాలి.)***

## II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన

పిల్లలూ! ఈ రోజు పేజి నెంబరు 12లోని "ఆలోచించి రాయండి"లోని ప్రశ్నల గురించి మాట్లాడుకుందాం!

♦ పిల్లలూ! ప్రశ్నలు చదవండి.

**మేధోమధనం :**

♦ బాలభీముడి గురించి ఒక్కొక్కరు ఒక వాక్యం చెప్పండి.

♦ కౌరవులు భీముడిని నదిలో ఎందుకు పడవేయాలనుకొన్నారు?

♦ భీముడంత బలం నీకే ఉంటే ఏయే మంచి పనులు చేస్తావు?

***(పై ప్రశ్నలకు ఒక్కొక్కరితో ఒక వాక్యం చెప్పించాలి.)***

**జట్టుపని :**

పిల్లలూ! ప్రశ్నలకు జవాబులు మాట్లాడుకున్నాంకదా! బాగా చెప్పారు. వెరీగుడ్. ఇప్పుడు మీరు జట్లలో కూర్చొని ఒక్కొక్క ప్రశ్నకు జవాబురాయాలి. తప్పులేకుండా బాగా రాయాలి.

**జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు జట్లలో రాసిన జవాబులు చదివి విన్పించండి.

***(అన్ని జట్లలో రాసిన జవాబులు చదివి విన్పించాలి.)***

**సరిదిద్దడం :**

పిల్లలూ! మీరు రాసిన సమాధానాలను నల్లబల్లపై రాయండి. ఇప్పుడు వీటి గురించి చూద్దాం!

- పై ప్రశ్నలకు జవాబులు సరిగా రాసారా?
- వాక్యాలు సరిగా ఉన్నాయా?
- పదాలు సరిగా రాసారా? ఇంకేపదాలు వాడాలి?
- అక్షర దోషాలు ఏమున్నాయి?

*(పై విధంగా ఒక్కొక్క ప్రశ్న గురించి చర్చించడం ద్వారా అవగాహన కల్గించాలి.)*

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! అన్ని ప్రశ్నలకు మీరు సొంతంగా జవాబులు రాయగలరా?
- మీరు ఏమేమి రాయలేదు చెప్పండి.

## IV. ఇంటిపని

- పాఠం చదవండి. మీరే కొన్ని ప్రశ్నలు అడగండి. ప్రశ్నలు ఆలోచించుకొని రావాలి.

---

3వ తరగతి | **పిల్లలకు అభ్యాసం** | ఏడవరోజు / రెండవ 45 ని॥లు

---

**అ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం :**

1. కింది పదాలు చదవండి. వీటిలో ఏఏ పాఠంలో ఉన్నాయి? వాటి కింద గీతగీయండి.

| | | | |
|---|---|---|---|
| భూతం, | బంతి, | కుంతీదేవి, | బలపరీక్ష, |
| మురిసిపోయింది, | కోపం, | రోషం, | ద్వేషం, |
| దుశ్శాసనుడు, | కర్ణుడు, | ధృతరాష్ట్రుడు, | అర్జునుడు, |
| హస్తినాపురం, | కురుక్షేత్రం, | చంఢీగర్, | ఢిల్లీ. |

2. "పెద్దవాడైతే కొండల్నే పిండిచేసే ఘనుడౌతాడు" అని ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

**ఆ) ఆలోచించి రాయండి :**

1. బాలభీముడి గురించి సొంతమాటల్లో రాయండి.
2. భీముడంత బలం నీకే ఉంటే నీవు ఏం చేస్తావు?
3. కౌరవులు భీముడిని నదిలో ఎందుకు పడవేయాలనుకొన్నారు?

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2 బాల భీముడు

**3వ తరగతి**

| ఎనిమిదవరోజు |
| --- |
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! గుడ్‌మార్నింగ్! మిమ్మల్ని చూస్తుంటే చాలా ముచ్చటగా ఉంది. మీరంతా చాలా బాగా నేర్చుకొంటున్నారు మీరు ఇలాగే ఇంకా బాగా నేర్చుకోవాలి.

**2. పునశ్చరణ :**

- పిల్లలూ! మీరు ప్రాజెక్టుపని పూర్తిచేసారా! భీముడు పెద్దయ్యాక ఏమేమి మంచి పనులు చేసాడో తెల్సుకొని వచ్చారా? మీరేం రాసారో చదవండి. చెప్పండి.

  ***(నలుగురు ఐదుగురు పిల్లలు రాసిన వాటిని చెప్పించాలి.)***

- పిల్లలూ! మీలో ప్రాజెక్టుపని ఎవరు బాగారాసారు?
- అది ఎందుకు బాగా అనిపించింది?

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

పిల్లలూ! ఈ రోజు పదజాలం అభ్యాసాల గురించి చర్చిద్దాం! పేజి నంబర్ '13' చూడండి. పదజాలంలోని '6' అభ్యాసం చూడండి.

- చిత్రాలు చూడండి. పదాలు రాయండి.

  వెరీగుడ్ బాగారాసారు! మొదటి వరుస పదాలకు రెండో వరుస పదాలకు తేడా ఏమిటి?

- మీరు మరికొన్ని ఏకవచన పదాలు చెప్పండి. వాటికి బహువచనాలు చెప్పండి.

  ***(పిల్లల్ని ఇద్దరిద్దరిని జట్టుగాచేసి ఒకరు ఏకవచన పదం చెబితే ఇంకొకరు బహువచనం పదం చెప్పాలి. ఇలా చెప్పించండి.)***

- 'ఆ' అభ్యాసం చూడండి. గళ్ళలో వంటకాల పేర్లు ఉన్నాయి. అవేమిటో చెప్పండి.

  ***(పిల్లలు చెప్పే పదాలను నల్లబల్లపై రాయాలి.)***

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! కంచం, మంచం, గునపం, బలపం పదాలకు బహువచనాలు చెప్పండి. ఎం మార్పు జరిగిందో చెప్పండి.
- బడి, గుడి, మడి, గుండు, చెండు పదాలకు బహువచనాలు చెప్పండి. ఏం మార్పు జరిగిందో చెప్పండి.

## IV. ఇంటిపని

- పిల్లలూ! మీకు వచ్చిన కథల పుస్తకం / వార్తాపత్రిక చూడండి. వాటిలో ఏకవచన, బహువచన పదాలు గుర్తించండి. తెల్సుకొనిరండి.

# 2 బాల భీముడు

3వ తరగతి

**పిల్లలకు అభ్యాసం**

| ఎనిమిదవరోజు |
| --- |
| రెండవ 45 ని॥లు |

## I. పిల్లలూ! కింది అభ్యాసాలను మీరు రాయండి.

**పదజాలం :**

1. కింది చిత్రాలు చూడండి. వాటి పక్కన పదాలు రాయండి.

 ________  ________

 ________  ________

 ________  ________

 ________  ________

 ________  ________

2. కింది గళ్ళలో వంటకాల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని వెతకండి. రాయండి.

| | | | | | |
| --- | --- | --- | --- | --- | --- |
| పు | ల | డ్డు | హ | బా | క |
| లి | జి | ప | ల్వా | బ్బ | జ్జి |
| హో | లే | కో | వా | ట్లు | కా |
| ర | బి | డి | వ | డ | యు |
| బూ | రె | లు | పా | యు | సం |
| చ | క్కె | ర | పొం | గ | లి |

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

## II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి.

*(పిల్లలు రాసిన వాటిని సరిదిద్దాలి.)*

# 2 బాల భీముడు

3వ తరగతి

తొమ్మిదవరోజు
మొదటి 45 ని॥లు

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! రాం! రాం! నమస్తే! ప్రతిరోజు మనం శుభోదయం, గుడ్‌మార్నింగ్, రాం! రాం! అని పలకరించుకొంటున్నాం కదా! ఇంకా ఏమని పలకరించవచ్చో చెప్పండి.

**2. పునశ్చరణ :**

పాఠం చదివి ప్రశ్నలు అడగాలి. ఇప్పుడు ఒక ఆట ఆడుదాం!

తరగతులలోని వాటి రెండు గ్రూపులుగా ఉంటారు.

ఒక గ్రూపు వాటి పేరా సంఖ్య చెబితే, ఇంకొక గ్రూపువారు ఆ పేరా ఆధారంగా ప్రశ్న అడగాలి.

*(ఇలా 4, 5, నిమిషాలు ప్రశ్నలు అడగడం ఆట ఆడించడం.)*

## II. పాఠ్యాంశ బోధన – చర్చ – అవగాహన

- పిల్లలూ! ఈ రోజు మనం ఏ అభ్యాసం గురించి తెల్సుకొందాం! సృజానాత్మకత గురించి మాట్లాడుకొందామా?
- పిల్లలూ! 14వ పేజీలోని చిత్రం చూడండి.
  - చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
  - వాళ్ళు ఏం చేస్తున్నారు?
  - పిల్లలు ఏం మాట్లాడుతుండవచ్చు?
  - బాలభీముడు ఏం చెప్పి ఉంటాడు?

ఇప్పుడు భీముడు, పిల్లల మధ్య సంభాషణలను నవ్వు వచ్చేలా ఆలోచించి రాయాలి. ఏ జట్టు వాళ్ళు బాగా రాస్తారో చూద్దాం!

**జట్టుపని :**

మీరు ముగ్గురు, ముగ్గురు జట్టుగా కూర్చోవాలి. 14వ పేజీలోని చిత్రం ఆధారంగా నవ్వు వచ్చేలా భీముడు, పిల్లల మధ్య సంభాషణలు రాయండి.

**జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! వెరీగుడ్ మీరంతా రాసారు కదా! ఏ జట్టు వాళ్ళు ముందుగా చదువుతారు! రండి, చదవండి.

*(అన్ని జట్లతో చదివించాలి.)*

**సరిదిద్దడం :**

పిల్లలూ! ఏ జట్టు వారైనా వచ్చి మీరు రాసిందాన్ని నల్లబల్లపై రాయండి.

- ఇది నవ్వువచ్చేలా ఉందా? ఇంకా ఎలా మార్చవచ్చు?
- వాక్యాలు సరిగా రాసారా?
- పదాలు ఇంకా ఏమి వాడవచ్చు?
- అక్షర దోషాలు ఏమి ఉన్నాయి?

**పుస్తక సంకలనం :**

పిల్లలూ! మీరు రాసిన సంభాషణలను పుస్తకంలాగా పిన్‌చేసి చూపండి.

## III. పిల్లల అవగాహన పరిశీలన

- పిల్లలూ! సంభాషణలు ఎలా రాయాలో తెల్సుకొన్నారు కదా!
- మీరు ఇలాగే చిత్రాలుచూసి సంభాషణలు రాయగలరా?

## IV. ఇంటిపని

- మీరు రాసిన సంభాషణలను రేపు అభినయంచేసి చూపాలి. ఇందుకు సిద్ధమైరావాలి.

---

| 3వ తరగతి | పిల్లలకు అభ్యాసం | తొమ్మిదవరోజు<br>రెండవ 45 ని॥లు |
|---|---|---|

అ) **పదజాలం :** 14వ పేజీలోని పై చిత్రం చూడండి. ఏమేమి కన్పిస్తున్నాయి?

ఆ) **స్వీయరచన : ఆలోచించి రాయండి –**

1. చిత్రంలోని బాలుడు ఏం మాట్లాడుతున్నాడు?
2. చిత్రంలోని బాలభీముడు బాలుడితో ఏం మాట్లాడుతుండవచ్చు?

ఇ) **సృజనాత్మకత :**

14వ పేజీలోని చిత్రం ఆధారంగా బాలభీముడు, పిల్లల మధ్య సంభాషణలు నవ్వు వచ్చేలా రాయండి.

బాలభీముడు : ____________________

బాలుడు : ____________________

బాలిక : ____________________

బాలభీముడు : ____________________

బాలిక : ____________________

బాలభీముడు : ____________________

*(పిల్లలు రాసిన తరవాత వాటిని సరిచేయండి.)*

# 2 బాల భీముడు

**3వ తరగతి**

| పదవరోజు |
|---|
| మొదటి 45 ని॥లు |

## I. ఉపోద్ఘాతం

**1. పలకరింపు :**

పిల్లలూ! శుభోదయం! శుభోదయం అంటే ఏమిటో తెలుసా? దీన్ని ఏ ఏ భాషల్లో ఏమంటారు? మీ భాషలో ఏమంటారు?

**2. పునశ్చరణ :**

పిల్లలూ! నిన్న భీముడు, పిల్లల మధ్య సంభాషణలను రాసారు కదా! ఇప్పుడు మీరు వచ్చి అభినయం చేసి చూపండి.

***(ముగ్గురు, నల్గురుతో అభినయం చేయించాలి.)***

## II. పాఠ్యాంశం బోధన - చర్చ - అవగాహన

- పిల్లలూ! 1వ పాఠంలో ధ్వనులు, పదాలు, వాక్యాల గురించి తెల్సుకొన్నారు కదా! పేజి నంబరు 14, 15 పేజీల్లోని పదాలు చదవండి.
- ఈ పదాలలో గీతగీసిన అక్షరాలను స్పష్టంగా పలకండి. పలకడం తేడా ఏమిటో చెప్పండి.
- క, గ, చ, ట, త, ప, జ, ద, ..... ఇలా తేలికగా పలికే వాటిని అల్పప్రాణాక్షరాలు అంటారు.
- అట్లే ఖ, ఘ, ఛ, ఘ, ఫ, ధ, .... వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. వీటిని మహా ప్రాణాక్షరాలు అంటారు.

**జట్టుపని :**

పిల్లలూ! ఇప్పుడు మీరు జట్లలో కూర్చోవాలి. 1, 2 పాఠాలు చదవండి. అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలున్న పదాలను గుర్తించి రాయండి.

**జట్టుపని ప్రదర్శన :**

పిల్లలూ! మీరు రాసిన పదాలను చదవండి.

## III. పిల్లల అవగాహన పరిశీలన

పిల్లలూ! మీ పేర్లలో అల్పప్రాణాక్షరాలు ఉన్నాయా? అవేమిటో చెప్పండి.

ఎవరెవరి పేర్లలో మహాప్రాణాక్షరాలు ఉన్నాయి?

- "నేనివి చేయగలనా?"
- పిల్లలూ! నేనివి చేయగలనా? లోని వాక్యాలు చదవండి. చేయగల్గితే ఔను లేకుంటే కాదు వద్ద ✓ ఉంచండి. ***(అందరు పిల్లలు పుస్తకంలో ఔను/కాదు వద్ద ✓ ఉంచేలా చూడాలి.)***
- పిల్లలూ! బాలభీముడు గురించి ఎంత మంది సొంతమాటల్లో చెప్పగలరు? చేతులెత్తండి. ***(ఇలా నేనివి చేయగలను లోని ఒక్కొక్క వ్యక్తి చదువుతూ 'ఔను' అని గుర్తించి వారిని చేతులెత్తమనాలి. 80% మంది పిల్లలు చేయలేని అంశాలను గుర్తించి అవగాహన కల్పించాలి.)***

## IV. ఇంటిపని

- పిల్లలూ! నేనివి చేయగలనా?లో మీరు ఏవేవి చేయలేకపోయారో వాటిని అభ్యాసం చేయండి.

# 2 బాల భీముడు

**3వ తరగతి**

**పిల్లలకు అభ్యాసం**

| పదవరోజు |
|---|
| రెండవ 45 ని॥లు |

## I. పిల్లలూ! కింది అభ్యాసాలను మీరు రాయండి.

**అ) భాషను గురించి తెల్సుకొందాం!**

1. కింది పదాలు చదవండి. మహాప్రాణాక్షరాలు గుర్తించండి. వాటికి సున్నా చుట్టండి.

భజన, ఖమ్మం, రథం, ఫలం,

ఘీంకారం, ధనం, దుర్యోధనుడు,

కంఠం, ఢంకా, అతిథి

2. 1, 2 పాఠాలు చదవండి. పాఠంలోని మహాప్రాణాక్షరపదాలు గుర్తించి రాయండి.

| 1వ పాఠంలోని పదాలు | 2వ పాఠంలోని పదాలు |
|---|---|
| | |

**ఆ) సృజనాత్మకత :**

నేనే బాలభీముడినైతే ____________________

____________________

____________________

____________________

____________________

## II. పిల్లలూ! మీరు రాసిన వాటిని చూపండి.

*(పిల్లలు రాసిన వాటిని సరిదిద్దాలి.)*

# 6 పాఠ్య బోధనకు ఉపాధ్యాయుల తయారీ, వనరులు

ఉపాధ్యాయులు పాఠ్యబోధనకు ఉపక్రమించే ముందు తగిన సంసిద్ధత అవసరం. ఇక్కడ సంసిద్ధత అనగానే సాధారణంగా ప్రతి ఒక్కరు ఆలోచించేది బోధనాభ్యసన సామగ్రి సేకరించడం అనే అంశం మీదనే. కానీ గమనించవలసిన ముఖ్యమైన అంశం ఏమిటంటే సంసిద్ధత అనగానే కేవలం భౌతిక వసతుల సమీకరణ మాత్రమే కాదు దానితోపాటు మానసికంగా పాఠ్య పథక అమలు వ్యూహాలను సిద్ధం చేసుకోవడం.

ఉపాధ్యాయునికి ఉన్న మొదటి వనరు పాఠ్యపుస్తకం. పాఠ్యపుస్తకం విషయంలో ముందుగా ఉపాధ్యాయుడు తర్వాత రోజు బోధించవలసిన పాఠ్యాంశం గురించి ఒకరోజు ముందుగానే సిద్ధం కావాలి.

ఉపాధ్యాయ సంసిద్ధతను మనం పరిశీలిస్తే ముందుగా

- ఉపాధ్యాయుడు పుస్తకం మొత్తాన్ని చదవాలి.
- ఏ పాఠానికి ఎన్ని పీరియడ్‌లు అవసరమవుతాయో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.
- ఏ పీరియడ్‌లో ఏమేం చేయాలో నిర్ణయించుకోవాలి.
- రేపు చెప్పాల్సిన పాఠం యొక్క విషయాన్ని ముందటి రోజే చదవాలి. అందులోని విషయంపై పదజాలంపై పట్టుసాధించాలి.
- పిల్లలకు ఆరోజు అభ్యాసాలు ఏమి ఇవ్వాలో నిర్ణయించుకోవాలి.
- పాఠం చెప్తున్న క్రమంలో పిల్లలకు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించడానికి అవసరమయ్యే సామగ్రిని సిద్ధం చేసుకోవాలి.
- పిల్లలకు అర్థంకాని కఠిన పదాలను ముందుగానే ఊహించి వాటి అర్థాలను తెలుసుకొని ఉండాలి. వాటిని ఏ సందర్భోచిత వాక్యాల్లో ఉపయోగిస్తే పిల్లలకు భావం అర్థం అవుతుందో అటువంటి వాక్యాలను సిద్ధం చేసుకొని ఉండాలి.

- పాఠ్యాంశ విషయాన్ని ఎలా వివరించాలి? ఎక్కడెక్కడ ప్రశ్నలు అడగాలి? ఏ ప్రశ్నలు, ఎలాంటి ప్రశ్నలు అడగాలి? పాఠ్యాంశ విషయాన్ని బోధపడేలా వారికి ఎలా వివరించాలి? అనే అంశాలపై ముందుగానే తరగతి గదిలోకి ప్రవేశించక మునుపే ప్రణాళిక రూపొందించుకున్నాకే తరగతిలో అడుగుపెట్టాలి.
- ఇక అభ్యాసాల విషయానికి వస్తే అభ్యాసాల నిర్వహణకు ముందురోజే అభ్యాసాలలో ఏమేమి ప్రశ్నలు ఉన్నాయి? ప్రశ్నలను అడగడానికి ఎంత సమయం పడుతుంది? అనే అంశాలు దృష్టిలో ఉంచుకోవాలి.
- అభ్యాసాలను నిర్వహించడంలో ఏ ఏ అభ్యాసాలను వ్యక్తిగతంగా చేయించాలి? వేటిని జట్లలో నిర్వహించాలి? వేటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి? అన్నది ముందుగానే నిర్ణయించుకోవాలి.
- ప్రాజెక్టు పనులు, సృజనాత్మకత వంటి అభ్యాసాలు నిర్వహించడానికి ఎలాంటి అదనపు సామాగ్రి అవసరమో ముందే నిర్ణయించుకొని నిర్వహించే సమయానికి సిద్ధంగా ఉంచుకోవాలి.
- భాషాంశాలు వంటి అభ్యాసాలు నిర్వహించే ముందు అదనపు ఉదాహరణలను సిద్ధం చేసుకోవాలి.

  ఉదాహరణకు 'వర్షాలు' పాఠంలో పదజాలంలో (అ) అభ్యాసం చేయించడానికి వర్ణమాల ఛార్టు అవసరం దాన్ని ముందే సిద్ధం చేసుకోవాలి. అలాగే అదే పాఠంలోని భాషను గురించి తెలుసుకుందాం అనే అంశంలో (ఆ) అభ్యాసంలో చే, జే, ఱ అక్షరాల పదాల కోసం నిఘంటువు అందుబాటులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

ఉపాధ్యాయుడు ప్రధానంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే పాఠ్యాంశాన్ని ముందుగా చదవకుండా, కావలసిన సామగ్రి అందుబాటులో ఉంచుకోకుండా, ముందస్తు ప్రణాళిక లేకుండా తరగతి గదిలో అడుగుపెడితే విలువైన సమయం వృథా అవడంతోపాటు సాధించాల్సిన లక్ష్యాలు కూడా సాధించబడవు.

నూతన పాఠ్యపుస్తకాల బోధనకు కావలసిన వనరులు.......

- నిఘంటువు – తెలుగు నిఘంటువు, ఇంగ్లీషు, తెలుగు నిఘంటువు, ఆంధ్రనామ సంగ్రహణము, అమరకోశము, పూర్వగాథలహరి, విద్యార్థికల్పతరువు.
- వర్షాలకు సంబంధించిన పాటల పుస్తకం.
- హాస్యకథలు (పరమానందయ్య శిష్యుల కథలు / తెనాలిరామలింగని కథలు / నసీరుద్దీన్ కథలు మొదలగునవి).
- సమయస్ఫూర్తి కథలు (అక్బర్, బీర్బల్ కథలు / మర్యాదరామన్న కథలు మొదలగునవి).
- ప్లాస్టిక్ అనర్థాల గురించి వివరించే పేపర్ కథనాలు / వ్యాసాలు
- పాత వార్తా పత్రికలు, చార్టులు.
- సరోజిని నాయుడు జీవిత చరిత్ర పుస్తకం.
- జాతీయ భావం పెంపొందించే గేయాలు, పాటలు, కథలు.
- వివిధ పండుగల గురించి ఆయా సందర్భాల్లో వచ్చే వార్తా కథనాలు.
- శతకాలు (వేమన, సుమతి, కుమార, తెలుగుబాల, తెలుగుబిడ్డ, నార్ల మొదలగునవి).

- జంతువుల కథలు.
- ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన నినాదాలు, కథనాలు, గేయాలు, పాటలు, పద్యాలు మొ॥నవి.
- జాతీయాలు, సామెతల పుస్తకాలు, వీటితో కూడిన కథలు.
- పిల్లల పాటలు, గేయాలు, జాతీయగీతాలు
- వికలాంగులై ఉండి గొప్పవారైన వారి కథలు. వార్తలు (వార్తాపత్రికలలోనివి సేకరించండి)
- చిల్డ్రన్స్ బుక్ ట్రస్ట్ పుస్తకాలు.
- వివిధ వృత్తుల, సంచార జాతుల వారి వివరాలతో ఉన్న పుస్తకాలు, చిత్రాలు.
- వివిధ చిత్రకారుల వివరాలు, వారి చిత్రాలు.
- తపాలా వ్యవస్థ సమాచారం, పిన్‌కోడ్‌లు.
- దేశభక్తి కథలు, గేయాలు.
- స్వాతంత్ర్యోద్యమకారుల చిత్రాలు, వివరాలు, జీవితచరిత్రలు.
- వివిధ రకాల గ్రీటింగ్ కార్డులు.
- ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని దర్శనీయ స్థలాల వివరాలు, చిత్రాలు.
- చెట్లు, మొక్కల గురించిన కవితలు / గేయాలు / పాటలు / పద్యాలు / చిత్రాలు.
- సంగీత వాయిద్యాల చిత్రాలు, వివరాలు.
- రైతు జీవిత చిత్రం, ఎదురయ్యే ఇబ్బందులు తెలిపే వార్తాకథనాలు / చిత్రాలు.
- పింగళి వెంకయ్య జీవిత చరిత్ర.
- వివిధ దేశాల జాతీయ పతాకాలు – చిత్రాలు.
- స్వాతంత్ర్యోద్యమ గాథలు.
- ప్రకృతి సంబంధ చిత్రాలు (సూర్యోదయం, సూర్యాస్తమయం, తోటలు, సెలయేళ్ళు, పక్షులు, వాగులు మొదలగునవి).
- ఎగ్జిబిషన్‌ల వివరాలు, చిత్రాలు.
- సంక్రాంతి వంటి పర్వదినాలకు చెందిన గాథలు.
- కాలుష్యం, మంచినీటి ఎద్దడి, అంశాలపై వార్తాకథనాలు, చిత్రాలు.
- వార్తాపత్రికలలోని కథలు, కవితలు, చిత్రాలు, గేయాలు, ఛలోక్తులు (జోకులు).
- వివిధ రకాల పోస్టర్లు.

ఈ వనరుల సేకరణ కోసం ఉపాధ్యాయులు అంతర్జాలం (internet), గ్రంథాలయాలు, వార్తాపత్రికలు వంటి వాటిని ఉపయోగించుకోవాలి.

బోధనాభ్యసన సామగ్రి ఉపాధ్యాయులు, పిల్లలందరికీ ఉపయోగపడుతుంది. ఉపాధ్యాయుడు తాను ముందుగా పాఠ్యబోధనకు సిద్ధంకావడానికి రిఫరెన్సు పుస్తకాలు, పాఠ్యాంశ సంబంధిత పూర్వగాథలు, కొనసాగింపు కథలు, సంఘటన వివరాలు మొదలగునవి బోధనలో ఉపయోగిస్తే పాఠ్యాంశ బోధన మరింత ఫలప్రదంగా మారుతుంది. బోధన అంటే కేవలం పాఠంలోని విషయానికే పరిమితమై వివరించడం కాదు. పాఠ్యాంశంలోని కీలకపదాలు, వాక్యాలను విడమర్చి వివరించినపుడే పిల్లలకు భాషపట్ల అనురక్తి కలుగుతుంది. ఆ పదాలు, వాక్యాలను ఎవరు ఏ సందర్భంలో వాడారు? దాని వృత్తాంతమేమిటి? వ్యుత్పత్తి అర్థం ఏమిటి? పదాల వాడుక తీరుతెన్నులు ఎలా మారింది? వంటి విషయాలను అన్వయించి వివరించినపుడు పిల్లలకు భాషపట్ల అభిరుచి కల్గుతుంది. వీటిని విజయవంతంగా అమలుపరచడంలో ఉపాధ్యాయుని తయారీ, సంసిద్ధత అతి ముఖ్యమైనదని చెప్పకతప్పదు.

### బాలలను ప్రేమించండి

*ఉపాధ్యాయులకు ఉండవలసిన లక్షణాల్లో పిల్లల పట్ల ప్రేమ, వారి పట్ల సానుభూతి, వారి తల్లిదండ్రులతో స్నేహ సంబంధాలు, బాలల మంచి కొరకు సహకరించే కోరిక, కర్తవ్యం పట్ల అత్యంత శ్రద్ధ మొదలగునవి ఉండాలి. తమ తరగతి పిల్లలను ప్రేమించని ఉపాధ్యాయుడు, వారి పట్ల సానుభూతి చూపని ఉపాధ్యాయుడు అసలు ఉపాధ్యాయుడే కాదు. అలాంటి వారు తమ వృత్తిలో ఏనాటికీ జయప్రదం కాలేరు. పిల్లల పట్ల ప్రేమను, సానుభూతిని ప్రదర్శించినప్పుడు వారి హృదయకవాటాలు తెరచుకుంటాయి. వారి హృదయాల్లో ఉపాధ్యాయుడు శాశ్వతంగా ఉండిపోతాడు. నిజానికి ఈ ప్రపంచం మొత్తం ప్రేమకు మాత్రమే వశమై ఉంది. ఇక పిల్లల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. స్నేహపూర్వకమైన ఉపాధ్యాయుడు పిల్లలకు సమస్తం అందివ్వగలడు. అయితే ఉపాధ్యాయుడి ఈ ప్రేమ బాలలకు భద్రతను ఇవ్వాలి. ఇందుకొరకు ఉపాధ్యాయుడు పిల్లలను ముఖస్తుతి చేయాల్సిన అవసరం లేదు. ప్రేమ అనగా బాల్య దశలో ఆనందం. బాలల వికాసానికి సంబంధించిన ఆలోచన, వారి ఉన్నతిలో శ్రద్ధ, విశ్వాసాలు ఉంచడం. బాలల పట్ల ప్రేమ అంటే ఉపాధ్యాయుడి సఫలత అనే అర్థం.*

*– గిజుభాయి*

# 7 నిరంతర, సమగ్ర మూల్యాంకనం - నమూనా ప్రశ్నలు - ప్రశ్న పత్రాలు

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009 మన రాష్ట్రంలో 2010 ఏప్రిల్ మాసం నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరగాలి. ఆర్.టి.ఇ.2009 చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని దైనందిన జీవితంలో వినియోగించే సామర్థ్యాన్ని లేదా అన్వయించే సామర్థ్యాన్ని నిరంతరంగా, సమగ్రంగా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. పిల్లల యొక్క శారీరక, మానసిక శక్తులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది తద్వారా పిల్లలు సర్వతోముఖాభివృద్ధి జరగాలని చట్టం పేర్కొన్నది. ఈ నేపథ్యంలో నిరంతర, సమగ్ర మూల్యాంకనాన్ని అన్ని విషయాలు అనగా పాఠ్య, సహపాఠ్య విషయాల్లో పూర్తిస్థాయిలో అమలుపరచాల్సి ఉంటుంది.

**భావనల అవగాహన**

అ) **నిరంతర మూల్యాంకనం :** పిల్లల అభివృద్ధిని, ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనావేసి అవసరమైన చర్యలు చేపట్టడం ఎప్పుడూ కొనసాగాలి. పిల్లల ప్రగతిని కేవలం పరీక్షల ద్వారానే కాకుండా ఇతర సాధనాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనావేయాల్సి ఉంటుంది. తరగతిలో, తరగతి గది బయట, బోధనాభ్యసన ప్రక్రియల సమయంలో కూడా పిల్లల ప్రగతిని తెల్సుకోవడం మరింత పురోభివృద్ధి సాధించడం అనేది నిరంతరం జరగాలి.

ఆ) **సమగ్ర మూల్యాంకనం :** పిల్లల అభివృద్ధిని అంచనావేయడం కేవలం పాఠ్య విషయాలకే పరిమితం కారాదు. పాఠ్య విషయాలతోపాటు సహ పాఠ్య విషయాలు అనగా కళలు - సాంస్కృతిక విద్య, పని-కంప్యూటర్ విద్య, వ్యాయామ ఆరోగ్య విద్య, విలువల విద్య మొదలగువాటిని కూడా మూల్యాంకనం చేయాలి. ఇలా పిల్లల సర్వతోముఖాభివృద్ధితో సంబంధం ఉన్న పాఠ్య, సహపాఠ్య విషయాల మూల్యాంకనం చోటుచేసుకోవడాన్ని సమగ్ర మూల్యాంకనం అంటారు. పాఠ్య విషయాలలో ఆయా సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాలు / అభ్యసనాఫలితాలు / ఆశించేఫలితాలు / నైపుణ్యాలు మొదలగు వాటిని మూల్యాంకనం చేస్తాం. అట్లే సహపాఠ్య విషయాలలో కూడా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు / నైపుణ్యాలు / ఆశించిన ఫలితాలు / అభ్యసనా ఫలితాలను కూడా మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఐతే సహపాఠ్య విషయాలను ప్రత్యేకంగా బోధించి మూల్యాంకనం చేయాల్సి ఉన్నప్పటికీ ఇవి ఆయా సబ్జెక్టులలో కూడా అంతర్లీనంగా ఉంటాయి. కాబట్టి పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు, వైఖరులు, నైపుణ్యాలు, జ్ఞానాత్మక అంశాలను ఇలా అన్నింటినీ కలిపిచేసిన మూల్యాంకనాన్ని సమగ్ర మూల్యాంకనమని భావిస్తారు.

ఇ) **నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు – మూల్యాంకనం రకాలు :** నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని అమలుజరపడానికి ప్రధానంగా మూల్యాంకనాన్ని రెండు విధాలుగ నిర్వహిస్తారు. వాటిలో మొదటిది నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation), రెండవది సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation).

ఈ) **నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) :** పిల్లలు ఎలా నేర్చుకొంటున్నారు? ఏమి నేర్చుకొంటున్నారు? ఎక్కడ వెనుకబడుతున్నారు? దీన్ని ఎలా సరిదిద్దాలి? అనే అంశాలను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ, అవసరమైన చర్యలను చేపట్టి ప్రగతిని సాధించడానికి తోడ్పడేదే నిర్మాణాత్మక మూల్యాంకనం. ఇది నిరంతరం జరుగుతూ ఉంటుంది. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో, తదనంతరం, పిల్లలూ తోటి వారితో కల్సి పనిచేస్తున్నప్పుడు, కృత్యాలు / ప్రాజెక్టులు / అన్వేషణలు వంటి కార్యకలాపాలలో పాల్గొంటున్నప్పుడు నిర్మాణాత్మక మూల్యాంకనం చోటుచేసుకొంటుంది. ప్రధానంగా ఇది నేర్చుకోడానికి తోడ్పడేది. (Evaluation for learning) అనగా పరీక్షించడానికి లేదా అంచనావేయడానికి పరిమితంకాకుండా, తదుపరి అభివృద్ధికి లేదా ప్రగతికి తోడ్పడుతుంది.

**సాధనాలు :–** నిర్మాణాత్మక మూల్యాంకనం అనేది కేవలం పరీక్షలకే పరిమితం కాదు. ఇతర ప్రత్యామ్నాయ సాధనాలపై ఆధారపడుతుంది. నిర్మాణాత్మక మూల్యాంకనం స్వభావరీత్యా నిరంతరం జరుగుతుంటుంది కాబట్టి కింది సాధనాలను నిర్మాణాత్మక మూల్యాంకనంలో వినియోగిస్తారు.

సాధనాలు :–

i) **పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (Participation & reflections)**

ii) **పిల్లలు రాసిన అంశాలు (నోటుబుక్కులు, అసైన్‌మెంట్లు మొదలగునవి) (Children Written Works)**

iii) **లఘు పరీక్ష (Slip Test)**

iv) **ప్రాజెక్టు పనులు (Project Works)**

## నిర్మాణాత్మక మూల్యాకనం నిర్వహణ :

నిర్మాణాత్మక మూల్యాకనంలో భాగంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అంచనావేస్తున్నప్పటికీ, వారి ప్రగతిని మాత్రం ఒక విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు మాత్రమే నమోదుచేస్తాం. అది **జూలై, ఆగష్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో** నమోదుచేయాలి. ఇంతకు ముందు తెల్పిన సాధనాల ప్రకారం వివరాలు నమోదుచేయాలి. నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని 50 మార్కులకు నిర్వహిస్తారు. వాటి వివరాలు :

| క్ర.సం | అంశం | కేటాయించిన మార్కులు | ఆధారాలు |
|---|---|---|---|
| 1. | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు | 10 మార్కులు | ఉపాధ్యాయుడి పాఠ్యప్రణాళిక, తోటి పిల్లల ప్రతిస్పందనలు |
| 2. | పిల్లలు రాసిన అంశాలు | 10 మార్కులు | నోటుబుక్కులు, అసైనుమెంట్లు, పోర్టుఫోలియోలు, పాఠ్యపుస్తకాలు |
| 3. | లఘుపరీక్ష (స్లిప్‌టెస్టు) | 20 మార్కులు | పిల్లలు రాసిన జవాబు పత్రాలు / జవాబులు రాసిన నోటుబుక్కు |
| 4. | ప్రాజెక్టుపనులు | 10 మార్కులు | ప్రాజెక్టుపని నివేదికలు |
| 5. | మొత్తం | 50 మార్కులు | – |

- **పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు :** పిల్లలు వినడం, విన్నదాన్ని అర్థం చేసుకోవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం, తమ ఆలోచనలను వ్యక్తం చేయడం, ప్రశ్నించడం వంటివి చేయడానికి మాట్లాడాల్సి ఉంటుంది. పిల్లలు వివిధ రకాలైన కృత్యాలలో, బోధనాభ్యస ప్రక్రియల్లో పాల్గొనాల్సి ఉంటుంది. తమ తోటి వారితో, సామగ్రితో, ఉపాధ్యాయులతో ప్రతిచర్యలు జరపాల్సి ఉంటుంది. పిల్లలను ప్రశ్నిస్తున్నప్పుడు, పిల్లలే ప్రశ్నిస్తున్నప్పుడు, జట్టు పనుల్లో పాల్గొంటున్నప్పుడు, ప్రాజెక్టు పనుల్లో పాల్గొనేటప్పుడు పిల్లల భాగస్వామ్యాన్ని పరిశీలించడం ద్వారా వారి భాషాస్థాయిని అంచనావేయవచ్చు. ప్రధానంగా భాషలో విన్నదాని గురించి, తెల్సినదాని గురించి, చదివిన దాని గురించి ప్రశ్నించినప్పుడు వారి ప్రతిస్పందనల ద్వారా అవగాహన స్థాయిని అంచనావేయవచ్చు. ఇది నిరంతరం రోజువారీగా జరిగే ప్రక్రియలు. ఆయా సందర్భాలలో ప్రతిస్పందన ద్వారా పిల్లలు వినడం, మాట్లాడడం, ధారాళంగా చదవడం, అర్థంచేసుకోవడం వంటి సామర్థ్యాలను తెలుసుకోవచ్చు. ఇందుకోసం ఉపాధ్యాయులు తమ పరిశీలనలపై ఆధారపడాలి. పిల్లల యొక్క భాగస్వామ్యం తీరుతెన్నుల గురించి, ప్రతిస్పందనాశక్తి గురించి తమ పరిశీనలను ఉపాధ్యాయులు తమ డైరీలో నమోదుచేసుకోవడం ద్వారా వారి స్థాయిని మూల్యాంకనం చేయవచ్చు.

- **పిల్లలు రాసిన అంశాలు :** భాషాసామర్థ్యాలలో రాయడం ఒక ముఖ్యమైన సామర్థ్యం. ప్రాథమికంగా పిల్లలు తప్పుల్లేకుండా రాయడం, అందంగా రాయడంతో మొదలైన ఈ సామర్థ్యం క్రమేణా సొంతంగా రాయడం, క్రమపద్ధతిలో రాయడం, విశ్లేషణాత్మకంగా రాయడం, నివేదికలు రాయడం, అభిప్రాయాలు రాయడం, విమర్శనాత్మకంగా రాయడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాల స్థాయికి చేరుతుంది. 'రాయడం' లో సామర్థ్యం రాస్తూ ఉంటేనే వృద్ధి చెందుతుంది. ఇందుకోసం కేవలం పరీక్షలప్పుడు రాసే జవాబు పత్రాలపైననే ఆధారపడడం ద్వారా పిల్లల రాసే సామర్థ్యాన్ని పూర్తిగా అంచనావేయలేం. ఇది నిరంతరం జరగాలి. ఇందుకోసం పిల్లలు ప్రతి రోజూ ఏదో ఒకదాన్ని గురించి ఎంతో కొంత రాయాల్సి ఉంటుంది.

  పిల్లల నోటుబుక్కులు, ప్రాజెక్టుపని నివేదికలు, సేకరించిన అంశాలు, పిల్లలు రాసే కవితలు, కథలు, గేయాలు, అసైన్‌మెంట్లు వంటివన్నీ కూడా పిల్లల రాత పనులకు నిదర్శనాలు. వీటిని పిల్లలు రాసే విధానాన్ని నిరంతరం అంచనావేయాల్సి ఉంటుంది. పిల్లలు రాసిన అంశాలతో పోర్టుఫోలియోలు తయారుచేయడం, పుస్తకసంకలనాలు తయారుచేయడం ద్వారా తరగతిలో భద్రపరచవచ్చు. వీటి ఆధారంగా పిల్లలు రాసే సామర్థ్యాన్ని అంచనావేయవచ్చు. ఈ ప్రగతిని నమోదుచేయవచ్చు.

- **లఘు పరీక్ష (స్లిప్ టెస్టు) :** ఇది సాధారణంగా నిర్వహించే రాతపరీక్షకాదు. దీన్ని నిర్వహించడానికి నిర్దిష్ట సమయం కానీ, ముందస్తు ప్రణాళికగానీ, పిల్లలకు ముందే తెలపాల్సిన అవసరంకానీ ఉండదు. అప్పటికప్పుడు పిల్లల స్థాయిని అంచనావేయడానికి నిర్వహించేపని. చదివింది అర్థంచేసుకోవడం గురించి లేదా సొంతంగా సొంతమాటల్లో రాయడం గురించి లేదా పదజాల వినియోగం గురించి లేదా వ్యాకరణాంశాల గురించి లేదా సృజనాత్మకత గురించి లేదా ప్రశంస గురించి .... ఇలా ఏ సామర్థ్యం గురించైనా కావచ్చు, పిల్లల సామర్థ్యాన్ని అప్పటికప్పుడు పరీక్షించడానికి ఉద్దేశించినది లఘుపరీక్ష. ఒక పాఠం పూర్తయిన తర్వాతకూడా నిర్వహించుకోవచ్చు. ఐతే సి.సి.ఇ. పేరుతో చీటికి మాటికి పరీక్షించి పిల్లలను మరింత ఒత్తిడికి లేదా ఆందోళనకు గురిచేయరాదు. సాధారణంగా ఇచ్చే ఇంటిపని లాగానే పీరియడ్‌లో అప్పటికప్పుడు నిర్వహించుకోవచ్చు. ప్రశ్నలు నల్లబల్లపై రాయాలి. జవాబులను నోటుబుక్కులో రాయమనాలి.

- **ప్రాజెక్టుపనులు :** భాషానైపుణ్యాలు అనగా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం గురించి అందరికీ తెల్సు. ఐతే భాషా బోధన వీటి సాధనకే పరిమితం కాకుండా సృజనాత్మకత, కల్పనాశక్తి, ప్రశంసా పూర్వకమైన వైఖరి నిర్మాణం, మానవ సంబంధాల మెరుగుదల, మానసికోల్లాసం వంటి సాధనకు కూడా తోడ్పడాలి. తరగతి గదుల్లో భాషా నైపుణ్యాల సాధనకు అభ్యాసం కల్పించినా, సందర్భోచితంగా వీటిని వినియోగించే సమర్థత, కల్పనచేయడం, ఆలోచించడం,

నిర్ణయాలు గైకొనడం, వాటికి కట్టుబడడం, నివేదికలు రాయడం, వాటిని చక్కగా ఎదుటివారికి వివరించగల్గడం వంటి అనేక సామర్థ్యాలు సాధింపబడడానికి భాషలో కూడా ప్రాజెక్టుపనులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఎ.పి.ఎస్.సి.ఎఫ్. 2011 పేర్కొన్నట్లు అభ్యసనం పాఠ్యపుస్తక పరిధి దాటాలి. అదనపు పఠన సామగ్రిని పిల్లలు చదవాలి. పిల్లల్లో భాషాభిమానం, భాషాభిరుచి పెరగాలి. పఠనాశక్తి పెరిగి స్వతంత్ర్య పాఠకులుగా ఎదగాలి. ఇందుకోసం అనేక కృత్యాలు, సామర్థ్యాల సమాహారమైన ప్రాజెక్టుపనులను నిర్వహించాలి. నూతన భాషా వాచకాలలో ప్రతి పాఠంలో ఒక ప్రాజెక్టుపనిని ఇచ్చారు. వీటిని పిల్లలతో చేయించాలి. నివేదికలు రాయించాలి. ఈ నివేదికలను పోర్టుఫోలియోల రూపంలో భద్రపరచాలి. వీటి ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదుచేయాలి.

ఉ) **సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Evaluation) :** నిర్దిష్ట కాలపరిమితికి నిర్ధారించిన అంశాల ఆధారంగా ఆశించిన భాషా సామర్థ్యాలను ఎంతమంది పిల్లలు సాధించగల్గుతున్నారు? లేదా ఒక విద్యార్థి ఎంతమేరకు సామర్థ్యాలను పొందాడో తెల్సుకోడానికి దోహదపడేది సంగ్రహణాత్మక మూల్యాంకనం. సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సాధారణంగా రాతపరీక్షల ద్వారా, మౌఖిక పరీక్షల ద్వారా నిర్వహిస్తారు. ఒక విద్యా సంవత్సరంలో దీన్ని మూడుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. **మొదటిది సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో, రెండవది డిసెంబర్ లేదా జనవరి మాసంలో, మూడవది ఏప్రిల్ మాసంలో** నిర్వహించాలి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వేటిని మూల్యాంకనం చేయాలి?

భాషాబోధన యొక్క లక్ష్యం భాషా సామర్థ్యాలను సాధింపచేయడమే! అందుకే నూతన పాఠ్యపుస్తకాలను రూపొందించేటపుడు సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకొన్నారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేనాటికి ఏఏ సామర్థ్యంలో ఎంతవరకు వేటిని సాధించాలో పాఠ్యపుస్తకాలలో వివరాలు పొందుపరచారు. వీటికి అనుగుణంగా పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠం చివర **'ఇవి చేయండి'** పేరుతో అభ్యాసాలను పొందు పర్చారు. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో ఏ ఏ భాషా సామర్థ్యాలను మూల్యాంకనం చేయాలో తెల్సుకొందాం.

### 1. వినడం, ఆలోచించి మాట్లాడడం

పిల్లలు గేయాలు, పాటలు, కథలు, సంభాషణ అన్ని అర్థంచేసుకోవాలి. విన్న అంశాన్ని / సారాంశాన్ని క్రమ పద్ధతిలో సొంతమాటల్లో చెప్పగలగాలి. పిల్లలు తాము విన్న వాటి గురించి అభిప్రాయాలు చెప్పగలగడం, సమర్థిస్తూ లేదా విభేదిస్తూ మాట్లాడాలి. కారణాలు చెప్పగలగాలి. చిన్న చిన్న ప్రసంగాలు ఇవ్వగలగాలి.

### 2. ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని చెప్పడం, రాయడం.

వివిధ ప్రక్రియలు అనగా కథలు, గేయాలు, పాటలు, వార్తలు, సంభాషణలు వంటివి చదివి అర్థం చేసుకోవాలి. దీని ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం, విషయాలను క్రమపద్ధతిలో పట్టికలో రాయడం, చదివిన అంశం ఆధారంగా ప్రశ్నలురాయడం, తప్పొప్పులు గుర్తించడం, పాత్రలు, స్వభావాల పట్టికతయారు చేయడం వంటివి చేయగలగాలి.

### 3. ఆలోచించి రాయడం / స్వీయరచన : -

పిల్లలు తమకుతెల్సిన, విన్న చూసిన, చదివిన అంశాల గురించి సొంతంగా ఒకటి, రెండు పేరాలు రాయగల్గాలి. అభిప్రాయలను, ఆలోచనలను రాయగలగాలి. సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాయగలగాలి.

### 4. పదజాలం :-

పాఠంలోని పదాలకు అర్థాలు గ్రహించగల్గాలి. వాటితో వాక్యాలు రాయగల్గాలి. వీటిని సందర్భోచితంగా వినియోగించగల్గాలి.

**5. సృజనాత్మకత :-**

కథలు, కవితలు, గేయాలు పొడించగలగడం, సొంతంగా రాయగలగలడం, పోస్టరు, కరపత్రం, గ్రీటింగ్‌కార్డులు, నినాదాలు, సూక్తులు, సంభాషణలు రాయగలగాలి. కథలు, చిత్రాల ఆధారంగా సంభాషణలు రాసి అభినయించగలగాలి.

**6. ప్రశంస :-**

ఇతరులు అనగా బాలికలు, ఇతర మతాలు, వర్గాలు, వికలాంగులు మొదలగువారిలోని గొప్పతనాన్ని గుర్తించి ప్రశంసించగలగాలి. ఇతరుల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించగల్గాలి. పిల్లలో ఇతరులను అభినందించేవైఖరి పెంపొందాలి.

**7. భాషను గురించి తెల్సుకోవడం :-**

కాలాలు, క్రియలు, క్రియల్లో భేదాలు, భాషాభాగాలపై అవగాహన, వచననాలు మొదలగునవి గుర్తించగల్గాలి. అవగాహన చేసుకోవాలి. వాక్యనిర్మాణంలో విభక్తుల పాత్రను గుర్తించాలి.

### సంగ్రహణాత్మక మూల్యాంకనం, ప్రశ్నపత్రం రూపొందించడానికి సూచనలు

- సంగ్రహణాత్మక పరీక్షకోసం ఉపాధ్యాయుడే ప్రశ్నపత్రం తయారుచేసుకోవాలి.
- పూర్తయిన పాఠాల ఆధారంగా ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి. అక్టోబర్ వరకు పూర్తయిన పాఠాల ఆధారంగా మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం ప్రశ్నపత్రంలో ప్రశ్నలు ఉండాలి.
- రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం ప్రశ్నపత్రంలో మొదటి టర్మ్ అనగా అక్టోబర్ వరకు నేర్చుకొన్న వాటిలో 30% ప్రశ్నలు ఉండాలి.
- మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలో విద్యా సంవత్సరం పూర్తయ్యేనాటికి సాధించాల్సిన సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రం తయారుచేయాలి.
- బట్టీపట్టి రాయడానికి, జ్ఞాపకం ఉంచుకొని రాయడానికి బదులు సొంతంగా ఆలోచించి రాసేలా ప్రశ్నలు ఉండాలి.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని దైనందిన జీవితంలో అన్వయించి జవాబులు రాసేలా ప్రశ్నలు ఉండాలి.
- రెండు గంటల సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రం తయారు చేసుకోవాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం 50 మార్కులకు ఉంటుంది.
- సామర్థ్యాల వారీగా కేటాయించిన భారత్వం ప్రకారం రాతపరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.
- మౌఖిక పరీక్షకు కేటాయించిన మార్కులను మినహాయించి భారత్వపట్టిక ప్రకారం రాత పరీక్షకు ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లలస్థాయిని మౌఖిక పరీక్షద్వారా అంచనావేయాలి. భారత్వం ప్రకారం వీటికి కూడా మార్కులు ఉంటాయి. అట్లే చదవడంలో పిల్లలు ధారాళంగా చదవడం గురించి కూడా పిల్లలను మౌఖికంగా అంచనావేయాల్సి ఉంటుంది. దీనికి కూడా మార్కులు ఉంటాయి. లేదా నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation) లోని పిల్లలస్థాయిని పరిగణనలోకి తీసుకొని నమోదుచేయాలి.
- ఒక సామర్థ్యానికి సంబంధించిన ప్రశ్నలన్నిటినీ ప్రశ్నపత్రంలో ఒకే దగ్గర ఇవ్వాలి.
- ప్రాజెక్టు పనులను ప్రశ్నపత్రంలో ఇవ్వరాదు.

## సామర్థ్యాలవారీగా మౌఖిక, రాత పరీక్షల భారత్వం

| క్ర. సం. | సామర్థ్యాలు | 1,2 తరగతులు | | | | 3, 4, 5 తరగతులు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మౌఖికపరీక్ష | | రాతపరీక్ష | | మౌఖికపరీక్ష | | రాతపరీక్ష | |
| | | % | మార్కులు | % | మార్కులు | % | మార్కులు | % | మార్కులు |
| 1. | వినడం, మాట్లాడడం, ప్రశంస | 20% | 10 | – | – | 10% | 5 | – | – |
| 2. | ధారాళంగా చదవడం, అవగాహన చేసుకోవడం | 10% | 5 | 20% | 10 | 10% | 5 | 20% | 10 |
| 3. | స్వీయరచన | – | – | 40% | 20 | – | – | 30% | 15 |
| 4. | సృజనాత్మకత | 10% | 5 | – | – | – | – | 10% | 5 |
| 5. | పదజాలం, వ్యాకరణాంశాలు | – | – | – | – | – | – | 20% | 10 |
| 6. | మొత్తం | 40% | 20 | 60% | 30 | 20% | 10 | 80% | 40 |

## సంగ్రహణాత్మక పరీక్ష ప్రశ్నపత్రంలో సామర్థ్యాల వారీగా ప్రశ్నల సంఖ్య

| క్ర.సం | సామర్థ్యం | ప్రశ్నల స్వభావం | జవాబులు రాయాల్సిన ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|
| 1. | చదవడం | • పరిచిత గద్యం (లక్ష్యాత్మకం)<br>• అపరిచిత గద్యం / గేయం (లక్ష్యాత్మకం) | 5<br>5 | 5<br>5 |
| 2. | రాయడం | • వ్యాసరూప సమాధానాలు (రెండింటిలో ఒకటి రాయాలి)<br>• లఘు సమాధాన ప్రశ్నలు | 1<br>5 | 5<br>10 |
| 3. | సృజనాత్మకత | • పరిచిత వ్యవహార రూపాలు 3 ఇస్తే ఒకటి రాయాలి. | 1 | 5 |
| 4. | పదజాలం, వ్యాకరణాంశాలు | పదజాలం – లక్ష్యాత్మకం<br>భాషాంశాలు – లక్ష్యాత్మకం | 5<br>5 | 5<br>5 |
| 5. | మొత్తం | వ్యాసరూప – 1<br>లఘు సమాధానం – 5<br>వ్యవహార రూపాలు – 1<br>లక్ష్యాత్మకం – 20 | 27 | 40 |

- **ప్రశ్నల స్వభావం: 1, 2 తరగతులు**

**చదవడం :** చదవడానికి 2 రకాల ప్రశ్నలు ఇవ్వాలి.

- ఒక్కొక్కటి ఐదు మార్కులకు అనుగుణంగా లక్ష్యాత్మక ప్రశ్నలు తయారుచేయాలి.
- మొదటి రకం ప్రశ్నలు అక్షరాలకు, పదాలకు సంబంధించినవిగా ఉండాలి.

  ఉదా: అక్షరాన్ని పదంతో జతపరచడం, పదాలలో, వాక్యాలలో అక్షరాన్ని గుర్తించడం, పదంలో లోపించిన అక్షరాన్ని రాయడం.
- రెండవది పదంలో తారుమారైన అక్షరాలను సరిచేసి రాయడం.
- ఒక్కొక్క ప్రశ్నకు ఒక మార్కు లేదా అరమార్కు చొప్పున మార్కులు కేటాయించాలి.

**రాయడం :** రాయడానికి 4 రకాల ప్రశ్నలు ఇవ్వాలి. ఇవికూడా లక్ష్యాత్మక ప్రశ్నలు ఉండాలి.

- మొదటి రకంలో ఐదు ప్రశ్నలు అక్షరాలకు సంబంధించినవిగా ఉండాలి. (వర్ణమాల అక్షరాలు, గుణింతాలు, ఒత్తులు – అక్షరాలు రాయడం.)
- రెండవ రకం ఐదు ప్రశ్నలు పదాలకు సంబంధించినవిగా ఉండాలి.

  ఉదా: చిత్రాలకు పేర్లు రాయడం, సొంతంగా పేర్లు రాయడం. (కూరగాయలు, పూల, వ్యక్తుల పేర్లు.)
- మూడవ రకం ప్రశ్నలు వాక్యాలకు సంబంధించినవిగా ఉండాలి.

  ఉదా: చిత్రం ఆధారంగా వాక్యాలు రాయడం. పదాలతో సొంతవాక్యాలు రాయడం.
- నాల్గవ రకం ప్రశ్న దేని గురించైననా సొంతంగా వాక్యాలు / పేరా రాసేలా ఇవ్వాలి లేదా లఘు సమాధాన ప్రశ్నలు ఇవ్వవచ్చు.

- **ప్రశ్నల స్వభావం: 3, 4, 5 తరగతులు**

**I. ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం :**

- చదవడానికి రెండు రకాల ప్రశ్నలు ఇవ్వాలి.
- పిల్లలు చదవగల్గుతున్నారా? లేదా తెల్సుకోడానికి, చదివినదాన్ని అర్థం చేసుకోవడాన్ని అంచనావేయడానికి ప్రశ్నలు ఉండాలి.
- ఒక్కొక్కటి ఒక మార్కు చొప్పున ఐదు మార్కులకు లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి.
- వీటిలో ఒకటి తప్పనిసరిగా పేరా / గేయం ఇచ్చి పేరా ఆధారంగా ప్రశ్నించేలా ఉండాలి. అనగా బహుళైచ్ఛిక ప్రశ్నలు లేదా పేరా చదివి తప్పొప్పులు, ప్రశ్నలు రాయడం లేదా ప్రశ్నలకు జవాబులు రాయడం, పేరాలోని కీలకాంశాలు రాయడం, సారాంశం రాయడం మొదలగునవి ఇవ్వాలి.

- రెండవ రకం ప్రశ్న పదాలు, వాక్యాలు, పేరాలు మొదలగునవి చదవగలుగుతున్నారా లేదా పరీక్షించడానికి అనువుగా ఉండాలి.

  ఉదా: వాక్యంలోని పదాలను తారుమారు చేసి సరిచేయమనడం లేదా సన్నివేశం / కథావాక్యాలను క్రమం తప్పి ఇచ్చి వరుస క్రమంలో రాయమనడం, పేరాలోని వాక్యాలు తారుమారిచ్చి పేరాను సరిచేసి రాయమనడం మొదలగునవి.

**II. ఆలోచించి సొంతంగా రాయడం (స్వీయరచన) :**

- రాయడం అంటే పిల్లలు సొంతంగా తమ ఆలోచనలను, భావాలను రాయగలగడం. కాబట్టి బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నలు ఉండాలి. (Open ended Questions). పిల్లలు తమ అభిప్రాయాలను రాయగలగాలి.
- ప్రశపత్రంలో ఇందుకోసం రెండు రకాల ప్రశ్నలు ఇవ్వవచ్చు. వీటిలో ఒకటి వ్యాసరూప సమాధాన ప్రశ్న అనగా తెలిసిన వాటి గురించి సొంతమాటల్లో 8, 10 వాక్యాలతో పేరా రాసేలా ఉండాలి.

  ఉదా: మీరు జరుపుకునే పండుగ, సారాంశం రాయడం, భావాలు రాయడం మొదలగునవి.
- ఇందుకోసం 2 లేదా 3 ప్రశ్నలు ఇచ్చి ఒక దానిని రాయమనచ్చు.
- రెండవ రకం ప్రశ్నలు లఘు సమాధానం వచ్చేవిగా ఉండాలి. ఇవి కూడా పాఠంలోని విషయాన్ని జ్ఞాపకం ఉంచుకొని రాసేలా ఉండకూడదు. సొంతంగా ఆలోచించిరాసేలా ప్రశ్నలు ఉండాలి.
- రెండు, మూడు వాక్యాలలో సమాధానం రాసేలా ఉండాలి.

**III. సృజనాత్మకత :**

- పిల్లలు సొంతంగా కవితలు, కథలు, గేయాలు, సంభాషణలు, నినాదాలు ..... వంటివి రాయడం, పొడిగించడం చేయడానికి వీలుగా వివిధ వ్యవహార రూపాల్లో ప్రశ్నలు ఉండాలి.
- పాఠాల్లోని సృజనాత్మక వ్యక్తీకరణలోని అంశాల ఆధారంగా ప్రశ్నలు ఉండాలి. ఐతే పుస్తకంలో ఇచ్చినవే ఇవ్వకూడదు. అలాంటి స్వభావం ఉన్న ఇతర వ్యవహార రూపాలను అడగాలి.

  ఉదా: చిత్రం ఆధారంగా సంభాషణలు రాయడం, కథను పొడిగించడం, ఇచ్చిన పదాలు, ఆధారాలకు లోబడి కథ రాయడం మొదలగునవి.
- వీటికి కూడా ఏవైనా 3 వ్యవహార రూపాలు ఇచ్చి ఒక దాన్ని రాయమనాలి.

**IV. పదజాలం / భాషాంశాలు :**

- వీటిలో పదజాలానికి, భాషాంశాలకు వేరు వేరుగా ప్రశ్నలు ఇవ్వాలి.
- పదజాలం కోసం పదాలు ఇచ్చి సొంతవాక్యాలు రాయమనడం, పదాలు ఇచ్చి సందర్భోచితంగా ఖాళీలను పూరించమనడం, గళ్ళనుడికట్టు, పదనిర్మాణం, సమానార్థకపదాలు, వ్యతిరేకార్థక పదాలు వంటివి కూడా ఇవ్వవచ్చు.
- పదాలకు అర్థాలు / నానార్థాలు / పర్యాయపదాలు రాయమన్నప్పుడు వాక్యరూపంలో ఇచ్చి అడగాలి.

- వీటికి ఒక్కొక్క మార్కు చొప్పున లేదా 1/2 మార్కు చొప్పున ప్రశ్నలు లక్ష్యాత్మకంగా ఇవ్వాలి.
- వ్యాకరణాంశాలకు కూడా లక్ష్యాత్మక ప్రశ్నలు ఇచ్చి పరీక్షించాలి.
- వీటికి కూడా పదజాలంలో వచ్చినట్లుగానే 1 మార్కు, 1/2 మార్కుకు అనుగుణంగా లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి.

✦ **జవాబుపత్రాలు దిద్దడం :-**

పిల్లలు రాసిన సమాధానాల ఆధారంగా మార్కులు కేటాయించాలి. జవాబుపత్రంలో పైన సామర్థ్యాల వారీగా మార్కులు, గ్రేడును నమోదు చేసుకోవాలి.

✦ **పిల్లల ప్రగతి నమోదు :-**

పిల్లలకు వచ్చిన మార్కుల ఆధారంగా పిల్లల ప్రగతిని గ్రేడుల రూపంలో సంబంధిత రిజిష్టరులో నమోదు చేయాలి. మార్కుల ఆధారంగా సామర్థ్యాల వారీగా మొత్తం గ్రేడును నమోదుచేయాలి.

✦ **గ్రేడు వివరాలు :-**

91 – 100 : A+

71 – 90 : A

51 – 70 : B+

41 – 50 : B

0 – 40 : C

✦ ఒక సామర్థ్యంలోనైనా లేదా తెలుగు సబ్జెక్టు మొత్తానికి కూడా పిల్లలకు వచ్చిన మార్కుల ఆధారంగానే గ్రేడును కేటాయించాలి. ఐతే పిల్లలకిచ్చే ప్రగతి పత్రంలో మార్కుల ఆధారంగా కేవలం గ్రేడును నమోదుచేసి ఇవ్వాలి.

*దురదృష్టవశాత్తు విద్యారంగంలో ముఖ్యంగా ఉపాధ్యాయ శిక్షణా రంగంలో పాత అంధ విశ్వాసాలు, కొన్ని క్రొత్త మూఢ నమ్మకాలను ప్రతిష్టించే పని వరుసగా జరుగుతూనే ఉంది. అవి మరింత ఆర్భాటంగా జరుగుతోంది. ఏదైనా ఒక క్రొత్త పద్ధతి, క్రొత్త సాంకేతికం రాగానే వెంటనే అందరూ దానినే ఆకాశానికి ఎత్తేస్తారు. బోధనా రంగంలోని అన్ని సమస్యలకు అదే రామ బాణం అంటారు. అయితే తదనంతరం మరొక నూతన పద్ధతి ప్రవేశించగానే ఈ రామ బాణం పనికి రానిదైపోతుంది. ప్రతి పద్ధతిలోనూ మంచి ఉంటుంది. చెడు ఉంటుంది. ఆలోచించినప్పుడు విజ్ఞులకు ఆ రెండూ తెలిసి వస్తాయి. గిజుభాయి పేర్కొన్న అన్ని శిక్షణా పద్ధతుల్లోని మంచిని, చెడును రెండింటిని చెప్పడమేగాక వాటిలోని ఉత్కృష్టతను కూడా ప్రత్యేకంగా ప్రస్తావించాలి. గిజుభాయి అనుభవాల ప్రకారం మనకు అనిపించేదేమిటంటే ఏ పద్ధతి అయినా తరగతి స్థాయి, వాతావరణం, పాఠ్యాంశం, ఉపాధ్యాయుని బోధనా పద్ధతి ఈ అన్నింటిపై ఆధారపడి ఉంటుంది. కనుక రామబాణం లాంటి చిట్కా ఏదీ లేదు. ఉపాధ్యాయుడు తన కళ్ళను, చెవులను బాగా తెరచి ఉంచాలి. వీటికన్నా తన మెదడును మరింత విశాలంగా తెరచి ఉంచాలి.*

*– శ్యామలాల్ కౌశిక్, వైశాలినగర్, అజ్మీర్.*

# తెలుగు - సామర్థ్యాల వారీగా నమూనా ప్రశ్నలు

**సాధించాల్సిన సామర్థ్యాలు :**

1. వినడం - ఆలోచించి మాట్లాడడం.
2. ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం.
3. ఆలోచించి సొంత మాటల్లో రాయడం (స్వీయరచన).
4. సృజనాత్మకత.
5. ప్రశంస.
6. పదజాలం.
7. వ్యాకరణాంశాలు.

## I వినడం - ఆలోచించి మాట్లాడడం:

1. ప్లాస్టిక్ వినియోగం గురించి అఖిల్ సమర్థిస్తూ మాట్లాడాడు. సలీమా వ్యతిరేకిస్తూ మాట్లాడింది. మరి మీరైతే ఏం మాట్లాడతారు? చెప్పండి.
2. తుఫాన్ వచ్చే ముందు ప్రభుత్వం రేడియోలు, దూరదర్శన్, వార్తాపత్రికల ద్వారా సమాచారాన్ని అందిస్తుంది. తీసుకోవలసిన జాగ్రత్తలనూ తెలుపుతారు కదా! అవి ఏమై ఉంటాయి?
3. "కొన్ని సార్లు బస్సులో వెళుతూ పచ్చని తివాచీ లాంటి పొలాల్ని చూశాను" అని బాబు అన్నాడు కదా! మీరు బస్సులో వెళ్ళినప్పుడు ఏ ఏ దృశ్యాలు చూశారో చెప్పండి. అప్పుడు మీకు ఎలా అనిపించింది?
4. మీకు పుస్తకాలంటే ఇష్టమేనా? ఎలాంటి పుస్తకాలంటే ఇష్టం? ఎందుకు?

## II ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని చెప్పడం - రాయడం

1. పాఠాన్ని చదవండి, కవి వేటిని వేటితో పోల్చారో జతపరచండి.

| | |
|---|---|
| కోడెనాగులు | గేదెలు |
| గండశిలలు | ఛత్రపతి |
| పచ్చిక | పారే తోగులు |
| కాపు | ఉరికే వాగులు |
| క్షీరధారలు | కోక |

2. పాఠాన్ని చదవండి. కింది పట్టికలోని ఖాళీలను పూర్తిచేయండి.

| అంశం | కారణం |
|---|---|
| ♦ ప్రజ్ఞ సంతోషంగా ఉంది. | ______________ |
| ♦ ప్రజ్ఞ అలమరను శుభ్రం చేసింది. | ______________ |
| ♦ చెత్తబుట్టలోని కాగితాలను ప్రజ్ఞ తీసింది. | ______________ |
| ♦ శీను అంకుల్ వేపమొక్క నాటాడు. | ______________ |

3. కింది పేరా చదవండి. గీత గీసిన పదాన్ని సరైన చోట ఉంచి అర్థవంతంగా రాయండి.

ఒకసారి <u>ఆశ్చర్యపరచారు</u> త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించడానికి <u>జెండా</u> ప్రయత్నించారు. దీన్ని బ్రిటీషువాళ్ళు అడ్డుకున్నారు. ఆ సమయంలో <u>అలహాబాదు</u>లో స్త్రీవేషాన్ని ధరించి పోలీసుల కన్నుకప్పి జెండా ఎగురవేసి అందర్నీ <u>లాల్‌బహదూర్‌శాస్త్రి</u> ఇలా స్వాతంత్ర్య <u>ఉద్యమకారులు</u> ఊరిపిపోసింది మన <u>ఉద్యమానికి.</u>

4. పాఠం చదివి వరి పండిచే విధానాన్ని వరుసక్రమంలో రాయండి.

5. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

పింగళి వెంకయ్య రూపొందించిన మన జాతీయ పతాకంలో కాషాయం రంగు ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. తెలుపురంగు శాంతికీ, సత్యానికీ చిహ్నం. ఆకుపచ్చరంగు నమ్మకానికీ, సమృద్ధికీ, భూమికి సంకేతం. జెండా మధ్యలో నీలిరంగుకల అశోకుని ధర్మచక్రం ఉంది. దీనిలోగల 24 ఆకులు 24 గంటలకు, క్రమశిక్షణకు, ధర్మానికీ, న్యాయానికీ సంకేతం. ఇది సూర్యబింబానికి సూచిక.

అ) పై పేరాలో దేని గురించి ఉంది?

ఆ) 'గుర్తు' అనే అర్థం వచ్చే పదాలు పై పేరాలో ఏమేమి ఉన్నాయి?

ఇ) తెలుగు రంగు ప్రాధాన్యత ఏమిటి?

ఈ) కాషాయం రంగు ప్రాధాన్యత ఏమిటి?

ఉ) పై పేరాకు పేరు పెట్టండి / శీర్షిక రాయండి.

6. కింది వాక్యాలలోని పదాలు తారుమారైనవి. చదవండి. వాటిని సరిగా రాయండి.

అ) మువ్వన్నెల రూపొందించారు పింగళి వెంకయ్య పతాకాన్ని.

ఆ) అమ్మకు దూరాను వటింట్లోకి తినాలని అన్నం తెలియకుండా.

7. కింది గేయపంక్తులు చదవండి. వాటి భావం రాయండి.

ఈతోట మాతోట – ఇంపులమూట
ప్రీతిరసముల ఊట – ప్రియములబాట
చిన్నిమొక్కలు మాకు – చిన్ని తమ్ముళ్ళు
చిన్ని తీవలు మాకు – చిట్టి చెల్లెళ్ళు
నిజమైన ప్రేమతో – నీళ్ళు పోస్తాము.

## III ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన)

1. వినాయకుని విగ్రహాలను మట్టితోనే ఎందుకు చేయాలి?
2. పంజరంలో కంటే బయట ఉండడానికే చిలుక ఇష్టపడింది కదా! ఎందుకు?
3. మీరు నాటిన పూలమొక్కలు పెరిగి పూలు పూస్తుంటే మీకు ఏమనిపిస్తుందో రాయండి.
4. రామన్నకు ప్రతిరోజూ తను చూసేవాటిని గురించి ఎన్నో ఆలోచనలు, ప్రశ్నలు తలెత్తేవి కదా! అట్లాగే మీకు వచ్చే ఆలోచనలను, ప్రశ్నలను రాయండి.

## IV సృజనాత్మకత

1. మీరు నిన్నటి రోజున ఏం చేశారో దినచర్య రూపంలో రాయండి.
2. జ్యోత్స్న గురించి తెలుసుకున్నారు కదా! జ్యోత్స్న గురించి విన్నాక మీకు కలిగిన అనుభూతులను తెలుపుతూ జ్యోత్స్నకు ఒక ఉత్తరం రాయండి.
3. మీ మిత్రుడి పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్‌కార్డు తయారు చేయండి.

## V ప్రశంస

1. మీ తరగతిలో ఇప్పటివరకు జన్మదినం జరుపుకోని మిత్రులను గుర్తించండి. వాళ్ళ జన్మదినాన్ని మీ తరగతిలో అందరూ కలిసి ఎలా నిర్వహిస్తారో చెప్పండి.
2. సీతాకోకచిలుకలు వంటివి ప్రకృతిలో ఎన్నో కీటకాలు, పక్షులు ఉన్నాయి. సెల్‌ఫోన్ టవర్లు, అధికవేడి, మనం వాడే పురుగుల మందులు, వాతావరణం కాలుష్యం వల్ల ఇవన్నీ నశించిపోతున్నాయి. వేసవికాలంలో పక్షులకు త్రాగడానికి నీరు దొరకక చనిపోతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని, పక్షులు, కీటకాలను కాపాడడానికి మీరైతే ఏం చేస్తారో చెప్పండి?

## VI పదజాలం

1. కింది పదాలను ఒకే వాక్యంలో ఉంచి సొంత వాక్యాలు రాయండి.

   (అ) నాన్న, పొలం, అన్నం ______________________

   (ఆ) వరిచేను, ఎరువు, కలుపు ______________________

   (ఇ) డప్పు, పైరు, పిట్టలు ______________________

2. కింది వాక్యాలను ఒకే పదంతో సూచించండి.

   (అ) అనవసరంగా విద్యుత్తును వృథా చేయకుండుట ______________________

   (ఆ) సమాచారాన్ని పెద్ద కాగితం మీద ప్రదర్శించేది ______________________

   (ఇ) పిల్లలు ఆటలాడుకునే స్థలం ______________________

## VII వ్యాకరణాంశాలు

1. కింది వాక్యాలను చదవండి. వాటిలోని పదాలలో 'కర్త, కర్మ, క్రియలను గుర్తించండి.

   (అ) విద్యార్థులు ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. ________ ________ ________

   (ఆ) కవిత గేయాన్ని రాసింది. ________ ________ ________

   (ఇ) లాల్‌బహదూర్ శాస్త్రి త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించాడు. ________ ________ ________

2. కింది క్రియా పదాల ఆధారంగా సంయుక్త వాక్యాలు రాయండి.

   (అ) (చూసింది, నవ్వింది)

   ________________________________

   (ఆ) (కొన్నాడు, అమ్మాడు)

   ________________________________

   (ఇ) (పరీక్షించాడు, చేశాడు)

   ________________________________

*'తెలుసుకోవడం' అనేది అందరూ చేయగలరు, కానీ అందరూ 'నిపుణులు' మాత్రం కాలేరు. ఈ రెండు విషయాలు విభిన్నమైనవి. నిపుణుడికి తన విషయ పరిజ్ఞానం మాత్రమేగాక ఇతరులకు దానిని నేర్పించే కళ కూడా వచ్చి ఉండాలి. విభిన్న విషయాలను విభిన్న పద్ధతులలో ఎలా నేర్పాలో తెలియనివాడు ఇతరులకు ఆ విషయాలను సక్రమంగా నేర్పించలేడు. కాకపోతే ఇతరుల మెదళ్ళలో తనకు తెలిసిన విషయాలన్నింటినీ విచక్షణా రహితంగా కూర్చేయగలడు. తన పరిజ్ఞానాన్నంతటినీ ఎదుటనున్న పిల్లవాడి మెదడులో నింపలేకపోయినప్పుడు అతడు బెత్తానికి పని పెడతాడు. బోధనా పద్ధతి తెలియని ఉపాధ్యాయుడు పిల్లలను దండిస్తాడు లేక బహుమతులనే లంచం ఇవ్వజూపుతాడు. ఆ విధంగా పిల్లల మెదళ్ళలో తనకు తెలిసిన విషయాలను బలవంతంగా నింపుతాడు. ఆ పిల్లలు ఆ బరువుతో తల్లడిల్లిపోతారు.*

*నేర్పించడమనేది ఒక కళ. దాని పద్ధతులు ఆ కళా సాధనాలు. ఆ సాధనాలను సక్రమంగా ఉపయోగించగలిగే ఉపాధ్యాయుడే క్రమక్రమంగా బోధనా కళలో నిపుణుడవుతాడు. అయితే ఈ కళను అభ్యసించడానికి సిద్ధం కాని ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు సక్రమంగా విషయాలను అవగతం చేయలేడు. అతడికి బోధనా కళకు ఎలాంటి సంబంధం ఉండదు. బోధనా కళ కొరకు విభిన్న పద్ధతులు తెలిసి ఉండాలి. వాటితో పాటు మనస్తత్వ శాస్త్రం. శరీర శాస్త్రం మొదలగునవి కూడా తెలిసి ఉండాలి. ఉపాధ్యాయుడు ఈ అన్ని విషయాలలోనూ నిష్ణాతుడుగా ఉండాలి. అలాగ ఉన్నప్పుడు అతడు బోధనా కళలో ఉత్తమ నిపుణుడైపోతాడు. ఈ నైపుణ్యం సంపాదించడానికి విభిన్న పద్ధతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.*

*– గిజుభాయి*

# సంగ్రహణాత్మక ప్రశ్నపత్రం – తెలుగు

**విద్యార్థి పేరు :** ______________________ **తరగతి : 5వ తరగతి**

**క్రమసంఖ్య :** ______________________ **మార్కులు : 40**

## రాత పరీక్ష

## I. సామర్థ్యం : ధారాళంగా చదవడం – అర్థంచేసుకోవడం

**1. కింది పేరాను చదవండి. ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో జవాబులు రాయండి.** (1 × 5 = 5 మా)

బడిలో 'మన పల్లెసీమలు అనే సినిమాను ప్రదర్శించారు. అందులో పల్లెలే మనకు ఆధారమని, పల్లెల్లోనే వ్యవసాయం చేసి పంటలు పండిస్తారని. అయితే ఈనాడు పల్లెల్లో వ్యవసాయం చేసేవారి సంఖ్య తగ్గిపోతోందని చూపించారు. అదే విధంగా గ్రామాల్లో నీటి ఎద్దడి వల్ల, వర్షాలు పడకపోవడంవల్ల రైతులకు నష్టాలు వస్తున్నాయని చూపారు. వర్షాభావాన్ని అధిగమించడానికి చెట్లు నాటాలనీ, నీటిని పొదుపు చేయాలనీ చూపారు. లేదంటే పల్లెల్లో సాగునీరు, తాగేనీరూ లభ్యంకాని పరిస్థితి ఏర్పడుతుందని ఆ సినిమా ద్వారా సందేశమిచ్చారు.

(అ) బడిలో ఏ అంశంపై సినిమాను ప్రదర్శించారు?

______________________________________________

(ఆ) రైతులకు నష్టాలు ఎందుకు వస్తున్నాయని చూపారు?

______________________________________________

(ఇ) నీటి ఎద్దడి కొనసాగితే పల్లెల్లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయని చెప్పారు?

______________________________________________

(ఈ) వర్షాభావ పరిస్థితికి చెట్లకు గల సంబంధం ఏమై ఉంటుంది?

______________________________________________

(ఉ) పల్లెల్లో వ్యవసాయం చేసేవారి సంఖ్య ఎందుకు తగ్గుతోంది?

______________________________________________

**2. కింది పేరాను చదవండి. ఐదు ప్రశ్నలు తయారుచేయండి.** (1 × 5 = 5 మా.)

ప్రతి మనిషికి తెలివితేటలు ఉండాలి. కేవలం తెలివితేటలు గలవాడైతేనే ప్రయోజనం లేదు. తెలివితేటలకు తోడు 'సమయస్ఫూర్తి' కూడా ఉండాలి. 'సమయస్ఫూర్తి' అంటే సమయానికి తగ్గట్లుగా ఆలోచన చేయటం. ఇది నేర్చుకుంటే వచ్చేది కాదు. ఆయా పరిస్థితుల కనుగుణంగా, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వ్యవహరించే

విజ్ఞతనే 'సమయస్ఫూర్తి' అంటారు. ఒక్కొక్క సమయంలో అనుకోని, ఊహించని ప్రమాదాలు వచ్చి పడుతుంటాయి. అలాంటి సమయాలలో, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ఆ ప్రమాదాల నుండి బయటపడడం నేర్చుకోవాలి. రానున్న ఆపదను ముందుగానే పసిగట్టి తరుణోపాయాన్ని ఆలోచించగలిగేది తెలివితేటలు అయితే, ఊహించని ప్రమాదాలు హఠాత్తుగా వచ్చి పైన పడినప్పుడు వాటి నుండి తప్పించుకోగల శక్తిని 'సమయస్ఫూర్తి' అంటారు. తెలివితేటలకు సమయస్ఫూర్తి తోడైనప్పుడే జీవితంలో రాణించగలుగుతారు. కనుక ప్రతి వ్యక్తికీ 'సమయస్ఫూర్తి' ఉండాలి.

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

## II. సామర్థ్యం : ఆలోచించి సొంతమాటల్లో రాయడం (స్వీయరచన)

**1. కింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానాన్ని పది పంక్తుల్లో రాయండి.** 1 × 5 = 5 మా.

(అ) మీకు నచ్చిన ఒక పండుగ గురించి రాస్తూ, ఆ పండుగ జరుపుకోవడానికి వెనుక గల కారణాలను, కలిగే లాభాలను రాయండి.

(ఆ) ఆహారపదార్థాలను వృథాచేయడంవల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అవి తగ్గాలంటే మీరిచ్చే సూచనలు రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

**2. కింది ప్రశ్నలలో ఐదింటికి రెండేసి పంక్తుల్లో సమాధానాలు రాయండి.** 2 × 5 = 10 మా.

(అ) 'మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లడం' అంటే మీకేమి అర్థం అయిందో రాయండి.

(ఆ) సూర్యుణ్ణి మహత్తర శక్తిగా భావిస్తూ ఆరాధించడం ఆచారంగా వస్తోంది కదా! ఎందుకు?

(ఇ) 'పుస్తకం మన నేస్తం లాంటిది' దీన్ని మీరెలా సమర్థిస్తారో రాయండి.

(ఈ) ఎటువంటి వారికి మనం సహాయం చేయాలి? మీరు అలా చేస్తే ఎలాంటి అనుభూతి పొందుతారు?

(ఉ) మీరు చూసిన ప్రదేశాలలో / దర్శనీయ స్థలాలలో 'ఇది అందరూ చూడవలసిన ప్రదేశం' అనిపించిన దాని గురించి రాయండి.

(ఊ) మంచి నీటి కోసం వెళ్ళిన రామన్న అక్కడి పరిస్థితి చూసి బేజారయ్యాడు కదా! అటువంటి పరిస్థితి ఏర్పడడానికి కారణాలు ఏమై ఉంటాయో రాయండి.

## III. సామర్థ్యం : సృజనాత్మకత

**1. కింది వాటిలో ఏదైనా ఒక దాన్ని గురించి రాయండి.** 1 × 5 = 5 మా.

(అ) అన్నం యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ రైతుశ్రమ తెలియజేసేలా మీరు ఒక చిన్న గేయం రాయండి.

(ఆ) విద్యుత్తు పొదుపుచేయుట గురించి మీరు పాఠశాలలోని బాలసభ సమావేశంలో మాట్లాడాలనుకున్నారు. అందుకోసం ఒక సందేశాన్ని తయారుచేసి రాయండి.

(ఇ) మీరు తోటలోకి వెళ్ళగా అక్కడ రంగురంగుల సీతాకోకచిలుకలు కనబడ్డాయి. మీరు ఒకదాన్ని పట్టుకోవాలని చూడగా ఆశ్చర్యంగా అది మీతో మాట్లాడింది. మీ సీతాకోక చిలుక ఏమని అందో, అందుకు మీరేమన్నారో ఊహించి సంభాషణల రూపంలో రాయండి.

## IV. సామర్థ్యం : పదజాలం / వ్యాకరణాంశాలు

**1. కింది వాటికి సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** 5 × 1 = 5 మా.

(అ) పిసినారి పాపయ్య పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. గీత గీసిన పదానికి అర్థం రాయండి. ఆపదాన్ని ఉపయోగించి ఓ సొంతవాక్యం రాయండి.

(ఆ) కింది వాక్యంలో గీతగీసిన పదానికి బహువచనంతో వాక్యాన్ని మళ్ళీ రాయండి.

మా ఊరిలో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

(ఇ) కింది పదాన్ని వేరు వేరు సందర్భాలలో వేర్వేరు అర్థాలు వచ్చేలా వాక్యాలు రాయండి.

తేలు :

(ఈ) రైతు, కాపలా, పొలం, ఈ పదాలతో సొంతవాక్యాన్ని రాయండి.

(ఉ) కింది పదాలను వరుసక్రమంలో ఉంచి రాయండి.

దారం, ప్రత్తి, దుస్తులు, నేయడం

---

**2. కింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** 5 × 1 = 5 మా.

(అ) కవిత, అనిరుధ్‌లు సంతకు వెళ్ళారు. ఈ వాక్యం ఏ కాలాన్ని తెలియజేస్తుంది?

---

(ఆ) రాధిక పాఠం చదివి, జవాబులు రాసింది. ఈ వాక్యాన్ని విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

---

(ఇ) కింది వాక్యంలో విభక్తుల కింద గీత గీయండి.

భానుతేజ, వాఙ్మయితో బాసర ఆలయం యొక్క గొప్పదనం గురించి చెప్పాడు.

(ఈ) కింది వాక్యంలో కర్తకు ముందు విశేషణం చేర్చి వాక్యాన్ని తిరిగి రాయండి.

కుందేలు సింహాన్ని బావి వద్దకుతీసుకెళ్ళింది.

---

(ఉ) కింది క్రియాపదాల ఆధారంగా సంశ్లిష్ట వాక్యాన్ని రాయండి.

తెచ్చి, నాటింది.

---

*ఉపాధ్యాయుడు ప్రకృతి ప్రేమికుడుగా ఉండాలి. ప్రకృతి నిరంతరం సమభావంతో, ప్రేమపూర్వకంగా నవ్వుతూ ఉంటుంది. దాని ప్రాంగణంలో విహరిస్తూ ఉంటే మన శారీరక, మానసిక అలసటలు మాయమవుతాయి. కొత్త చైతన్యం మనలో ప్రవేశిస్తుంది. తోటలోని వివిధ రంగుల పూలు, రకరకాల పక్షులు, ఉదయం, సాయంత్రం ఆకాశంలో కనబడే అందమైన దృశ్యాలు, రాత్రి వేళల్లో నక్షత్రాల శోభ, ఇవన్నీ మన శరీరానికి, మనస్సుకు అత్యంత ఉల్లాసాన్ని అందిస్తాయి. మనలో తాజాదనం నింపుతాయి. ఇందుకొరకు మనమేమి ఖర్చు చేయల్సింది లేదు. ప్రకృతి ప్రసాదించిన ఈ వరాలను మనం ఉపయోగించుకోకపోతే ఎంతో నష్టపోతాము.*

*- గిజుభాయి*

## పిల్లల నేపథ్యం - ఉపాధ్యాయుల కర్తవ్యం

RTE-2009 ప్రకారం ప్రతి విద్యార్థి తన సమగ్రాభివృద్ధికి కావలసిన గుణాత్మక విద్యను తప్పనిసరిగా పొందాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి సమానమైన మరియు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుడు విద్యార్థి నేపథ్యంపై తప్పనిసరిగా అవగాహన కల్గి ఉండాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి ప్రతి విద్యార్థి అభ్యసనంలో పాల్గొనేటట్లు బోధనా విధానాలను ఎంచుకోవాలి. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం, సోదరభావాలను తరగతి గదిలోనే పొందేందుకు ఏకైక మార్గంగా ఈ విధానం పనిచేస్తుంది. కావున లింగభేదం, ప్రత్యేకావసరాల పిల్లలు, మొదటి తరం అభ్యాసకులనే ఎలాంటి విచక్షణ ఉండరాదు. విద్యార్థులు తమ ఆలోచనలను స్వేచ్ఛగా, నిర్భయంగా వ్యక్తపరచటానికి, తమ సమూహంతో పంచుకోవడానికి సమానావకాశాలు కల్పించాలి. ప్రతీ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యార్థి నేపథ్యంపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలి. అప్పుడు మాత్రమే వ్యక్తికి న్యాయం చేయగలడు. ఉపాధ్యాయుడు పిల్లల సమస్యలను చాలా సహనంతో, సానుభూతితో అర్థం చేసుకోవాలి. అప్పుడే ఉపాధ్యాయుడు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అభ్యసనా కృత్యాలను నిర్వహించగలడు. వివిధ కుటుంబ నేపథ్యాలు గల విద్యార్థులు ఉంటారు కాబట్టి వారు వారి సాంప్రదాయక కళలు, సంగీతం, సాహిత్యం, జ్ఞానాలను కళాత్మకంగా కల్గి ఉంటారు. కాబట్టి వారి అభ్యసనా శైలికూడా భిన్నంగా ఉంటుంది. ముఖ్యంగా వారు చేయడం ద్వారా నేర్చుకుంటారు. వీటిని ఉపాధ్యాయుడు గౌరవించి అర్థం చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ విద్యా ప్రణాళికా పరిధి (APSCF) యొక్క లక్ష్యాలైన విమర్శనాత్మక ఆలోచన దృక్పథం, సౌభ్రాతృత్వం, విద్యార్థుల ఆచార సాంప్రదాయాలపై, పరభాషలపై గౌరవం ఏర్పడడానికి విద్యార్థి నేపథ్యం తెలుసుకోవడం. ఉపాధ్యాయుడనికి ఎంతగానో దోహదపడుతుంది.

**ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం - 2011**